శ్రీరస్తు.

కవిరాక్షసీయము.

టీకాతాత్పర్యసహితము.

ద్వ్యర్థికావ్యము.

ఇది

గుడిబండ, సుమనస్సరస్వతీవసతిపాఠశాలాధ్యక్షులగు

లోకనాథకవిగారిచే రచియింపఁబడి

ఓ. వై. శ్రీ. దొరసామయ్యగారివలన

వి. యన్. జూబ్లిముద్రాక్షరశాలయందుముద్రించి

ప్రకటింపఁబడియె.

మద్రాస్.

1902

రిజస్టర్డుకాపీరైట్.

దీనివెల 0 8 0.

పీఠిక.

ఈ కవిరాక్షసీయమను ద్వ్యర్థికావ్యమునకు చేటగా తెనుగున టీకవ్రాయవలయునని నామిత్రులగు ఓ. వై. శ్రీ. దొరసామయ్యగారిచే ప్రేరితుండనై కొరకొంటిని. ఈగ్రంథమున ప్రాయికముగా నుపమాలంకార శ్లేషాలంకారములే నిండియున్నవి. ప్రథమ శ్లోకమున కుపమేయోప మాత్వముసిద్ధించెను. అద్దానిఁ గువలయానందమున నుపమాప్రకరణమందుదహరించి యుండుటంబట్టి యారీతి కావ్యసమయమునకు భయము గునో? యని వదలితినాడ. అయినను కొన్ని శ్లోకములకా విధమైన టీకయే వ్రాయబడి యున్నది. సంస్కృత కావ్యములందలి యన్వయ మాంధ్రటీకలం దొకానొకచో సమంజసముగాతోఁచదు. అట్టి శ్లోకము లనేకము లీకావ్యమందుగలవు. అచ్చో నాయపరాధంబు క్షమింపవలయునని యెన్నెద. ఈకవికి గవిరాక్షసుండని పేరు గలుగుటకు, "సాక్షరేషు భవతీహజగత్యాం సర్వ ఏవహృది మత్సరయుక్తః, సాక్షరం కవిజనేషు యదేనం లోక ఏష కవిరాక్షసమాహ" అను శ్లోకమునువక్కాణింతురు. ఇచ్చో నాయభిప్రాయం బీగ్రంథావసానమునఁ దెలిపినాఁడను. ఇందెవ్వియైన దోషములుండు నేని పండితులు సవరించి క్షమించెదరని ప్రార్థించెద.

గుడిబండ.
౬—౭—౯౦౨.

ఇట్లు భవద్ధితుడు
శ్రీనివాసపురం, లోకనాథకవి
సుమనస్సరస్వతీవసతి పాఠశాలాధ్యక్షః.

శ్రీరస్తు.

కవిరాక్షసీయము.

టీకాతాత్పర్యసహితము.

శ్లో. గుణదోషౌబుధోగృహ్ణ న్నిందుక్ష్వేళావివేశ్వరః,
శిరసాశ్లాఘతేపూర్వం పరంకంఠేనియచ్ఛతి. ౧.
ప్రణమ్యలోకనాథోహం పార్వతీప్రాణవల్లభమ్,
టీకామాంధ్రాత్మికాం కుర్వే కవిరాక్షససత్కృతేః.

(కవిస్వాహంకారమును పరిహరించువాఁడై చెప్పుచున్నాఁడు.)

టీక. బుధః=పండితుఁడు, గుణదోషౌ= గుణదోషములరెంటిని, ఈశ్వరః = పరమేశ్వరుఁడు, ఇందుక్ష్వేళావివ = చంద్రవిషములనువలెనే, గృహ్ణన్ = గ్రహియించినవాఁడై, పూర్వం= మొదటిదియగు గుణమును, శిరసా=తలచేత, శ్లాఘతే = కొనియాడుచున్నాఁడు. పరం = వెనుకటిదియగు దోషమును, కంఠే= కుత్తుకయందే, నియచ్ఛతి=నిలుపుచున్నాఁడు.

అర్థాంతరము. ఈశ్వరః= పరమేశ్వరుడు, ఇందుక్ష్వేళౌ=చంద్రునిన్ విషమునున్, బుధః=విద్వాంసుఁడు, గుణదోషావివ=గుణదోషములనువలె, గృహ్ణన్= తీసికొనినవాఁడై, పూర్వం=మొదటివాఁడగుచంద్రుని, శిరసా=శీర్షముచేత, శ్లాఘతే = కొనియాడుచున్నాఁడు. పరం = వెనుకటిదియగు విషమును, కంఠే = గొంతునందు, నియచ్ఛతి = నిలుపుచున్నాఁడు.

తాత్పర్యము. పాలసముద్రమునుఁ దరుచునెడ నందు పుట్టిన చందురుని విషమును బరమేశ్వరుఁడు పరిగ్రహించి చంద్రుని దలయందు భూషణముగానుంచికొని విషమును వెలిబఱచక యేతీరున తనకంఠమందే నిలిపికొనియెనో అప్పగిది నేర్పరియగు

వాఁడు కావ్యములందు సౌకుమార్యమాధుర్యప్రసాదాది గుణములనుఁ అప్రయుక్త క్లిష్టాదికావ్యదోషములఁ దెలిసినవాఁడై గుణములను శిరఃకంపనపూర్వకముగా పొగడుచున్నాఁడనియు, దోషములను వెలిబఱచక కంఠమందే యణచుకొను చున్నాఁడనియు దెలియవలయును. ఇట్లనుటచే గవియు ప్రమాదవశమున నెందేని యప్రయుక్తాదికావ్యములను బ్రయోగించియున్నచో దానిఁ గన్న విద్వాంసుఁడట్టిదోషములను చాటింపక గుణములనే గ్రహింపవలయుననియు, తాను తప్పులులేక కావ్యము జెప్పువాఁడను నహంకారమును జెప్పక తనతప్పులను మన్నింపవలయుననియు, పరమేశ్వరుని యుపమానపూర్వకముగా జెప్పి పండితులను బ్రార్థించుచున్నాఁడు. ౧.

శ్లో. శబ్దశక్త్యైవ కుర్వాణా సర్వదానవనిర్వృతిమ్,
కావ్యవిద్యా శ్రుతిగతా స్యాన్మృతస్యాపిజీవనీ. ౨.

(ఇప్పుడు సత్కావ్యప్రశంసాముఖముగా కావ్యమును బ్రశంసించుచున్నాఁడు)

టీ. శబ్దశక్త్యైవ-శబ్ద=శబ్దములయొక్క, శక్త్యైవ=చెప్పఁదగిన యర్థములను జెప్పెడిసామర్థ్యము చేతనే, సర్వదా=ఎప్పుడును, నవనిర్వృతిం = నూతనసుఖమును, కుర్వాణా=చేయుచుండెడి, కావ్యవిద్యా= గుణాలంకారసహితంబై యప్రయుక్తాది దోషరహితంబైన కవిత్వవిద్య, శ్రుతిగతా = చెవికివినబడినదియై, మృతస్యాఽపి= మూఢునకుఁగూడ (ఇందు మృతశబ్దము పచారవృత్తిచే మూఢునిపరంబగును) జీవనీ=జీవముగలుగఁజేయునది, స్యాత్ = అగును, (అనగా సంతసింపజేయునదియగును).

అర్థాంతరము. శబ్దశక్త్యైవ, శబ్ద=ఉచ్చారణముయొక్క, శక్త్యైవ = మహిమకారణముచేతనే, సర్వదానవనిర్వృతిం-సర్వదానవ = సమస్తరాక్షసులయొక్క, నిర్వృతిం=మరలబ్రతికించుటయనెడి సౌఖ్యమును, కుర్వాణా = చేయుచుండెడి, కావ్యవిద్యా - కావ్య = శుక్రునియొక్క, (శుక్రోదైత్యగురుఃకావ్య అనియమరము) విద్యా=సంజీవనీవిద్య, శ్రుతిగతా=చెవినిబొందినదియై, మృతస్యాఽపి=చచ్చినరక్కసులబలమునకుఁగూడ, జీవనీ=జీవంబొసంగునది, స్యాత్ =అగును.

తా. రాక్షసులకు గురువగు శుక్రాచార్యుఁడు ఏలాగున తనసంజీవనీవిద్య యొక్క యుచ్చారణమాత్రముచేతనే యుద్ధమందు మృతులగు దైత్యులను జీవింపఁజేయుచు వారికి నూతన సుఖమునుగలుగఁజేయునో యాలాగుననే కవిత్వము చెప్పెడి

పండితుఁడు తనశబ్దశక్తిచేత నూతన సుఖములును గలుగఁజేయుచు వినికిచేతనే మృతప్రాయులగు మూఢులకుఁగూడా సంతోషమునొనర్చును.

మరియు పూర్వము శుక్రుఁడు మృతసంజీవినియను నొకవిద్యను నేర్చుకొని యందుచే మృతులగు దైత్యులను బ్రతికించుచుండగ దేవతలావిద్యను గ్రహించుటకు బృహస్పతి సుతుఁడగు కచుండనువాని శుక్రునియొద్దకు బంపఁగా నతఁడు గురువునారాధించి యావిద్యను బడసెనని భారతమున నాదిపర్వమున జెప్పంబడినది. ఈ విద్య కేవల మంత్రోచ్చారణముగను మంత్రపూతమగు నౌషధముగను ప్రయోగించుటచేతను సిద్ధించును. ఇదియు గాయత్రీమంత్రగర్భితంబగు మృత్యుంజయమంత్రమై యొప్పియున్నది. దీని విధానంబు కౌతుకరత్నభాండాగారంబను గ్రంథమున ౩౦౭ - ౩౦౯ పుటములందును, రసరత్నాకర మంత్రఖండమందును జూడదగును. ౨.

శ్లో. కల్యాణవర్ణపదతాం వాగ్విద్యుదివబిభ్రతీ,
అభ్రాంతేషు సదాసార సంగిషుస్యాత్స్ఫురద్గుణా. ౩.

(కావ్యంబుసుందరమనుట వివేకులయందవెల్గునని జెప్పుచున్నాఁడు.)

టీ. కల్యాణవర్ణపదతాం-కల్యాణ= శుభములైన, వర్ణ = అక్షరములుగల. పదతాం = పదములభావమును, బిభ్రతీ=వహించుచుండెడి, వాక్ = కావ్యమందలి, పలుకు, సదా=ఎల్లపుడు, సారసంగిషు=గుణగ్రాహకులగు, అభ్రాంతేషు=భ్రాంతులు కానివారి (వివేకుల) విషయమందు, స్ఫురద్గుణా - స్ఫురత్ = వెలుగుచుండెడి, గుణా =శ్లేషాదిగుణములుగలదియై, విద్యుత్ =మెఱుమువలె, స్యాత్ =ప్రకాశించుచుండును.

అర్థాంతరము. కల్యాణవర్ణపదతాం - కల్యాణవర్ణ = బంగరువన్నెయొక్క, పదతాం = ఆశ్రయభావమును, బిభ్రత్ = ధరించుచున్నదియై, సదాసారసంగిషు = శ్రేష్ఠములగు జల్లులనుపొందియుండెడి, అభ్రాంతేషు=మేఘములందు, స్ఫురద్గుణా- స్ఫురత్ = ప్రకాశించుచుండు, గుణా= పచ్చవన్నెగల, విద్యుత్ = మెఱుమువలె, స్యాత్ = ప్రకాశించుచుండును.

తా. బంగరుఛాయలఁ దురంగలించు మెఱుంగుతీవెలు మేఘములపై నెప్పగిది పచ్చనిరంగులచే వెలుంగుచుండునో అప్పుడువున మంచియక్షరంబుల పదంబులతోఁ గూడిన సత్కావ్యములు ఎల్లపుడు గుణగ్రాహకులగు వివేకులయందు శ్లేషప్రసాద మాధుర్యాది గుణములతోఁ గూడినవియై ప్రకాశించును. ౩.

శ్లో. గూఢభావాస్పదత్వేన యదనాదేయవద్భవేత్,
సారస్వతామృతం సర్వే కవయ స్తన్నజానతే. ౪.

(ఇపుడు వివేకు లనేకులు గలుగుటలేదని జెప్పుచున్నాడు.)

టీ. యత్ = ఏ, సారస్వతామృతం - సారస్వత = సరస్వతీసంబంధమైన, అమృతం=కావ్యామృతము, గూఢ=రహస్యమైన, భావ=అభిప్రాయమునకు, ఆస్పదత్వేన = ఆశ్రయమగుటచే, అనాదేయవత్ =గ్రహింపఁగూడనియట్లు, భవేత్ = అగునో, తత్ =ఆసారస్వతామృతమును, కవయః = విద్వాంసులు, సర్వే = అందఱు, నజానతే= తెలియరు.

అర్థాంతరము. యత్ = ఏ, సారస్వతామృతం= సరస్వతీనదీసంబంధమైన నీరు, గూఢభావాస్పదత్వేన - గూఢభావ = రహస్యముగాలోపల నే ప్రవహించుచుండి గనఁబడకుండుటకు, ఆస్పదత్వేన = ఆధారమగుటచే, అనాదేయవత్ =నదీ సంబంధముకానిదివలె భవేత్ =అగునో, తత్ =అట్టి సరస్వతీనదీజలమును, సర్వేకవయః= అన్నిజలపక్షులు, నజానతే = తెలియజాలవు.

తా. గుప్తగామినియైన సరస్వతీనదియొక్క జలమును కొంగలు మొదలగునన్ని జలపక్షులు దెలిసికొనక హంసలు మొదలగు కొన్నిమాత్రమేరీతి దెలిసికొనుచున్నవో యవ్విధమున గూఢములైన రసభావాదులను శ్లేషాదిగుణములుగల కావ్యామృతమును సామాన్యవిద్వాంసులందఱు దెలిసికొనరనియుచక్కనిపండితులుకొందరుమాత్రమే తెలిసికొందురనియుభావము. అనగా రహస్యమైనశ్లేషాదిగుణములుగల నాకావ్యముసామాన్యపండితులకు దెలియదనుట. ఇచట సరస్వతీనది యన్నినదులవలె ప్రవహింపక గంగాయమునలలో నంతర్భూతమై ప్రవహించుచున్నదని పురాణప్రసిద్ధము. ౪.

శ్లో. స ఏవ కేవలః కర్ణః శ్రేయానంగేషుగణ్యతే,
యఃకుండలస్యవహనా త్త్యాగేనైవప్రకాశతే. ౫.

(విద్వాంసులనేకులుండినను దాతలల్లుండరని జెప్పుచున్నాఁడు.)

టీ. యః = ఎవఁడు, కుండలస్య = సూర్యదత్త కర్ణాభరణముయొక్క, వహనాత్ =ధారణమువలన, ప్రకాశతే=శత్రువిజయముచే వెలుంగునో, త్యాగేన = విడుచుటచేత, నైవప్రకాశతే=ప్రకాశింపఁడో, (లేక, కుండలస్యవహనాత్ =కర్ణభూ

షణధారణమునకంటె, త్యాగేనైవ=దానినివిడుచుటచేతనే, ప్రకాశతే=వెలుగుచున్న వాఁడో, సః=అట్టి, కేవలః=ఒకఁడైన, శ్రేయాన్=ఔదార్యముచే శ్రేష్ఠుఁడైన, కర్ణఇవ =కర్ణుఁడే, అంగేషు=అంగదేశమందు, గణ్యతే=ఎన్నఁబడుచున్నాఁడు.

అర్థాంతరము. యః=ఏచెవి, కుండలస్య=కర్ణాభరణముయొక్క, వహనాత్=ధారణమువలన, ప్రకాశతే=వెలుగుచున్నదియో, త్యాగేసతి=విడువగా, నైవప్రకాశతే=వెలయదో, సః=అట్టి, కేవలః=ముఖ్యమైన, కర్ణఏవ=చెవియే, అంగేషు=అవయవముల మధ్యమందు, ప్రకాశతే=వెలుగుచున్నది.

తా. సకల శరీరావయవములును జెవిపోగులవలననెట్లు మిక్కిలి ప్రకాశించుచున్నదో, యవ్విధమున దాతలగువారనేకులుండినను దాను జనించినపుడు సూర్యునిచే నియ్యబడిన సహజములైన కవచకుండలములుగల కర్ణుడు ఇంద్రునిచే యాచింపఁబడిన వాఁడై తనకు జయము నొసంగుచు నలంకారమైయుండు కర్ణకుండలములను ఇంద్రునికి దానముచేసిన యారాధేయుఁడొకఁడే అంగదేశమందు ప్రసిద్ధుఁడైనవాడు.

పూర్వమున పాండురాజపత్నియైన కుంతిదేవి తనచిన్ననాఁడు దుర్వాసుఁడను మునినారాధించుచు ప్రసన్నుఁడగు నామునివలన నొకమంత్రమునుబడసి యామంత్ర మహిమ నెఱుంగవేడి సూర్యునిన్ బిలిచిన నాతఁడాయమ్మకోర్కెనెరవేర్పగా గర్భిణియైన యాకుంతి సిగ్గుచేతను భయముచేతను తాఁగనినశిశువును నదియందుపారవైచి చనినంత సూర్యదత్తకవచకుండలములచే వెలింగెడి యక్కుమారుడు సూతుడనువానిచే జిక్కి రాధయను నతనిభార్యకుపుత్రుడై రాధేయుడనన్ బరగి దుర్యోధనునింటఁ బెరిగి యర్జునునకు విరోధియైనందున నింద్రుడు తనకొమరుడగు నర్జునునకు శుభము కలుగుటకై జయప్రదమైన యాకుండలములను వేడినప్పుడు దానినిచ్చుటచే కర్ణునకు మహాదాత యనుపేరు గలిగెనని భారతకథను దెలియవలయును. ౫.

శ్లో. వసన్నప్యవదాతానాం ద్విజానాంసవిధేసదా,
రాగానుబంధమధమో నకదాచిద్విముంచతి. ౬.

టీ. అధమః=నీచుఁడు, అవదాతానాం=పరిశుద్ధులైన, ద్విజానాం=బ్రాహ్మణక్షత్రియవైశ్యులయొక్క, సవిధే=సమీపమందు, సదా=ఎపుడును, వసన్నపి=ఉండువాఁడైనను, కదాచిత్=ఒకానొకప్పుడును, రాగానుబంధం=విషయాసక్తిసంబంధమును, నవిముంచతి=విడువడు.

అర్థాంతరము. అధరః=పెదవి, అవదాతానాం=తెల్లనైన, ద్విజానాం=దంతములయొక్క, సవిధే=చెంగట, సదా=ఎప్పుడును, వసన్నపి = ఉండునదియైనను, రాగానుబంధం=ఎఱ్ఱదనముతోటిసంబంధమును, కదాచిత్ = ఒకానొకప్పుడును, నవిముంచతి=విడువదు.

తా. నీచుడగువాడు పరిశుద్ధులైనబ్రాహ్మణాదుల సమీపమందుసదావాసము చేయుచునుండినను తెలుపువన్నెగల పండ్లసమీపమందుండు పెదవి యెవ్విధమున దన యెఱ్ఱదనమును విడువదో అవ్విధమున దనవిషయాసక్తినివిడువజాలడు. ఇట్లనుటచే సహవాసమువలన గుణములు వేరగుననుమాటయబద్ధమనియు స్వభావగుణము నెప్పుడు విడువడనియుభావము. ౬.

శ్లో. అలకాశ్చఖలాశ్చైవ మూర్ధ్నిభీరుజనైర్ధృతాః,
ఉపర్యుపరిసత్కారే ప్యావిష్కుర్వంతివక్రతాం. ౭.

టీ. భీరుజనైః=స్త్రీజనులచే, మూర్ధ్ని=శిరస్సునందు, ధృతాః = ధరింపబడిన, అలకాశ్చ=ముంగురులును, ఉపర్యుపరి=పైపైన, సత్కారేఽపి = తైలాదులచేనుపచారము లు గలుచుండినను, వక్రతాం=వంకరదనమును, ఆవిష్కుర్వంతి=గలుగజేయుచున్నవి.

అర్థాంతరము, ఖలాశ్చ = దుర్జనులును, భీరుజనైః = భయపడెడిజనములచేత మూర్ధ్ని=శిరస్సునందు, ధృతాఅపి= ధరింపబడినవారైనను, ఉపర్యుపరి = పైపైన, సత్కారేఽపి=ధనాదులచే నుపచారము గలుగుచుండినను, వక్రతాం = దుష్టభావమును, ఆవిష్కుర్వంతి=ప్రకటించుచున్నారు.

తా. చెలులచేత నూనె మొదలగువానిచే నుపచరింపబడిన తలయందలి ముంగురులేలాగు దమవక్రభావమునువిడువవో అట్లే దుష్టులగువారు భయపడువారిచే నమస్కరింపబడినవారై ధనాదులచే నాదరింపబడినవారైనను తమస్వభావమును దౌర్జన్యమును మానరు. ౭.

శ్లో. గుణానార్తింపరాంనీత్వా ధనినోధన్వినోయథా,
నిఘ్నంతిహృదయందృప్తా విసుషాంవిద్విషామివ. ౮.

టీ. ధనినః=ధనముగలవారు, దృప్తాఃసంతః=గర్వించినవారై, గుణాన్=వినయాదిగుణములను, పరాం=హెచ్చైన, ఆర్తిం=పీడను, నీత్వా=పొందించి, ధన్వినో

యథా=విలుకాండ్రవలె, విదుషాం=విద్వాంసుల, హృదయం=మనసును, విద్విషాం = శత్రువులయొక్క, హృదయమివ=ఎదనువలె, నిఘ్నంతి=తల్లడింప జేయుచున్నారు.

అర్థాంతరము. ధన్వినః=విలుకాండ్రు, దృష్టాన్నంతః=రణలాభముచే హర్షము గలవారై, గుణాన్=అల్లెత్రాళ్లను, పరాం=శ్రేష్ఠమైన, ఆర్తిం=వింటికొప్పును, నీత్వా=పొందించి,ధనినోయథా=ధనవంతులువలె, విద్విషాం=శత్రువులయొక్క,హృదయం= ఎదను, విదుషాం=విద్వాంసులయొక్క, హృదయమివ=మనస్సునువలె, నిఘ్నంతి= కొట్టుచున్నారు.

తా. యుద్ధాపేక్షగల విలుకాండ్రు తమధనుస్సుల కొప్పులందు అల్లెత్రాళ్లను బొందించి శత్రువులహృదయములను భేదించునటువలె, ధనవంతులు గర్వించినవారై వినయాదిసద్గుణములను నశింపజేసి విద్వాంసుల మనస్సులను వ్యథపరచుచున్నారు. ౭.

శ్లో. కృపాణేనకథంకారం కృపణస్సహగణ్యతే,
పరేషాందానసమయే యస్స్వకోశంవిముంచతి. ౮.

టి. యః=ఏకృపాణము (కత్తి) పరేషాం=ఇతరులయొక్క, దానసమయే = విదారణసమయమునందు, స్వకోశం = తనయొరను, విముంచతి = విడుచుచున్నదో (అట్టి కత్తి) పరేషాం=ఇతరులకు, దానసమయే=ఇచ్చెడివేళలో, స్వకోశం=తనధన సముదాయమును ఇయ్యని, కృపణః = లోభి, కృపాణేన=కత్తితోడ, కథంకారం= ఎవ్విధమున, గణ్యతే=ఎన్నబడును, (అనగా గౌరవింపఁబడదు.)

తా. పరులను ఖండించుసమయమందు తనకోశమును(యొరను)విడుచుచుండు కృపాణము (కత్తి) తోడ, పరదాన సమయమందు తనకోశమును (లిబ్బిని) వదలని కృపణుడు (లోభి), సరిగాడు. ప్రాణనాశకమైన కత్తికంటె లోభివాడు నీచుడు.

శ్లో. దృఢతరనిబద్ధముష్టేః కోశనిషణ్ణస్యసహజమలినస్య,
కృపణస్యకృపాణస్యచ కేవలమాకారతోభేదః. అని గ్రంథాంతరము. ౯.

శ్లో. మూర్ఖాశ్చముకురాశ్చైవ భృశంభూత్యవలేపినః.
పరేషాంనురూపాణి విపర్యాసేనగృహ్ణతే. ౧౦.

టీ. మూర్ఖాః=తెలియనివారు, భృశం=మిక్కిలి, భూత్యవలేపినః, భూతి = సంపదచేత, అవలేపినః=గర్వముగలవారై, పరేషాం=ఇతరులయొక్క, రూపాణి=స్వభావములను, విపర్యాసేన=వ్యత్యాసముచేత, గృహ్ణతేనను = అవశ్యకముగా దెలియుచున్నారు.

అర్థాంతరము. ముకురాశ్చ=అద్దములును, భృశం=మిక్కిలి, భూత్యవలేపినః= భూతి=భస్మముచేత, అవలేపినః=పూతగలవియై, పరేషాం= ఇతరుల, రూపాణి=ఆ కారములను, విపర్యాసేన=వ్యత్యాసముచేత, గృహ్ణంతేనను=గ్రహించుచున్నవిగదా.

తా. గాజుబిల్లలు భస్మముమొదలగువానిచే పూయబడినవియై ఇతరుల యా కారములను దారుమారుగా నెట్లు గ్రహించుచున్నవో యవ్విధమున మూర్ఖులగువారు ఐశ్వర్యమదముగలవారై పరులసుగుణములను దుర్గుణములుగా భావింతురు. ౧౦.

శ్లో. జాడ్యం హ్రీమతిగణ్యతే వ్రతరుచౌ దంభశ్శుచౌ కైతవం,
శూరే నిర్ఘృణతా మునౌ విమతితా దైన్యం ప్రియాలాపినీ,
తేజస్విన్యవలిప్తతా ముఖరతా వక్తర్యశక్తిస్థిరే,
తత్కో నామ గుణో భవేత్స గుణినాం యో దుర్జనైర్నాంకితః.

ఇట దీని ననుసంధింపవలయును.

శ్లో. మధువ్రతాశ్చ మూర్ఖాశ్చ రజసా రూక్షతాంగతాః,
నిత్యమాక్రమ్య గృహ్ణంతి సారం సుమనసాం ముఖాత్. ౧౧.

టీ. మధువ్రతాః=తుమ్మెదలు, రజసా=పుప్పొడిచేత, రూక్షతాం = కాఠిన్యమును, గతాః=పొందినవియై, నిత్యం=ప్రతిదినమందును, ఆక్రమ్య= పుష్పములందుండి, సుమనసాం=పుష్పములయొక్క, ముఖాత్=కొనలనుండి, సారః = స్థిరాంశభూతమైన తేనెను, గృహ్ణంతి = అంగీకరించుచున్నవి.

అర్థాంతరము. మూర్ఖాశ్చ=మూర్ఖులును, రజసా = రజోగుణరూపమైన గర్వముచే, రూక్షతాం=అస్నేహభావమును, గతాః=పొందినవారై, నిత్యం=ఎప్పుడును, ఆక్రమ్య=విద్వాంసులనాక్షేపించి, సుమనసాం=పండితులయొక్క, ముఖాత్=సమీపము వలననుండి, సారం=శ్రేష్ఠమైనయర్థమును, గృహ్ణంతి=తెలియుచున్నారు.

తా. తుమ్మెదలు పుప్పొడిచే మృదుత్వమునువదలి పూవులందును వానియగ్రములవలననునుండి పూదేనె నెట్లు గ్రహించుచున్నవియో యాలాగుననే మూర్ఖులగువారు గర్వముచే విద్వాంసులనాక్షేపించుచు వారిదగ్గరనుండి సరియైనయర్థములను గ్రహించుచున్నారనిభావము. ౧౧.

శ్లో. ద్విజేంద్రోఽపి కలాఢ్యోఽపి కామచారీ భవంత్సదా,
నిత్యం నిమజ్జన్నప్యబ్ధౌ నాంతశ్శుద్ధో భవత్యలం. ౧౨.

టీ. సదా=ఎల్లప్పుడును, కామచారీభవన్ = విచ్చలవిడిదిరుగువాడు, ద్విజేంద్రోఽపి=బ్రాహ్మణశ్రేష్ఠుడైనను, కలాఢ్యోఽపి=విద్వాంసుడైనను, నిత్యం=నియత

ముగా, అబ్ధౌ=సముద్రమందును నదిమొదలగు వానియందును, నిమజ్జన్నపి=స్నానముజేయువాడైనను, అంతః=మనసున, అలం=మిక్కిలి, శుద్ధః=పవిత్రుడు, నభవతి=కాడు.

అర్థాంతరము. సదా=ఎప్పుడును, కామచారీ=అడ్డములేని గమనముగలవాడు, భవన్=అగుచు, కలాఢ్యోఽపి - కలా=పదియాఱుకళలచే, ఆఢ్యోఽపి=సంపూర్ణకిరణములుగలవాడైనను, ద్విజేంద్రోఽపి-ద్విజ=బ్రాహ్మణులకు, ఇంద్రోఽపి=పౌర్ణమాసాది యజ్ఞకారణముచే రాజైనను (సోమోఽస్మాకం బ్రాహ్మణానాగ్ంరాజా అను శ్రుతిచే చంద్రుడు బ్రాహ్మణులకు దొరయని తెలియవలయును) నిత్యం=నియతముగా, అబ్ధౌ=సముద్రమందు, నిమజ్జన్నపి=అస్తమయకాలమందు మునుగువాడైనను, అంతః=బింబమధ్యమందు, అలం=మిక్కిలి, శుద్ధః=నిర్మలమైనవాడు, నభవతి=కాడు.

తా. బ్రాహ్మణుడైనను సకలశాస్త్రములను దెలిసినవాడైనను వ్రతములాచరించుచు తీర్థములందు స్నానముజేయువాడైనను విచ్చలవిడిదిరుగుచుండెనేని, బ్రాహ్మణాధిపతియై యడ్డములేనిగమనముగలవాడై సంపూర్ణకలలతోగూడినవాడై యస్తమయకాలమందు సముద్రమందుమునుగుచుండెడిచంద్రునికి యెదయందెవ్విధమున కందునోచుచున్నదియో యవ్విధమున స్వేచ్ఛాచారియగువానికి చిత్తము పరిశుద్ధముగానుండదు ౧౨.

శ్లో. మహాప్రభంజనంప్రాప్య స్వాంతేషుకలుషీకృతాః,
ప్రతికూలంవిచేష్టంతే నీచాః కేఽపిజడాశయాః. ౧౩.

టీ. జడాశయాః=మందబుద్ధిగల, నీచాః=దుర్జనులు, మహాప్రభం = హెచ్చైనతేజస్సుగల, జనం=రాజు మొదలగుజనమును, ప్రాప్య=పొంది, స్వాంతేషు=మనస్సులందు, కలుషీకృతాః=పాపబుద్ధిగలవారై, ప్రతికూలం = అనుకూలము కానట్టుగా, విచేష్టంతే=వ్యాపించుచున్నారు.

అర్థాంతరము. నీచాః=అల్పములైన, కేఽపి=కొన్ని, జలాశయాః=చెఱువులు మొదలగునవి, (లడలకభేదముగనుక జడయనుచోట జలయని దెలియవలయును) మహాప్రభంజనం=పెద్దగాలిని, ప్రాప్య=పొంది, స్వాంతేషు=తమమధ్యభాగములందు, కలుషీకృతాః = కలగుండుగలవియై, కూలం = గట్టునుగుఱించి, విచేష్టంతే = వచ్చుచున్నవి.

తా. అల్పములగు చెఱువులు మొదలగునవి పెద్దగాలి సోకుటచేత మధ్యభాగములందు కలుషితములై దరుల నెవ్విధమున వ్యాపించుచున్నవో యవ్విధమున నీచులగువారు తేజస్సుగలరాజు మొదలగువారి యాశ్రయము సంపాదించి యందుచే గర్వితులై సాధువులగువారికి ప్రతికూలముగా ప్రవర్తింతురు. ౧౩.

శ్లో. దత్వావారంజనాయస్వం దిక్షుగర్జంతియేముహుః,
తానుత్సేకవతః ప్రాప్య నందంతినవనీపకాః. ౧౪.

టీ. యే=యేదాతలు, దిక్షు=దిక్కులందుండు, జనాయ = యాచకజనమునకు, అవారంయథాతథా=తొందరలేనట్టుగా, స్వం=ధనమును,దత్వా=ఒసగి, ముహుః= పలుమారు, గర్జంతి=బెదరించుచున్నారో, ఉత్సేకవతః=గర్వముగల, తాన్ = ఆదాతలను, ప్రాప్య=దగ్గరి, వనీపకాః=యాచకులు, ననందంతి=సంతసించరు.

అర్థాంతరము. యే=యేమేఘములు, జనాయ=జనముకొఱకు (బ్రతుకుకొఱకు) స్వం=తనసంబంధమైన, వారం=నీరును, దత్వా=యిచ్చి, దిక్షు = దిక్కులందు, ముహుః=మాటిమాటికి, గర్జంతి=ఉరుముచున్నవో, ఉత్సేకవతః=వర్షముగల, తాన్=ఆ మేఘములను, ప్రాప్య=పొంది, నవనీపకాః=క్రొత్తకడపపుష్పములు, నందంతి=పూచుచున్నవి.

తా. దాతలగువారు తొందరలేనట్టుగా యాచకులకు తమద్రవ్యము నొసంగి తమకులోబడిన యాయాచకులను పరుషవాక్కులచే బెదరించినచో యాచకులు వారి దగ్గరచేరి సంతసింపరు; అనగా దానమిచ్చిన పిదప బెదరించరాదనిభావము.

మేఘములు విఘ్నములేకవర్షించి తమజలమును జనులబ్రతుకకైయిచ్చి గర్జించినచోఁకడపపుష్పములు పుష్పించును. కడపచెట్లు వానకాలమందు పుష్పించుచున్నవని కవిసమయసిద్ధము. ౧౪.

శ్లో. నిత్యమక్షిగతస్యాపి దుర్జనస్యాంజనస్యచ,
నలక్షయితుమాకార శ్శక్యస్స్వానుప్రవేశతః. ౧౫.

టీ. నిత్యం=ఎల్లప్రుడును, అక్షిగతస్య=దృష్టివిషయమునుబొందిన, దుర్జనస్య=నీచునియొక్క లేక (అక్షిగతస్య=ద్వేషింపదగిన, దుర్జనస్య=దుష్టునియొక్క,) ఆకారః= ఆకృతి, లేక(వ్యాపారము,) లక్షయితుం=తెలియుటకు, నశక్యః=సాధ్యకాదు (అథవా=స్వానుప్రవేశతః=స్వ=తనవారియందు, అనుప్రవేశతః=వెంబడించుటవలన తెలియుటకు సాధ్యముకాదు.)

అర్థాంతరము. నిత్యం=ఎల్లకాలమును, అక్షిగతస్య=స్త్రీలకంటినిబొందిన, అంజనస్య=కాటుకయొక్క, ఆకారః=స్వరూపము, స్వానుప్రవేశతః-స్వ=తననేత్రముల యొక్క, అనుప్రవేశతః=ప్రవేశకారణమువలన, లక్షయితుం=చూచుటకు, నశక్యః= సాధ్యముకాదు.

తా. నిత్యము స్త్రీలకన్నులలోనుంచబడు కాటుక యెవ్విధమున ఆస్త్రీలకంటికి కానబడదో యట్లు కంటికెదురుగనుండి ద్వేషింపదగిన నీచుని ద్రోహవ్యాపారమును గనుగొనుటకు శక్యముకాదు. కంటిచే నెదురుగనుండు పదార్థములను చూచుటకు సాధ్యమగునట్లు ఆకంటియందుండు వస్తువునుజూచుటకు కాదనునది ప్రసిద్ధము. తనకు మిత్రునివలె కనబడుచు నంతరంగమందు ద్రోహముచేయువారిని గాంచుటకు దరముగాదనుట. ౧౫.

శ్లో. లక్షయిత్వైవలుబ్ధేశాః కించిద్రూపంభయాపహం,
మార్గణానాంప్రవర్తంతే క్షేపాయానపరాధినాం. ౧౬.

టీ. లుబ్ధేశాః=లోభులగుదొరలు, మార్గణానాం=యాచకులయొక్క, భయాపహం=భయమునుబోగొట్టునట్టి, రూపం=సౌమ్యాకారమును, కించిత్=కొంచెముగా, లక్షయిత్వైవ=చూపించియే, అనపరాధినాం=అపరాధులుకానియట్టి, మార్గణానాం=యాచకులయొక్క, క్షేపాయ=ఆక్షేపములకు, ప్రవర్తంతే=ఉద్యమించుచున్నారు.

అర్థాంతరము. లుబ్ధేశాః=శ్రేష్ఠులైన వేటకాండ్రు, భయాపహం=భయమును బోగొట్టెడి, కించిద్రూపం = ఆవులుమొదలగువానిచే కప్పబడిన తమయాకారమును, లక్షయిత్వా=కనబఱచి, అనపరాధినాం=లక్ష్యములను (గుఱిని) భేదించునట్టి, మార్గణానాం=అంబులయొక్క, క్షేపాయ=విడుచుటకు, ప్రవర్తంతే=తొడగుదురు.

తా. వేటకాండ్రగు బోయలు మృగములనుజంపుటకై యాకులు మొదలగువానిచేత తమయాకారమును మఱుగుపఱచిగుఱిపెట్టి మృగములకై యమ్ములనేయువిధమున లోభులగు రాజులు యాచకులభయము నపహరించునట్టి సుందరాకారమును గనబఱచి అపరాధులుకానట్టి యాచకుల నాక్షేపింతురు. ౧౭.

శ్లో. నీతోఽప్యభ్యంతరత్వేన జనైః ప్రాణసమానతాం,
ఖలోవాయురివాటోపో దుర్గ్రాహస్స్పర్శనంవినా. ౧౮.

టీ. అభ్యంతరత్వేన=లోపలనుండు కారణముచే, జనైః=సాధుజనులచేత, ప్రాణసమానతాం=ప్రాణములతో సమానభావమును, నీతోఽపి=పొందింపబడినవాఁడైనను ఖలః=నీచుడు, స్పర్శనంవినా=బానమునువిడిచి, అటోపః=దుష్టస్వభావముగలవాఁడై, దుర్గ్రాహః=తెలిసికొనదగని వాడుగనున్నాడు.

అర్థాంతరము. అభ్యంతరత్వేన=శరీరములోపలనుండు కారణముచే, జనైః= మనుష్యులచేత, ప్రాణసమానతాం=ప్రాణవాయువుయొక్క యము సమానభావమువుయొక్క

యుభావమును, నీతోపి=పొందింపబడినదియైనను, అరూపః=రూపములేనిదియై, స్పర్శనం వినా=స్పృశించుగుణమునువిడిచిన, వాయురివ=గాలివలెనే, దుర్గ్రాహః=పట్టుటకుదగని వాడగుచున్నాడు.

తా. నీచుడగువాడు మిత్రునివలెనే లోబడినవాడై యుండుటచే సాధుజనుల చేత ప్రాణములకుసమానముగా నెన్నబడినవాడైనను కొంచెమైనను దానగుణములేక శరీరములో ప్రాణవాయువనియు సమానవాయువనియు పేర్కొనంబడి రూపరహితమై స్పృశించుగుణములేని వాయువువలె గ్రహించుటకు యోగ్యుడుకాడు.

"రూపరహిత స్పర్శవాన్ వాయుః" అనియుండుటచే వాయువునకు రూపములే కున్నను స్పర్శగుణముకలదు; దుర్జనునకు స్పర్శ (ఈవి) గుణములేనందున వాయువున కంటెదుర్గ్రాహుడనిభావము. ౧౪.

శ్లో. ప్రియార్థతృష్ణామాపాద్య విప్రలంభేనఖేదయన్,
వినాపివిగ్రహంలోకాన్ కామవద్బాధతేఖలః. ౧౫.

టీ. ఖలః=నీచుడు, విగ్రహంవినా=కలహములేకున్నను, ప్రియార్థతృష్ణాం= ఇష్టమైనధనాశను, ఆపాద్య=కలిగింపజేసి, విప్రలంభేన = విపరీతముగా పలుకుటచేత, లేకవంచనచేత, లోకాన్=జనులను, ఖేదయన్=దుఃఖమునొందింపజేసెడి, కామవత్ = కోర్కెగలవానివలె, బాధతే=పీడించుచున్నాడు.

అర్థాంతరము. విగ్రహంవినా=శరీరమునువిడిచి, ప్రియార్థతృష్ణాం=ప్రియా = ప్రియురాలియొక్క, అర్థ=ప్రయోజనముయొక్క, తృష్ణాం=అభిలాషను, ఆపాద్య = కలుగజేసి, విప్రలంభేన=వియోగముచేత, లోకాన్=కాముకజనులను, ఖేదయన్ = గాసిపఱచుచుండెడి, కామవత్=మన్మథునివలె, బాధతే=సాధుజనులను బాధించు చున్నాడు.

తా. దుష్టుడగువాడు కలహింపకయుండియు ఇష్టమైనధనాదులందాశగలుగ జేసివ్యత్యాసముగాపలుకుటచేతగాని వంచనచేతగాని సాధుజనులను,శరీరములేక ప్రియు రాండ్రయందాశగలిగించి యట్టిప్రియాంగనలను విడిచియున్న కాలమున కాముకజను లను బాధపఱచుకామునిన్ బోలి బాధించుచున్నాడు. ౧౫.

శ్లో. పురుషావివరంప్రాప్య కేఽప్యలక్షితసంభవాః,
దూషయంతి మహావంశాన్ మౌక్తికాన్ఘుణా ఇవ. ౧౬.

టీ. అలక్షితసంభవాః-అలక్షిత=తెలియరాని, సంభవాః=పుట్టుకగల, కేఽపి=కొందఱైన, పురుషాః=మనుష్యులు, వివరం=రంధ్రమును (అనగాదోషసమయమును) ప్రాప్య=పొంది (చూచి) మహావంశాన్=గొప్పకులమందు బుట్టినవారిని, ముఖే=మొగమునందు, తీక్ష్ణాస్సంతః=పరుషవచనములుగల వారగుచు, దూషయంతి = మానము పోగొట్టెదరు.

అర్థాంతరము. అలక్షితసంభవాః=తెలియబడనిపుట్టుకగల, ముఖే=మొగమందు, తీక్ష్ణాః=కాఠిన్యముగల, వివరం=రంధ్రమును, ప్రాప్య=పొంది, మహావంశాన్=పెద్ద వెదుళ్ళను, ఘుణాఇవ=కట్టెలలోని పురుగులవలె, దూషయంతి=చెఱచుచున్నారు.

తా. ఇట్టివంశమునందె బుట్టినవారని దెలియుటకుగాకనుండు కొందఱుదుష్టులు మంచికులముందుబుట్టిన గొప్పవారిని సమయముగనిపెట్టి వెదుళ్ళలోనుండుపురుగులెట్లు గూఢముగాపుట్టి రంధ్రములవలన మెల్లగాలోపలప్రవేశించి మొనగలముఖములుగలవియై యావెదుళ్ళను జెఱచుచున్నవో అవ్విధమున గొప్పవారిని పరుషవచనములచేత నిందించుచున్నారు. ౧౯.

శ్లో. అదాక్షిణ్యాదతీవోగ్రాః పవనాఇవదుర్జనాః,
గురూనపిప్రతిక్షేప్తుం ప్రయతంతేక్షమాభృతః. ౨౦.

టీ. దుర్జనాః=నీచులు, అదాక్షిణ్యాత్=సరళభావములేనందున, అతీవ=మిక్కిలి, ఉగ్రాః=కోపముగలవారై, క్షమాభృతః=శాంతమునువహించియుండు, గురూనపి=గురువులనుకూడ, ప్రతిక్షేప్తుం=ఆక్షేపించుటకు, ప్రయతంతే = ప్రయత్నించుచున్నారు.

అర్థాంతరము. అదాక్షిణ్యాత్, దక్షిణదిక్కునందు పుట్టకుండుటవలన, ఉగ్రాః=సహింపుటకుశక్యముగాకయుండు, గురూన్=గొప్పదైన,క్షమాభృతః=భూధరములను (కొండ) ప్రతిక్షేప్తుం=కదలించుటకు సమర్థములైన, పవనాఇవ=వాయువులవలెనే, ప్రయతంతే=ప్రయత్నించుచున్నారు.

తా. దక్షిణదిశయందుపుట్టక పెద్దకొండలనుకూడా పొర్లించుటకు సమర్థములైన వాయువులవలె చక్కనిస్వభావములేక కోపముగలిగిన దుష్టులు గొప్పవారగు నాచార్యులనుకూడా నిందింతురు. ౨౦.

శ్లో. దుర్జనైశ్ఛిద్రరేషైశ్చ మలినైస్సుమనోగణః,
ఆత్తగంధోఽపిసహజం సర్వాత్మనాపిముంచతి. ౨౧.

టీ. మలినైః=పాపముచేదూషింపబడిన, దుర్జనైః = తెలివితేని, లేక కొంచెము తెలివిగలపురుషులచేత' ఆత్తగంధోఽపి = తిరస్కృతుడైనను, (ఆత్తగంధస్తిరస్కృతః; అని అమరము.) సుమనోగణః=విద్వాంసులసముదాయము, సహజం=కూడబుట్టినట్టి, మార్దవం=మెత్తనిభావమును (దయను) నవిముంచతి=విడువదు.

అర్థాంతరము. మలినైః=నల్లనైనట్టి, ద్విరేఫైః = తుమ్మెదలచేత, ఆత్తగంధోఽపి ఆత్త=స్వీకరింపబడిన, గంధోఽపి - పరిమళముగలదియైనను, సుమనోగణః=పూవుల సముదాయము, సహజం=తనంతటనేగలిగిన, మార్దవం=మెత్తనిదనమును, నవిముంచతి =విడువదు.

తా. తుమ్మెదలచేత గ్రహింపబడిన పరిమళముగలదియైనను పుష్పము లెవ్విధమున తనమృదుభావమును విడువదో యవ్విధమున పండితుఁడగువాడు పాపులగు దుర్జనులచే తిరస్కృతుడైనను తన సాధుత్వమును విడువడు. ౨౧.

శ్లో. గంభీరంచప్రసన్నంచ ధనినోమానసంమహత్,
ద్విజానాముపకారాయ శుచీనాంకేననిర్మితం. ౨౨

టీ. గంభీరం = చపలాదిదోషములేనిదియు, ప్రసన్నం = కోపములేనిదియు మహత్=సమానమానములేనిదియునగు, ధనినః=ధనవంతునియొక్క,మానసం=మనస్సు శుచీనాం=మనసుచేతను గృత్యముచేతను బరిశుద్ధులైన,ద్విజానాం=బ్రాహ్మణులయొక్క ఉపకారాయ=దానలక్షణమైనయుపకారముకొఱకు, కేన=ఏపురుషునిచే (లేక బ్రహ్మచేత,) నిర్మితం=చేయబడెను? (శ్లో॥ బ్రహ్మానిలార్కేషు అని అ.) అనఁగాతనంతన గల్గిదనిభావము.

అర్థాంతరము. ధనినః=కుబేరునియొక్క, గంభీరం= సంపూర్ణమైన, ప్రసన్న =నిర్మలమైన, మహత్=విశాలమైన, మానసం= మానససరోవరము, శుచీనాం=తెల్లనైనట్టి, ద్విజానాం=పక్షులయొక్క, అనగా హంసలయొక్క, ఉపకారాయ=ఆశ్రయలక్షణమైన యుపకారముకొఱకు, కేన=ఏపురుషునిచేత, (అథవా బ్రహ్మచేత,) నిర్మితం=నిర్మింపబడెను?

తా. ఎప్పుడు నిండియుండుటచే మిక్కిలి లోతుగలిగి నిడివిగలదియై తేటయగు నీటిచే మేటియై కుబేరసంబంధమై తెల్లనిపక్షులైన యంచలకుపకారమైయుండు మానససరోవరమువలె చాంచల్యాదిదోషరహితమై యసదృశమై పరిశుద్ధులైన బ్రాహ్మణులకుపకారమైన ధనవంతులమనస్సు ఏపురుషునిచేత నిర్మింపబడెనోయనుట. ఇచట(క)అ

శబ్దము బ్రహ్మకుపేరగుటచే ఏబ్రహ్మచే నిర్మింపబడెనోయనియుఁ జెప్పనచ్చును. ద్విజ శబ్దము పక్షికిని బ్రాహ్మణునకును పేరగును. అంచలు మానస సరోవరమందు వర్షకాలమున వసించుటయనునది కవిసమయసిద్ధము. ౨౨.

శ్లో. గుణినోవృత్తవిమలా మహావంశప్రసూతయః,
ముక్తామయాః ప్రకాశంతే నరాహారాఇవోజ్జ్వలాః. ౨౩.

టీ. గుణినః=వినయాదిగుణములుగలయట్టియు, వృత్తవిమలాః-వృత్త=మంచియాచారముచేత, విమలాః=పరిశుద్ధులైనట్టియు, మహావంశప్రసూతయః-మహావంశ=గొప్పకులమందు, ప్రసూతయః=పుట్టుకగలిగినట్టియు, ముక్తామయోజ్జ్వలాః-ముక్త=విడువబడినట్టియు,ఆమయ=రోగములేనట్టియు, నరాః=మనుజులు,ఉజ్జ్వలాః=మిక్కిలిప్రకాశముగా, ప్రకాశంతే=తేజరిల్లుచున్నారు.

అర్థాంతరము. గుణినః=సూత్రములుగలట్టియు, వృత్తవిమలాః=గుండ్రములును నిర్మలములునైనట్టియు, మహావంశప్రసూతయః - మహావంశ = గొప్పవెదుళ్ళయందు, ప్రసూతయః=పుట్టుకగలట్టియు, (కరీంద్రజీమూతవరాహశంబ మత్స్యాహిశుక్త్యుద్భవ వేణుజాని, ముక్తాఫలాని ప్రథితానిలోకే తేషాంచశుక్త్యుద్భవమేవభూరి. అనుటచే వెదుళ్ళయందుముత్తెములు పుట్టుట ప్రసిద్ధము.) ముక్తామయోజ్జ్వలాః=మిక్కిలిప్రకాశించుచుండెడి ముత్యములయొక్క, హారాఇవ = సరములవలె, ప్రకాశంతే = వెల్గుచున్నారు.

తా. మంచిగుణములును సదాచారమును పరిశుద్ధత్వమును, గొప్పవంగసమునందుద్భవమును రోగరాహిత్యమునుగల మనుష్యులు, దారములయందు గుండ్రమును తేటయును పెద్దవెదుళ్ళయందు జన్మమును ముక్తాఫల ప్రాచుర్యమునుగల కంఠసరములఁ బోలిపొలుచుచున్నారు. ౨౩.

శ్లో. సాధుసంతానభాజోయే సంతస్సంశ్రితనందనాః,
నతేముంచంతిపంచత్వే ప్యౌదార్యంస్వర్ద్రుమాఇవ. ౨౪.

టీ. సాధుసంతానభాజః - సాధు=ప్రశస్తమైన, సంతాన = కులమును, (లేక పుత్రులను) భాజః= పొందినవారు కనుకనే, సంశ్రితనందనాః - సంశ్రిత = పొందబడినట్టి, నందనాః= సంతసముగల, యే=యేసత్పురుషులుగలరో, తే=వారలు, పంచత్వేపి = మరణసమయమునందైనను, ఔదార్యం=దాతృత్వమును (అథవాగొప్పతనమును.) నముంచంతి=విడువరు.

అర్థాంతరము. సాధుసంతానభాజః-సాధు=ఎన్నదగిన, సంతాన=సంతానమను పేరుగల దేవవృక్షమును, భాజః=పొందినట్టియు, సంశ్రితనందనాః=ఆశ్రయింపబడిన నందనోద్యానముగలట్టియు, యే=ఏకల్పవృక్షములు గలవో, పంచత్వేఽపి=పంచసంఖ్యాత్వమందును, ఔదార్యం=దాతృభావమును, నముంచంతి=విడువవో, తే=అట్టి, స్వర్ద్రుమాఇవ=కల్పవృక్షములవలె (సాధుసంతానాది గుణములుగల సత్పురుషులు) నముంచంతి=విడువరు.

తా. సంతానమనుపేరుగల వృక్షమునుబొంది దేవేంద్రుని నందనోద్యానమందుండు అయిదు కల్పవృక్షములఁబోలె సత్పురుషులు పొగడదగిన కులముగలవారై యెల్లప్పుడు సంతోషించుచు తమయంత్యకాలమందైనను, అనగాకష్టకాలమందుకూడా, తమ గౌరవమైన దాతృభావమును విడువరు. ౨౪.

శ్లో. స్వయంఛేదముపేత్యాపి నరానామోదయంతియే,
భద్రశ్రియ స్తేజాయంతే స్వగోత్రస్యప్రసిద్ధయే. ౨౫.

టీ. యే=ఏనరులు, స్వయం=తాము, ఛేదం=నాశమును, ఉపేత్యాపి=పరులవలనబొందినయైనను, పరాన్=ఇతరులను, ఆమోదయంతి=సంతసింపజేయుదురో, తే=అట్టిపురుషులు, భద్రశ్రియః=మంచిసంపత్తుగలవారగుటయెకాక, స్వగోత్రస్య=తమకులముయొక్క, ప్రసిద్ధయే=ప్రఖ్యాతికొఱకు, జాయంతే=పుట్టుచున్నారు.

అర్థాంతరము. యే=ఏద్రుమాకులు, స్వయం=తాము, ఛేదం=సమసిపోవుటను, ఉపేత్యాపి=పొందినప్పటికిని, పరాన్=ఇతరులను, ఆమోదయంతి=సువాసనగలవారినిగాజేయుచున్నవో, తే=అట్టి, భద్రశ్రియః=గంధద్రుమాకులు, స్వగోత్రస్య-స్వ=తమ, గోత్రస్య=పర్వతమైన మలయముయొక్క, ప్రసిద్ధయే=ప్రఖ్యాతికొఱకు, జాయంతే=అవుచున్నవి.

తా. గంధద్రుమాకులు నరులచే నరుకబడి సానఱాళ్ళయందు నూరుటచే సమసిపోవుచున్నవైనను పరులకెవ్విధమున పరిమళమును గలుగజేయుచు తమ పుట్టినస్థలమగు మలయపర్వతమునకు ప్రసిద్ధి గలిగించుచున్నవో యాతీరున సత్పురుషులగువారు తమకు కష్టముగలిగినప్పటికిని పరులను సంతసింపజేయుచుండుటవలన సంపత్తుగలవారై తమవంశమునకు ప్రఖ్యాతినిగలుగజేయుదురు గంధద్రుమాకులు అంతటగలిగి యుండినను మలయపర్వతమునందే ప్రసిద్ధియగుట కవిసమయసిద్ధము.

ఇట్టిమలయాచలములు నాలుగున్నవనియు, అందు ఏలకులు, లవంగములు, జాజులు, మిరియములు, శ్రీగంధ వృక్షములుగలది యొకటియనియు; పగడపుఁబూవులు,

ముత్యములు,రత్నములగనులు,కర్పూరకదళికలుఁగలిగి యగస్త్యమునికియునికిపట్టై సమీపమునతామ్రపర్ణినదిగలిగి సింహములకు స్థానమైనది రెండవదియనియు; దేవతలకుస్థానమై, జనులకు రోగకరమై, యెప్పుడును ఫలపుష్పములుగలది మూడవదనియు; బంగరుకోటలు గలిగిరత్నఖచితములైన మందిరములచేనొప్పి వాకిటిగోపురములందు దేవేంద్రచిత్రితములై రావణాసురనకు స్థానమై కోకిలాలాపసుందరంబై చల్లనిగాలి యెల్లదిక్కులకుఁ గలిగించి లంకయనఁ బరగినదియె నాలవమలయమనియు అలంకారశాస్త్రింబులఁ గనంబడు.

శ్లో. కర్ణలంఘిగుణోత్కృష్టా వదాన్యాధన్వినోయథా,
నిష్ఫలాన్ నవిముంచంతి మార్గణాన్ సంగరేస్థితాః. ౨౬.

టీ. కర్ణలంఘిగుణోత్కృష్టాః-కర్ణ=చెవిని, లంఘి=పొందుచుండెడి, గుణ=వినయాదిసుగుణముయొక్క, ఉత్కృష్టాః=గొప్పతనముగల, (లేక రాధేయునిమీఱినదానగుణాధికులైన), వదాన్యాః=దాతలైనపురుషులు, సంగరే = సత్యమైనప్రతిజ్ఞయందు, స్థితాః=ఉన్నవారై, నిష్ఫలాన్=పేదలైన, మార్గణాన్=యాచకజనులను, నవిముంచంతి=విడువరు.

అర్థాంతరము. కర్ణలంఘిగుణోత్కృష్టాః=చెవినిదాటుచుండు అల్లెత్రాటియొక్క మిక్కుటముగల, సంగరే=యుద్ధమందు, మార్గణాన్=బాణములను, నిష్ఫలాన్=అలుగులులేనివానిని, ధన్వినో యథా = విలుకాండ్రవలె, (వినయాది సుగుణములుగల దాతలైనపురుషులు) నవిముంచతి=విడువరు.

తా. దాతలందు ప్రసిద్ధుడైన కర్ణునిమీఱుచుండెడి గుణాధిక్యముగలిగి సత్యప్రతిజ్ఞ గలిగిన దాతలు చెవివఱకు నీడ్వబడినయల్లెత్రాడుగలిగిన విలకాండ్రు అలుగులు లేని బాణముల నెవ్విధమున విడువరో యట్లు పేదలగువారినిచేవిడువరు. ౨౬.

శ్లో. ముంచంతశ్చాపలరుచింయేస్థితాఃపావనేపథి,
ఘనాఇవార్ద్రిహృదయాః ప్రథంతేతేదిగంతరే. ౨౭.

టీ. యే=ఏపురుషులు, చాపలే = చపలదోషమందు, రుచిం = ప్రీతిని, ముంచంతః=విడిచినవారై, పావనే=పరిశుద్ధమైన, పథి=మార్గమందు, స్థితాః=ఉన్నవారై, ఆర్ద్రిహృదయాః-ఆర్ద్రి = దయచేమెత్తనైన, హృదయాః = మనస్సుగలవారలో తే=వారలు, దిగంతరే=దిశలయందు, ప్రథంతే=కీర్తనీయులగుచున్నారు.

అర్థాంతరము. చాపలరుచిం=మెఱుపుతీవెలమించును, ముంచంతః = పుట్టించుచుండునట్టియు, పావనే=గాలిసంబంధమైన, పథి=మార్గమందు (అనగా ఆకాశమార్గ

ముందు) స్థితాః=ఉన్నట్టియు, ఆర్ద్రహృదయాః=నీటిచేతఁడిసినవియైన, ఘనా ఇవ= మేఘములవలె, దిగంతరే=దిక్కులందు, (చపలచిత్తులుగాని పరిశుద్ధకరుణార్ద్రహృదయులు) ప్రథంతే=ప్రఖ్యాతులగుచున్నారు,

తా. చాంచల్యదోషమును విడిచి పవిత్రమైనవృత్తియందుండు దయావంతులగు పురుషులు మెఱుఁగుతీవెలను వెలిబఱుచుచు వాయుమార్గమగు మింటవసించి జలభరితమైన హృదయముగల మేఘములవలెనే దిక్కులందు ప్రసిద్ధిని బొందుచున్నారు. ౨౬.

శ్లో. ఉదయంప్రాప్యతీక్ష్ణత్వా ద్దుష్ప్రేక్ష్యత్వముపేయుషః,
పాదాంతికే వసుమతో నహిమానీనిషీదతి. ౨౭.

టీ. మానీ=అభిమానముగల పురుషుడు, ఉదయం=ఔన్నత్యమును, ప్రాప్య= పొంది, తీక్ష్ణత్వాత్=క్రూరుడైయుండుటవలన, దుష్ప్రేక్ష్యత్వం = చూచుటకుగాని భావమును, ఉపేయుషః=పొందినట్టి, వసుమతః=ధనవంతునియొక్క, పాదాంతికే= చరణసమీపమందు, నహినిషీదతి=ఉండఁడు.

అర్థాంతరము, ఉదయం=పూర్వపర్వతమును, ప్రాప్య=పొంది,తీక్ష్ణత్వాత్ = వేడిగానుండుటవలన, దుష్ప్రేక్ష్యత్వం=చూచుటకసాధ్యత్వమును, ఉపేయుషః = పొందినట్టి, వసుమతః=కిరణములుగల సూర్యునియొక్క, పాదాంతికే=కిరణములదగ్గర, హిమానీ=మంచుగుంపు, ననిషదతి=ఉండదు.

తా. ఉదయపర్వతమునుబొంది మిక్కిలి వేడిమిగల కిరణములుగల సూర్యుని సమీపమందెవ్విధమున మంచు నిలువదో ఆపగిది నధికైశ్వర్యముగలిగి క్రూరుడై చూచుటకసాధ్యుడైన ధనవంతుని సమీపమందు మానవంతుడైన పురుషుడు నిలువడు. ఐశ్వర్యగర్వితుడైన వానివద్ద అభిమానముగలవాడు సూర్యునివద్ద మంచునిలువని యట్లు నిలువడనిభావము. ౨౭.

శ్లో. అసాద్యమందరాగోఽపి భుజంగేనాతిసంగమం,
తద్భోగాత్తుభ్రమన్కష్టం ప్రాప్నోతివిషమంతతః. ౨౮.

టీ. మందరాగోఽపి, మంద=కొంచెమైన, రాగోఽపి=విశ్వాసముగలవాడైనను, భుజంగేన=విటునితోడ. అతిసంగమం=మిక్కిలిసంబంధమును, ఆసాద్య=పొంది, తద్భోగాత్=తత్=ఆవిటునియొక్క, భోగాత్ =విషయానుభవమువలన, భ్రమన్= భ్రాంతిగలవాడై, తతః=అనంతరమందు, విషమం=అసహ్యమైన, కష్టం = నరకాదిదుఃఖమును, ప్రాప్నోతి=పొందుచున్నాడు.

అర్థాంతరము. తతః=విస్తారమైనట్టి, మందరాఽగోఽపి=మందరమను పేరుగల కొండయు, (క్రవ్వపుగొండ) భుజంగేన=వాసుకియనుసర్పముచేత, అతిసంగమం=మిక్కిలిసంబంధమును (అనగా చుట్టడమును,) ఆసాద్య=పొంది, తద్భోగాత్-తత్=ఆవాసుకి యొక్క, భోగాత్=శరీరమువలన, భ్రమన్=తిరుగుచు, విషమం=పాతాళరూపమైన, కష్టం=గహనమును, ప్రాప్నోతి=పొందుచున్నది. అనగా పొందెననుట.

తా. ఏపురుషుడైనను స్వభావముచే నల్పమైన యనురాగముగలవాడైనను విటపురుషులతోటి చెలిమిచే మోహయుక్తుడై మందపర్వతము వాసుకిచేచుట్టఁబడినదియై సముద్రమందు త్రిప్పబడి పాతాళమునంటినటుల మిక్కిలి కష్టమును బొందును. చెడ్డ సహవాసముచేత చెడ్డగుణములు గలుగుచున్నవిగాన బొజుగులతోటిచెలిమి తగదనుట.

పూర్వమందు దూర్వాసఋషి కోపమువలన దేవేంద్రునియైశ్వర్యమంతయు సముద్రమందుగలసిన దానిఁ గాంచి మరలంబడయుటకై దేవాసురులు సముద్రమునుజిలుకుటకు బ్రయత్నించి మందరపర్వతమును కవ్వముగాజేసి దానికివాసుకియను సర్పరాజును జుట్టి చిలుకగా నాకొండ పాతాళమువరకు పోయెనని పురాణప్రసిద్ధము. —౨౯.

శ్లో. జలాశయస్యహృదయే కామస్సోమఇవోదితః,
బహ్వీఃఖలుక్షపాఃప్రాప్తః క్షయంయాతినభోగతః. ౩౦.

టీ. జడాశయస్య=మందబుద్ధిగలపురుషునియొక్క, హృదయే = మనసునందు, ఉదితః=పుట్టినట్టి, కామః=విషయములందలియభిలాష, బహ్వీః=మిక్కిలియైనట్టి, క్షపాః=రాత్రులను, ప్రాప్తః=పొందినప్పటికిని (అనగా అనుభవింపబడినప్పటికిని) భోగతః=అనుభవహేతువువలన, క్షయం=నాశమును, నయాతి=పొందదు.

అర్థాంతరము. జలాశయస్య = సముద్రము యొక్క, హృదయే = మధ్యమందు, ఉదితః = పుట్టి, నభోగతః = ఆకాశమునుబొందిన, సోమః = చంద్రుడు, బహ్వీః=అనేకములైన, క్షపాః = రాత్రులను, ప్రాప్తోఽపి = పొందినవాడైనను = (అనగా ప్రకాశమానుడైనను), క్షయం=కలాహీనత్వమును, యాతి=పొందుచున్నాడు.

తా. సముద్రమధ్యమందుదయమై యాకాశమునుబొందిన చంద్రుడనేక రాత్రులందు ప్రకాశమానుడైనను కృష్ణపక్షరాత్రులందెవ్విధమున గళాహీనత్వమునుబొందునో అట్లు మందబుద్ధియగువాని హృదయమందు జనించిన కామవికారము అనేక రాత్రులు భోగించినను ఆభోగము వలన కామము నాశముకాదు. లకార డకారముల కభేదముగనుక జలాశయమనుచోట జడాశయ అనియునగును. కామాసక్తిగలవాడు

కామముచేతనే శాంతుడుకాడు. ఏలనగా మండుచుండు నగ్నిని శాంతపఱచవలయు నేని నీళ్ళచే చల్లార్పవలయునుగాని తైలాదులచే నార్పదరముగాదు. ౩౦.

శ్లో. క్షీణస్నేహానిశాంతేషు ముంచంత్స్వాంజనసంహతిం.
ఆత్మన్యాత్తరుచిర్యోగీ నిర్వాణంయాతి దీపవత్. ౩౧.

టీ. నిశాంతేషు= ఇండ్లుమొదలగువానియందు, క్షీణస్నేహః = మమకారహీనుడై, స్వాం=తనదైన, జనసంహతిం=పుత్రులుమొదలగు జనసమూహమును, ముంచన్ =విడుచుచునుండువాడై, ఆత్మని=పరవస్తువునందు, ఆత్తరుచిః=పొందబడినయాసక్తిగల, యోగీ=ధ్యాననిష్ఠుడగువాడు, నిర్వాణం = మోక్షమును, యాతి = పొందుచున్నాడు.

అర్థాంతరము, నిశాంతేషు-నిశా=రాత్రులయొక్క, అంతేషు = కొనలందు, అనగా ప్రాతఃకాలములందు, క్షీణస్నేహః - క్షీణ = నాశమైన, స్నేహః = తైలముగలట్టియు, స్వాంజనసంహతిం - స్వ = తనదియైన, అంజన = కాటుకయొక్క, సంహతిం=గుంపును, ముంచన్=విడుచునట్టియు, ఆత్మని= తనయందే, ఆత్తరుచిః - ఆత్త=సంకోచింపబడిన, రుచిః=తేజస్సుగల, దీపవత్ = దీపముబోలె, (గృహాదులను పుత్రాదులను విడిచినయోగి) నిర్వాణం=మోక్షమును, యాతి=పొందుచున్నాడు.

తా. వేకువయందు తైలములేనిదియై కొడియందు కాటుకను విడుచుచు వెలుగును తనయందె యణచుకొని నాశమునుబొందు దీపమువలె గృహాద్యాసక్తినివదలి పరమాత్మయందభిరుచిగలయోగి మోక్షమును బొందుచున్నాడు. ౩౧.

శ్లో. ప్రకృష్టజాతరూపశ్రీ ర్మానేనచమహత్తరః.
ఏకఏవమహార్హేషు భవేత్సర్వోత్తరోభువి. ౩౨.

టీ. ప్రకృష్టజాతరూపశ్రీః- ప్రకృష్ట = అధికమానట్లుగా, జాత = పుట్టినట్టి, రూప=స్వభావముయొక్క, (లేక సౌందర్యముయొక్క,) శ్రీః=కాంతిగలట్టియు, మానేన=అభిమానముచేత, మహత్తరః=మిక్కిలియధికుడైనట్టియు, ఏకః=ఒకడైన పురుషుడు, భువి=భూమియందు, మహార్హేషు=పూజ్యులందు, సర్వోత్తరః = సర్వోత్కృష్టుడుగా, భవేత్ =అగుచున్నాడు. గుణవంతుడు పూజింపదగినవాడని భావము.

అర్థాంతరము. ప్రకృష్టజాతరూపశ్రీః-ప్రకృష్ట=శ్రేష్ఠమైన, జాతరూప= బంగారుయొక్క, శ్రీః=నిగ్గుగలట్టియు, మానేనచ=మహత్పరిమాణముచేతను, మహత్తరః [illegible] ఉత్తరమేయనటి అలంకారము భువి=భూమియందు,

మహాశ్లేషు=మిక్కిలి వెలగలసొమ్ములలో, సర్వోత్తరః=అన్నిటిలో శ్రేష్ఠమైనది, భవేత్=అగుచున్నవి.

తా. మంచిబంగరుచే నిగ్గుగలిగి తూనికెయందు గొప్పదియై వెలగలుగువస్తువులలో మేటియైన నొకయాభరణమే తీరున అన్నిటిలోన మేటియైయుండునో అట్లే చక్కనిసౌందర్యముచేత లేక స్వభావముచేత దనరి యభిమానముగలిగిన యొకపురుషుడే భూలోకమందు పూజ్యులలో మిక్కిలి శ్రేష్ఠుడగును. ౩౨.

శ్లో. నిర్ముక్తభోగశుచితా క్షమయా మూర్ధ్ని సన్నతిః,
మహిమ్నా చాప్యహీనత్వం నహ్యశేషస్య విద్యతే. ౩౩.

టీ. నిర్ముక్తభోగశుచితా-నిర్ముక్త=చక్కగా విడువబడినట్టి, భోగ= సంగాదులచేత, శుచితా=పరిశుద్ధత్వము, క్షమయా=ఓర్పుచేతకూడిన, మూర్ధ్ని = శిరసునందు, సన్నతిః= అహంకారములేకయుండుటయు, మహిమ్నాచ = ప్రభావముచేతను, అహీనత్వం=నిండియుండుటయు, (ఇవియంతయు) అశేషస్య=ఎల్లవారికి, నవిద్యతే =గలుగదు. గుణవంతులు దొరకుటయరుదనిభావము.

అర్థాంతరము. నిర్ముక్తభోగశుచితా-నిర్ముక్త=పొరవీడినట్టి, భోగ=పడిగ చేత, శుచితా=వెల్లదనమును, క్షమయా=భూమిచేత, మూర్ధ్ని = తలయందు, సన్నతిః = నమ్రత్వమును, మహిమ్నా=భూధారణాదిగుణమహత్త్వముచేత, అహీనత్వం- అహి = సర్పములయొక్క, ఇనత్వం=దొరతనమును, (ఇవియంతయు) అశేషస్య= శేషసర్పము కానిదానికి, నవిద్యతే=కలుగదు.

తా, పొరయూడి తెల్లనైన పడిగెలును భూమినివహించియుండు సర్పరాజత్వము మొదలగు గుణాధిక్యమును ఆదిశేషుడను సర్పమునకొకనికే యేవిధమున గలిగియున్నదో, అట్లే విషయాసక్తియు గర్వమునులేక, ఓర్పు మొదలగుసద్గుణములు అందఱికి గల్గియుండక యొకొకనికే గలిగియుండును. ౩౩.

శ్లో. అమందతరవార్యస్త్రధారాహతమహీభృతః,
చిత్రచాపధరావీరా విద్యోతంతేఘనా ఇవ. ౩౪.

టీ. అమందతర...భృతః-అమందతర=మిక్కిలితీక్ష్ణమైన, వారి = నిరోధించుస్వభావముగల, అస్త్ర=ఆయుధములయొక్క, ధారా=వాడిచేత, హత = కొట్టబడిన, మహీభృతః=రాజులుగల (లేక అమంద=తీక్ష్ణమైన, తరవారి=ఖడ్గముయొక్కయు, అస్త్ర=ఆయుధముయొక్కయు, ధారా = వాడిచేత, హత=కొట్టబడిన, మహీభృతః

= రాజులుగలట్టియు), చిత్రచాపధరాః-చిత్ర=పలువన్నెలుగల, చాపధరాః = విండ్లనుధరించునట్టి, వీరాః = వీరపురుషులు. విద్యోతంతే=మెఱయుచున్నారు.

అర్థాంతరము. అమందతర .. ... భృతః అమందతర = మిక్కిలియెక్కువైన, వారి=నీరనెడి, అస్త్రి=ఆయుధముయొక్క, ధారా=ధారచేత (ప్రవాహముచేత) హత = దూకొనిపోయిన, మహీభృతః = పర్వతముగలట్టియు, చిత్రచాపధరాః = నానావర్ణములుగల ఇంద్రధనుస్సునుధరించినట్టి, ఘనాఇవ = మేఘములవలె, (శత్రువులను ఖండించుశక్తిగలవీరపురుషులు) విద్యోతంతే = వెలుగుచున్నారు.

తా. మిక్కిలిజలప్రవాహముచే వంకలుగాచేయబడిన పర్వతములుగలిగిరతనపువిల్లునుధరించిన మేఘములవలె యతితీక్ష్ణములైన యాయుధములచే పరరాజులఁగొట్టి మణిఖచితములగుట ననేక వర్ణములచే వెల్గుచున్న విండ్లనుధరించిన పోటరులుప్రకాశించుచుందురని భావము. ౩౪.

శ్లో. నిశాతమసిమూఢంద్రాక్కరేణోల్లాసయన్రిపోః,
కబంధోత్థాపకోరాజా రాజతే జలధేరివ. ౩౫.

టీ. నిశాతం=చురుకైనట్టియు, కరేణ=హస్తముచేత, ఊఢం = ధరింపబడిన, అసిం=కత్తిని, ద్రాక్ =త్వరితముగా, ఉల్లాసయన్=ఝుళిపించుచు, రిపోః=శత్రువులయొక్క, కబంధోత్థాపకః-కబంధ=మొండెమును, ఉత్థాపకః=ఎత్తుచుండు, రాజా=రాజు. రాజతే=తేజరిల్లుచున్నాఁడు.

అర్థాంతరము. నిశాతమసి.నిశా=రాత్రియొక్క, తమసి=చీకటియందు, మూఢం =కన్నులుకాననిజనమును, కరేణ=కిరణములచేత, ద్రాక్=శీఘ్రముగా అనగా ఉదయసమయమందే, ఉల్లాసయన్=సంతసింపజేయుచుండు, జలధేః = సముద్రముయొక్క, కబంధోత్థాపకః=నీటిని పొంగజేసెడు, రాజేవ=చంద్రుఁడోయనునట్లు, (యుద్ధరంగమున శత్రువులను దునుమాడురాజు) రాజతే=ప్రకాశించుచున్నాడు.

తా. కృష్ణపక్షరాత్రులందు జడంబగులోకమును తనకిరణములచేత ఉదయకాలమందె సంతసింపజేయుచు సముద్రము నుప్పొంగజేయు చంద్రునివలె వాడియైనకత్తిని తనచేతిచే ఝుళిపించుచు యుద్ధరంగమందు శత్రువులశిరస్సులను ఛేదింపుచునుండు రాజే ప్రకాశించుచున్నాడు. అనగా పరాక్రమవంతుడగు రాజే రాజనబడునని భావము. చంద్రుడుదయముకాగా సముద్రము పొంగుట ప్రసిద్ధము. ౩౫.

శ్లో. మణయస్సుధియశ్చాఽపి నిసర్గోదగ్రతేజసః.
అంతస్త్రాసేననిర్ముక్తా రాజ్ఞాంస్యుర్హృదయంగమాః. ౩౬.

టీ. నిసర్గోదగ్రతేజసః - నిసర్గ= తనంతనగలిగిన, ఉదగ్ర=శ్రేష్ఠమైన, తేజసః =కాంతిగల, మణయః=రత్నములు, అంతః = మధ్యమందు, త్రాసేన = త్రాసమను దోషముచేత, నిష్క్రాంతాః=విడువఁబడినవియై, రాజ్ఞాం=రాజులకు, హృదయంగమాః = మనోహరములుగా, స్యుః=అగుచున్నవి.

అర్థాంతరము. సుధియోఽపి = పండితులును, నిసర్గోదగ్రతేజసః = స్వభావముచేతనే ప్రకాశించు పరాక్రమముగలవారై, అంతః=మనస్సునందు, త్రాసేన=భయముచేత, నిష్క్రాంతాః=విడువబడినవారై, రాజ్ఞాం = రాజులకు, హృదయంగమాః=ప్రియులైనవారుగా, స్యుః=అగుచున్నారు.

తా. స్వభావజన్యమైన ప్రకాశముగల మరకతముమొదలగు రత్నములు త్రాసమను దోషమునువిడిచి రాజులకెవ్విధమున మనోహరములగుచున్నవో యట్లులె పండితులగువారు స్వభావముగావెలుగుచు భయరహితులై రాజప్రియులగుదురు. రాజసమీపమందుండువాడు దుష్టుడుకాగూడదనిభావము. ౩౧.

శ్లో. పశ్యన్మధ్యస్థయాదృష్ట్యా కామంద్రుహ్యంతమప్యరిం,
అనంగీకృత్యయశ్శామ్యే త్సత్యమీశ్వరఏవసః. ౩౨.

టీ. యః=ఏపురుషుడు, కామం=ఇచ్ఛానుసారముగా, ద్రుహ్యంతం=అపకారమును జేయుచుండువాడుగనుకనే, అరిం=శత్రువునైనను, మధ్యస్థయా=తటస్థమైన, దృష్ట్యా=చూపుచేత, అనంగీకృత్య=అనుసరించక, శామ్యేత్=శాంతుడగుచున్నాడో, సః=వాడు, ఈశ్వరఏవ=దైవమేయగును.

అర్థాంతరము. ద్రుహ్యంతం= బాణప్రయోగముచే ద్రోహమొనర్చినవాడుగనుకనె, అరిం=శత్రువైన, కామం=మన్మథుని, మధ్యస్థయా=నొసలందుగల, దృష్ట్యా=కంటిచేత, (చూచుచు) అనంగీకృత్య=అంగీకరింపక (లేక=అనంగీకృత్య=భస్మీకరించి) శామ్యేత్=శాంతినిబొందెనో, సః=వాడు, ఈశ్వరఏవ=ఈశ్వరుడే యగును.

తా. ఏపురుషుడు తనయిచ్ఛవచ్చినటుల ద్రోహమును జేయుచుండు శత్రువునకు విరోధముగాని మైత్రిగానిచేయక తటస్థుడై శాంతిగలవాడగునో వాడు తనకపకారము జేసిన మన్మథుని ఫాలనేత్రముచేదహించి శాంతిబొందిన పరమేశ్వరునివలెవెలయును.

పూర్వమందు దక్షప్రజాపతికిని శివునకును కలహముగలిగినందున దక్షుడు శివునకు యజ్ఞమందు హవిర్భాగమియ్యక యజ్ఞముచేయగా వానిపుత్రికయైన గౌరి యచటికిబోయి అవమానితయగుటజేసి నాశరీరమునువిడిచి హిమవంతునికిగూతురై పెరుగుచుండుకాలమున తారకాసురుని బాధతాళజాలక దేవతలు పార్వతియందు కుమార

స్వామిని గలిగించుటకై త్వరబడినవారై దక్షిణామూర్తిరూపమున హిమవత్పర్వతమున తపంబాచరించుచుండు పరమేశ్వరునకు కామవికారమును గలిగించుటకై మన్మథునిం బంపినంత వాడు బాణమునువేయగా నతడు ఫాలనేత్రముచే దహించెనని పురాణ ప్రసిద్ధము. ౩౭.

శ్లో. సుపార్థివైశ్చపద్మైశ్చ సర్వతోముఖభూతిభిః,
ప్రసారితేమిత్రకరే త్యజంతేకోశసంపదః. ౩౮.

టీ. సర్వతోముఖభూతిభిః-సర్వతోముఖ = అన్నికడలనుండి వచ్చుచుండెడి, భూతిభిః=సంపదలుగల, సుపార్థివైః = చక్కనిదొరలచేత, మిత్రకరే = స్నేహితుల చెయ్యి, ప్రసారితేసతి=చాపబడినదికాగా, కోశసంపదః=ధనసంబంధములు, త్యజంతే =విడువబడుచున్నవి. (అనగా ధనమొసంగబడుచున్నది).

అర్థాంతరము, సర్వతోముఖభూతిభిః-సర్వతోముఖ=జలముచేతగలిగిన, భూతిభిః =కాంతిసంపదలుగల, పద్మైః=తామరలచేత, మిత్రకరే=సూర్యకిరణము, ప్రసారితేసతి= వ్యాపించుచుండగా, కోశసంపదః-కోశ=మొగ్గలయొక్క, సంపదః=సమృద్ధులు, త్యజంతే=విడువబడుచున్నవి.

తా. నీటిచేనలరుచుండెడి తామరలు సూర్యకిరణములు వ్యాపించినపుడు తమ మొగ్గలను విరియజేయువిధంబున నన్నిదిక్కులనుండి గలిగెడి సంపదగలరాజులు తమకు మిత్రులగువారు చెయిజాచిరేని తమధనము నొసగుటకై బొక్కసమునువిడుచుచున్నారు.

ఇచట వ్యాఖ్యానమందు స్నేహితులుయుద్ధముచేయుటకై చెయిజాపగా రాజులు కత్తియొరలనువిడుచుచున్నారని వ్రాయబడినది; యదియసమంజసంబుగాదోచుచున్నది. లేక, ప్రసారితే మిత్రకరే అనుచోట అమిత్రకరే అని పదవిభాగముచేసిరేని యది యొకవిధముగా కావచ్చును. అయినను (ఉపార్జితానాం విత్తానాం త్యాగ ఏవహిరక్షణం) అనియుండుటచేత సర్వతోముఖ సంపద్విశేషణము సార్థకమౌచున్నది. గనుక ఖడ్గపిధానత్యాగమునకంటె మిత్రులకై ధనత్యాగము మేలుగదా. ౩౮.

శ్లో. విశిష్టంసర్వభూతేభ్య శ్శ్రోతవ్యగుణవత్తయా,
నత్యజేద్విభుతానిత్య మాకాశమివభూమిపం. ౩౯.

టీ. శ్రోతవ్యగుణవత్తయా-శ్రోతవ్య=వినదగినట్టి, గుణవత్తయా=ఔదార్యాది గుణముకలుగు కారణముచేత, సర్వభూతేభ్యః=సమస్తప్రాణులకంటె, విశిష్టం=శ్రే

ష్ఠుడైనట్టి, భూమిపం=రాజును, నిత్యం=ఎల్లకాలము,విభుతా=ప్రభుత్వము, నత్యజేత్=విడువదు.

అర్థాంతరము. శ్రోతవ్యగుణసత్తయా-శ్రోతవ్య=వినదగిన, గుణవత్తయా=గుణిభావముతోఁదగూడినదియై, సర్వభూతేభ్యః=పృథివి మొదలగు భూతములకంటె, విశిష్టం=అంతటనుబొందినట్టి, నిత్యం=నాశరహితమైన, ఆకాశమివ=బయలువలెనే, విభుతా=వ్యాపకత్వము, నత్యజేత్=విడువదు.

తా. శబ్దగుణముతోఁడ గూడుకొని సకలములయిన పృథ్వ్యాద్యది భూతములకంటె మహత్త్వనిత్యత్వాది ధర్మములుగల హెచ్చైనయాకాశము వ్యాపకత్వమును నెవ్విధమునవదలదో అటులనే వినదగిన ఔదార్యాది సుగుణములు గలుగుటవలన సకలప్రాణివర్గమునకంటె శ్రేష్ఠుఁడయినరాజును ప్రభుత్వమెప్పుడును విడువకయుండును. శబ్దగుణకమాకాశం, తచ్చైకం విభునిత్యంచ, అనితర్కశాస్త్రము. ౩౯.

శ్లో. కాలేమృదుశ్చతీక్ష్ణశ్చ నృపఃస్యాద్యదిసూర్యవత్,
ఉదయఃక్రియతేతస్య మండలేనానురాగిణా. ౪౦.

టీ. నృపః=రాజు, కాలే=ఒకకాలమందు, మృదుః=కోపములేనివాఁడును, (మఱియొకకాలమందు) తీక్ష్ణః=క్రౌర్యముతోఁకూడినవాఁడును, స్యాద్యది=అగునేని, తస్య=ఆరాజునకు, అనురాగిణా=ప్రీతిగల, మండలేన=రాష్ట్రముచేత అనఁగా దేశమందలిప్రజలచేత, ఉదయః=అభ్యుదయము, సూర్యవత్=సూర్యునకువలెనే, క్రియతే=చేయఁబడుచున్నది.

అర్థాంతరము. సూర్యః = సూర్యుఁడు, కాలే=ఒకకాలమందు, (అనఁగాహేమకాలమందు) మృదుః=చల్లఁగాచూడఁదగినవాఁడును, కాలే=మఱియొకకాలమందు, తీక్ష్ణః=వేడిమిచేత జూచుటకుగానివాఁడును, స్యాద్యది=అగునేని, తస్య=ఆసూర్యునకు, అనురాగిణా=ఎఱ్ఱనయిన, మండలేన=బింబముచేత, ఉదయః=పుట్టుక, క్రియతే=చేయఁబడుచున్నది.

తా. రాజగువాడు సూర్యునివలె, నొకకాలమందు కోపములేనివాఁడును, మఱియొకకాలమందు కోపముగలవాడును అగునేని యారాజునకు అనురాగముగలరాష్ట్రముచేత నభ్యుదయముగలుగ జేయబడుచున్నది. "శ్లో. మృదుశ్చేదవమన్యేత తీక్ష్ణాదుద్విజతేజనః, తీక్ష్ణశ్చైనమృదుశ్చైవ ప్రజానాంనతుసమ్మతః." అనియుండుటచే రాజు పూజ్యులందు మృదుస్వభావము గలవాడయి దుష్టులందు క్రౌర్యస్వభావము గలవాఁడైయియుండినచో వానికి జనులు ప్రీతిగలవారయియుందురు. ౪౧.

శ్లో. అనువేలం విహన్యంతే యస్యసింధోరివోద్యమాః,
తంప్రమథ్యశ్రియఃకోఽపి విపక్షో భూభృదుద్ధరేత్. ౪౧.

టీ. యస్య=ఏరాజుయొక్క, ఉద్యమాః=ఉద్యోగములు, అనువేలం=కాలకాలమందును, విహన్యంతే=పగరచేత నశింపబడుచున్నవో, తం=ఆరాజును, కోఽపి=ఎవఁడయినను, విపక్షః=శత్రువయిన, భూభృత్=రాజు, ప్రమథ్య=బాధించి, శ్రియః=భండారము మొదలుగాగల సంపదలను, సింధోరివ=సముద్రసంపదలనువలెనే, ఉద్ధరేత్=అపహరించును.

అర్థాంతరము. యస్య=ఏ, సింధోః=సముద్రముయొక్క, ఉద్యమాః=ఉప్పన మొదలగు వ్యాపారములు, అనువేలం=గట్టునుగుఱించి, విహన్యంతే=కొట్టబడుచున్నవో, తం=ఆసముద్రమును, కోఽపి=ఒకానొకటియయిన, విపక్షః=ఱెక్కలులేని, భూభృత్=మందరపర్వతము, ప్రమథ్య=చిలికి, శ్రియః = అమృతము లక్ష్మి కామధేనువు మొదలగు సంపదలను, ఉద్ధరేత్=ప్రకాశపఱుచును.

తా. ఏరాజుయొక్క ఆలోచనలన్నియు బయలుపడి పరరాజులచే జెఱుపఁబడుచున్నవో అట్టిరాజును ఎవఁడయిననొక శత్రురాజు బాధించి వాని ఐశ్వర్యములను, ఉప్పనచేత తీరములనాక్రమించు సముద్రుని మందరపర్వతముమథనముచేసి అమృతము మొదలగువానిని యెత్తినచందమున నెత్తును. అనఁగా బుద్ధిలేక ఆలోచనలనుబయలుపఱుచురాజు శత్రువుచేజయింపఁబడును. ౪౧.

శ్లో. ఆక్రమ్య యస్య దోర్దండ మరిచక్రం ప్రకాశతే,
ప్రాప్నోతి పురుషో లోకే సవైకుంఠ ఇతిప్రథాం. ౪౨.

టీ. యస్య=ఏరాజుయొక్క, దోర్దండం=దండమువలెనుండు భుజమును (అనఁగా బాహుబలమును,) ఆక్రమ్య=స్వాధీనపఱుచుకొని, అరిచక్రం= శత్రుసముదాయము, ప్రకాశతే=వెలుగుచున్నదో, సః వై=ఆ, పురుషః=మనుష్యుఁడు, కుంఠఇతి=సామర్థ్యములేనివాఁడని, లోకే=జగత్తునందు, ప్రథాం=ప్రఖ్యాతిని, ప్రాప్నోతి=పొందుచున్నాఁడు.

అర్థాంతరము. యస్య=ఏవిష్ణువుయొక్క, దోర్దండం=భుజదండమును, ఆక్రమ్య=ఆశ్రయించి, అరిచక్రం=అరి-అరములను నవయవములుగల, చక్రం=చక్రాయుధము, ప్రకాశతే=వెలుగుచున్నదో, సః=అట్టిప్రసిద్ధిగల, పురుషః=భగవంతుఁడగువిష్ణువు, లోకే=భువనమందు, వైకుంఠఇతి=వైకుంఠుఁడని, ప్రథాం=ఖ్యాతిని, ప్రాప్నోతి=పొందుచున్నాఁడు.

తా. భుజపరాక్రమముచేత పరరాజులనుజయింపక సామర్థ్యములేనివాఁడయి పరరాజులకు వశుఁడయియుండెనేని యారాజు ప్రసిద్ధినొందజాలఁడు. మరియు, ఆక్రమ్య-దోర్దండం,అనియుండుటంబట్టి తనకేలును శత్రురాజునకూతకోలగానిచ్చువాఁడనియు నర్థమగుటచే పరరాజులను హస్తలాఘవమిచ్చి సేవించువాఁడనియు ధ్వనిగలుగుచున్నది.

ద్వితీయార్థమున, ఇతరములయిన శార్ఙ్గాద్యాయుధములుండినను చక్రమే ముఖ్యాయుధముగా గలవాఁడు విష్ణువనిభావము. ఇచట వై అనుపాదపూరణార్థకాక్షరమును నొకతటి జేర్చుకొనుటచేతను నొకతటి విడుచుటచేతను నర్థద్వయమున కాస్పదంబయియున్నది. ౪౨.

శ్లో. బలినావిద్విషేపుంసే పదందీయేతచేద్భువి,
మహత్త్వంప్రాప్యసోఽల్పోఽపి విక్రమేణశ్రియంహరేత్. ౪౩.

టీ. బలినా=బలముగలరాజుచేనయినను, విద్విషే=శత్రువయిన, పుంసే=పురుషునికొఱకు, భువి=తనభూమియందు, పదం=స్థానము, దీయేతచేత్, ఇయ్యబడినట్లయిన, సః=ఆశత్రువు, అల్పోఽపి=కోశాదులచే నల్పుఁడయినను, మహత్త్వం=గొప్పతనమును, ప్రాప్య=పొంది, విక్రమేణ=పరాక్రమముచేత, శ్రియం=భండారాదిసంపదను, హరేత్=అపహరించును.

అర్థాంతరము. బలినా=బలిచక్రవర్తిచేత,విద్విషే=శత్రువైన, పుంసే=వామనరూపుడయిన పురుషోత్తమునికొఱకు, భువి=భూమియందు, పదం=మూఁడడుగలంత నేల, దీయేతచేత్=ఇయ్యబడినట్లయిన, సః=ఆవిష్ణువు, అల్పోఽపి=వామనరూపుఁడయినను, మహత్త్వం=త్రివిక్రమత్వముచే గొప్పదనమును, ప్రాప్య=పొంది, శ్రియం=రాజ్యలక్ష్మిని, హరేత్=అపహరించును.

తా. రాజుతానుబలవంతుడయియుండి శత్రువుబలహీనుఁడనియెంచి తన దేశమందు శత్రువునకు కొంచెము భూమినిచ్చెనేని యాశత్రువు క్రోశాదులచేత బలముగలవాఁడయి క్రమముగా పూర్వమునందు విష్ణువు బలిచక్రవర్తియొద్దకు వామనుఁడయిచని మూడడుగుల నేలను యాచించి తోడనే మూఁడులోకములను ఆక్రమించినటుల శత్రువు భూమినంతయును ఆక్రమించును. శత్రువెంతచిన్నవాఁడయినను కొంచెమైనను స్థలమియ్యరాదు. బలిచక్రవర్తిని వామనమూర్తి జయించినకథ భాగవతాదులందు ప్రసిద్ధము. ౪౩.

శ్లో. నళినానాంనృపాణాంచ శ్రియంహిమహతామపి,
మిత్రప్రతాపోభూయో౽పి వర్ధయత్యనిశోజ్జ్వలాం. ౮౮.

టీ. హిమహతామపి—హిమ=మంచుచేత, హతామపి=క్లేశమునుబొందినట్టి, అనిశోజ్జ్వలాం=రాత్రులందుప్రకాశించని, నళినానాం=కమలములయొక్క, శ్రియం=కాంతిని, భూయో౽పి=మఱల అనఁగాప్రాతఃకాలమందు, మిత్రప్రతాపః--మిత్ర=సూర్యునియొక్క, ప్రతాపః=తేజస్సు, వర్ధయతి=పెంపొందుచున్నది.

అర్థాంతరము. అనిశోజ్జ్వలాం—అనిశ=ఎల్లప్పుడును, ఉజ్జ్వలాం=ప్రకాశించునట్టి, మహతాం=గొప్పవారైన, నృపాణాం=రాజులయొక్క, శ్రియం=సంపదను, మిత్రప్రతాపః=స్నేహితులపౌరుషము, భూయః=అధికమానట్టుగా, వర్ధయతి=పెంపొందుచున్నది.

తా. మంచుచేపెంపుబాసి రాత్రులందు ప్రకాశించని తామరలకాంతిని సూర్యకాంతి మరల ప్రాతఃకాలమందు వృద్ధిబొందించునట్లు, మహాత్ములగు రాజులసంపదలను సుహృదులువృద్ధి బొందించు చున్నారు. సహాయసంపత్తిలేకనే జయలక్ష్మికలుగనేరదని భావము. మంచునకును తామరలకును విరోధముగనుక తామరలురాత్రులందుప్రకాశింపక తమకు హితకరమైన సూర్యప్రభయందు ప్రకాశించుట స్వభావసిద్ధము. ౮౮.

శ్లో. స్వస్థానాదవరోప్యేత బలాత్పుంసాపరేణయః,
అపారిజాతంనప్రాహుః పార్థివంపాదపంచతం. ౮౯.

టీ. యః=ఏరాజు, పరేణ=శత్రువైన, పుంసా=పురుషునిచేత, స్వస్థానాత్=తనరాజ్యమువలననుండి, బలాత్=బలిమివలన, అవరోప్యేత=త్రోయఁబడుచున్నాఁడో, పాదపం=నాల్గింటిలోకపాలునురక్షించునట్టి అనఁగా రాష్ట్రిమందొక కొంతప్రదేశమునకు దొరయైనట్టి, తం=ఆ, పార్థివం=రాజును, అపారిజాతం—అప=పోగొట్టబడిన, అరి=శత్రువులయొక్క, జాతం, సమూహముకలవాఁడని (అనగాశత్రువులేనివాడని) నప్రాహుః=పలుకరు.

అర్థాంతరము. యః=ఏవృక్షము, పరేణ=శ్రేష్ఠుఁడైనట్టి, పుంసా=పురుషునిచేత, అనఁగాపురుషోత్తముడైన కృష్ణునిచేత, స్వస్థానాత్=స్వర్గస్థానమునుండి, బలాత్=బలిమివలన, అవరోప్యేత=భూమికిదింపబడుచున్నదో, తం=అట్టి, పాదపం=వృక్షమును, పార్థివం=భూలోకమందు బుట్టినదానిగాను, అపారిజాతం=పారిజాతముకాదనియును, నప్రాహుః=చెప్పరు.

తా. శత్రురాజుచే రాజ్యము వెడలగొట్టబడి కొంతప్రదేశమునకు మాత్రము ప్రభువుగానుండు రాజును శత్రువులేనివాడనియును, శ్రీకృష్ణునిచేత స్వర్లోకమునసునుండి భూలోకమునకు దేబడిన కల్పవృక్షమును పారిజాతవృక్షము కాదనియును జెప్పరు. ఈకథ భాగవతాది గ్రంథములందు బ్రసిద్ధము. ౭౫.

శ్లో. విరసప్రకృతిర్యోభూపః సత్త్వవానపిసింధువత్,
రాజ్ఞాస్వాంతసముత్థేన క్షోభ్యతేమృదునాపిసః. ౭౬.

టీ. యః=ఏరాజు, విరసప్రకృతిః=గుణములేనిస్వభావముగల, (అనఁగాఔదార్యాదిగుణములులేనట్టి) లేక, విరస=విరక్తులైన, ప్రకృతిః=రాజ్యాంగములగు స్వామ్యాదులుకాని, పురజనులుకానిగలవాఁడో, సః= అట్టి, భూపః= రాజు, సత్త్వవానపి=బలముగలవాఁడైనను, స్వాంతసముత్థేన-స్వ=తనయొక్క, అంత=మధ్యమందు (అనగాతనకులమందు) సముత్థేన=పుట్టినట్టి, మృదునా=బలహీనుఁడైన, రాజ్ఞా=రాజుచేత, విరసప్రకృతిః-విరస=మిక్కిలియుప్పగుటచే తీపులేనట్టి, ప్రకృతిః=స్వభావముగల, సత్త్వవాన్=మొసలిమొదలగు జలజంతువులుగల, సింధువత్=సముద్రము, స్వాంతసముత్థేన = తనమధ్యమందు బుట్టినట్టి, మృదునా=మనోహరుఁడైన, రాజ్ఞా=చంద్రుని, క్షోభ్యతే=కలుషయుక్తుఁడుగాఁజేయఁబడుచున్నాఁడు.

తా. మొసళ్ళుమొదలగు దుష్టజలజంతువులుగల సముద్రుఁడు తనలోఁ బుట్టినట్టిమనోహరుఁడైన చంద్రునిచేత నేలాగున కలుషితుఁడగుచున్నాఁడో యవ్విధమున ప్రకృతిమండలమందనురాగలేనిరాజుబలవంతుఁడైనను తనకులమందుపుట్టినబలహీనుఁడైనరాజుచేత జయింపబడుచున్నాఁడు. ప్రకృతిమండలమనగా,- « స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలానిచ, రాజ్యాంగాని ప్రకృతయః పౌరాణాంశ్రేణయో౽పిచ" అనిఅమరము. ప్రకృతిశబ్దము రాజ్యాంగములగు స్వామ్యాదులకును, పురుజనులకును బేరగుచున్నది.
శ్లో. స్వామ్యమాత్యశ్చరాష్ట్రంచ దుర్గం కోశోబలంసుహృత్, పరస్పరోపకారీదం సప్తాంగంరాజ్యముచ్యతే. అనికామందకము. స్వామ్యాదులొకరికొక రుపకారవంతులైయుందురుగాన పరస్పర మనురాగముగలవారుగా నుండవలయును. పురజనులయందనురాగము గలిగి యుండవలయును. అట్లెయ్యేని యారాజు దుర్జయుఁడుగానుండును. ౭౬.

శ్లో. యస్యరాజ్ఞోనవసుధా సేవ్యాసుమనసాంగణైః,
ధ్రువంబహులదోషోత్థః క్షయఃస్యాత్తస్యమండలే. ౭౭.

టీ. యస్య=ఏ, రాజ్ఞః=రాజుయొక్క, వసుధా=భూమి, సుమనసాం=విద్వాంసులయొక్క, గణైః=గుంపులచేత, సేవ్యా = అనుభవింపదగినది, నభవతి = కాదో, తస్య=ఆరాజుయొక్క, మండలే=రాష్ట్రమందు, బహుళదోషోత్థః=బహుళ=హెచ్చయిన, దోష=పాపముచేత, ఉత్థః=పుట్టినట్టి. క్షయః=నాశము, స్యాత్=అగును, ధ్రువం=నిశ్చయము.

అర్థాంతరము. యస్య=ఏ, రాజ్ఞః=చంద్రునియొక్క, నవసుధా=నూతనమైనయమృతము, సుమనసాం=దేవతలయొక్క, గణైః=సమూహములచేత, సేవ్యా=పానముచేయదగినది, స్యాత్=అయ్యెనో, తస్య=ఆచంద్రునియొక్క, మండలే=బింబమందు, బహుళదోషోత్థః—బహుళ=కృష్ణపక్షమందలి,దోషా=రాత్రివలన, ఉత్థః=కలిగిన, క్షయః=నాశము, అనఁగా కలాహీనత్వము, భవతి= అగును,ధ్రువం=నిజము.

తా. రాజగువాడు తనసంపదను పండితులగువారికి ఉపయోగపఱచకయుండెనేని వానిరాజ్యము పాపాధిక్యముచేత కృష్ణపక్ష చంద్రుని కలలు నశించునటుల నశించును. చంద్రునియందుగల నూతనామృతమును దేవతలు క్రమముగా పానము జేయుటవలన బహుళిపక్షమందు కఁలునశించును. శ్లో. అగ్నౌహుతంచదత్తంచ సర్వంసోమగతంభవేత్, తత్రసోమస్సముత్పన్నః శీతాంశుర్విమలక్షణః, అష్టాశీతి సహస్రాణి విస్తీర్ణేయోజనానితు, ప్రమాణంతత్రవిజ్ఞేయం కలాః పంచదశైవతు, షోడశాపి కలాప్యత్ర ఇత్యేకాపివిధిర్భవేత్, తంచసోమంపపుర్దేవాః పర్యాయేణానుపూర్వశః, ప్రథమాంపిబతేవహ్ని ర్ద్వితీయాంపిబతేరవిః, విశ్వేదేవాస్తృతీయాంతు చతుర్థాం సలిలాధిపః, పంచమాంతువషట్కారః, షష్ఠీంపిబతివాసవః, సప్తమీంబుషయోదేవా అష్టమీమప్యజైకపాత్, నవమీంకృష్ణపక్షస్య యమఃప్రాశ్నాతివైకలాం, దశమీంపిబతే వాయుః పిబత్యేకాదశీముమా, ద్వాదశీంపితరస్సర్వే, సమస్త్యాతువిభాగతః, త్రయోదశీం ధనాధ్యక్షః కుబేరః పిబతేకలాం, చతుర్దశీంపశుపతిః పంచదశ్యాంప్రజాపతిః, నిపీతైక కలాశేష శ్చంద్రమాన ప్రకాశతే, కలాషోడశికాయాసా త్వపః ప్రవిశతేసదా, అమాయాంతుసగాసోమ ఓషధీః ప్రతిపద్యతే. అని వ్యాసస్మృతియందుండుట వలన కృష్ణపక్షపాడ్యమి మొదలుకొని అమావాస్యవరకు చంద్రునికలలను వరుసగా అగ్నిరవి విశ్వేదేవ వరుణ వషట్కార వాసవ బుష్యజైకపాద్యమవాయు ఉమా పితృకుబేర శంకరప్రజాపతులు పానముచేయుదురు, ఇట్లునశింపబడిన చంద్రునిపదియాఱవకల అమావాస్యయందు ఔషధములను నీరునుబొందినవియై యావులచే భక్షింపబడి యాయావుల పాలు నెయ్యి యగ్నియందు బ్రాహ్మణులచే హోమము చేయబడుటచే మఱల చంద్రుడు

శ్లో. అధఃకుర్వన్ప్రజాస్సర్వా బహుధామహిమోల్బణః,
రాజాపర్వణి కస్మింశ్చిద్భవేదహిభయాకులః. ౪౮.

టీ. బహుధా = అనేకవిధములైన, మహిమోల్బణః = ప్రభావముచేత వ్యక్తుఁడైనను, రాజా = రాజు, సర్వాః = సమస్తమైన, ప్రజాః = జనులను, అధఃకుర్వన్ = మహిమచే తిరస్కరించినవాఁడై, కస్మింశ్చిత్ = ఒకానొక, పర్వణి = కాలమందు అహిభయాకులః - అహిభయ = తనపక్షమందుగలిగిన భయముచేత, ఆకులః = దుఃఖముగలవాఁడు, భవేత్ = అగుచున్నాఁడు.

అర్థాంతరము. సర్వాః = సమస్తమైన, ప్రజాః = (భూమియందుగల) ప్రజలను, అధఃకుర్వన్ = క్రిందుచేయుచు, అనఁగా తాను మింటనుండుటచే జనులను క్రిందుగా జేయుచు, బహుధామహిమోల్బణః - బహు = అనేకములైనయోషధులు మొదలగువానికి ధామ = ఆశ్రయమైన, హిమ = మంచుచేత, ఉల్బణః = ఎక్కువైనట్టి, రాజా = చంద్రుఁడు, కస్మింశ్చిత్ = ఒకానొక, పర్వణి = పూర్ణిమాప్రతిపత్సంధియందు, అహిభయాకులః - అహి = సర్పాకారుడైనరాహువువలన, భయ = భీతిచేత, ఆకులః = చింతగలవాఁడు, భవేత్ = అగును.

తా. భూలోకమందు గల జనుల నందఱిని గ్రిందుండునట్లు జేసి నింగి వెలుఁగుచుండు చంద్రుడు ఒకానొక పర్వకాలమున రాహుగ్రహముచే గ్రసింపబడునట్లు తన బాహుబలిమిచే జనులనందఱిని ధిక్కరించియుండురాజు, ఒకానొక కాలమందు రాష్ట్రములోగలిగిన కలతచేత చిక్కుబడును. "శ్లో. హిరణ్యధాన్యవస్త్రాణి వాహనాని తథైవచ, తథాన్యేద్రవ్యనిచయాః ప్రజాతస్సంభవంతిహి, వార్తాంప్రసాధయేన్నిత్యం వార్తావైలోకసంశ్రయః, ప్రజాయాం వ్యసనస్థాయాం నకించిదపి సిధ్యతి." అని కామందకము. బంగారు, ధాన్యము, వస్త్రములు, వాహనములు మొదలగునవియన్నియు రాజునకు బ్రజలవలననె గలుగుచున్నవిగాన యట్టి ప్రజలు విరక్తులైనచో రాజునకు తొందరగలుగుననియు నట్టిప్రజలను రాజు చక్కగాపాలించవలయుననియుఁ భావము.

శ్లో. మహతాకరపాతేన సర్వంవసుమతాంహరన్,
సంపూర్ణోఽప్యశ్నుతేరాజా కలాయాఃక్షయమన్వహం. ౪౯.

టీ. రాజా = రాజు, సంపూర్ణోఽపి, ధనాదులచేనిండినవాఁడైనను, మహతా = చాలాయెక్కువైన, కరపాతేన - కర = కప్పముయొక్క, పాతేన = కల్పించుట

చేత, వసుమతాం = ధనవంతులయొక్క, సర్వం = లోక్కమంతయును, హరన్ = అపహరించినవాఁడై, అన్వహం = ఎల్లప్పుడు, కలాయాః = ధనాభివృద్ధియొక్క, క్షయం = నాశమును, అశ్నుతే = పొందుచున్నాఁడు. "కలాశిల్పేవిత్తవృద్ధ్యాం చంద్రాంశేశకలేకలా" అనియమరము.

అర్థాంతరము. మహతా=అధికమైన, కరపాతేన - కర = కిరణములయొక్క, పాతేన=ప్రసరణముచేత, వసుమతాం = తేజస్సుగల గ్రహములయొక్కయు నక్షత్రములయొక్కయు, సర్వం = సమస్తమైనకాంతిని, హరన్ = పరిహరించుచుండు, రాజా=చంద్రుఁడు, అన్వహం = సర్వదా, కలయా = తనకాంతిచేత, క్షయం = నాశమును, అశ్నుతే = పొందుచున్నాఁడు.

తా. మిక్కిలి యెక్కువయైన కిరణప్రసరణములచేత తేజస్సుగల యితర గ్రహనక్షత్రములనాచ్ఛాదించుచుండు చంద్రుఁడుకృష్ణపక్షమందు సర్వదా క్షీణించునట్లు, తనయధికారము చెల్లుచున్నదని ధనికులవలననుండి హెచ్చైనపన్నును గొనురాజుధననాశమునుజెందును. "శ్లో. యత్పృథివ్యాం వ్రీహియవం హిరణ్యం పశవస్త్రియః, ఏకస్యాపినపర్యాప్తం తస్మాదతితృషాంత్యజేత్. పరాంవినీతః సముపైతి సేవ్యతాం మహీపతీనాం వినయోహిభూషణం, ప్రవృత్తదానోమృదుసంచరత్కరః కరీవభద్రో వినయేనశోభతే." అనికామందకము. భూమిలోగల భోగ్యవస్తువులన్నియు ఆశగలయొకనికే చాలకుండుటచే రాజగువాఁడు కొంచెముగా పన్నునుతీసికొని ప్రజలను బోషింపవలయుననియు గర్వముచేత తేజోవంతుల నాక్షేపించరాదనియు భావము. ౪౯

శ్లో. యోహీనస్యప్రతాపేన రాజాసన్ పరిభూయతే,
సతునక్షత్రగోష్ఠీషు తేజస్వీతిప్రకీర్త్యతే. ౫౦.

టీ. యః = ఏపురుషుఁడు, రాజాసన్ = రాజైనవాఁడైనను, హీనస్య = ధనముచేతగాని బుద్ధిచేతగాని హీనుఁడైనరాజుయొక్క, ప్రతాపేన = పౌరుషముచేత, పరిభూయతే = తిరస్కరింపఁబడుచున్నాఁడో, సతు=ఆరాజును, క్షత్రగోష్ఠీషు= క్షత్రియులపరస్పరవాక్యములందుగాని, లేక సభలయందుగాని, తేజస్వీతి=పరాక్రమముగలవాడని, నప్రకీర్త్యతే = పొగడబడడు.

అర్థాంతరము. యః = ఏచంద్రుఁడు, రాజాసన్ = ప్రకాశించువాఁడైనను, అహీనస్య = సర్వశ్రేష్ఠముయొక్క, అనఁగా రాహువుయొక్క, ప్రతాపేన= ప్రభావముచేత, పరిభూయతే = తిరస్కరింపఁబడుచున్నాఁడో, సః = అట్టిచంద్రుఁడు

నక్షత్రగోష్ఠిషు = చుక్కలయోలగములందు, తేజస్వీతి=కాంతిగలవాఁడని, ప్రకీర్త్యతే=పొగడఁబడుచున్నాఁడు.

తా. స్వయముగా రాజైనవాఁడు ధనాదులచే హీనుఁడైన యొకనిచే పరాభూతుఁడయ్యెనేని యట్టిరాజును క్షత్రియుల సభలయందు పరాక్రమవంతుఁడని మెచ్చుకొనరు. బలవంతుఁడగునేని యల్పునకులోఁబడునాయని యనుమానముగలుగునని భావము. చంద్రుఁడు సంపూర్ణముగా ప్రకాశించుచు పౌర్ణమి తిథియందే రాహువుచే గ్రహింపఁబడుచున్నాఁడని యర్థము. ౫౦.

శ్లో. ఆరభ్యతే మహాత్కార్యం యైఃక్షుద్రైరపిపార్థివైః,
తేచక్రవర్తినోభూత్వా జాయంతేభద్రభాజనం. ౫౧.

టీ. క్షుద్రైః=నీచులైన, రాజభిరపి = రాజులచేతనైనను, మహత్ = ఎక్కుడైన, కార్యం=పని, ఆరభ్యతే=చేయనుద్యమింపఁబడెనేని, తే= ఆరాజులు, చక్రవర్తినః = సార్వభౌములు, భూత్వా = ఆయి, * భద్రభాజనం = మంగళమునకు బాత్రముగా, జాయంతే = అగుచున్నారు.

అర్థాంతరము. పార్థివైః=పృథివియందుబుట్టిన, క్షుద్రైరపి = కొంచెములైన పరమాణువులచేతనైనను, మహత్కార్యం = గొప్పదగు ఘటము మొదలగు కార్యము, ఆరభ్యతే=ప్రారంభింపబడెనేని, తే=ఆపరమాణువులు, చక్రవర్తినః - చక్ర=కుమ్మరవానిసారెయందు, వర్తినః = ఉండునవియై, అనగా ముద్దగాచేయఁబడి చక్రమందుంచబడినవియై, భద్రభాజనం=శుభమైనపాత్రగా, జాయంతే=అగుచున్నవి. తేభద్రభాజనం, అనుప్రయోగము, వేదాఃప్రమాణం స్మృతయః ప్రమాణం, అనునట్లు సాధువుగాగ్రహింపదగు.

తా. మిక్కిలి సూక్ష్మములైన భూపరమాణువులు పిండభావమునుబొంది సారెయందుండి సంతోషకరమైన ఘటాదిమహద్రూపమును బొందులాఁగున రాజులగువారు కొంచెముబలముగలవారై యుండినను, గొప్పకార్యము నారంభించిరేని సార్వభౌమపదవినిబొందుదురు. "ఉద్యమేనహిసిద్ధ్యంతి కార్యాణి నమనోరథైః" "ఉద్యోగినం పురుషసింహముపైతిలక్ష్మీః" అని యుండుటచే నెట్టియల్పుడైననుచక్కఁగా పాటుబడి గౌరవమును సంపాదించుకొనవలయునుగాని సోమరితనముతో నుండరాదు. ౫౧.

శ్లో. వశీకరోతిపురుషః సమస్తానపిదానవాక్,
స్వమహిమ్నాతథాహంతి సమస్తానపిదానవాక్. ౫౨.

---

* చంద్రభాజనం=ఆహ్లాదమునకుగాని లేక కర్పూరమునకుగాని యర్థమగును.

టీ. దానవాన్ = ఈవిగల, పురుషః = మనుష్యుఁడు, సమస్తానపి = అందఱిని, వశీకరోతి = స్వాధీనులనుగా జేసికొనుచున్నాఁడు, తథా = అట్లే, సమస్తానపి = సమస్తమైన, దానవాన్ = రాక్షసతుల్యులగుశత్రువులను, స్వమహిమ్నా = తమదానమాహాత్మ్యముచేత, హంతి = చంపుచున్నారు.

అర్థాంతరము. పురుషః = పూర్ణుఁడగుటచేతను, శరీరములనుండుటచేతను బురుషవాచ్యుఁడగు విష్ణువు, స్వమహిమ్నా = తనగొప్పతనముచేత, లేక మాయచేత, సమస్తానపి = సకలప్రాణిసమూహములను, వశీకరోతి = తన మాయకులోబడిన వానినిగా జేయుచున్నాడు, తథా = ఆలాగుననే, దానవాన్ = ఈవిగలవాఁడై, లేక విదారణగుణముగలవాఁడై, సమస్తానపి = సమస్తమైన, దానవాన్ = రాక్షసులను, హంతి = చంపుచున్నాడు.

తా. పరమాత్మయగు విష్ణువు తనమాయాబలముచే సకల ప్రాణులను వశము చేసికొని సాధురక్షణకై రాక్షసులను శిక్షించునట్లు పురుషుఁడు వితరణశీలుఁడై, తన మాహాత్మ్యముచేత సంపదనిచ్చి వశపఱచుకొని రాక్షసులతో సమానులగు శత్రువులను జయించవలయును. ౫౨.

శ్లో. యత్రస్మృతేఽపినారీణాం నిర్వృతింలభతేమనః,
సదర్పకోపమానానాం సీమాపురుషఉచ్యతే. ౫౩.

టీ. యత్ర = ఏ రాజు, స్మృతేసతి = స్మరింపబడినవాఁడుకాగా, అరీణాం = శత్రువులయొక్క, మనః = మనస్సు, నిర్వృతిం = సుఖమును, నలభతే = పొందదో, సః పురుషః = ఆరాజు, దర్పకోపమానానాం = సాహస రోష అభిమాన గుణములకు, సీమా = ఎల్లయని, ఉచ్యతే = చెప్పఁబడుచున్నాడు. అనఁగా నెక్కుడైన యుద్ధోత్సాహాదిగుణములుగలవాఁడని పొగడబడుచున్నాడు.

అర్థాంతరము. యత్ర = ఏసుందరపురుషుఁడు, స్మృతేసతి = స్మరింపఁబడినవాఁడుకాఁగా, నారీణాం = స్త్రీలయొక్క, మనః = మనస్సు, నిర్వృతిం = సుఖమును, లభతే = పొందుచున్నదో, సఃపురుషః = ఆపురుషుఁడు, దర్పకోపమానానాం - దర్పక = మన్మథునితోడ, ఉపమానానాం = సమానులగువారికి, సీమా = ఎల్లయని, ఉచ్యతే = పలుకబడును.

తా. ఏరాజును దలంచుకొన్నంతలోనే శత్రువులమనస్సు కలతనొందునో యారాజే సాహమును రోషమును అభిమానమునుగల వారలలో శ్రేష్ఠుడనియును, ఏపురుషుని దలంచినంతనే స్త్రీలమనంబు సుఖంబొందునో అట్టిపురుషుడే సుందరముగల వారలలో శ్రేష్ఠుఁడనియును భావము. ౫౩.

శ్లో. భ్రమేణమహితంనీచై ర్గత్వాదాయజీవనం,
క్షేత్రేదత్తేఘటీయంత్ర మక్షేత్రేబాలిశోజనః. ౫౪.

టీ. ఘటీయంత్రం = ఏతము అను జలయంత్రము, నీచైః = క్రిందుగా, అనగా బావిలోనికి, గత్వా = పోయి, మహితం = పూజింపదగిన, అనగా స్నానాదులకు యోగ్యమైన, జీవనం = నీటిని, భ్రమేణ = తిరుగుటచేత, ఆదాయ = తీసికొని, క్షేత్రే = పంటభూమియందు, దత్తే = విడుచుచున్నది.

అర్థాంతరము. బాలిశః = తెలియనివాఁడు, నీచైః = కొఱగానివానిని, గత్వా = పొంది, మహితం = యోగ్యమైన, జీవనం = బ్రతుకును, ఆదాయ = ప్రయాసచే సంపాదించి, భ్రమేణ = భ్రాంతిచేత, అనగా నవివేకముచేత, అక్షేత్రే = పాత్రులుకానియట్టి జనులందు, దత్తే = ఇచ్చుచున్నాఁడు.

తా. జలయంత్రము లోతుగానుండు బావిలోపలికి తిరుగుడు మూలకముగాదిగి అందలినీటిని పంటభూముల కొసంగుచున్నది. మూర్ఖుడగువాడు నీచునియొద్దకేగి వానివలన తనజీవనమునకు వలయుదానిని గ్రహించి మోహముచే నపాత్రులగు నటులు విటులు వారవధూటులు మొదలగువారికి నిచ్చుచున్నాడు. ఇందుమూర్ఖుఁడును జలయంత్రమును నీచజీవనగ్రహణమందు సమానులైనను జలయంత్రము సుక్షేత్రమున నుపయోగమగుటచే అపాత్రుల కుపయోగమగు మూర్ఖునికంటె నుత్తమంబని భావము.

వ్యాఖ్యానమున అపాత్రులగు భ్రాత్రాదులకు మూర్ఖుఁడు జీవనమిచ్చుచున్నాడని వ్రాసినారు. భ్రాత్రాదులను అపాత్రులనుట లోకశాస్త్రవిరుద్ధము కద? ౫౪.

శ్లో. అధిగమ్యాశుగోలక్ష మేకశ్శామ్యతిమార్గణః,
అధిగమ్యాశుగోలక్ష మేకశ్శామ్యతిమార్గణః. ౫౫.

టీ. ఆశుగః = శీఘ్రముగా పోవుచుండు, ఏకః = ఒకటైన, మార్గణః = బాణము, లక్షం = గుఱిని, అధిగమ్య = పొంది, శామ్యతి = శాంతినిబొందుచున్నది.

అర్థాంతరము. ఏకః = వేరొకడైన, మార్గణః = యాచకుడు, ఆశు = శీఘ్రముగా = గోలక్షం = లక్షగోవులను, అధిగమ్య = సంపాదించి, శామ్యతి = సంతుష్టిబొందుచున్నాఁడు.

తా. బాణమువలెనే తిరుగుచునుండు యాచకుడు బాణమేలాగున గుఱినిజెంది యూరకుండునో, అట్లే యాచకుడును లక్ష గోవులను సంపాదింపకగాని శాంతిని బొందడు. ఇందు సముద్గకయమకమను శబ్దాలంకారముగలదు. మరియు నీ శ్లోకము గోమూత్రికాబంధమునకును దగియున్నది. ౫౬.

శ్లో. ఇనస్సఏవసేవ్యోయ స్స్వలోకేనసుధాముచా,
ద్విజేంద్రమండలంక్షీణం సమగ్రయతిసంపదా ౫౮.

టీ. యః=ఏపురుషుఁడు, క్షీణం=దరిద్రమైన, ద్విజేంద్రమండలం = ద్విజేంద్ర=బ్రాహ్మణోత్తములయొక్క, మండలం = సమూహమును, సంపదా = సమృద్ధిచేత, సమగ్రయతి = పూర్ణునిగా జేయుచున్నాడో, సఏవ = అట్టి, ఇనః=దొర, సుధాముచా=పాలుబోలి పలుకులాడునట్టి, స్వలోకేన=బంధుజనము చేత, సేవ్యః=ఆశ్రయింపఁదగినవాఁడగుచున్నాఁడు.

అర్థాంతరము. యః=ఏసూర్యుడు, సుధాముచా=చంద్రకిరణరూపమైన యమృతమును స్రవించునట్టి, సంపదా=కిరణసమృద్ధిచేత, క్షీణం=నష్టమైన, ద్విజేంద్రమండలం = చంద్రమండలమును, సమగ్రయతి = సంపూర్ణముగా జేయుచున్నాఁడో, సః=అట్టి ఇనఏవ = సూర్యుఁడే, స్వలోకేన=తనభక్తజనముచేత, సేవ్యః = సేవింపదగిన వాఁడగుచున్నాడు.

తా. అమృతము నుత్పాదించు స్వకిరణములచేత కృష్ణపక్షమందు క్షీణదశనొందిన చంద్రమండలమును సంపూర్ణముగా నొనర్చు సూర్యుడు స్వభక్తజనములచే నెట్లు సేవింపదగినవాడో యట్లే తనసంపదచేత బ్రాహ్మణులనుపూర్ణమనోరథులనుగా జేయు ప్రభువే హితముగా బలుకుచుండు స్వబంధుజనము చేతసేవింపదగినవాడగుచున్నాఁడు. క్షయంబొందిన చంద్రుడు సూర్యకిరణములచేతనే మరల కలావంతుడగుచున్నాడనుట కు ప్రమాణము "శ్లో. సలిలమయేశశినిరవేర్దీధితయోమూర్ఛితాస్తమోనైశం, క్షపయంతిదర్పణోదర నిహితా ఇవమందిరస్యాంతః." అని వరాహమిహిరాచార్యులు చెప్పియుండుటచే, జలరూపగు చంద్రమండలమందు సూర్యకిరణములు పడుటవలన నింటిలోపలి యద్దమునందు ప్రతిఫలించిన సూర్యకిరణము లాయింటగల చీకటినెట్లు హరించునో యట్లే రాత్రిగలిగిన చీకటిని పరిహరించునని తెలియవలయును. ౫౮.

శ్లో. బాల్యేకామమవృత్తోస్తు వృద్ధస్స్యాదధికంజడః
స్వాంతశ్చకృష్ణరూపశ్చే త్స్యాత్సరాజాద్విజన్మనాం ౫౯.

టీ. బాల్యే = ఉపనయనము కాకమున్ను, కామం = ఇచ్ఛవచ్చినట్లుగా, అవృత్తః = ఆచారహీనుడు, అస్తు=కావచ్చును. వృద్ధః=ముదుసలియై, అధికం= మిక్కిలి, జడః=అసమర్థుడు, స్యాత్ = కావచ్చును. (తథాపి=అట్లయినను) స్వాంతః= తనహృదయమందు, కృష్ణరూపః — కృష్ణ=విష్ణువుయొక్క, రూపః = ఆకారము గలవాడు,

అనఁగా పరమాత్మను ధ్యానించువాఁడు, చేత్ = అయ్యెనేని, సః = ఆపురుషుఁడు, ద్విజన్మనాం = బ్రాహ్మణులకు, లేక బ్రహ్మక్షత్రియవైశ్యులకు, రాజా=రాజు, స్యాత్ = అగును.

అర్థాంతరము. బాల్యే = శుక్లపక్షాదియందు, అవృత్తః = వస్త్రులములేనివాఁడు, అస్తు = అయినను, వృద్ధః = సంపూర్ణమైనకలగలవాఁడయి, అధికం=మిక్కిలి, జడః = చల్లనైనవాఁడు, స్యాత్ = అయినను, స్వాంతః=తనమండలమధ్యమందు, కృష్ణరూపః = నల్లనిరూపముగల, సః = ఆచంద్రుడు. ద్విజన్మనాం = బ్రాహ్మణులకు, రాజా=దొర, స్యాత్ = అగును.

తా. చిన్నతనమందు పూర్ణచంద్రుడు కానందున వస్త్రులములేకయున్నను, వృద్ధత్వమనఁగాపూర్ణచంద్రుఁడైనపుడుమిక్కిలిచల్లనైనచంద్రుడుమధ్యమందుకప్పుగలవాఁడై బ్రాహ్మణులకు రాజైనచందమున పురుషుడు చిన్నతనమందు ఉపనయనముగాక మునుపు ఆచారవిహీనుడై యుండినను ముసలితనమున నింద్రియ దౌర్బల్యముచేత నేమియుఁజేయలేనివాడైనను తనమనమునందుశ్రీకృష్ణమూర్తినిధ్యానించుచుండెనేని యందఱికంటె శ్రేష్ఠుడగును. శ్లో. ఇజ్యాచారదమాహింసా ధానస్వాధ్యాయ కర్మణాం, అయంతుపరమోధర్మో యద్యోగేనాత్మదర్శనం. అనియాజ్ఞవల్క్య వచనమువలన నన్ని కర్మలకంటె నాత్మభావన శ్రేష్ఠము. ౫౭.

శ్లో. విలక్షణతయారాజా బాలఏవభృశోజ్జ్వలః,
లబ్ధ్వావృద్ధింప్రతికలం భాత్యఖండితమండలః. ౫౮.

టీ. బాలః=చిన్నవాఁడైన, రాజా = రాజు, విలక్షణతయైవ, అందఱికంటె నెక్కుడైనమంచిగుణములచేత నే, భృశోజ్జ్వలః -భృశ=మిక్కిలి, ఉజ్జ్వలః=ప్రకాశించువాఁడగుచున్నాఁడు. ప్రతికలం=ధనవృద్ధిచేత. వృద్ధిం=అభివృద్ధిని, లబ్ధ్వా = పొంది, అఖండితమండలః-అఖండిత=నాశముకానియట్టి, మండలః=దేశముగలవాఁడై, భాతి=ప్రకాశించుచున్నాఁడు.

అర్థాంతరము. రాజా=చంద్రుఁడు, బాలఏవ=చిన్నవాఁడయ్యె, అనగా రేఖామాత్రరూపముగలవాడయ్యె, విలక్షణతయా = కలంకములేనికారణముచే, భృశోజ్జ్వలః= మిక్కిలిప్రకాశించువాడగుచున్నాడు. తథా=అట్లే ప్రతికలం= ఒక్కొక కలయందును, వృద్ధిం=అభివృద్ధిని, లబ్ధ్వా=పొంది, అఖండితమండలః= సంపూర్ణబింబముగలవాఁడై, భాతి=వెల్గుచున్నాఁడు.

తా. చంద్రుఁడు శుక్లపక్షపాడ్యమినాడు రేఖామాత్రదృశ్యమానుఁడై కలంక రహితుడై మిక్కిలి ప్రకాశించుచు దినదినము కలావృద్ధిగలిగి యెవ్విధమున సంపూర్ణ బింబముతో తేజరిల్లునో, అట్లే రాజగువాఁడు బాల్యమందే సర్వోన్నతములైన శౌర్యౌ దార్యాది సద్గుణములుగలవాఁడై ధనాభివృద్ధిచే నఖండమండలాధిపత్యంబు వహించి ప్రకాశించుచున్నాఁడు ౫౮.

శ్లో. ముక్తామృణాళసుధియాం నిర్మలానాంనిసర్గతః,
ఛిద్రంయదిస్యాత్తత్ క్షుద్రం తద్గుణైరపిధీయతే. ౫౯.

టీ. నిసర్గతః = స్వభావమువలన, నిర్మలానాం = నిర్దోషములైనట్టి, అనఁగా స్వచ్ఛములైనట్టి, ముక్తామృణాళసుధియాం-ముక్తా=ముత్యములకు, మృణాళ = తామర తూండ్లకు, సుధియాం = విద్వాంసులకు, క్షుద్రం = కొంచెమైన, ఛిద్రం-రంధ్రమును దోషమును, స్యాద్యది=కలిగెనేని, తత్క్షుద్రం = ఆరంధ్రమును, దోషమును, తద్గుణైః - తత్ = వానియొక్క, గుణైః = సూత్రములచేతను, మంచినడతలచేతను, అపిధీయతే= కప్పబడుచున్నది.

తా. స్వభావముచేతనే తెల్లనైన ముత్యములకును తామరతూండ్లకును స్వభావముచేతనే దోషరహితులైన విద్వాంసులకును ఛిద్రములు అనఁగా ముక్తామృణాళములకు రంధ్రములును విద్వాంసులకు దోషమును కలిగినయెడల, ఆదోషములు ముక్తామృణాళములకు దానియందలి సూత్రముచేతను, విద్వాంసులకు వారిసుగుణములచేతను ఆచ్ఛాదింపబడుచున్నది. ముత్యములకు దారమును, తామరతూండ్లకు వానియందలినూలును, విద్వాంసులకు వారి సుగుణములును ఆరంధ్ర దోషములను పోగొట్టును. ॥ ఏకోహి దోషోగుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః॥ అను న్యాయమున జగదాహ్లాదకరుడైన చంద్రునియందుండు కంచెవ్విధమున నెన్నబడదో అట్లే యనేక సుగుణములుండి యొకానొక దోషముండినను బయలుపడదు. ౫౯.

శ్లో. వివృణ్వతిపురస్తైక్ష్ణ్యం పృష్ఠతఃకుర్వతీగుణం,
కర్ణాక్షివిధతిలోకస్య సూచీవాసూచికస్యవాక్. ౬౦.

☞ ఈ శ్లోకమందు అసూచికః అనిపదవిభాగము చేసినారు. సూచికనిసూచకునివాక్యునకు నుపమానోపమేయ భావముండుటచే నసూచికవాక్యున కుపమానము పొసగదు; కాన తొలుత వ్యాఖ్యననుసరించి యర్థమువ్రాసి పిదప నాయభిప్రాయార్థమును వ్రాయుచున్నాడను.

టీ. అసూచికస్య = కొండెము చెప్పనివానియొక్క, అనగా సజ్జనునియొక్క, వాక్ = మాట, పురః=ప్రథమోపదేశ సమయమందు, తైక్ష్ణ్యం=కఠినభావమును, వివృణ్వతీ = ప్రకాశపరచునదియై, పృష్ఠతః = ఉపదేశానంతరమందు, గుణం = హితమును కుర్వతీ=చేయునదియై, లోకస్య=జనముయొక్క, అనగా నవివేకులయొక్క, కర్ణౌ = చెవులను, పురః=ముఖమందు, తైక్ష్ణ్యం = వాడితనమును, వివృణ్వతీ = విస్తరించునదియై, పృష్ఠతః = వెనుకప్రక్క, గుణం = దారమును, కుర్వతీ = ధరించుచు, లోకస్య = జనముయొక్క, కర్ణౌ = చెవులను, సూచీవ = సూదివలెనే, విధతి = పొడుచుచున్నది. అనగా వినుటకసహ్యమాచున్నది.

తా. మొనగల ముఖభాగమును వెనుక దారమునుగల సూదివలెనే హితవాదియగువాడు హితముపదేశించువేళలో పరుషముగా పలుకుచు పరోక్షమందు మంచి గుణములనే చెప్పుచు చెవిని వేధించుచున్నాడని యర్థము "హితంమనోహారిచదుర్లభం వచః." అను న్యాయమున లోకమందు ఇష్టమును హితమును అయినపలుకరుదని భావము.

అర్థాంతరము. సూచికస్య=కొండెము చెప్పువానియొక్క, వాక్ =పలుకు, పురః= జనులముందర, తైక్ష్ణ్యం=దోషోద్ఘాటనముచేతనైన కాఠిన్యమును, వివృణ్వతీ=విస్తరించునదియై, గుణం = మంచినడతను, పృష్ఠతః = వెనుకను, అనగా ప్రకాశము కానట్లుగా, కుర్వతీ=చేయునదియై, లోకస్య = వినువారియొక్క, కర్ణౌ = చెవులను, సూచీవా = సూదివలెనే, విధతి = గ్రుచ్చుచున్నది.

(సూచీపరమైన యర్థము మొదటనే వ్రాయబడియున్నది.)

తా. ముఖమందు మొనగలదియై వెనుకప్రక్క దారముగలదియై చెవులనుగ్రుచ్చి నొప్పించునట్టి సూదివలెనే కొండెము చెప్పువానివాక్కు ముఖమున పరుషము గలదియై గుణము ప్రకాశపరచక వినువారి చెవులకసహ్యముగా నుండునని భావము. ఈ శ్లోకమందు, సూచీవా సూచికస్య వాక్, అనుచోట, సూచీ + ఇవ + అసూచికస్య, అని యే సంధిచేయ పనిలేదు. ఇవార్థేవశబ్దో వాశబ్దోవా బోధ్యః, అను వార్తికమువలనను; వావి లోపమానయోః, అను నానార్థరత్నమాలా వాక్యమువలనను; సూచీ-వా-సూచికస్య అనివ్యస్తపదముగానే తెలియవలయును. వశబ్ద వాశబ్దము లుపమానవాచకమునందు వర్తించును. ఇందుకు ప్రయోగము:—మణీవోష్ట్రస్య లంబేతే ప్రియౌవత్సతరౌమమ. ఇట య్యోర్ద్విత్వే. ఈకారాంత ఊకారాంత ఏకారాంత శబ్దోద్విత్వే వర్తమానః సంధింనప్రాప్నోతి మణీవాదివర్జ్యం. అని సారస్వత వ్యాకరణమందు ప్రకృతి భావ సంధియందు చెప్పి, మణీ-ఇవ - అనియే చెప్పవలయుననియు; కాశికయందును ఇశ్లే మణీవ-దంపతీవ- దంపతీవ, అనిసంధిగా చెప్పియుండినను, సిద్ధాంత కౌముదియందు

ఈదూదేద్ద్వివచనం ప్రగృహ్యం. అను సూత్రవృత్తియందు వశబ్దో-వాశబ్దోవా బోధ్యం. అని ఈశ స్పష్టముగా చెప్పినారుగాన, వా శబ్ద ముపమానవాచకమనుటకే సందియంబును లేదు.

శ్లో. యోగిధీరర్కదీప్తిశ్చ ప్రాచీనతమసఃక్షయాత్,
క్రమాద్దీప్తా పరాం కాష్ఠాం యాతి కామం విహాయసా. ౬౧.

టీ. ప్రాచీనతమసః-ప్రాచీన=పూర్వజన్మము వలనగలిగిన, తమసః=అజ్ఞానముయొక్క, క్షయాత్=నాశమువలన, కామం=కామక్రోధాదులను, విహాయ=విడిచి, క్రమాత్ = యమనియమాద్యనుష్ఠానక్రమము చేత, దీప్తా=హృదయమందు ప్రకాశించుచుండు, సా = అట్టి, యోగిధీః—యోగి = ధ్యానమును జేయువారియొక్క, ధీః = బుద్ధి, పరాం=ఎక్కువైన, కాష్ఠాం = శ్రేష్ఠత్వమును, యాతి = పొందుచున్నది.

అర్థాంతరము. అర్కదీప్తిశ్చ - అర్క = సూర్యునియొక్క, దీప్తిశ్చ=కాంతియును, ప్రాచీనతమసః=పూర్వదిక్కునందలి చీకటియొక్క, క్షయాత్=నాశమువలన, దీప్తా=ప్రకాశించినదియై, క్రమాత్ = కాలక్రమము చేత, కామం = సంపూర్ణముగా, విహాయసా=ఆకాశమార్గము చేత, పరాం కాష్ఠాం=పడమటిదిక్కును, యాతి=పొందుచున్నది. అనగా అస్తమించుచున్నదనుట.

తా. ప్రాచీనమైన తమస్సును పరిహరించుటవలనను కామాదులను విడుచుటవలనను యోగియొక్క బుద్ధి మిక్కిలి శ్రేష్ఠత్వమును బొందునటుల సూర్యుని కాంతియును ప్రాచీన తమస్సును (తొలిదిక్కు చీకటిని) పరిహరించి యాకాశమార్గముచేత పడమటిదిక్కును బొందుననిభావము. ౬౧.

శ్లో. కుముదైశ్చ కుభూపైశ్చ వనే సంకుచితైరపి,
ప్రాప్యతే సా వికాసశ్రీ రాభిముఖ్యం గతే విధౌ. ౬౨.

టీ. వనే=జలమందు, సంకుచితైరపి=ముడుచుకొనియుండునవియైనను, కుముదైః=తెల్లకలువలచేతను నల్లకలువలచేతను; విధౌ=చంద్రుడు, ఆభిముఖ్యం= అభిముఖభావమును, గతేసతి=పొందినవాడుకాగా, సా=ప్రసిద్ధమైన, వికాసశ్రీః=వికసనసమృద్ధిని, ప్రాప్యతే=పొందబడుచున్నది.

అర్థాంతరము. వనే=అడవియందు, సంకుచితైరపి= అణగికొనియుండువారైనను, కుభూపైః= అసమర్థులగురాజులచేత, విధౌ = భాగ్యము, లేక విష్ణువు, అభిముఖ్యం= ప్రసన్నభావమును, గతేసతి=పొందుచునుండగా, సా=ప్రసిద్ధమైన, వికాసశ్రీః=ఐశ్వర్యమును విస్తరింపజేయుసంపద, ప్రాప్యతే=పొందబడుచున్నది.

తా. జలమునందు ముకుళభావమునుబొంది తమ వికసనమునకు నేమియు బ్రయత్నమొనరింపక యుండు తెల్లకలువలు మొదలగువానికి తనంతన యుదయమైన చంద్రునివలన వికాససంపద గలిగినట్లు, గ్రహచారవశమున నడవియందు దాగియుండు పేదలైనరాజులకు అదృష్టవశమున రాజ్యసంపదలు గలుగుచున్నవని యర్థము "యద్భావి తద్భవత్యేవ యదభావి నతద్భవేత్" అను నియతిననుసరించి ఫలప్రాప్తి విషయమందు అదృష్టమె బలమైనదికాని పురుషప్రయత్నము ప్రయోజనకారికాదు. ౬౨.

శ్లో. భూభుజామంబుజానాంచ పత్రకోశవతామపి,
దోషాన్వయాద్వ్యసనినాం సంకుచంతిధ్రువంశ్రియః. ౬౩.

టీ. పత్రకోశవతామపి-పత్ర = వాహనములు, కోశవతాం = బొక్కసముగల, భూభుజాం=రాజులయొక్క, శ్రియః=సంపదలు, వ్యసనినాం=వేటమొదలగు వ్యసనములుగల పురుషులయొక్క, దోషాన్వయాత్ = సహవాసదోష సంబంధమువలన, సంకుచంతి=సంకోచమును బొందుచున్నవి. అనఁగా నాశమగుచున్నవి.

అర్థాంతరము. పత్రకోశవతామపి - పత్ర = దళములందు, కోశవతామపి = ముకుళనముగలిగియుండినను, వ్యసనినాం=ఆపదబొందిన, అనఁగా శిథిలమగుచునుండు అంబుజానాం = తామరలయొక్క, శ్రియః = నూతన వికసనాదిసంపదలు, దోషాన్వయాత్-దోష=రాత్రియొక్క, అన్వయాత్ =రావడమువలన, సంకుచంతి=తగ్గుచున్నవి, ధ్రువం=సత్యము.

తా. ఏనుగులు గుఱ్ఱములు మొదలగు వాహనములును బొక్కసమును గలిగియున్నను స్త్రీద్యూతపానాది వ్యసనాసక్తులగు వారితోఁగూడిన దోషమువలన రాజుయొక్క సంపదలు నశించు చున్నవి. శ్లో. పీతవ్యసనమక్రాంతం మహోత్సాహంమహామతిం, ప్రవిశంతిసదాలక్ష్మ్యః సరిత్పతిమివాపగాః, సత్త్వబుధ్యుపపన్నోఽపి వ్యసనాసక్తమానసః, శ్రీభిష్షండఇవస్త్రీభి ర్భుసః పరిభూయతే. అని కామందకము. అనఁగా, వ్యసనములనొందువాఁడు చెడునని భావము. రేకులందు ముకుళనము గల పద్మములు రాత్రిసంబంధమువలన తమకాంతిని బాయుచున్నది. ౬౩.

శ్లో. మంత్రప్రభావసంపన్నా యేనరేంద్రాస్సమాహితాః.
నుదంత్యహిభయంనిత్యం వినాదండోద్యమేనతే. ౬౪.

టీ. యే-ఏ, నరేంద్రాః=రాజులు, మంత్రప్రభావసంపన్నాః=మంత్ర=ఆలోచనయొక్క, ప్రభావ=మహిమతోడ, సంపన్నాః=కూడినవారై, సమాహితాః=సామర్థ్య

పాయములందు నిశ్చయమైనమనస్సుగలవారో, తే=ఆరాజులు, దండోద్యమేనవినాపి= దండోపాయమును విడిచినప్పటికిని, నిత్యం=సైజమైన, అహిభయం=స్వపక్షమువలన గలిగినభయమును, నుదంతి=నివారించుచున్నారు,

అర్థాంతరము. యే-ఏ=నరేంద్రాః=విషవైద్యులు, మంత్రప్రభావసంపన్నాః= మంత్ర=గారుడాది మంత్రములయొక్క, ప్రభావ=మాహాత్మ్యముతోడ, సంపన్నాః= కూడినవారై, సమాహితాః=ఔషధాది ప్రయోగములందు జాగ్రతగలిగి యున్నారో, తే=ఆవిషవైద్యులు, దండోద్యమేన-దండ=కోలచేత, ఉద్యమేన = కొట్టడముచేత, వినాపి=లేకుండినను, నిత్యం=స్వభావసిద్ధమైన, అహిభయం=పామువలనిభయమును, నుదంతి=నివారించుచున్నారు.

తా. దొరతనమొనరించువారు రాజనీతి తెలిసినవారై తమయాలోచనలను గోప్యముగానుంచుకొని సామాద్యుపాయములచేత నే రాష్ట్రసమాధానమును గావించుచు,దండోపాయమును విడిచియైనను విషవైద్యులగువారు గారుడాదిమంత్రప్రభావముచేత సర్పములవలనిభీతిని నివారించుకొనుచందమున, స్వపక్షమువలని భయమునుబాపుకొందురు. శ్లో. సామ్నా భేదేనదానేన సమస్తైరథవాపృథక్, విజేతుంప్రయతేతారీన్ నయుద్ధేనకదాచన. అనిమనుస్మృతియందుండుటచే రాజులుసామదాన భేదములచేత నే శత్రువులను జయించవలయును కాని దండోపాయము సర్వదాకూడదనిభావము. శ్లో. షాడ్గుణ్యనిశ్చితమతి ర్గుహ్యంగూఢప్రచారవాన్, మంత్రయేదిహమంత్రజ్ఞో మంత్రజ్ఞైస్సహమంత్రిభిః, మంత్రార్థకుశలో రాజా సుఖంభూతింసమశ్నుతే, విపరీతస్తువిద్వద్భిః స్వతంత్రో ఽప్యవధూయతే, ప్రభావోత్సాహశక్తిభ్యాం మంత్రశక్తిః ప్రశస్యతే'' అని కామందకము. అనగా గుప్తమైనయాలోచనయే శ్రేష్ఠమని తెలియందగు. ౬౪.

శ్లో. ప్రభావమీశ్వరస్యాపి కోదండేననివర్తయన్,
ప్రాప్నోతివిజయశ్లాఘాం నరః పౌరుషమాశ్రితః. ౬౫.

టీ. పౌరుషం=పురుషప్రయత్నమును, ఆశ్రితః = పొందినట్టి, కః=ఏ, నరః= మనుష్యుడు, ఈశ్వరస్య = స్వామియొక్క, ప్రభావం=శ్రేష్ఠమైన యైశ్వర్యమును, "భావోలాన క్రియాచేష్టా భూత్యభిప్రాయజంతుషు" అని యాదవుడు. దండేన=దండోపాయముచేత, లేక సైన్యముచేత, నివర్తయన్ = అపహరించినవాడై, విజయశ్లాఘాం-విజయ=గెలుపునిమిత్తమైన, శ్లాఘాం= పొగడుటను, ప్రాప్నోతి = పొందుచున్నాడు? అనఁగా పొందఁడని కాకువు,

అర్థాంతరము. పౌరుషం=పరాక్రమమును, ఆశ్రితః =పొందినవాడై, నరః=అర్జునుడు, ఈశ్వరస్యాపి=పరమేశ్వరునియొక్క, ప్రభావం = బలమును, కోదండేన= వింటిచేత, నివర్తయన్ = నివారించినవాఁడై, విజయశ్లాఘాం-విజయ = జయముగలవాఁడనెడి, శ్లాఘాం=పొగడుటను, ప్రాప్నోతి=పొందుచున్నాఁడు.

తా. ఎవడు పురుష ప్రయత్నముచే తనయేలికయొక్క సంపదను దండోపాయముచేత నపహరించుచున్నవాడో అట్టి స్వామిద్రోహియగువాని పౌరుషము నెవ్వరును కొనియాడరు.

అర్జునుడు పరాక్రమమును వహించి తన ధైర్యమెఱుంగవలయునని కిరాతవేషముతో వచ్చిన పరమేశ్వరుని సామర్థ్యమును తన గాండీవమనెడి వింటిచేత నివారించినవాడై విజయుడనెడి పొగ్డ్తనుం బొందెనని భావము. ౬౫.

శ్లో. భిక్షాశనోవిషాదీచ సుహృద్యస్యధనేశితుః,
సంస్తూయతే కింపురుషై రపదాన కర స్తథా. ౬౬.

టీ. యస్య=ఏ, ధనేశితుః=ధనవంతునియొక్క, సుహృతీ = స్నేహితుడు, అపదానకరః-ఆపదాన = మంచికార్యమును, కరః=చేయువాడై, భిక్షాశనః=తిరుపమెత్తియన్నము దినువాడగుటవలన, విషాదీ=దుఃఖముకలవాడగుచున్నాడో, సః=అట్టి ధనవంతుడు, పురుషైః=జనులచేత, స్తూయతే కిం=కొనియాడబడునాయేమి? అనఁగా లేదనుట.

అర్థాంతరము. యస్య = ఏ, ధనేశితుః=కుబేరునియొక్క, సుహృత్=మిత్రుడైన పరమేశ్వరుడు, భిక్షాశనః=బికిరమెత్తియోదనముదినువాడైనను, అవిషాదీ=దుఃఖములేనివాడును, అనగా ఆనందస్వరూపుడనుట, లేక విషాదీ = విషమును భక్షించినవాడును, అపదానకరః-అపదాన = ఖండనమును, అనగా గజాసురుని ఖండనమును, కరః=చేయువాడును. అయినాడో, సః=ఆకుబేరుడు, కింపురుషైః = కింపురుషులనెడి దేవతావిశేషములచేత, స్తూయతే= కొనియాడబడుచున్నాడు.

తా. ఏ ధనవంతుని మిత్రులు మంచి యాచారములుగలవారై యుండియు బికిరమెత్తి తినుటచే దుఃఖితులగుచున్నారో అట్టి ధనవంతుడు పురుషులచే కీర్తింపబడడు. తాను ధనికుడైయుండియు మిత్రుల కుపకార మొనర్పని వాడు జనులచే నిందింపబడుచున్నాడని భావము.

కుబేరునియొక్క మిత్రుడైన పరమేశ్వరుడు భిక్షాశనమును లీలచే నంగీకరించి, లోకమున కుపద్రవము చేయుచు నెవరిచేతను పరిహార్యము కానియట్టి విషమును పరిహరిం

చి లోకకంటకులైన గజాసురాది రాక్షసులను జంపినవాడగుటచే నట్టివానికి మిత్రుడై నయాకుబేరుడు కింపురుషులచే స్తుతింప బడుచున్నాడు. పూర్వమందు దేవదానవులుకూడి సముద్రమును మథించు నెడ నందు హాలాహలముద్భవించి లోకములకా గాల్ప పరమేశ్వరుండు దాని మ్రింగెననియు, దారుకావనమందలి ఋషులు గర్వముచే త్రిమూర్తుల నంగీకరించక నుండగా వారిమదమణంచుటకు పరమేశ్వరుండు మోహినీ రూపమును బూనిన విష్ణువుతోఁగూడి తానత్యంతసుందరాకారముతో భిక్షాటనవ్యాజము చేత నటకేగి వారిగర్వమడంచెననియును స్కాందపురాణకథగలదు. ౬౬.

శ్లో. దుర్భృత్యో దురుపానచ్చ ప్రాప్తోఽపిస్నేహసత్క్రియాం,
స్వామినః పదభంగాయ స్వకాఠిన్యేన కల్పతే. ౬౭.

టీ. దుర్భృత్యః=చెడ్డసేవకుడు, అనగా స్వామిద్రోహి, స్నేహసత్క్రియాం- స్నేహ = చెలిమిచేత, సత్క్రియాం = బహుమానమును, ప్రాప్తోఽపి = పొందిన వాడైనను, స్వకాఠిన్యేన=తనస్వభావమైన చెఱుపుచేత, స్వామినః = ఱేనియొక్క, పదభంగాయ - పద=రాజ్యాదిరూపమైన యధికారముయొక్క, భంగాయ = నాశముకొఱకు, కల్పతే=సమర్థుడగుచున్నాడు.

అర్థాంతరము. దురుపానచ్చ=గడుసైనకాలిచెప్పు, స్నేహసత్క్రియాం-స్నేహ =నూనెచేత, సత్క్రియాం=తడపబడెడి సంస్కారమును, ప్రాప్తోఽపి=పొందినదియైనను, స్వకాఠిన్యేన = తనగడుసుతనముచేత, స్వామినః = తన్నుధరించుపురుషుని యొక్క, పదభంగాయ - పద = కాలియొక్క, భంగాయ=పుండ్లవలన గలుగు నాశముకొఱకు, కల్పతే=సమర్థమగుచున్నది.

తా. స్వభావముచేత గడుసుగానుండు కాళ్ళచెప్పు నూనెచేతడపబడినప్పటికిని నిజకాఠిన్యముచేత మనుష్యునికాళ్ళకు ఒత్తుకొనుటవలన గలుగు వ్రణముచే పాదములను చెఱుచునటుల,దుష్టుడైన సేవకుడు స్నేహముచే సత్కారమును జెందినవాడైనను స్వభావ దౌర్జన్యముచేత తనయేలికయొక్క యధికారమునకు కొఱత జేయుచున్నాడు. చెప్పులకు నూనె వేయుటయును అది యొత్తుకొని కాళ్ళయందు పుండ్లను గలిగించుటయును ప్రసిద్ధంబు. ౬౭.

శ్లో. ప్రసాదాతిశయేనాశు విస్ఫురత్సర్వసంపదః,
నదీనాథగవంతోఽపి సాధవస్సింధవోయథా. ౬౮.

టి. ప్రసాదాతిశయేన - ప్రసాద = మనోనైర్మల్యముయొక్క, అతిశయేన= అధికముచేత, ఆశు = వేగముగా, విస్ఫురత్సర్వసంపదః - విస్ఫురత్=ప్రకాశించుచుండెడు, సర్వ = సమస్తమైన, సంపదః=ఐశ్వర్యముగల, సాధవః=సత్పురుషులు, భగవంతోఽపి=శ్రీమంతులైనను, ప్రసాదాతిశయేన=ప్రసాద-ప్రకర్షమైన మథనముయొక్క, అతిశయేన = ఎక్కువచేత, ఆశు = శీఘ్రముగా, విస్ఫురత్సర్వసంపదః = ప్రకాశించుచుండు లక్ష్మి మొదలగు సమస్తసమృద్ధిగలిగి, భగవంతః = లక్ష్మిగలవారై, నదీనాః - నదీ=నదులకు, ఇనాః = స్వాములైన, సింధవోయథా = సముద్రములవలె, నదీనాః = దీనులుగానివారు, అనగా లోభులుగానివారు, భవంతి=అగుచున్నారు.

తా. మిక్కిలి మథించుటవలన అమృతము కల్పవృక్షములు మొదలైనయైశ్వర్యములుగలిగి లక్ష్మికి పుట్టినిల్లై ప్రకాశించుచు నదులకు నాథులగుసముద్రములవలె, సాధువులగువారు మనోనైర్మల్యముచేత ప్రకాశించి సమస్తైశ్వర్యములుగలవారై శ్రీమంతులైనను లోభులుకాకుందురు. ఇచట శ్రీమంతులైనను లోభులు కారనుటకు, ,,లాభాల్లోభః ప్రవర్తతే'' అను న్యాయముచే లోకమందు లాభము కలుగుచుండగా లోభితనముగలుగునని భావము. ౬౮.

శ్లో. క్షిపంతంమార్గణాన్రోషా త్కృత్రిమంలుబ్ధమీశ్వరం,
ప్రసాద్యనఫలస్యాప్త్యై కల్పతే కోప్యఫల్గునః. ౬౯.

టీ. రోషాత్ = లోభత్వమువలనగలిగిన కోపమువలన, మార్గణాన్ = యాచకులను, క్షిపంతం= తిరస్కరించుచుండు, లుబ్ధం = లోభియైనట్టియు, కృత్రిమం = క్రొత్తయైనట్టియు, లేక కపటముగలట్టియు, ఈశ్వరం=రాజును, ప్రసాద్య=సంతోషపఱిచి, కోఽపి = ఒకానొకయాచకుడు, అఫల్గునః = శ్రేష్ఠమైనట్టి, ,,అసారంఫల్గుశూన్యంచ'' అని అమరము. ఫలస్య = లాభముయొక్క, ఆప్త్యై= పొందుటకై, నకల్పతే = సమర్థుడుకాడు.

తా. ధనాశచే యాచకునింగనినంతనే తిరస్కరించుచు లోభత్వముచే మోసతనమున మెలగు రాజును సంతోషపఱిచి యెవడు తానే శ్రేష్ఠమైనలాభము కొఱకు తగియున్నాడు. అనగా నెవడు నుతగడనుట.

అర్థాంతరము. రోషాత్ = మూకదానవ విషయకమైన కోపమువలన, మార్గణాన్= బాణములను, క్షిపంతం = విడుచుచునుండు, కృత్రిమం= కపటముచే వేషము వేసికొనివచ్చిన, లుబ్ధం = కిరాతరూపుడైన, ఈశ్వరం = పరమేశ్వరుని, ప్రసా

దృ = సంతోషపటచి, ఫలస్య = పాశుపతాస్త్రలాభముయొక్క, ఆప్త్యై = ప్రాప్తి కొఱకు, అఫల్గునః = అర్జునునికంటె వేరొకడు, కోఽపి = ఎవడైనను, నకల్పతే = సమర్థుడు కాడు.

తా. ఇంద్రునిగూర్చి తపంబొనరించు వేళ వరాహరూపుడైన మూకరాక్షసుని విషయకమైన రోషముచేత బాణములను వేయుచున్న మాయాకిరాతరూపుడైనపరమేశ్వరుని సంతోషపటచి పాశుపతాస్త్రలాభమును పొందుటకు అర్జునుడే సమర్థుడు.

వేరొకయర్థము. రోషాత్ = కోపమువలన, మార్గణాన్ = అంబులను, క్షిపంతం = గ్రుచ్చునట్టియు, కృత్రిమం = ఆకులు మొదలగు వానిచే శరీరమును దాచుకొనియుండునట్టియు, ఈశ్వరం = వేటయందు సమర్థుడైనట్టియు, లుబ్ధం = బోయను, ప్రసాద్య = పొంది, కోఽపి = ఏమృగము, అఫల్గునః = సారమైనట్టి, ఫలస్య = బాణాగ్రముయొక్క, ఆప్త్యై = ప్రాప్తికొఱకు, నకల్పతే = సమర్థముకాదా? అనగా నగును.

తా. కోపముచే నమ్ములన్ గ్రుచ్చుచు నాకులు మొదలగువానిచే తనయొడలును మఱుగుచేసికొని మృగములను వంచించుసమర్థుడైన వేటకానియొక్క లక్ష్యమును బొందిన ఏమృగమైనను బాణముపాలుకాకపోదు.

మరియొకయర్థము. రోషాత్ = రాజ్యమందలి లోభమువలన, మార్గణాన్ = యాచకులైన దుర్యోధనాదులను, క్షిపంతం = తిరస్కరించుచుండునట్టియు, కృత్రిమం = మాయామానుషవేషమును బూనినట్టియు, లుబ్ధం = మోహింపజేయునట్టియు, ఈశ్వరం = భగవంతుడైన శ్రీకృష్ణుని, ప్రసాద్య = పొంది, అఫల్గునః = అర్జునునకంటెనన్యుడు, కోఽపి = ఏపురుషుడును, ఫలస్య = కౌరవజయరూపమైన లాభముయొక్క, ఆప్త్యై = ప్రాప్తికొఱకు, నకల్పతే = సమర్థుడుకాడు.

తా. రాజ్యమపహరించవలయునను లోభమువలనపుట్టిన రోషముచేత స్వపక్షమునకు సహాయకుడుగనుండవలయునని తనను యాచించిన దుర్యోధనాదులను తిరస్కరించి కపటమానుషవేషధారియై భగవంతుడైన శ్రీకృష్ణునిన్ బొంది యర్జునుడు దుర్యోధనాది కౌరవులన్ జయించెను. చిన్నవాడైనను బలవత్సహాయముచే నుద్యుక్తకార్యమును ముగింపజేయునని భావము. ౬౯.

శ్లో. అపథేనైవయోమోహాదంధస్సారయతేస్వయం।
నీచోపసర్పణవశాత్సపతేద్వంశవానపి॥ 20.

టీ. యః=ఏ, అంధః = గ్రుడ్డివాడు, అనగా తెలియనివాడు, నీచోపసర్పణవశాత్ - నీచ = దురాచారులయొక్క, ఉపసర్పణ = అనుసరణమందలి, వశాత్ = కోరికెగలయట్టి, మోహాత్ = తెలివిలేమిచే, స్వయం= తనచేతనిషేధింపబడినట్టి. అపథేన = దురాచారముచేత, సారయతే=ఇతరులను బ్రవర్తింపజేయుచున్నాడో, సః= ఆపురుషుడు, వంశవానపి=మంచికులమందుపుట్టినవాడైనను, పతేత్ =నరకమందుపడును.

అర్థాంతరము. యః = ఏ, అంధః = గ్రుడ్డివాడు, నీచోపసర్పణవశాత్-నీచ= బొరియలుమొదలగునవి గలతావున, ఉపసర్పణ = వెంబడిపోవడమందలి, వశాత్ = ఇచ్ఛగల, మోహాత్ = అజ్ఞానమువలన, అపథేనైవ = చెడ్డత్రోవచేతనే, స్వయం = తాను, సారయతే = నడిపింపజేయుచున్నాడో, సః = ఆగ్రుడ్డివాడు, వంశవానపి = హస్తమందు వెదురుకోలగలవాడైనను, పతేత్ = వంకలుమొదలగువానియందుపడును.

తా. కన్నులులేనివాడు తనచేతియందు వెదురు కఱ్ఱనుబట్టుకొని తెలివిలేక లోయలుగలనేలయందు ఇతరులనడిపించి తానే తొలుత వంకలోపడువిధంబున, తెలివిలేనివాడు దుర్మార్గులననుసరించవలయునను మోహముచే ఇతరులను దురాచారమందు ప్రవర్తింపజేసెనేని మంచి వంశమందు బుట్టినవాడైనను తానే నరకమందు పడును. సత్కులమే ప్రశస్తముకాదు, సదాచారంబుండవలయునని భావము. ౭౦.

శ్లో. యః క్షయేవర్తమానాం త్స్వాన్పాతిపుణ్యజనాన్ధనీ,
లోకేమనుష్యధర్మాణం కిన్నరాః కథయంతితం ౭౧.

టీ. యః=ఏ, ధనీ = ధనవంతుడు, క్షయే = ఇంటియందు, వర్తమానాన్= ఉండువారిని, అనగా మానవంతులను, లేక క్షయే = లేమితనమందు, వర్తమానాన్= ఉండెడి, స్వాన్ = స్వకీయులైన, పుణ్యజనాన్=సత్పురుషులను, పాతి = కాపాడుచున్నాడో, తం = ఆధనవంతుని, లోకే = లోకమందు, నరాః = మనుష్యులు, మనుష్యధర్మాణం = మనుష్యమాత్రుడే అని, కథయంతికిం = చెప్పుచున్నారా ఏమి? అనగా నంతేకాదు, పురుషశ్రేష్ఠుడని చెప్పుచున్నారు.

అర్థాంతరము. యః = ఏ, ధనీ=ధనవంతుడైన కుబేరుడు, క్షయే = యుద్ధము మొదలగు దుర్వ్యాపారరాహిత్యమందు, వర్తమానాన్=ఉండెడి,స్వాన్=తనసంబంధులైనట్టి, పుణ్యజనాన్ = రాక్షసులను, అథవా యక్షులను. "పుణ్యజనస్తుసజ్జనే, గుహ్యకేయాతుధానేచ". అని హేమచంద్రుడు. పాతి = రక్షించుచున్నాడో, తం = ఆకుబేరుని, కిన్నరాః = కిన్నరులనెడిదేవతలు, మనుష్యధర్మాణం = మనుష్యునివంటి ధర్మముగలవాడని, కథయంతి= గానముచేయుచున్నారు.

తా. తమతమయిండ్లయందేయుండియే దుష్కార్యములకుపోక సాధువులుగా నుండునట్టియు, లేక దరిద్రావస్థయందుండునట్టియు స్వకీయులను ఏధనవంతుడు పోషించుచున్నాడో అట్టివానికి లోకమందలిజనులు మానవోత్తముండని పొగడుచున్నారు. ధనాధిపత్యము వహించియు యుద్ధము మొదలగు చెడ్డ కార్యములు చేయకుండు నట్టి తనవారైన రాక్షసులను అథవా యక్షులను రక్షించునట్టి కుబేరునికి కిన్నరుల్మనుష్యధర్మముగలవాడని పాడుచున్నారు. ౭౧.

శ్లో. ప్రకృష్టవర్ణతశ్శుద్ధం లబ్ధ్వాహారం సమేధితః.
తరళత్వేననత్యాజ్యో మణివజ్జాతిమాన్ద్విజః. ౭౨.

టీ శుద్ధం=దోషరహితమైన, ఆహార్యం = అన్నమును, లబ్ధ్వా = పొంది, అనగాభక్షించి, సమేధితః = చక్కగాప్రకాశించుచుండెడి, జాతిమాన్ = మంచికులమందుపుట్టిన, ద్విజః = బ్రాహ్మణుడు, ప్రకృష్టవర్ణతః = శ్రేష్ఠకులముగలవాడగుట వలన, నత్యాజ్యః = త్యజింపదగిన వాడు కాడు.

అర్థాంతరము. శుద్ధం=నిర్మలమైన, హారం=ముత్తెపుసరమును, లబ్ధ్వా=పొంది, తరళత్వేన=హారమధ్యమందలి రత్న భావము చేత, సమేధితః=చక్కగా వెలుగుచుండెడి, జాతిమాన్=మంచిజాతిగలిగినట్టి, మణివత్ = రత్నమువలెనే, ప్రకృష్టవర్ణతః=మంచి కాంతిగలిగిన కారణమువలన, (సః ద్విజః=ఆబ్రాహ్మణుఁడు) నత్యాజ్యః=విడువదగిన వాడు కాడు.

తా. త్రాసము పటలము మొదలగుదోషములులేని ముత్తెములు మొదలగువానిచే గూర్చబడిన హారముల మధ్యమందు నాయకమణికారణముచే చక్కగాప్రకాశించుచు మంచికాంతిగలిగి జాతిరత్నమగుటచేత నామణి యేరీతిగా పోగొట్టతగినదికాదో, అట్లే పరిశుద్ధమైన యన్నమును భుజించుచు, తేజోవంతుడై మంచివంశమందు పుట్టిన బ్రాహ్మణుడు శ్రేష్ఠవర్ణుడగుటవలన చాంచల్యముచేత విడువదగినవాడు కాడు. బ్రాహ్మణా నావమన్తవ్యో భస్మచ్ఛన్నా ఇవాగ్నయః. అని మనుస్మృతి. బూడిదచే గప్పబడిన నిప్పువలెనుండు బ్రాహ్మణుల నవమానింపరాదని భావము. ౭౨.

శ్లో. మంద స్తీక్ష్ణరుచిః పాపః కుజన్మాయశ్చ దేహినాం,
దుఃఖాయజన్మభజతే నిధనంచేత్రివిస్మయః. ౭౩.

టీ. యః = ఏపురుషుడు, మందః = సోమరితనముచే పరోపకారాదులందు అశక్తుడును, లేక మందః= తెలియనివాడును, తీక్ష్ణరుచిః = దారుణమైన యభిలాష

గలవాఁడు గనుక, పాపః = పాపముగలవాఁడై, కుజన్మా=దుష్కులమందుబుట్టినవాఁడో (సః=వాఁడు) జన్మ = తనపుట్టుకను, దేహినాం = ప్రాణులయొక్క, దుఃఖాయ = కష్టముకొఱకు, భజతే = పొందుచున్నాఁడు, (ఇదిసరి) నిధనంచ = చావునుకూడ, దేహినాందుఃఖాయ= ప్రాణులకష్టమునకై, భజతే= పొందుచున్నాఁడు. ఇతి = ఇట్లనుట, విస్మయః = సంతోషకరమైనది. విస్మయోహర్షగర్వయోః. అనివిశ్వము,

అర్థాంతరము. యః=ఏ, మందః = శనిగ్రహమును, కుజన్మా=అంగారకగ్రహమును, తీక్ష్ణరుచిః = క్రూరమైనతేజస్సుగలవాఁడు, అనఁగా పాపగ్రహమగు చున్నాఁడు గనుకనే, దేహినాం = ప్రాణులయొక్క, దుఃఖాయ=కష్టముకొఱకు, జన్మ= లగ్నమును, నిధనంచ = అష్టమస్థానమును, భజతే = పొందుచున్నాఁడు, ఇతి = ఇది, విస్మయః = ఆశ్చర్యము.

తా. ఏనరుఁడు పరోపకారాదులు చేయలేక తెలివిలేనివాఁడై, క్రూరాభిలాషియైనవాఁడుగనుక పాపముచేయువాఁడై దుష్కులమందుపుట్టినాఁడో వాని జన్మము జనుల దుఃఖముకొఱకును చావు సంతోషముకొఱకును అగుచున్నదనియర్థము. దుర్జనుఁడు బ్రతికియుండుటకంటె చచ్చుటమేలనిభావము.

పాపగ్రహములైన శన్యంగారకులు జన్మమందును అష్టమ స్థానమందును ఉండి ప్రాణులకు ప్రాణాద్యుపద్రవములను జేయుచున్నారు. ఇందుకు, శ్లో. ద్వాదశాష్టమజన్మస్థాః శన్యర్కాంగారకోగురుః, కుర్వంతి ప్రాణసందేహం స్థానభ్రష్టంధనక్షయం. అని శాస్త్రిను. ౨౩.

శ్లో. వేదత్రయమయోయస్స్యాత్సోపిహీనః క్షణాత్పతేత్,
స్వస్యైవరుచ్యాపీతాయాం వారుణ్యాం సత్పథాత్చ్యుతః. ౨౪.

టీ. యః = ఏబ్రాహ్మణుఁడు, వేదత్రయమయః = ఋగ్యజుస్సామములనెడి మూఁడువేదములను చదివి యర్థముదెలిసినవాఁడు, స్యాద్యది = అయినను, సోఽపి=వాఁడు, స్వస్యైవ = తనయొక్కయే, రుచ్యా = అభిలాషచేత, వారుణ్యాం = కల్లు, పీతాయాం సత్యాం= పానముచేయబడినదికాఁగా, సత్పథాత్ = మంచి యాచారము వలననుండి, చ్యుతః = జారినవాఁడుగనుకనే, హీనః = స్వజాతిలోతక్కువవాఁడై, క్షణాత్ = త్రాగువేళయందె, పతేత్ = పడుచున్నాఁడు. అనఁగా శ్రౌతాది కర్మభ్రష్టుఁడగుచున్నాఁడు.

అర్థాంతరము. వేదత్రయమయః = త్రయీస్వరూపుఁడైన, యః=ఏసూర్యుఁడు, సత్పథాత్ - సత్ = నక్షత్రములయొక్క, పథాత్ = మార్గమైన యాకాశమువలన

నుండి, చ్యుతః = సొగుచు, స్వస్యైవ = తనయొక్కయే. రుచా = కాంతిచేత, హీనః = తక్కువైనవాడు, అనగా మందకాంతిగలవాడు, స్యాత్ = అగుచున్నాడో, సోఽపి = ఆసూర్యుడు, పీతాయాం = పచ్చనివన్నెగల, వారుణ్యాం = వరుణ సంబంధమైన పడమటి దిక్కునందు, పతేత్ = పడుచున్నాడు. అనగా అస్తమించు చున్నాడు.

తా. ఋగ్యజుస్సామములనెడి మూడు వేదములను జదివి వాని యర్థములను తెలిసికొనినవాడైనను తనయభిలాషచేత కల్లుద్రాగనేని సదాచారమువలననుండి జారినవాడై బ్రాహ్మణకులమందు హీనుడై తత్క్షణమందే శ్రౌతాదికర్మభ్రష్టుడగు చున్నాడు, బ్రాహ్మణుడగువాడు నిత్యముగా మద్యమును విడువవలయునని భావము. "నిత్యం మద్యం బ్రాహ్మణోవర్జయేత్" అని గౌతమస్మృతి.

వేదత్రయ స్వరూపుడైన సూర్యుడు ఆకాశమార్గమున దిరుగుచు నస్తమించు కాలమున మందతేజుడై వరుణదేవతాకమైన పశ్చిమ దిక్కునం దస్తమించు చున్నాడు.

శ్లో. ఏకక్షితి భృదుత్పన్నా స్సచ్ఛిద్రాః కంటకోల్బణాః,
మిథస్సంఘర్షితావంశా దహ్యంతే సానుగామినః ౨౫.

టీ. ఏకక్షితి భృదుత్పన్నాః-ఏక=ఒకటైన, క్షితిభృత్ = రాజుచేత, ఉత్పన్నాః = పుట్టినట్టియు, కంటకోల్బణాః - కంటక = నీచశత్రువులచే, ఉల్బణాః = వ్యాప్తులైనట్టియు, సచ్ఛిద్రాః = వేటమొదలగు దోషములతో కూడినట్టియు, సానుగామినః = అనుగాములనగా భృత్యులు వారితోగూడినట్టి, వంశాః = రాజకులములు అనగా రాజవంశమందు పుట్టినవారు, మిథః = ఒకరొకరు, సంఘర్షితాః = కలహించినవారై, దహ్యంతే = ధ్వంసమగుచున్నారు.

అర్థాంతరము. ఏకక్షితి భృదుత్పన్నాః - ఏక=ఒకటైన, క్షితభృత్=కొండయందు, ఉత్పన్నాః = పుట్టినట్టియు, సచ్ఛిద్రాః = రంధ్రములతోగూడినట్టియు, కంటకోల్బణాః = ముండ్లచే వ్యాప్తములైనట్టియు, సానుగామినః - సాను=కొండయొక్క సమభూములను, గామినః = పొందినట్టి, అనగా నచ్చటనుండునట్టి, వంశాః= వెదుళ్లు, మిథః=ఒకటికొకటి, సంఘర్షితాః=రాపిడిగలవియై, దహ్యంతే=కాలిపోవుచున్నవి.

తా. ఒక కొండయందుత్పన్నములై లోపల రంధ్రములుగలిగి వెలి ముండ్లచే వ్యాప్తములై సానువులందుండు వెదుళ్ళొకటి కొకటి యొరసికొనుటచేత గలిగిన యగ్నివలన నెవ్విధమున కాలిపోవుచున్నవో, అట్లే యొకరాజువలననే గలిగి వేట ద్యూతము మొదలగు దోషములుగలవారై మిక్కిలి శత్రువులుగలవారై భృత్యులతో గూడి

యుండు రాజపుత్త్రులు పరస్పరము కలహించినవారై నాశమును బొందుదురు. వెదుళ్లొరాచుకొనుటచే నగ్నిగలుగుట ప్రసిద్ధము. ౨౫.

శ్లో. మహాగోత్రేషు సంజాతా మృదవో యేపి తేజనాః,
స్వజీవితవ్యయేనాపి బహుధాన్యోపకారిణః. ౨౬.

టీ. యే = జనాః = ఏమనుష్యులు, మహాగోత్రేషు = గొప్పకులములందు, సంజాతాః = పుట్టినవారుగనుక నే, మృదవః = దయగలవారో, తే = వారు, స్వజీవితవ్యయేనాపి - స్వ = తమయొక్క, జీవిత = జీవనమైనధనాదులయొక్క, వ్యయేనాపి = నాశముచేతనైనను, బహుధా = నానావిధములచేత, అన్యోపకారిణః - అన్య = ఇతరులకు, ఉపకారిణః = ఉపకారముచేయువారు, భవంతి = అగుచున్నారు.

అర్థాంతరము. మహాగోత్రేషు = గొప్పవియైన వింధ్యము మొదలగుకొండలందు, సంజాతాః = పుట్టినట్టి, మృదవః = లోపలబోలగుటచే మెత్తగనుండు, యే = ఏ, తేజనాః = వెదుళ్లుగలవో, తే = ఆవెదుళ్లు, స్వజీవితవ్యయేనాపి - స్వ = తమయొక్క జీవిత = బ్రతుకుయొక్క, వ్యయేనాపి = నాశముచేతనైనను, బహుధా = అనేకప్రకారములైన ఇల్లు మొదలగు రూపముచేత, అన్యోపకారిణః - అన్య = ఇతరులకు, ఉపకారిణః = సహాయముచేయునవి, భవంతి = అగుచున్నవి, (అథవా, బహు = అధికమైన, ధాన్య = బియ్యమొసంగుటచేత, ఉపకారిణః = ఉపకారముచేయునవి, భవంతి = అగుచున్నవి).

తా. గొప్పవైన వింధ్యాదిపర్వతములందు సంభవించి మెత్తని స్వభావము గలిగి తమకు మూలభేదముగలిగినను పరులకు ఇండ్లు మొదలగునవికట్టుకొనుటకుగాని, అథవా తమధాన్యమనగా వెదురు బియ్యముచేతగాని యెట్లుపకారముచేయుచున్నవో అట్లు గొప్పకులమందుజనించినవారు దయావంతులై తమబ్రతుకునకు హానిగలిగినను దానిగమనించక నన్యులకుపకారమనేకవిధములుగా నొనర్చుచున్నారు. వెదుళ్లుపండగా నెండిపోవుట ప్రసిద్ధము. అప్పుడు బియ్యము దొరకును. ౨౬.

శ్లో. పరమస్యైవ పుంసస్స్యాస్సైత్యం శ్రీరనపాయినీ,
సారం సదాశయేనేహ సాధుచక్రం బిభర్తి యః. ౨౭.

టీ. యః = ఏపురుషుడు, ఇహ = ఈలోకమందు, సదాశయేన = మంచియభిప్రాయముచేత, నిర్మలమనస్సుచేననుట, సారం = శ్రేష్ఠమైన, అథవా న్యాయ్యమైన, సాధుచక్రం = సత్పురుషసమూహమును, బిభర్తి = పాలించుచున్నవాడో, అస్య =

ఇట్టి శ్రేష్ఠుడైనట్టి, పుంసఏవ = పురుషునకే, శ్రీః = సంపత్తు, పరం=మిక్కిలి, అనపాయినీ = ఎడబాయకుండునది, స్యాత్ = అగును.

అర్థాంతరము. యః = ఏవిష్ణువు, సదా = ఎల్లపుడు, సారం = శ్రేష్ఠమైనట్టి, చక్రం = చుట్టుకైదువను, శయేన = హస్తముచేత, సాధు = చక్కగా బిభర్తి = ధరించుచున్నాడో, తస్య = అట్టి, పరమస్యైవ=శ్రేష్ఠుడైనట్టి, పుంసః= పురుషునియొక్క, శ్రీః = లక్ష్మీదేవి, నిత్యం = ఎల్లపుడు, అనపాయినీ = ఎడబాయకుండునదిగా, స్యాత్ = అగును.

తా. ఏపురుషుడు మంచియభిప్రాయముచేత సాధువులను సంరక్షించుచున్నవాడో అట్టివానియొక్క సంపత్తే యెల్లప్పుడు బాయకుండుననియు, శ్రేష్ఠమైనచక్రమును హస్తమందుధరించుచుండు పరమాత్మయైన శ్రీమహావిష్ణువునకెప్పుడు లక్ష్మీదేవి సన్నిహితమైయుండుననియు భావము. ౭౭.

శ్లో. మృదవోఽపిసదామోద హేతవోఽప్యమలాఅపి,
నాతిశ్లాఘ్యాస్సుమనసో జన్యైర్జాతివివర్జితాః. ౭౮.

టీ. మృదవోఽపి = కరుణాశీలురైనను, సదామోదహేతవోఽపి - సత్ = సత్పురుషులయొక్క, ఆమోద = సంతోషమునకు, హేతవోఽపి = కారణములైనను, అమలాఅపి=నిర్మలమైన మనస్సుగలవారైనను, జాతివివర్జితాః = కులీనులుకానియట్టి, సుమనసః = విద్వాంసులు, జన్యైః = సత్పురుషులచేత, అతిశ్లాఘ్యాః = మిక్కిలిస్తుతింపదగినవారు, న = కారు.

అర్థాంతరము. మృదవోఽపి = కోమలములైనను, సదా = ఎల్లపుడు, ఆమోదస్య = పరిమళమునకు, హేతవోఽపి = కారణములైనను, అమలాఅపి = దోషరహితములైనను, జాతివివర్జితాః = జాజులకంటె వేరైన, సుమనసః = పువ్వులు, అతిశ్లాఘ్యాః = మిక్కిలిపొగడదగినవి, న = కావు.

తా. మృదువుగలిగి మంచివాసనచేనలరి స్వచ్ఛములైయుండినను జాజులుకాని పువ్వులెట్లు విశేషశ్లాఘ్యములుకావో యట్లెటంగుననె దయావంతులై సజ్జనసంతోషకరులై స్వచ్ఛచిత్తులైయుండినను సత్కులమందు పుట్టనివారు హెచ్చుగా పొగడదగినవారుకారు, అనగా సామాన్యముగా పొగడదగుననియు అన్నిగుణములు కలిగియున్నను కులములేనివారు ప్రకాశించరనియుభావము. ౭౮.

శ్లో. కుజన్మనాయత్క్రూరేణ పారుష్యంరజసాకృతం,
లబ్ధవర్ణస్యనగ్లాని స్సచిత్రస్యేవతావతా. ౭౯.

టీ. కుజన్మనా = చెడ్డజన్మముగల, అనగాకులహీనుడైన, క్రూరేణ = క్రూరుడైన పురుషునిచేత, రజసా = రజోగుణముచేత, అనగా నహంకారముచేత, యత్ = ఏ, పారుష్యం = బెదరింపుమొదలైనది, అకారి = (గురువుమొదలగు వారియందు) చేయబడుచున్నదో, తావతా = అంతమాత్రముచేత, లబ్ధవర్ణస్య = విద్వాంసునకు = కుజన్మనా - కు = భూమివలన, జన్మనా = పుట్టినట్టి, క్రూరేణ = కఠినమైన, రజసా = దుమ్ముచేత, యత్ = ఏ, పారుష్యం=పరుసదనము, అనగామలినత్వము, కృతం= చేయబడుచున్నదో, తావతా = అంతమాత్రముచే, లబ్ధవర్ణస్య — లబ్ధ = పొందబడిన, వర్ణస్య = నలుపు పసుపు మొదలగు వన్నెలుగల, చిత్రస్యేవ = చిత్రమునకువలెనే, గ్లానిః = మాలిన్యము, నభవతి = కలుగదు.

తా. భూమివలనజనించి పరుసమైనధూళిచేత చక్కగా వన్నెపూయబడినచిత్రములకు నెవ్విధమునహానిగలుగదో యవ్విధమున జాతిహీనులై క్రూరులైనవారు గర్వముచేత పెద్దలనుదూషించిరేని యంతమాత్రముచేత పెద్దలకేలాటి మాలిన్యము కలుగనేరదు. చిత్రములు నీరుమొదలగువానిచే చెడినట్లు భూపరాగముచేత చెడదనియు దుర్జనుల తిరస్కారములు సజ్జనులకు జెరుపజాలదనియుభావము. ౭౯.

శ్లో. పార్శ్వేవసంతంకామేషు సాధకంసహకారిణం,
దృష్ట్వా పికఃపుమాన్ హృష్య న్నాలపేన్మధురాంగిరం. ౮౦.

టీ, పార్శ్వే = చెంగట, వసంతం = ఉండునట్టియు, కామేషు = ఇష్టార్థములందు, సాధకం = సంపాదకుడైనట్టి, సహకారిణం = సహాయకుడైనపురుషునిన్, దృష్ట్వా=చూచి, కఃపుమాన్=ఏపురుషుడు, హృష్యన్ = సంతసించినవాడై, మధురాం = మనోహరమైన, గిరం = మాటను, నాలపేత్ = పలుకడా! అనగాపలుకుచున్నాడనుట. గుణవంతులను పూజింతురనిభావము.

అర్థాంతరము. సహకారిణం = తియ్యమామిడిపువ్వుగలదిగనుకనే, కామేషు సాధకం - కామ = మన్మథునియొక్క, ఇషు=తూపులకు, సాధకం = సంపాదకమైనట్టి, వసంతం=ఆమినిని, పార్శ్వే=ప్రక్కయందు, దృష్ట్వా=చూచి, (అనగా వసంతకాలధర్మమును గాంచియనియర్థము- కాలమునకు మూర్తములేదుకద) పుమాన్=పురుషరూపమైన, పికః=కోయిల, హృష్యన్=సంతసించినదియై, మధురాం=ఇంపైన, గిరం= పలుకును, నాలపేత్=పలుకదా?

తా. తనపురంగట మెలంగుచు నిస్తారంబులను సంపాదింపజేయుచు నెప్పుడు నెడబాయకయుండు చెలికానిఁ గాంచి యెవ్వాఁడైనను తియ్యనిపలుకులు పలుకకుండు నాయనియర్థము. తియ్యనిమామిడిపూలచే నొప్పుచు పచ్చవిల్కానితూపులకు సాధకంబైన యామినిఁ సమీపంబునఁ గాంచి గండుకోయిల మధురముగా రోదసేయకుండు నాయని భావము. ౮౦.

శ్లో. దేవాశ్చభూమిదేవాశ్చ నిత్యమప్యమృతాశనాః,
హీయంతేస్వాధికారా త్తే యేసేవంతేనవాసవం. ౮౧.

టీ. నిత్యం = ఎల్లప్పుడు, అమృతాశనాః - అమృత = పాలు, అశనాః = అన్నముగాఁగల, యేదేవాః = ఏదేవతలు, వాసవం = ఇంద్రునిఁ, నసేవంతే = కొలువరో, తే = ఆదేవతలు, స్వాధికారాత్ - స్వ = తమయొక్క, అధికారాత్ = స్వామిత్వము వలననుండి, హీయంతే = విడువబడుచున్నారు.

అర్థాంతరము. యేభూమిదేవాః = ఏబ్రాహ్మణులు, నిత్యం = ఎల్లప్పుడు, అమృతాశనా అపి - అమృత = యజ్ఞశేషము, అథవా = అయాచిత పదార్థము, లేక జలము, అశనా అపి = అన్నముగాఁగలవారైనను, శ్లో. అమృతం యజ్ఞశేషంబు సుధామోక్షే స్వయాచితే, అన్నకాంచనయోర్జగ్ధౌ ఖేస్వాదునిరసాయనే, ఘృతేహ్యాద్యేగోరసేచ. అని హేమచంద్రుడు. నవాసవం - నవ = క్రొత్తయైన, ఆసవం = కల్లును, సేవంతే = త్రాగుచున్నారో, తే = ఆబ్రాహ్మణులు, స్వాధికారాత్ - స్వ = తమయొక్క, అధికారాత్ = కర్మవలననుండి, హీయంతే = తక్కువగుచున్నారు.

తా. అమృతమే యన్నముగాఁగల దేవతలు తమకు నేలికయైన యింద్రునిఁ సేవించకయుండిరేని వారివారి యధికారమువలననుండి బహిష్కృతులగుదురు. యజ్ఞశేషముగాని అయాచితమైనదికాని నీరుకాని యన్నముగాఁగల బ్రాహ్మణులు కల్లు త్రాగుదురేని కర్మభ్రష్టులగుదురు. ౮౧.

శ్లో. అశేషచక్షుశ్రవణ ప్రతికూలోభవన్నపి,
వినతానందహేతుర్య స్సపుమానాప్తనందకః ౮౨.

టీ. యః = ఏపురుషుడు, అశేషచక్షుశ్శ్రవణప్రతికూలః - అశేష = అందఱియొక్క, చక్షుశ్శ్రవణ = నేత్రములకువీనులకు, ప్రతికూలః = శత్రువు, భవన్నపి = అయినను, అనగా దౌర్జన్యముచేత చూడక వినకపోయినను, వినతానందహేతుః - వినత = నమ్రులైనవారియొక్క, ఆనంద = సంతోషమునకు, హేతుః = కారణమయ్యెనేని,

సః=ఆ, పుమాన్ = పురుషుడు, ఆప్తనందకః - ఆప్త = సత్పురుషులను, నందకః = సంతసింప జేయువాడగును.

అర్థాంతరము. యః=ఏగరుడుడు, అశేషచక్షుశ్శ్రవణ ప్రతికూలః - అశేష= సమస్తమైన, శేష సర్పవ్యతిరిక్తులైన, చక్షుశ్శ్రవణ = సర్పములకు, ప్రతికూలః = విరోధి, భవన్నపి = అయినను, వినతానందహేతుః - వినతా = వినతయనెడి తనతల్లి యొక్క, ఆనంద=సంతోషమునకు, హేతుః=కారణమాయెనో, సః=అట్టి, పుమాన్ =పురుషుడైన గరుడుడు, ఆప్తనందకః - ఆప్త = సాధువైన, నందకః=కులపాలకుడు అగుచున్నాడు. శ్లో. నందకః కులపాలకే, హర్షకేవిష్ణుఖడ్గేచ. అని హేమచంద్రుడు.

తా. సమస్తజనులను చూడకయు వారిమాటవినకయు నుండినను ఏపురుషుడు సత్పురుషులను సంతోషకరుడగుచున్నాడో వానిన్ సజ్జనుడనియేభావింపదగును, అనగా దోషముగలవాడైనను కొన్నిగుణములుండెనేని యాగుణములుదోషములను గప్పుచున్నవనిభావము. గరుడుడు సకలసర్పములకువిరోధియైనను ఆదిశేషునితో కలహమొనర్పక తనతల్లియైనవినతకు మిక్కిలిసంతోషమాచరించి తనకులమునుద్ధరించినవాడగుటచే ఆప్తనందకుడని ప్రసిద్ధిబొందెను. ౧౨.

శ్లో. హతకామంచిరంలోకం ప్రభోరుగ్రస్యవీక్షణాత్,
కుర్యాద్యోనిజయాలక్ష్మ్యా సకామంపరమఃపుమాన్ ౧౩.

టీ. యః=ఏపురుషుడు, ఉగ్రస్య=కోపముగల, ప్రభోః=రాజుయొక్క, వీక్షణాత్ =క్రూరదృష్టివలన, చిరం=చాలకాలముదాక, హతకామం - హత = నష్టమైన, కామం=ఇష్టార్థముగల, లోకం=జనమును, నిజయా=తనసంబంధమైన, లక్ష్మ్యా = సంపత్తుచేత, సకామం=ఇష్టార్థములతోగూడినవానిగా, కుర్యాత్ =చేయుచున్నాడో, సః= వాడు, పరమః=శ్రేష్ఠుడైన, పుమాన్ =విష్ణుసదృశుడేయగును.

అర్థాంతరము. ప్రభోః=స్వామియైన, ఉగ్రస్య=పరమేశ్వరునియొక్క, వీక్షణాత్ =ఫాలనేత్రదృష్టి వలన, చిరం=పెద్దకాలము, హతకామం-హత=దహింపబడిన, కామం=మన్మథుడుగల, లోకం=జగత్తును, యః=ఏయీశ్వరుడు, సకామం=మన్మథసహితముగా, కుర్యాత్ =చేయుచున్నాడో, సః=ఆశివుడు, పరమః = శ్రేష్ఠుడైన, పుమాన్ =పురుషుడు అగుచున్నాడు.

తా. రాజుకోపమునకు పాత్రుడై నష్టసంపదగలపురుషునిన్ దనసంపదచే సంతోషింపజేసినపురుషుడు పురుషశ్రేష్ఠుడనియర్థము. ద్రోహమొనర్పుటచే ఫాలనేత్రదగ్ధుడైనమన్మథుని రతీదేవిప్రార్థనచే మరలజీవింపజేసిన పరమేశ్వరుడే శ్రేష్ఠుడు, ౧౩.

శ్లో. జడేన రాజ్ఞాలబ్ధోస్తు సకలోక నిజ మండలః,
విరోధ్యాక్రమ్యగృహ్ణీయాత్తం తథాపిమహత్తమః. ౮౪.

టీ. జడేన=తెలివిలేని, రాజ్ఞా=ఏలిక చేత, సకలః=సమస్తమైన, నిజమండలః=స్వదేశము, లబ్ధః=పొందబడినది, అస్తు=అవుగాక; తథాపి=అట్లైనను, మహత్తమః=మిక్కిలిగొప్పవాడైన, విరోధీ=శత్రువు, తం=ఆదేశమును, ఆక్రమ్య=వశపఱచుకొని, గృహ్ణీయాత్=అపహరించును.

అర్థాంతరము. జడేన=చల్లనైన, రాజ్ఞా=చంద్రునిచే, సకలః = కలతోఁగూడినట్టి, నిజమండలః=తనదైనబింబము, లబ్ధః=పొందబడినది, అస్తు=అవుగాక; తథాపి = అట్లైనను విరోధీ=శత్రువైన, మహత్=బలాధికుడైన, తమః=రాహువు, తం=ఆచందురుని, ఆక్రమ్య=ఆక్రమించి, గృహ్ణీయాత్=పట్టుకొనును.

తా. బాలిశుండగురాజొకవేళ ప్రభుత్వమును పొందినను తనకంటె నెక్కువబలముగలవిరోధియైన యొకడు ఆదేశమును బలిమిచే నాక్రమించి తీసికొనును. చల్లనైన చంద్రుడు కలలచే పూర్ణమైనతనబింబమును పున్నమనాడుపొందినను, రాహుగ్రహము విరోధముచేత నాక్రమించి యాచంద్రునిబట్టుకొనును. ౮౪.

శ్లో. దృష్ట్వాగ్రేభూభృతఃకన్యాం శమస్థోపివికారవాన్,
అతనుంకామమాతన్వన్నష్టాత్మేత్యుచ్యతేబుధైః. ౮౫.

టీ. అగ్రే=ముంగల, భూభృతః=రాజుయొక్క, కన్యాం=పడుచును, దృష్ట్వా=చూచి, శమస్థోఽపి=కామాదులు లేనివాడైనను, కామం=అభిలాషను, అతనుం = ఎక్కువగా, ఆతన్వన్=చేయువాడై, వికారవాన్=మోహముగలవాడు, నష్టాత్మా-నష్ట=నాశమైన, ఆత్మా=బుద్ధిగలవాడని, బుధైః=విద్వాంసులచేత, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

అర్థాంతరము. అగ్రే=ఎదుట, భూభృతః=మంచుకొండయొక్క, కన్యాం=కూతురైన ఉమాదేవిని, దృష్ట్వా=చూచి, శమస్థోఽపి=కామాదిరహితుడైతపంబొనర్చువాడైనను, కామం=మన్మథుని, అతనుం=శరీరములేనివానిగా, ఆతన్వన్=చేసినవాడై, వికారవాన్=మనోవికారముగల ఈశ్వరుడు, బుధైః=పండితులచేత, లేక=దేవతలచేత, అష్టాత్మా—అష్ట=ఎనిమిదివిధములైన, ఆత్మా=శరీరములుగలవాడు, ఇతి=ఇట్లని. ఉచ్యతే=చెప్పబడుచున్నాడు.

తా. ఇంద్రియములను నిగ్రహించి కామక్రోధాదులను మానినవాడైనను తన ముంగల రాజకుమారికఁ గాంచి కామమోహితుడై వికారముగలవాడయ్యెనేని యట్టి వానిఁ విద్వాంసులు బుద్ధిలేనివానిగా దెలియుచున్నారు.

దక్షిణామూర్తియై హిమవత్పర్వతమున యోగనిష్ఠచేనుండి తనకపకారమొనర్చిన మన్మథునిఁ ఫాలనేత్రాగ్నిచేదహించి పిదప రతీదేవిప్రార్థనచే నామదనునకు శరీరము లేకయే ప్రాణంబొసంగి తనముంగలమెలంగు హిమవత్పర్వతకుమారికయైన పార్వతిఁ గాంచి వికారమునుబొందినవాడైన శివునిఁ దేవతలును వ్యాసాది విద్వాంసులును అష్టమూర్తియనిచెప్పుచున్నారు. అనగా, శ్లో. భూతార్కచంద్రయజ్వానో మూర్తయోష్టౌప్రకీర్తితాః. పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, చంద్రుడు, సూర్యుడు. యజ్ఞముచేయువాడు. ౨౫.

శ్లో. తంప్రభుంప్రాప్యవిశ్వస్య రతిఃకథమివోల్లసేత్,
క్రోధజ్వలితయాదృష్ట్వా యేనకామోనిహన్యతే. ౨౬.

టీ. యేన = ఏరాజుమొదలగుజనముచేత, క్రోధజ్వలితయా-క్రోధ=కోపముచేత, జ్వలితయా=ఉగ్రమైనట్టి, దృష్ట్వా = చూపుచేత, కామః = ఇష్టార్థము, నిహన్యతే = వ్యర్థముగాచేయబడుచున్నదో, విశ్వస్య=లోకమునకు, ప్రభుం = నాయకుడైన, తం = ఆరాజుమొదలగుజనమును, ప్రాప్య = పొంది, రతిః = యాచకులసంతోషము, కథమివ= ఏరీతిగ, ఉల్లసేత్ = ప్రకాశించును. అనగా ప్రకాశించదనుట.

అర్థాంతరము, యేన=ఎవనిచేత, క్రోధజ్వలితయా - క్రోధ=తపంబుచెడుటచే గలిగినరోషముచేత, జ్వలితయా = మండుచునుండు, దృష్ట్వా = ఫాలనేత్రావలోకనముచేత, కామః = మన్మథుడు, నిహన్యతే= దహింపబడుచున్నాడో, విశ్వస్య = ప్రపంచమునకు, ప్రభుం = స్వామియైన, తం=ఆపరమేశ్వరునిఁ, ప్రాప్య= పొంది, రతిః = రతీదేవి, కథమివ=ఏవిధమున, ఉల్లసేత్ =సంతసించును. అనగా లేదనుట.

తా. తపోవిఘ్నంబువలన గలిగినరోషముచేత మన్మథుని ఫాలనేత్రాగ్నిచే గాల్చిన పరమేశ్వరుని వేడుకొను రతీదేవికి నెవ్విధమున సంతోషములేదో అవ్విధముననే కోపదృష్టిచేత యాచకుల ఇష్టార్థములను చెఱిపిన రాజు మొదలగువారిని పొందిన యాచకులకోరికలు ఫలించవనియర్థము. రతీదేవి పరమేశ్వరుని ప్రార్థింపగా నామె కోరికెరీతిగా మన్మథుడు అశరీరుడు కాకపోయెననియు, లోభులగుప్రభువు చెంగట యాచకుల ప్రార్థనలు చెల్లవనియుభావము. ౨౭.

శ్లో. జనిత్వాపిమహావంశే వక్రాః కేచనకంటకాః,
కుర్యుర్జనపదక్లేశం సాధుమార్గస్యదూషకాః. ౮౭.

టీ. వక్రాః = కుటిలబుద్ధిగల, కేచన= కొందఱు, కంటకాః = క్షుద్రశత్రువులు. "శ్లో. కంటకఃక్షుద్రవైరిణే, వేణౌద్రుమాంగేరోమాంచే". అని హేమచంద్రకోశము. మహావంశే=గొప్పకులమందు, జనిత్వాపి=పుట్టియుండినను, సాధుమార్గస్య-సాధు=సత్పురుషులయొక్క, మార్గస్య=మంచియాచారమునకు, దూషకాః = దోషము గలుగజేయువారై, జనపదక్లేశం-జనపద=రాష్ట్రమునకు, క్లేశం=దుఃఖమును, కుర్యుః =చేయుదురు.

అర్థాంతరము. మహావంశే=గొప్పవెదురునందు, జనిత్వాపి=పుట్టినను, వక్రాః= వంకరలైన, కేచన=కొన్ని, కంటకాః=ముండ్లు, సాధుమార్గస్య - సాధు=చక్కనైన, మార్గస్య=త్రోవకు, దూషకాః = చెట్టకలుగజేయునివియై, జనపదక్లేశం - జన=మనుష్యులయొక్క, పద=పాదములకు, క్లేశం=కష్టమును, కుర్యుః=చేయుచున్నవి.

తా. ప్రఖ్యాతమైన వంశమునందు జనించినవారైనను కొందఱు నీచులగువారు సదాచారములను వ్యభిచారాదిదోషములచే చెఱుపుచు ధర్మహానియాటచే సంభవించెడి యవగ్రహాది దోషములవలన దేశమును నాశముచేయుచున్నారనియు, లేక దొంగతనముచేయుటవలన రాజ్యమునకు తొందరచేయుదురనియును అర్థము. గొప్పదైన వెదురునందుపుట్టిన వక్రములైన ముండ్లు మంచిమార్గమందుపడుటచే త్రోవను దూషితముగాజేసి నడుచు జనులపాదములందు గ్రుచ్చుకొని కష్టముకలుగజేయుననియునర్థము.

శ్లో. క్షుద్రాన్‌హిత్వాసవయసః ప్రసన్నాన్‌జడాశయాన్‌,
విప్రఃస్థితోహంసఇవ ప్రాప్నుయాన్మానసంసుఖం. ౮౮.

టీ. జడాశయాన్‌ - జడ=మందమైన, ఆశయాన్‌=బుద్ధిగల, అప్రసన్నాన్‌= కలుషచిత్తులైన, సవయసః=సమానమైనవయస్సుగల, క్షుద్రాన్‌=నీచులను, హిత్వా =విడిచి, స్థితః=ఉండెడు, విప్రః=బ్రాహ్మణుడు; సవయసః=కాకిమొదలగుపక్షులతో కూడినట్టియును, అప్రసన్నాన్‌=తేటలేనట్టియును, క్షుద్రాన్‌ = అల్పములైన, జడాశయాన్‌ =సరస్సులను, హిత్వా=విడిచి, విస్థితః = వెడలినట్టి, హంసః = హంసము మానసం = మానససరోవరసంబంధమైన, సుఖమివ=సంతోషమునువలెనే, మానసం = మనస్సునందుపుట్టిన, సుఖం = సంతోషమును, ప్రాప్నుయాత్‌ = పొందుచున్నాడు

తా. కమలములేకుండుటచే కాకి మొదలగు క్షుద్రపక్షులుగలిగి గంభీరము లేమిచే తేటలేకయుండు అల్పసరస్సులను పరిత్యజించి హంసపక్షి యెవ్విధమున మానస సరోవరసౌఖ్యమును బొందుచున్నదో అవ్విధమున బ్రాహ్మణుడు మందమతులు క్రూర చిత్తులునైన సమానవయస్కులైన నీచులనువిడిచి ఆకారహితమైన మన స్సౌఖ్యమును బొందుచున్నాడు. జడాశయ అనుచో లడలకభేదముగాన జలాశయమని యగు చున్నది. వర్షాకాలములందే క్షుద్రసరస్సులందు జలంబుండుట ప్రసిద్ధము. ఆకాలమున హంసలకు రోగముగలుగుటచే మానససరోవరమునుగూర్చి పారిపోవు చున్నవని భావము.

శ్లో. యశోదయాశీలరూపమాధుర్యైరపిసర్వతః,
సబాలోఽపిపుమాన్వృద్ధః సాధుబృందావనేరతః. ౬౯.

టీ. యశోదయాశీలరూపమాధుర్యైరపి - యశః = కీర్తియు, దయా=కరు ణయు, శీల=సదాచారము, రూప=సౌందర్యము, మాధుర్యైః=మధురత్వము, అనగా తియ్యగ మాటలాడుటయును. వీనితోడ, సమంతతః = అంతటను (ఉపలక్షితః = కూడినట్టియు) సాధుబృందావనే - సాధు=సత్పురుషులయొక్క, బృంద = సమూహ ముయొక్క, అవనే = రక్షణమందు, రతః=ఆసక్తికలిగినట్టి, సః = ఆ, పుమాన్ = పురుషుడు, బాలోఽపి=చిన్నవాడైనను, వృద్ధః=ముసలివాడు, అగుచున్నాడు.

అర్థాంతరము. యశోదయా = తల్లియైనయశోదాదేవితోడ నుండునట్టియు, శీలరూపమాధుర్యైరపి = సదాచార సౌంద్యహిత భాషిత్వములచేత, సర్వతః=అంత టను, ప్రసిద్ధుడైనట్టియు, బృందావనే = గోకులబృందావనమనుస్థలమందు, సాధు= చక్కగా, రతః=ఆసక్తిగలవాడును, అథవా,సత్పురుషసమూహ సంరక్షణమందాసక్తి గలయట్టి, సః పుమాన్ = ఆ శ్రీకృష్ణమూర్తి, బాలోఽపి = చిన్నవాడైనను, వృద్ధః = ముసలివానివలెపూజ్యుడు, అగుచున్నాడు.

తా. బాలుడగుటన్ యశోదాదేవితోడ నుండువాడై దయాశీలమాధుర్యాది గుణయుక్తుండై బృందావనమందు క్రీడించుచు సత్పురుషులను రక్షించు శ్రీకృష్ణమూర్తి యేలాగున బాలుడైనను వృద్ధునివలె పూజ్యుడగుచున్నాడో ఆలాగుననే ఏవాడైనను కీర్తియు, కరుణయు, రూపము, మంచిమాటలాడుటయు గలిగి సజ్జనులను గాపాడుట యందాసక్తియుగలవాడో ఆతడు వయస్సుచే చిన్నవాడైనను గుణములచే పెద్దవాడ గుటంబట్టి వృద్ధునివలె పూజింపదగినవాడు. బాలత్వ, వృద్ధత్వములకు వయసు

కారణముకాదు. ‘‘న తేనవృద్ధో భవతి యేనాస్యపలితంశిరః, యోవై యువాప్యధీయానః స్తందేవాస్థ్సవిరంవిదుః’’ అనుమనువచనమువలన పండితుడగువాడే వృద్ధుడని భావము. యశస్సు, దయ, మంచియాచారము, హితసక్తృత్వములే పాండిత్యలక్షణము. ‘‘యత్రాకృతి స్తత్రగుణాః’’ అని యుండుటచే సౌందర్యముగలవాడు సద్గుణములు గలవాడుగానే యుండును. ౮౯.

శ్లో. ద్విపాశ్చదురమాత్యాశ్చ ప్రవృద్ధాయత్రభూభృతిః,
తస్యైవశృంగభంగాయ మదాత్పరిణమంతిహి. ౯౦.

టీ. ద్విపాః = ఏనుగలు, యత్ర = ఏ, భూభృతి = పర్వతమునందు, ప్రవృద్ధాః = పెంపువడసినవియో, మదాత్ = మదముగలుగుటవలన, తస్యైవ = ఆ పర్వతముయొక్కయే, శృంగభంగాయ-శృంగ = శిఖరముయొక్క, భంగాయ = నాశముకొఱకు, పరిణమంతిహి = సమర్థములగుచున్నవి.

అర్థాంతరము. దురమాత్యాశ్చ = దుష్టులైనమంత్రులు, యత్రభూభృతి = ఏరాజునందు, ప్రవృద్ధాః = వృద్ధినిబొందెదరో, మదాత్ = గర్వమువలన, తస్యైవ = ఆరాజుయొక్కయే, శృంగభంగాయ-శృంగ = ప్రభుత్వముయొక్క, ‘‘శృంగంచిహ్నవిషాణయోః, క్రీడాంబుయంత్రేశిఖరే ప్రభుత్వోత్కర్షసానుషు.’’ అని హేమచంద్రకోశము. భంగాయ = నాశనముకొఱకు, పరిణమంతిహి = సమర్థులగుచున్నారు.

తా. తాము పెంపుచెందిన కొండయొక్క శిఖరముల నుత్పాతక్రీడచే పాళ్లించి నాశమొనర్చు మదపు టేనుగలఁబోలి దుష్టులగు మంత్రులు తామేరాజువలన వృద్ధి నొందిరో అట్టి యేలికయొక్క ప్రభుత్వనాశనమునకు గర్వముచే నాయత్తపడుదురు. రాజగువాడు మంచిమంత్రినుంచికొనవలయునుకాని దుష్టునియుంచరాదనిభావము. శ్లో. నిరుంధానః సతాంమార్గం భక్షయంతిమహీపతిం, దుష్టాత్మానస్తుసచివా స్తస్మాత్సుసచివోభవేత్.’’ అని కామందకము. ౯౦.

శ్లో. వృతాస్సుహృద్భిర్యే సర్వైర్ద్విజిహ్వైర్జిహ్మచారిభిః,
దుహ్యాభృతోనసేవ్యాస్తే జనైర్జీవనకాంక్షిభిః. ౯౧.

టీ. ద్విజిహ్వాః = సత్యాసత్యరూపములగు రెండు నాలుకలుగల, అనగా కొండెముపలికెడివారు గనుకనే, జిహ్మచారిభిః- జిహ్మ = తప్పకలుగునట్టుగా, చారిభిః = ప్రవర్తించుస్వభావముగల, తైః = అట్టి, సర్వైః = సమస్తమైన, సుహృద్భిః =

బంధువులైనపురుషులచే, యే = ఏరాజులు, వృతాః = పరివేష్టింపబడియున్నవారో, తే=అట్టి, దుర్భూభృతః = దుష్టరాజులు, జీవనకాంక్షిభిః = బ్రతుకునపేక్షించెడి, జనైః = మనుష్యులచేత, నసేవ్యాః = ఆశ్రయింపదగినవారు కారు.

అర్థాంతరము. జిహ్మచారిభిః - జిహ్మ = వంకరగా, చారిభిః=తిరుగుచుండెడి, తైః = అట్టి, ద్విజిహ్వైః = పాములచేత, యే=ఏపర్వతములు, వృతాః= ఆవరింపబడియున్నవో, తే=అట్టి, దుర్భూభృతః = చెడ్డపర్వతములు, జీవనకాంక్షిభిః-జీవన =జీవనహేతువైన ఫలములు మొదలగువానిని, కాంక్షిభిః = కోరుచుండెడి, జనైః = మనుష్యులచేత, నసేవ్యాః = పొందదగినవి కావు.

తా. సొట్టగా నడుచుచుండు సర్పములచే వ్యాప్తములైన కొండలే విధమున పరిహరింపదగినవో అవ్విధమున కొండెముచెప్పుచు దుష్టాచారవంతులైన బంధువులతో కూడినవారలగుటచే దుష్టులైన రాజులు జీవనము కోరువారిచే సేవింపఁదగరు ; దుష్టజన పరివృతుడగుటచే దుష్టుడైనరాజును యాచకులు సేవించరాదనిభావము. ౯౧.

శ్లో. పితృపత్యభిగుప్తాపి యాలంకాపథసంగినీ,
సర్వదైవక్రియానర్హా సా స్త్రీదిగివదక్షిణా. ౯౨.

టీ. యా=ఎవతె, పితృపత్యభిగుప్తాపి - పితృ = తండ్రిచేతను, పతి=మగనిచేతను, అభిగుప్తాపి=రక్షింపబడినదైనను, అలం=పూర్తిగా, కాపథసంగినీ - కాపథ = వ్యభిచారాది దురాచారముయొక్క, సంగినీ=సంబంధముగలది యగుచున్నదో, సా=అట్టి, స్త్రీ = ఆడుది, పితృపత్యభిగుప్తాపి= పితృపతి=యమునిచే, అభిగుప్తాపి రక్షింపబడినదియైన, లంకాపథసంగినీ - లంకా=లంకాపట్నముయొక్క, పథ=మార్గముయొక్క, సంబంధముగల, లేక, అలం = పూర్ణముగా, కాపథ = వైతరిణీనది మొదలగు కుత్సితమార్గముయొక్క, సంగినీ=సంబంధముగలిగి, సర్వదైవక్రియానర్హా-సర్వ = సమస్తములైన, దైవక్రియా=దేవకార్యములైనయజ్ఞాదులందు, అనర్హా = యోగ్యముకానియట్టి, దక్షిణాదిగివ= దక్షిణదిక్కువలెనే, సర్వదా=ఎల్లప్పుడును, క్రియా=ధర్మకార్యములందు అనర్హైవ = యోగ్యురాలుకానేకాదు.

తా. ధర్మరాజుచే పాలితంబై లంకామార్గమునుబొంది సమస్త దేవకార్యములకనర్హమైన దక్షిణదిక్కువలెనే, తండ్రిచేతను మగనిచేతను బోషింపబడుచుండినను దురాచారమునుబొందిన స్త్రీ గృహకృత్యములకుగాని యజ్ఞాది దేవకార్యములకుగాని యోగురాలు కాదు.

దేవకార్యములు దక్షిణాభిముఖముగా చేయరాదనుట ధర్మశాస్త్ర ప్రసిద్ధము. ఇచట అలంకాపథసంగినీ అనుటచే సామాన్యముగా దోషమాచరించిన స్త్రీని ప్రాయశ్చిత్తముచే గ్రహించవలయుననియు పరపురుషునివలన గర్భముధరించిన స్త్రీని విడువవలయుననియు నుండుటవలన మిక్కిలిదోషియైన స్త్రీవిషయమందు, శ్లో. హృతాధికారాంమలినాంపిండమాత్రోపజీవినీం, పరిభూతామధశ్శయ్యాం వాసయేద్వ్యభిచారిణీం. అని యాజ్ఞవల్క్యస్మృతి. వ్యభిచారిణీం భార్యాం కుచేల పిండపరిభూతాం నిర్వృత్తాధికారాం చాంద్రాయణం. ప్రాయశ్చిత్తం ప్రాజాపత్యం వాచారయేత్. అని ఔశనస వాక్యము. ౯-౨.

శ్లో. అనురోధస్థితరసా నచశక్యప్రతారణా,
సాధ్వీసరిచ్చపత్యౌస్యా ద్విరసేప్యపరాఙ్ముఖీ. ౯-౩.

టీ. అనురోధస్థితరసా-అనురోధ=అనుసరణమందు, స్థిత=వృద్ధిబొందిన, రసా= అనురాగముగలదియు, విరసేపి=అనురాగహీనుడైయుండినను, పత్యౌ = మగనివిషయమందు, అపరాఙ్ముఖీ=అనుకూలురాలైన, సాధ్వీ=పతివ్రత, శక్యప్రతారణా - శక్య= సాధింపదగిన, ప్రతారణా = వంచనముగలది, నచ = కాదు. అనగావంచింపరాదనుట.

అర్థాంతరము. అనురోధస్థితరసా - అనురోధ= గట్టుననుసరించి, స్థిత = ఉండునట్టి, రసా = జలముకలదియు, పత్యౌ = తనమగడైనసముద్రుడు, విరసేసత్యపి = లవణరసముగలవాడైనను, అపరాఙ్ముఖీ = వెనుకదిరుగనిముఖముగల, సరిత్ = నది, శక్యప్రతారణా - శక్య = సాధ్యమైన, ప్రతారణా = దాటడముగలది, న=కాదు.

తా. సముద్రము క్షారము కలిగియుండినను దానికి పరాఙ్ముఖముకాక తీరము ననుసరించియుండు నీరముగల నదిని యెట్లుదాటుటకు శక్యముకాదో, అట్లే అనురాగముచే ననువర్తింపుచుఒకానొకవేళతనమగడుఅనురాగహీనుడైయుండినను తానుఅపరాఙ్ముఖురాలుకాకయుండుపతివ్రతను మోసముచేయరాదు. వర్షాకాలమందు నిండుగా పారుచుండునదులను దాటరాదనియు పతివ్రతనుమోసపరచరాదనియుభావము. ౯-౩

శ్లో. నిత్యముత్కటదానానాం భద్రాణాం స్తంభముజ్ఝతాం,
నృపాణాంచద్విపానాంచ పురస్స్తోత్రంనహిప్రియం. ౯-౪.

టీ. నిత్యం = ఎల్లపుడును, ఉత్కటదానానాం = ఉత్కట - ఎక్కువైన దానానాం = వితరణము (ఈవి) గలిగినట్టియు, స్తంభం = గర్వమును, ఉజ్ఝతాం

విడుచునట్టివారుగనుకనే, భద్రాణాం = కల్యాణస్వరూపముగల, నృపాణాం = రాజులకు, పురఃస్తోత్రం = ముఖస్తుతి, ప్రియం = ఇష్టమైనది, నహి = కాదు.

అర్థాంతరము. నిత్యం=ఎల్లప్పుడును, ఉత్కటదానానాం-ఉత్కట=గండస్థలము నతిక్రమించునట్టి, దానానాం = మదోదకముగల, స్తంభం = కట్టుకంభమును, ఉజ్ఝతాం = విడుచునట్టి, భద్రాణాం = భద్రజాతియందుబుట్టిన, గజానాం = ఏనుగులయొక్క, పురః = ముంగల, స్తోత్రం = పొగడడము, ప్రియం = ఇష్టమైనది నహి = కాదు, (అథవా) తోత్రం = అంకుశము, ప్రియంనహి = ఇష్టమైనదికాదు.

తా. యాచకులకెల్లప్పుడు నిష్టార్థములనిచ్చుచు గర్వములేనివారై కల్యాణస్వరూపులగు రాజులకు ముఖస్తుతిప్రియమైనదికాదు. "మహాసత్త్వోతిగంభీరః కృపావానవికత్థనః" అనియుండుటచే ధీరోదాత్తులగువారికి వికత్థనత్వము అనగా పొగడించుకొనుట ప్రియముకాదనిభావము.

నిరంతరముగా చెక్కులందు మదోదకమునుగార్చుచు నాలానములను వదలించుకొను భద్రజాతియేనుగులకు స్తోత్రముచేతకాని లేక తోత్రముచేతకాని ప్రయోజనములేదు. ఏనుగులను సంతోషఅచుటకై స్తుతించుటప్రసిద్ధము. భద్రజాతియేనుగులు మదించినవిగనుక అంకుశమునకు లోబడవనిభావము. ౫౪.

శ్లో. శుచేర్యస్యద్విజేంద్రస్య హృదయంహరిణాశ్రితం,
విరాజతిపదేవిష్ణో రతిక్రమ్యాశుభానిసః. ౫౫.

టీ. శుచేః=పరిశుద్ధుడైన, యస్య=ఏ, ద్విజేంద్రస్య=బ్రాహ్మణశ్రేష్ఠునియొక్క, హృదయం = మనస్సు, హరిణా = విష్ణువుచేత, ఆశ్రితం = ఆశ్రయింపబడియున్నదో, సః = ఆద్విజుడు, అశుభాని = దుఃఖములను, అతిక్రమ్య = దాటి, విష్ణోః = జగద్వ్యాపకుడైన ఈశ్వరునియొక్క, పదే=స్థానమందు, విరాజతి=వెల్గుచున్నాడు.

అరాంతరము. శుచేః = తెల్లనైన, యస్యద్విజేంద్రస్య = ఏచంద్రునియొక్క, హృదయం = బింబమధ్యభాగము, హరిణాశ్రితం = హరిణ - జింకచేత, ఆశ్రిత = పొందబడియున్నదో, సః = ఆచంద్రుడు, ఆశు = శీఘ్రముగా, భాని=నక్షత్రములను, అతిక్రమ్య = తనకాంతిచేనాచ్ఛాదించు, విష్ణోః = విష్ణువుయొక్క, పదే=స్థానమైనయాకాశమందు, విరాజతి = ప్రకాశించుచున్నాడు.

తా. ఏబ్రాహ్మణుడు పరిశుద్ధమైన తనమనస్సునందుసర్వవ్యాపకుడైన ఈశ్వరుని ధ్యానించుచున్నాడో వాడు సంసారజనితదుఃఖములనువిడిచి యీశ్వరస్థానమును బొందును.

తెల్లనైన బింబమధ్యమందు కురంగలాంఛనముగలచంద్రుడు తనకాంతిచేత చుక్కల వెల్గునుమాపి యాకసమున వెల్గుచున్నాడనియునర్థము. ౯౫.

శ్లో. దండేచకంటకాక్రాంతే కోశేచప్రథితోఽనృపః,
నాలంజేతుంకువలయం మిత్రేఽప్యసతిపద్మవత్. ౯౬.

టీ. నృపః = రాజు, కంటకాక్రాంతే = కంటక-పులకలచేత, ఆక్రాంతే = వ్యాప్తమైన, దండే = సైన్యమందును, కోశేచ = బండారమందును, ప్రథితః = విఖ్యాతిగలవాడైనను, మిత్రే = స్నేహితుడు, అసతి = లేనివాడుకాగా, కువలయం = భూవలయమును, లేక కుత్సితులసమూహమును, జేతుం = జయించుటకు, కంటకాక్రాంతే = కంటక - ముండ్లచేత, ఆక్రాంతే = వ్యాప్తమైన, దండే = తామరతీగయందును, కోశేచ = మొగ్గయందును, ప్రథితః = ప్రసిద్ధమైనను, మిత్రే = సూర్యుడు, అసతి = లేకుండగా, కువలయం = నల్లకలువను, జేతుం = జయించుటకు, పద్మవత్ = కమలమువలెనే, నాలం = సమర్థుడుకాడు.

తా. యుద్ధోత్సాహముచే రోమాంచముగలసైన్యమును ఎక్కువైన ద్రవ్యమును గలిగియున్నను సుహృత్సహాయములేనిరాజు, తీగయు మొగ్గయు గలిగియుండినను సూర్యోదయము లేకుండెనేని వికాససంపదచేత నల్లకలువనుజయించలేని తామరవలెనే భూవలయమునుగాని దుర్జనులగుంపునుగాని జయించనేరడు.

ఉపకారాద్వృతేఽప్యాశు మిత్రంశ్రేయనితిష్ఠతి, మిత్రవాన్ సాధయత్యర్థాన్ సాధ్యాన్ సుధనాన్యపి అని కామందకము. తనకుపకారమును జేయకున్నను మిత్రుడైనవాడు శుభమొనగూర్చుచుండునుగనుక అట్టిమిత్రుడుగలవాడు సాధ్యములైన ప్రయోజనములను ధనములను సాధించుచున్నాడని భావము. ౯౭.

శ్లో. ద్విజస్సుమనసోహిత్వా భృంగవద్దానలిప్సయా,
ఆశ్రయన్నృపమాతంగాం శ్రుతేశ్చశ్రుతినిషేధతః ౯౮.

టీ. ద్విజః = బ్రాహ్మణుడు, దానలిప్సయా = దానమును పొందవలయుననెడి యాసచేత, సుమనసః = దేవతలను, హిత్వా = విడిచి, నృపమాతంగాన్ = చండాలులవలె అధములైనరాజులను, అథవా = ఏనుగలవలెమదించినరాజులను, ఆశ్రయన్ = పొందినవాడై, శ్రుతి నిషేధతః = శ్రుతి - వేదమందు, నిషేధతః = కూడదనిచెప్పియుండుటచే, దానలిప్సయా = మదోదకాభిలాషచేత, సుమనసః = పుష్పములను, హిత్వా = విడిచి, నృపమాతంగాన్ = రాజగజములను, ఆశ్రయన్ = పొందినదియై, శ్రుతి

నిషేధతః-శ్రుతి=వీనులయొక్క,నిషేధతః=తాడనములచేత, భృంగవత్=తుమ్మెదవలెనే క్లిశ్యేత్=దుఃఖపడుచున్నాడు.

తా. పుష్పములందలి తేనెగ్రోలుచుండెడి తుమ్మెదలు మిక్కిలి యాసజెంది పుష్పములనువిడిచి యేనుగుల మదము నాస్వాదించవలయుననిపోయివానియొక్క వీనుల దెబ్బలచేదుఃఖించునట్లు యాచకుడైనబ్రాహ్మణుడు దేవతలనారాధించుటమాని మత్తులైన రాజులనాశ్రయించి వారిచేనేలాభమునుపొందక వేదనిషిద్ధమైనయాచనావృత్తి నాచరించుటచే స్వధర్మభ్రష్టుడై నశించుచున్నాడు. ౯౭.

శ్లో. స్వపక్షమవధూన్వంతః పరానాశువిశంతియే,
గుణోజ్ఝితత్వాత్తేభ్యోఽపి చ్యవంతేతేశరాఇవ. ౯౮.

టీ. యే = ఏపురుషులు, శరాఇవ = బాణములవలె, స్వపక్షం = తమబంధుజనమును = తమరెక్కలను, అవధూన్వంతః=విడిచినవారై=కదలించినవారై, పరాన్ = ఇతరులను=శత్రువులను, విశంతి = చేరుచున్నారో = పొందుచున్నవో, తే = ఆ పురుషులు = ఆబాణములు, గుణోజ్ఝితత్వాత్ = శీలమునువిడుచుటవలనను=అల్లెత్రాళ్ళను విడుచుటవలనను, తేభ్యోఽపి = ఆయితరులవలననుండియు= ఆశత్రువులవలననుండియు, చ్యవంతే = విడువబడుచున్నారు=జారుచున్నవి.

తా. ఏపురుషులు తమపరమైన బంధుజనమునువిడిచి యితరులను చేరుచున్నారో వారు గుణచ్యుతులగుటచే తమరెక్కలను వదలించుచు విలుకాని వింటియల్లెత్రాటినుండి వెడలి శత్రువులందాకి మరల అందుండి జారుచున్నయంబులవలె, తమచేరినయితరులవలననుండియు విడువబడున్నారు. ౯౮.

శ్లో. భువనోత్తరకుల్యానాం భోగేష్వవ్యభిచారిణాం,
కేదారాణాంప్రకృష్టానాం నతృప్యంతికుటుంబినః. ౯౯.

టీ. కే = ఏ, కుటుంబినః = గృహస్థులు, భువనోత్తర కుల్యానాం - భువన = లోకమందు, ఉత్తర = అతిశయమైన, కుల్యానాం = వంశమందు పుట్టినట్టి వారు గనుకనే, అవ్యభిచారిణాం = పతివ్రతలైనట్టి, ప్రకృష్టానాం = ఉత్తమలైన, దారాణాం = భార్యలయొక్క, భోగే = అనుభవవిషయమందు, నతృప్యంతి? = తృప్తులు కారా? అనగా అగుదురు.

అర్థాంతరము. భువనోత్తర కుల్యానాం - భువన = నీటిచేత, ఉత్తర=అతిశయమైన, కుల్యానాం = కాలువలు కలిగినవిగనుకనే, అవ్యభిచారిణాం= ఎల్లప్పుడు

పండుచుండెడి, ప్రకృష్టానాం = చక్కగా దుక్కి చేయబడినట్టి, కేదారాణాం = వరి పొలములయొక్క, భోగే = అనుభవమందు, కుటుంబినః = గృహస్థులు, నతృప్యంతి = తృప్తినిబొందరా = అనగా పొందుచున్నారనుట.

తా. ఎప్పుడు నెడతెగక నీళ్ళుపారుచునుండు కాలువలుగలిగి చక్కగాదున్నుటచేత మిక్కుటముగా పండుచునుండు వరిపొలముల ననుభవించు సంసారు లేలాగున సంతుష్టులగుచున్నారో, ఆలాగున మంచివంశమందు జనియించి పతివ్రతలగుటచే నత్యుత్తమలని పేరువడిసిన భార్యలయొక్క భోగమందు గృహస్థులు తృప్తినిజెందుచున్నారు.

శ్లో. భూపాలః కరవాలశ్చ యోగక్షేమే చ స ప్రభుః,
యః ప్రసన్నముఖో ముక్తకోశః ప్రత్యర్థిదానకృత్.　　౧౦౦.

టీ. యః = ఏ, భూపాలః = రాజు, ప్రసన్నముఖః = ప్రసాదముతో కూడిన ముఖముకలవాడగుటచే, ముక్తకోశః - ముక్త = విడువబడిన, కోశః = ధనసముదాయముగలవాడై, ప్రత్యర్థిదానకృత్ - ప్రత్యర్థి = యాచకులనుగూర్చి, దానకృత్ = దానముచేయువాడగుచున్నాడో, సః = వాడు, యోగే = ప్రజలయొక్క అలబ్ధలాభమందును, క్షేమేచ = లబ్ధపరిపాలనమునందును, ప్రభుః = సమర్థుడు, అగుచున్నాడు.

అర్థాంతరము. యః = ఏ, కరవాలః = ఖడ్గము, ప్రసన్నముఖః = నిర్మలమైనవాడిగలిగినదియు, ముక్తకోశః = ఒరనుండి విడబడినదియునై, ప్రత్యర్థిదానకృత్ - ప్రత్యర్థి = శత్రువుల, దాన = ఖండనమును, కృత్ = చేయునదియో, సః = ఆఖడ్గము, యోగే = ప్రజలయోగమందును, క్షేమే = క్షేమమందును, ప్రభుః = సమర్థమైనదియగును.

తా. ఏ రాజు ఈవిచేగలిగినసంతోషమును ముఖమందు గనంబఱచుచు తనద్రవ్యమును యాచకులకొసంగుచునున్నవాడో అట్టిరాజు ప్రజలయోగక్షేమములందు సమర్థుడగుచున్నాడు.

ఏఖడ్గము సానవేయబడినదగుటచేత వాడిగలిగినధారగలదియై యొరనుండి వెలుపడి శత్రువులను ఖండించుచున్నదో అట్టిఖడ్గమే ప్రజలయోగక్షేమములను ఘటింపజేసిరక్షించును. శౌర్యౌదార్యములుగల రాజే ప్రజాపాలకుడని భావము.　　౧౦౦.

శ్లో. అజన్యకంపాశ్శూరా యే నిత్యమప్యరాఙ్ముఖాః,
దర్శయత్యపరాంగం న పరేభ్యశ్చిత్రరూపవత్.　　౧౦౧.

టీ. అజన్యకంపాః = జన్యకంపములేని, అనగా యుద్ధములవలనగలిగిన భయములేనివారుగనుకనే, నిత్యం = ఎల్లప్పుడును, అపరాఙ్ముఖాః = పోరునను వెనుదీయనట్టివారు,

యే=ఏవరో, తే శూరాః=ఆశూరులు, అజన్యకంపాః-అజన్య = పుట్టింపగూడనట్టి, కంపాః=చలనములుగల,నిత్యమపి=ఎల్లప్పుడును, అపరాఙ్ముఖాః=చిత్రములగుటచేవెనుకకుదిరుగనట్టి, చిత్రరూపవత్ = ఆలేఖ్యప్రతిమలవలె, పరేభ్యః = ఇతరులకు,శత్రువులకు, అపరాంగం=వీపును, నదర్శయంతి=చూపరు.

తా. కదలించుటకు గూడనవియై ఎల్లపుడు వెనుకకు దిరుగకనుండు గోడ మొదలగువానియందు వ్రాయబడిన చిత్తరువు లెవ్విధమున నితరులకు వెన్ను జూపవో, అవ్విధముననే శూరులగువారు జన్యమనగా యుద్ధమందు భయములేనివారై, ఎపుడును పిరికితనముచే నోడి వెనుదీయనివారై తమశత్రువులకు వీపు చూపరు. ౧౦౧.

శ్లో. నౌశ్చదుర్జనజిహ్వాచ ప్రతికూలంప్రసారిణీ,
ప్రతారణాయలోకానాం దారుణాకేననిర్మితా. ౧౦౨.

టీ. నౌః =ఓడ, కూలంప్రతి=గట్టునుగూర్చి, ప్రసారిణీ=సాగునదియై, లోకానాం = జనులను, ప్రతారణాయ=తరింపచేయుకొఱకు, కేన=ఎట్టి, దారుణా =కట్టెచేత, నిర్మితా=చేయబడెను.

అర్థాంతరము. దుర్జనజిహ్వాచ-దుర్జన = దుష్టుల, జిహ్వాచ=నాలుకయు, ప్రతికూలం=అనుకూలముకానట్లుగా, ప్రసారిణీ = ప్రవర్తించునదిగనుకనే, దారుణా = భయంకరమై, లోకానాం = సాధుజనులయొక్క, ప్రతారణాయ= మోసముకొఱకు, కేన=ఏసాధనముచేత, అథవా, కేన = ఏబ్రహ్మచేత, నిర్మితా = సృష్టింపబడెనో.

తా. ప్రతికూలముగా ప్రసారణముగలదియై జనుల ప్రతారణము కొఱకునైన యోడయు, దుష్టుల నాలుకయు నేబ్రహ్మచే నిర్మింపబడెనో అనియర్థము. ౧౦౨.

శ్లో. భుఙ్క్తే యస్యసదాభూరి జీవనంబాడబశ్శుచిః,
నదీనః సప్రభుర్నిత్యాం దుర్లంఘ్యామశ్నుతేదశాం. ౧౦౩.

టీ. శుచిః = పరిశుద్ధుడైన, బాడబః = బ్రాహ్మణుడు, సదా=ఎల్లపుడును, యస్య = ఏపురుషునియొక్క, భూరి = హెచ్చైన, జీవనం= బ్రతుకునకు కారణమైన ధనము మొదలగు దానిని, భుఙ్క్తే=అనుభవించుచున్నాడో, నదీనః = దీనుడుకానియట్టి అనగా నీవికలవాడైన, అథవా, దరిద్రుడు కానియట్టి, సః ప్రభుః = ఆపురుషుడు, నిత్యాం = నాశములేనియట్టి, దుర్లంఘ్యాం = అవశ్యమనుభవింపదగినట్టి, దశాం = ప్రభుత్వాద్యవస్థను, అశ్నుతే = పొందుచున్నాడు.

అర్థాంతరము. బాడబః=బాడబమనియెడి; శుచిః=అగ్ని, సదా= ఎప్పుడును, యస్య = ఏసముద్రముయొక్క, భూరి - అధికమైన, జీవనం = నీరును, భుజ్క్తే = త్రాగుచున్నారో, ప్రభుః = శ్రేష్ఠుడైన, నదీనః - నదీ = వాకలకు, ఇనః=రాజైన, సః = ఆసముద్రుడు, నిత్యాం = అక్షయమైనట్టి, దుర్లంఘ్యాం = దాటగూడనట్టి, దశాం = రీతిని, అశ్నుతే = పొందుచున్నాడు, ౧౦౩.

తా. బడబాగ్నిచే నిత్యమును పానముచేయబడినను సముద్రమేలాగు క్షయింపక మిక్కిలివిస్తారమై దాటుటకు గూడనిదియైయున్నదో అలాగుననే సత్పాత్రమైన బ్రాహ్మణునకు ధనముమొదలగు వానిని దానం బొసంగినపురుషుండు నిరంతరైశ్వర్యమనుభవించుచు ప్రభుత్వావస్థను బొందుచున్నాడు.

శ్లో. శక్తశ్శబ్దఇవైకస్స్యాత్సాధుశ్రుతిపథేస్థితః,
సదధ్యాహారపూర్ణస్య స్వార్థస్యప్రతిపాదనే. ౧౦౪.

టీ. సదధ్యాహార పూర్ణస్య — సత్ = సత్పురుషులందు, అధ్యాహార= వృద్ధికోఅకిచ్చుటచేత, పూర్ణస్య = నిండినట్టి, స్వార్థస్య= తనధనముయొక్క, ప్రతిపాదనే = దానమందు, శక్తః = సమర్థుడైన, ఏకః = ఒకపురుషుడు, సాధుశ్రుతిపథే - సాధు = సత్పురుషులయొక్క, శ్రుతిపథే = శ్రవణమార్గమందు, అథవా, సాధుశ్రుతిపథే = వైదికమార్గమందు, స్థితః=ఉండువాడై, సదధ్యాహారపూర్ణస్య - సత్ = ఉండెడి, అధ్యాహార = సంబంధముచేత, పూర్ణస్య = సంపూర్ణమైన, స్వార్థస్య = తనశబ్దార్థముయొక్క, ప్రతిపాదనే = నిరూపణమందు, శక్తః = సమర్థమైనట్టి, సాధుశ్రుతిపథే = సత్పురుషుల శ్రవణమార్గమందు,అథవా, సచ్ఛబ్దమార్గమందు, స్థితః = ఉండెడి, శబ్దఇవ = సుబంతతిఙంతశబ్దరూపములవలె, స్యాత్ = అగుచున్నాడు.

తా. కొరవడియుండు అర్థమును పూర్తిచేయుటకై ఎక్కువపదమును దెచ్చికొనుట కధ్యాహారమనిపేరు. అట్టియధ్యాహారముండుటచే పూర్తియై స్వాభిధాన నిరూపణమందు సమర్థమై విద్వాంసులచే వినుటకుయోగ్యమైన శబ్దరూపమువలెనే యొకానొక పురుషుడు వృద్ధికొఅకై సజ్జనులందుంచబడిన తనద్రవ్యమును దానమందు వినియము చేయుచు సత్పురుషులందు ప్రఖ్యాతి గలవాడైయుండును. ౧౦౪.

శ్రు. దానం యజ్ఞానాం వరూథం దక్షిణాలోకే దాతరగ్ం సర్వభూతాన్యుప జీవంతిదానే నారాతీరపానుదంతదానేనద్విషంతో మిత్రో మిత్రాభవంతి. దానేసర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం పరమంవదంతి. అను శ్రుతివాక్యమువలన ముఖ్యముగా పురుడు కావలయునని భావము. ౧౦౪.

శ్లో. మహాంత్సఏవపురుషో యస్యసత్యానురోధినః,
ఆక్షిప్తపారిజాతేన బాహునారక్ష్యతేజగత్. ౧౦౫.

టీ. సత్యానురోధినః=సత్య-యథార్థభాషణమును, అనురోధినః = అనుసరించియుండెడి, యస్య=ఏ పురుషునియొక్క, ఆక్షిప్తపారిజాతేన-ఆక్షిప్త=తనయావిచేనిరాకరింపబడిన, పారిజాతేన=కల్పవృక్షముగల, లేక, ఆక్షిప్త=తిరస్కరింపబడిన, పారిజాతేన =భృత్యులుగల, బాహునా=భుజబలముచేత, అనగా అసహాయశూరత్వముచేత. జగత్ =లోకము, రక్ష్యతే = పాలింపబడుచున్నదో, సః = అట్టి, పురుషఏవ = పురుషుడే మహాన్=శ్రేష్ఠుడు.

అర్థాంతరము. సత్యానురోధినః-సత్యా=సత్యభామను, అనురోధినః=అనుసరించుచున్న, యస్య=ఏ శ్రీకృష్ణునియొక్క, ఆక్షిప్తపారిజాతేన=ఆక్షిప్త=పెరికి వేయబడినట్టి, పారిజాతేన = పారిజాతవృక్షముకలిగినట్టి, బాహునా= భుజముచేత, జగత్ = లోకము, రక్ష్యతే=పాలింపబడుచున్నదో, సః=అట్టి, పురుషఃఏవ=పురుషోత్తముడైన శ్రీకృష్ణమూర్తియే, మహాన్=గొప్పదేవుడు.

తా. సత్యమువిడువక భూభారమును తనభృత్యులగు రాజపురుషులం దుంచక తనబాహుబలముచేతనే భూపరిపాలనముచేయు పురుషుడే హెచ్చైనవాడనియు,రుక్మిణీదేవికి పారిజాతపుష్పమిచ్చుటచే అసూయాపరవశయగుసత్యభామచే ప్రార్థింపబడినవాడై ఇంద్రలోకమునమన్న పారిజాతవృక్షమునే తెచ్చి సత్యభామ గృహమందు నాటి కంసాదిదుష్టులనడంచి లోకములనుపాలించెడి శ్రీకృష్ణమూర్తియొక్కడే దేవాదిదేవుడు.

కావ్యముయొక్క ఆదిమధ్యాంతములందు మంగళంబాచరించుట శిష్టాచారంబుగాన నీగ్రంథమందు ప్రారంభమున॥గుణదోషౌబుధోగృహ్ణన్"అనుశ్లోకమునపరమేశ్వరగుణవర్ణనరూపమైన మంగళమును; మధ్యమందు॥స్వస్థానాదపరో"అను మొదలగువానిచేతను: తుదియందీశ్లోకముచేతను మంగళమునాచరించియున్నాడు. సంస్కృత

వ్యాఖ్యయందు "అత్రాదౌ త్రయాణాత్యాదినాథగవద్వర్ణనరూపో మంగళాచారః కృతః" అనియుండుటచే నీగ్రంథమునకు ముఖమునను పీఠికాశ్లోకములుండునట్లు దోఁచుచున్నది.

కం. దొరసామినృపశిఖామణి
వరకృతికిఁ దెనుఁగుటీక వ్రాయుమటంచుఁ
బుదికోల్ల శ్రీనివాస, న
గరనిలయుఁడు లోకనాథకవి యిటు వ్రాసెన్.

శ్లో. సాక్షరావ్యత్యయాల్లోకే రాక్షసా ఏవ కేవలం,
కవిరాక్షస ఏవాయం గవిరాక్షస కృత్యతిం.

ఇతి శ్రీ శ్రీనివాసపుర సుబ్బరాయార్యపుత్త్ర లోకనాథకవి
విరచితంబైన కవిరాక్షసీయాంధ్రవ్యాఖ్యానము
సంపూర్ణము.

చ. ఇది తడి యయ్యెఁ జంద్రుఁ డుదయింపఁ డదే? ముదయింపకుండు టెం?
ట్లుదయముపై మొగు ల్పొదివి యున్నది యింతియె కాక యద్దెసం
బొదలెడునాఁకట న్బడలెఁ బొమ్ము చకోరము లంత యేల పై
నొదవెడు మేఘము ల్దొలఁగ కుండఁగ వచ్చునె శీతరోచికిన్? 207

వ. అని యిట్లు నర్మగర్భంబుగా నన్యాపదేశవచనసందర్భంబులం దనతలంపున కనుగుణం బులు గాఁ బ్రత్యుత్తరంబు లిచ్చినప్రౌఢతనంబునకు మెచ్చి పాలికకు నితరసఖీజనం బులకుం గర్పూరవీటిక లొసంగిన నచ్చెలులవలు విభునిహృదయపరిపాకం బెఱింగి యొక్కొక్కనెపంబునం గన్నియ మొఱంగి యందఱుం గ్రీడామందిరంబు వెలు వడినయనంతరంబ. 208

నవోఢాసంగమవర్ణనము.

క. కెలనిమణికుడ్యతలమునఁ, బొలసినతననీడ దోడిబాల యనుచు న
చ్చెలువవిభుఁ డంత నొయ్యనఁ, బలికించినఁ దెలిసి యులికిపడి వెడలునెడన్. 209

ఆ. చెట్ట యొడిసిపట్టి సెజకుఁ దివియుచోఁ, నడుగు బిగ్గఁ ద్రొక్కి యతివ యపుడు
కూర్మి విభునిమీఁద గొనయ మెక్కించుచోఁ, నల్ల వంగుమరునివిల్లువోలె. 210

చ. తలిమముఁ జేరకున్న మదిఁ దత్తఱ మెత్తి విభుండు బాలికన్
నిలువునఁ గౌఁగిలింప రమణీరమణీయశరీరయష్టి ము
త్పులకిత మైనఁ బొల్పెసఁగె భూవరకల్పకబాహుశాఖలన్
వలగొని యున్నకోరకితవల్లిమతల్లియుఁ బోలె నయ్యెడన్. 211

సీ. వెడలి పోఁ దలఁచుచో నొడిసి కేల్పట్టినఁ దిరిగి నెచ్చెలిఁ జూచు దీనదృష్టి
శయ్యకుఁ దిగుచుచోఁ జను దేక బిగ్గరఁ జరణాంబుజము ద్రొక్కు చండితనము
బలిమిఁ గౌఁగిట గ్రుచ్చి తలిమంబుఁ జేర్చుచో నొడఁబాటు చాలనినిడుదయూర్పు
ముంగేల వంచినమొగ మెగయించుచో మెయికొను నేత్రనిమీలనంబు

గీ. మాటలాడక చేకొన్నమానముద్ర, యైదునివి పంచబాణుని కైదుతూపు
లయ్యెఁ బతిడెందమునఁ గాఁడునట్టు లేయ, నంగనామణినవిక్రొత్తసంగమమున. 212

సీ. తలవంచుటయె కాని తప్పక కనుప్రేమ ఘన మని లోచూపుగతము వెట్ట
మానముద్రయె కాని మాటాడువేడుక గడు సని ముఖకాంతి ముడియ వేయ
నడ్డగించుటె కాని యాలింగనప్రీతి బలు వని కంపంబు బాస సేయఁ
బైవెట్టమియె కాని పైకొనుతమికల్మి సత్తని పులకలు సాక్షి పలుకఁ

గీ. గరుణముగ నేఁడ జోరమియె కాని మనసు, కరఁగినది యని చెమటపై కంటఁజాట
హృదయనాథుని మది దక్కనేలుకొనియె, బాలికామణియపుడు వాఁ బ్రథమరతిని.

చ. బలిమి రసాతిరేకమునఁ బయ్యెదకొం గెడలింపఁ గంపముం
దళుకును గల్గుతొల్కరిఁ గనంబడుక్రొత్తమెఱుంగుఁబోలె న
ప్పాలఁతిమెఱుంగుమేనదియుఁ భూవరుతాల్మి మరుండుఁ దెంపఁగాఁ
బెలుచ నొర స్వేదల్బి జళిపించుకృపాణిక యయ్యె నయ్యెడన్. 214

క. కొల్లలు గొ నక్షాడెదు, వల్లభుదృక్షుధుపతతుల వ్రాలఁగనీ కు
త్ఫుల్లకుచగుచ్ఛములఁ గర, పల్లవపుటయుగళిచేత బాలిక పొదివెన్. 215

గీ. కంకణక్రేంకృతులపేరఁ గలహ మాడి, యధిపుకరములతో బాలహస్తయుగము
సరిఁ బెనంగఁగ నా కేల జగడ? మనుచు, జాఱుగతి నీవి తనుఁ దానె జాఱె సతికి.

గీ. పయ్యెద బలము దూలినఁ బఱఁతి బాహు, శక్తిఁ గుచదుర్గములఁ గాచి జాఱునీవిఁ
బట్టఁ బోయిన రాజుచేఁ బడియె రెండు, భేదమున నెంతకార్యంబు గాదు తలఁప?

గీ. ముగ్ధ యగుఁ గాక యే? మింత ముగ్ధ గలదె?, బాల జఘనాంశుకం బింక నేల పెనఁగ?
రాజవరున కురోజదుర్గములు రెండుఁ, జేపడియె నట్టె యిఁకఁ గ్రిందిసీమ యెంత?

క. ఒడిసి జఘనాంశుకం బపు, డెడలించినవిభునిదృష్టి కెడయీనిమతిన్
బడఁతుక లజ్జావశమునఁ, గడువడితోఁ బొదివి బిగ్గఁ గౌఁగిటఁ జేర్చెన్. 219

ఉ. చూడనిచూడ్కియు న్బలుకఁ జూడనివాక్కును గౌఁగిలింపఁగాఁ
జూడనికేలుగంటి యిడఁ జూడనిమోవియుఁ మాఱుసేయఁగాఁ
జూడనిచెయ్వుఁ బైకొనఁగఁ జూడనికాయముఁ గగ్గి తొల్తొలిన్
జేడియసంగమంబు నృపుచిత్తముఁ దత్తఱ పెట్టె నింపునన్. 220

చ. వెఱపు నలంతికంపమును వీడనివ్రీడయు మాఱుసేయఁగా
నెఱుఁగమి యేపులేమి పరియొత్తెడుచొక్కులగోలు ముందుగా
మఱుపుమొగంబు నోరయును మాటుగ నెప్పలఁ గప్పుచూడ్కియుం
దెఱప నవాగ్రసంగతిఁ బ్రతిక్రియ లై యలరించె భూవిభున్. 221

సీ. కేలితోఁ గేలు కెంగేలఁ గీలించుచోఁ బులకోద్గమము వెంట వెలువరించి
యొయ్యనొయ్యన మీఁదిపయ్యెదఁ దివియుచోఁ బొడముకంపములతో నెడలఁ దూల్చి
కడునించుమెత్తనికౌఁగిటఁ జేర్చుచోఁ గ్రమ్ములేఁజెమటలఁ గరఁగ జార్చి
మరపించి యుల్లనిమర్మంబు లంటుచోఁ బుణికిళ్ల నెళవులు పుణికి వైచి

గీ. పలుదెఱంగుల మదిసిగ్గు వెలితిపఱిచి
దినకరాన్వయుఁ డొకకొన్నిదినములకును
బోలఁతియెడఁ బూన్కి కొడఁబాటుపొందుఁ గాంచె
నిగ్రుచుకోర్కులఁ దనడెంద మివతళింప. 222

సీ. పదిప్రశ్నముల కైనఁ బ్రత్యుత్తరముఁ బొందఁ జూచువీనులకింపు రేఁచిపెట్ట
నిరువదివొంచుల కెదిరించు నొకచూపు కనుబండువకు పంచకరువు గాఁగ
ముప్పదికౌఁగిలింపులఁ గాంచుబిగి యెందుఁ జొఁకుచోఁ గొనగోరు సోఁకఁ జేయ
నలువదిమనవులఁ గలయొక్కయొడఁబాటు పారవశ్యమునకుఁ బరిసనముగ

గీ. నడ్డగింపును గాక సయ్యాట లేక, యంతరాళంబు లొకకొన్ని యహహము లహహ!
వేఱయొకకొంత రుచి గొల్పె విభునిమదికిఁ, గిసలయాధరతో రహఃక్రీడనములు.

సీ. నెమ్మోవి దాఁచెడినెపమునఁ జెక్కులు చుంబింప నెడమిచ్చుసుదతి నేర్పుఁ
గినిసి చెక్కులు దాఁచికొనియెడినెపమున మోము మోమునఁ గూర్చుముదిత వెరవు
వెడలెడితననీవి సవరించునెపమునఁ గౌఁగిటి కొదవించుకాంతతలఁపుఁ
గరములఁ జనుదోయిఁ గప్పునెపంబున నీవిక సందిచ్చునెలఁతమతముఁ

గీ. దొడిఁబడక గానఁ బడనీక యొడలు నులియు, నెపము మైఁ గౌఁగిటి కెదుర్చునీరజాక్షి
యుపమయును భూమివల్లభునుల్లమునకుఁ, గ్రొత్తచవి గొల్పె మఱివేఱె కొన్నినాళ్లు.

ఉ. చేసినచోఁ బ్రతిక్రియలు సేయనెఱుంగమి మున్ను తోడుతోఁ
జేసినచేఁతకు న్మరలఁ జేయఁగ వేడుక సేసి యంతటన్
జేసినఁ జేయఁ జొచ్చెఁ జెఱుచెయ్వుల నంతట ప్రౌఢయై తుదిన్
జేసెఁ బయోజనేత్ర పతిసేయకయున్ రతిఁ జేయుచెయ్వులన్. 225

సీ. ఈక్షింపఁగా నేర్చె నిక్షింకుఁజూపుల మోవిఁ గూర్పఁగ నేర్చె మొలకనవ్వు
పొలయింపఁగా నేర్చె భ్రూలతానటనంబు విన నేర్చె నర్మోక్తి వీనులాని
యెదురొత్తఁగా నేర్చె నిఱియఁ గౌఁగిటియందు మొగమెత్తఁగా నేర్చె మోవిఁ గముప
గర మెత్తి యీ నేర్చెఁ గర్పూరవీటిక నలరింపఁగా నేర్చె నంఘ్రి లెత్తి

గీ. నేర్చె గరువింప మెచ్చింప నేర్చె నేర్చె, మొగము గనుపట్టి యలుక మైమ్రొక్కు గొనఁగ
జెలువపతి చేతిరతికళాశిక్షణమునఁ, బంచబంగాళముగ లజ్జఁ బాఱఁదోలి. 226

వ. ఇట్లుక్రమక్రమప్రవర్ధమానంబు లగుప్రణయంబులచందంబునం బ్రౌఢతనంబులు సమ
ప్రవృత్తంబులై. 227

సీ. మొఱఁగి కన్గొనుచోట మొఱఁగుపై మతి దప్పిపోక యొండొరుల నాపోకచూచి
సిగ్గునఁ బలుకుచో సిగ్గుపై మతి దప్పి యిచ్చనొండొరులతో ముచ్చటాడి
నెపముగఁ బొంకుచో నెపముపై మతి దప్పి కాంక్ష నొండొరు బిగ్గఁ గౌఁగిలించి
తాలిమి నెఱపుచోఁ దాల్మిపై మతి దప్పి కాయ్వుపై నొండొరుఁ గడవఁ గరఁగి

గీ. గుట్టు చెల్లింపలేక లోగుట్టువడని, తమమతులకూర్మి నివ్వెఱతమక గదురఁ
బూవిలుతుచేతిచిత్రంపుబొమ్మ లగుచు, జంపతులు సల్పి రంగజస్వైరవిధులు. 228

ఉ. సిగ్గునకుం బికాపికలు చిత్తసమున్నతిపేరివార్తకుం
గగ్గులకాళ్ల శంకలకుఁ గన్కనియోగ్గులఁ బుట్టునల్కకు
న్నగ్గిసముగ్గిసల్ నిలుపునైరణకు న్గసనీసియెత్తిశో
క్లగ్గజయానకుం బతికి నయ్యె యథేష్టరహఃప్రసంగముల్. 229

చ. అలిగినవేళ నయ్యెడినిజాంగజతాపము పేరియెండలున్
గలసినవేళ నయ్యెడిమొగంబులనవ్వులపేరివెన్నెలల్
దలఁచుటె కాని యవ్విభుఁడు దన్వియుం సంతతకేళిలోలతన్
దలఁప నెఱుంగ రెన్నఁడు దినంబులయెండలు రేలవెన్నెలల్. 230

సీ. మాధవీమధుపానమత్తాలినీగానవిభవాకులోద్యానవీథికలను
జంద్రికానిర్ధూతజలదపథోపేతశశికాంతకలధౌతసౌధములను
గాదంబినీజాలకలకలవాచాలశైవలినీలోలసైకతములఁ
గలితలీలాయత్నకల్పితగిరినూత్నకాంతి నానారత్నకందరముల
గీ. మఱియు వివిధవిహారైకమందిరముల, నిచ్చనిచ్చలు క్రొత్తలై యెచ్చరించు
ఖేలనంబులఁ దెప్పలు దేలుచుండె, నెలఁతయును దాను మాంధాతృనృపవరుండు.

ఆశ్వాసాంతము.

శా. ఆర్తిక్షీణగజేంద్రరక్షణకళావ్యాఘాతవిఖ్యాతిమ
త్త్రాతృత్వాప్రతిమల్ల పల్లవసతీకౌమారహారక్రియా
ధూర్తాగ్రేసర సవ్యాసంభవ లసద్వ్యాధాంతరంగస్థలీ
మూర్తాస్వద్విధభాగధేయ శరదంభోజాతపత్త్రేక్షణా. 232

క. డోలాలీలాందోళన, ఖేలాస్వాగతాగతాభివీక్షణజనితో
ద్వేలప్రమదాంబుధిక, ల్లోలప్లవవస్మదాదిలోకస్వాంతా. 233

భుజంగప్రయాతము.—
అభద్రాంధకారోదయద్భానుభావా, శుభైకాశ్రయీభూతశుద్ధస్వభావా
యభక్తావళీదృష్ట్యహగకాలతారా, స్వభక్తాగ్రభూపారిజాతావతారా. 234

గద్య. ఇది శ్రీమద్భట్టపరాశరదేశికేంద్రచరణసరోజసేవకోపసేవక నరసింహనామధేయప్రణీతం బైనకవికర్ణరసాయనం బను కావ్యంబునం దాయికానిరూపణంబును, యౌవనవర్ణనంబును, విప్రలంభంబునందు దశదశానిరూపణంబు, వివాహంబును, నవోఢాసంగమంబు నన్నది తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

శ్రీరంగనిలయ వలయా
కారాభయముద్రితైకకరకిసలయ లీ
లారసనిరంకుశస్వే
చ్ఛారచితజగత్ప్రసూతిసంస్థితివిలయా. 1

వసంతర్తువర్ణనము.

ఉ. భాసురలీల నయ్యె నిలపై మధుమాసము గర్వితేక్షుబా
ణాసకృతాట్టహాసము భయాకులపాంథవిముక్తదీర్ఘ ని
శ్శ్వాసము కోపనాధృతినివాసము కోకిలకీరషట్పదో
ల్లాసము చత్తభూరుహవిలాసము సర్వమనోవికాస మై. 2

ఉ. ప్రాయము భూరుహంబుల కపాయము మంచున కాపతత్పవి
ప్రాయము పాంథకోటికి నుపాయము చిల్కలకుక్ సమాపనా
ధ్యాయము కోపనాధృతికి దాయము చల్లనిగాలి కెన్నఁ గా
నాయము పుష్పబాణునకు నామని నేమని ప్రస్తుతింపఁగన్. 3

చ. తెగినమనోభవుం దిరుగఁ దెచ్చి కుజంబుల కెల్లఁ బ్రాయము
ల్మగుడఁగ నిచ్చి యన్యభృతమండలిమూఁగతనంబు వుచ్చి ము
జ్జగముల వార్త కెక్కినవసంతభిషగ్వరుఁ డాప్తుఁ డయ్యెనుం
నగుగతి మాన్ప లేఁడ మఱి దక్షిణవాయువునందు జాడ్యమున్. 4

క. తొలఁగి చిరకాలమునకుం, గలసినమాధవునిమీఁదఁ గనలి వనశ్రీ
తలిరుల నెఱ్ఱంబాఱుచుఁ, గలకంఠప్రథమవాక్యగతులం గొణఁగెన్. 5

ఉ. ఆసమయంబున న్మధుసమాగతలక్ష్మి వనప్రవేశముం
జేసినవేళఁ జూడ బొలిచెం బికషట్పదభూతతృప్తి గాఁ
బోసినమాంసపుంజములపోలికఁ బల్లవితామ్రసంచయం
బాసవపాత్ర లయ్యె వకుళాగ్రదళమ్మకుళప్రతానముల్. 6

ఉ. పొన్నలు నవ్వెఁ గ్రొన్ననలపుష్పరసంబునఁ గేసరంబు లు
త్పన్నజుగుప్స మైనుమిసెఁ బాటలము ల్గొసు మోదయంబుచేఁ
గన్నెఱ చేసెఁ దిట్టెఁ గలకంఠరుతంబులఁ జూతము ల్వృథా
మన్ననగ నన్నిటం గడచి మోదుగుపువ్వులవిజ్జిపీఁగినన్. 7

చ. చిగురులచేతఁ గోయిలలఁ జిత్రఫలంబులచేతఁ జిల్కలం
దగుపువుఁదేనెచే నలులఁ దావులచే మలయానిలంబులన్
మొగడలచేఁ బ్రసూనశరు మోదితుఁజేసి యభీష్టదంబులై
పొగడిత కెక్కెఁ గల్పకముఁ బోలె రసాలకుజంబు లామనిన్. 8

సీ. వివిధవనీరమావిమలసాంద్రకటాక్షవీక్షాపరంపరావిలసనములు
మలయమారుతచరన్మత్తేభచరణావలంబితాయతశృంఖలాలతికలు
పథికజనావలీప్రతిసమాకర్షణప్రద్యుమ్నముక్తదోఃప్రగ్రహములు
మధుజగన్మోహనమంత్రవాదికరాబ్జవలమాననలినాక్షవలయితములు

గీ. ప్రథమకౌమారనవపరిపాకకలన, వికసదభిమతతరులతాగ్రకరమంజు
మంజరీమధుమధురిమోన్మాద మెసఁగ, మెలఁగె బహువిధగతులఁ దుమ్మెదలగములు. 9

చ. పనివడి హారదంతురితపాండ్యవధూకుచశైలసంధులన్
ఘనముగ డస్సి చోళనవకంజముఖీరతిఘర్మవారి నా
ని నెఱిని గుంతలీసురభినిశ్వసనంబుల నూఁత గొంచు నొ
య్యనఁ జనుదెంచె నంత మలయాచలశీతలవాతపోతముల్. 10

క. మమ్మురపుం దేనెలజడి, చెమ్మ లవనవీథు లెల్లఁ జెన్నగుటఁ జుమీ!
కమ్మవిరితావి మోపరి, తెమ్మెర లొయ్యొయ్య వెఱచి తిరుగుట లెల్లన్. 11

చ. చలువలపుట్టినిండ్లు నవసౌరభలక్ష్ముల కంతరంగముల్
మెలఁపునకున్ని వాసములు మెచ్చులచేరుగడల్ విరక్తతా
కలనల కెత్తుకోళ్లు తమకంబులకుం గయిదండ లామనిన్
మలయుచు వచ్చె గంధగిరిమంథరబంధురగంధవాహముల్. 12

సీ. రేల వెన్నెలలు పండ్రెండుసూర్యులు చూపుబీరెండలై కాసి నీరసింప
దక్షిణానిలము లుద్ధతి నేఁడుదెఱఁగులఁ బెరిగెడుగాడ్పులై పెల్లగింపఁ
గెంజాయ దిక్కులఁ బింజించుచిగురులు కాలానలార్చులై కాఁకఁ బెనుప
నలి శుకపికగర్జ లడరఁ బూదేనియ ఘోరాంత్యవృష్టియై కురిసి కలఁప

గీ. విరహవేదన లెసఁగి యుద్వేలగతుల, నద్భుతముగ నేకార్ణవ మగుచు ముంప
నఖిలసుఖకారి యగువసంతాగమంబు, పథికలోకంబునకు మహాప్రళయ మయ్యె.

ఉ. పూచినపువ్వులెల్ల నుతిఁ బొందె మనోభవునంపకోల లై
వీచినగాడ్పు లెల్లఁ బొదలె న్మలయాచలమారుతంబు లై
యేచినపల్కు లెల్లఁ దగియెన్ బికభృంగశుకస్వరంబు లై
చూచినరూప మెల్ల మదచుంబిత మై విలసిల్లె నామనిన్. 14

చ. ప్రసవశరప్రతాపశిఖిఁ బర్వఁగఁ జేయుటచే నిదాఘ మై
కుసుమరసాతివర్ష మునకున్ గుదు రౌటఁ బయోదకాల మై
రసికమనోంబుజంబు లలరంగ శరత్తయి తాన శైశిరో
ల్లసనముఁ జూపి పాంథసతులన్ వణఁకించె వసంత మత్తఱిన్. 15

మాంధాత యువతులఁ గూడి వనవిహారము సల్పుట.

వ. ఇట్టివసంతసమయంబున మహీరమణశేఖరుం డొక్కనాఁడు విహారకుతూహలంబునం బ్రేయసీసమేతుం డై గణికాగణంబులు విటవిదూషకాదిక్రీడాపరికరజనంబులు నర్మవాహనారూఢు లై కొల్చి రా విరచితోచితవివిధవిచిత్రక్రీడాలతాగృహాలంకృతాంతరంబునుం గేళీశైలశైవలినీప్రముఖనానావిహారప్రదేశోపశోభితంబును వసంతవిలసితస్వవిలాసాపహసితనందనంబును నగునగరోపవనంబు సొత్తెంచె నప్పుడు. 16

ఉ. ఇంచుగతిం బరాగ మెగయించియు వెంటన వచ్చు తేంట్ల మ్రోఁ
గించియుఁ గమ్మతావు లొలయించియుఁ బై మకరందబిందువుల్
నించియు మెచ్చి తన్ బొగడు నేర్పు లొసంగుచు నెల్లవారికిన్
బంచవిధేంద్రియంబులకుఁ బండువు చేసె వనీసమీరముల్. 17

వ. ఇట్లభిమతప్రమదవనసమీరంబు లెదురుకొనం గ్రీడావనమధ్యంబు దఱిసి వివిధమధురతరులతావిశేషంబులం గలుగు నభినవకుసుమకిసలయఫలపరాగమకరందమిళిందశుకపికమిథునసంపదల నుత్కర్షించుచుం గలయ మెలంగి పుష్పాపచయముఖేచ్ఛావిహారంబులకు నందఱ నద్దినం బెల్ల నచట నిలువ నియమించి పాలికాదిసఖీజనంబులు గొలువ విమలాంగియుం దానును వసంతునింటికి విందువచ్చు రతీసహాయుం డైనమన్మథుండునుం బోలె నొక్కయభ్యంతరవనాంతరంబు చొచ్చి యందు. 18

సీ. నవలీల మలయగంధవహుండు వివిధపుష్పామోదముల నుపాయన మొసంగఁ
గలకుహూరుతములఁ గలకంఠములు సవినయభంగి విజ్ఞాపనంబు చూపఁ
బరిపక్వఫలరసప్రణతి మైఁ దరువులు కిసలయాంజలిపుటీక్రియ ఘటింపఁ
గలితప్రసూనసంగతి వల్లికలు తల్పరచనామహోపచారము నొనర్ప
గీ. లలనతో రాజు వనవీథికల సుఖించె, మంజరీపుంజనిష్యందమానమధుర
మధురసాస్వాదసమ్మోదమధుపగీతి, మాధురీధుర్యమాధవీమండపముల. 19

పుష్పాపచయకేళీవర్ణనము.

వ. అంత నిటఁ దరుణీతరుణజనంబులు పుష్పాపచయవినోదంబులం దగిలి విహరించు నప్పుడు. 20

సీ. అలరుల కెత్తుచో నఱచేతి కెంజాయ లొదవి కోయిలల నోరూరఁ జేయ
నునుమేను లలసి మ్రానులమీఁద నొరగుటల్ తీవలు ప్రాఁకిన తెఱఁగు దెలుపఁ
జెలికత్తియలలీలఁ బిలుచు నున్నలుకులు మదకీరముల ముద్దుమాట లార్ప
బుగబుగ వలచు నూర్పులతావు లెసఁగి క్రొన్ననలకు వింతవాసన లొసంగ
గీ. నిక్కి కొనకొమ్మ లందుచో నీవి జాఱి, బయలుపడి యొప్పు నాభికూపముల సొబగు
లంగలతలకు నరవిరులై చెలంగ, సతులు పుష్పాపచయకేళి సలిపి రర్థి. 21

చ. చనుఁగవకంటె గుచ్ఛములు చక్కనయే? యధరంబుకంటె నే
ననుచు చిగుళ్లు? నీదువచనంబులకంటెనె చిల్కపల్కులున్?
వనమున నాకు నింతలఁటె వస్తువు? లంచు నివృత్తుఁ దయ్యెఁ దో
డన యొకఁ డల్కమైఁ దనపడంతుక క్రమ్మఱి యింటి కేగఁగన్. 22

చ. పాదవున నున్న పల్లవునిఁ బూవులు వేఁడుచు నొక్క నెయ్యపుం
బడఁతుక హస్త మెత్తుటయుఁ బయ్యెద జాఱి కుచోదయాద్రిపైఁ
బొడిచి వినూత్నరాగరుచిఁ బొల్పు వహించు నఖాంకచంద్రుచే
ముణిఁగె నొకంత లో సవతిముద్దియపిండు ముఖారవిందముల్. 23

చ. అందినవారు పుచ్చుకొనుఁడా యని చేవిరిబంతి యెత్తినన్
జందనగంధు లిద్దఱొకజాణనివేఁపు నురంబుఁ జన్నులా
సందునఁ జిక్కి నొక్కుచును సారెకు నిక్కఁగ శంబరారిచేఁ
జెందలిరాకువాలు నొఱచేఁ బెడపోటును బోని వ్రేటునన్. 24

చ. ఇరువురయందు ము న్నొకతె కిచ్చిన నొక్కతె యల్గు నంచు మీ
యిరువురలావు గాన నగునీవిరిఁ గైకొనుఁ డంచుఁ బల్లవుం
డిరువురముందఱన్ బడఁగ నేసినఁ దత్కపటం బెఱింగి మ
మ్మిరువుర సాటి సేయఁ దగునే? యని యొక్కట నల్గి రిర్వురున్. 25

చ. తనప్రియుమీఁద నొక్కలత తార్కొని గుచ్ఛయుగంబు మోఁపినన్
గినిసి సపత్ని గాదని సఖీజనసాక్షి నెఱింగినట్టియం
గననికటంబునన్ సవతికాంతునిపైఁ బడి పెన్నురంబునన్
జనుఁగవ మోఁపినన్ గినియఁ జాలద వేఱొకతీవ యన్మతిన్. 26

చ. పిలిచితి నన్ను వేఱొకతె పేరున నే నివి యొల్ల నంచు ము
న్నలిగె నొకర్తు పల్లవున కవ్వల నొల్లక రోసినట్టిపూ

యలరుల నిచ్చెదే యనుచు నగ్గె సపత్నియు నట్ల కాదె ధూ
ర్తులు తుద నెల్లవారలకు దూరుల పోతలపోసి చూచినన్. 27

చ. తనుఁ బెరపేరఁ బిల్చి యిడఁ దత్కుసుమంబులవ్రూఁచి మోమునన్
గినుపున వ్రేసె నొక్కసతి కేసరరేణువు రాలె నంచుఁ జేఁ
గనుఁగవ మూసికొన్న వెలఁ గౌఁగిటఁ జేర్చుచుఁ గేలువుచ్చి చూ
చిన నగుధూర్త పల్లవునిచేఁతకు గాసిలి యగ్గెఁ గ్రమ్మఱన్. 28

ఉ. నేరవు నీవు కొప్పిడఁగ నే ఘటియించెదఁ బువ్వు లంచు నం
భోరుహలోచనన్ దిగిచి ముందర నుండఁగఁ బంచి యొక్కరుం
డీరస మొందుతో డిసతి కివ్వల మోము మలంచి చుంబనా
చారముచే మనఃప్రియము సల్పె సఖుల్ తన నేర్పు మెచ్చఁగన్. 29

చ. సవతిమొగంబు చూచుచు నొసంగినపల్లవుమీఁది కిన్కనన్
దవిలిన నెవ్వఁగం దనువు తప్తముగాఁ దలవంచి యున్నయ
య్యువతికరంబులో నివిరు లూష్మతఁ గందుట చెప్ప నేటికిన్?
గవిగొనుదాని యూర్పులసెకన్ గసుగందె పసంబు పువ్వులున్. 30

చ. చిగురులఁ గర్ణపూరములు సేయుఁదలంపునఁ గోయునంతలోఁ
దగ వలె యవ్వలన్ విటుఁడు తాను సపత్నియుఁ గూడుకొన్న నె
వ్వగ నొకపువ్వుఁబోఁడి వలవంతల వేఁగుచుఁ జేత నున్నయా
యిగురులె సెజ్జ చేసికొనియెం దనుతాపభరోపశాంతికిన్. 31

చ. తలిరుల నెల్లఁ గోసి కరతామరసద్యుతి వెల్లి గొల్పఁగా
నలరుల నెల్లఁ గోసి నఖరాంచలదీప్తులు పై నిగుడ్పఁ గాఁ
జిలుకల నెల్లఁ దోలి తమచిన్ని యెలుంగులభంగిఁ జూపఁగాఁ
జెలువము క్రొత్తయై సతులచే వనవాటిక యొప్పె నయ్యెడన్. 32

గీ. తమయలంకారములకు నై తరుణు లెల్లఁ, గ్రొవ్విరులుఁ గ్రొంజిగుళ్లును గోసి రైన
దాన వనవాటికకుఁ బొల్పుతఱుఁగదయ్యె, దారయయ్యింతు లాకయలంకార మగుట.

చ. అనుఁగువిటుల్ ప్రసూనముల నాభరణంబులు గూర్చ నేర్పుమై
ననువు తెఱంగి మేనికళ లారసి మర్మము లంటువేళలన్
దనువులఁ బుట్టుచిత్తడుల దట్టము లై దిగజాఱెఁ గాంతలం
దనయము రేఖ లై వనవిహారపరిశ్రమఘర్మతోయముల్. 34

చ. పొలఁతులకున్ వనీవిహృతిఁ బుట్టినసేదలు దొల్కరించినన్
వలిచనుఁగొండలం బొడమి వచ్చుపరిశ్రమవారివాహినీ
విలసనరేఖకున్ వళులు వీచిపరంపర లయ్యె నిమ్ననా
భులు తిరు లయ్యె వాలుకలపుంజము లయ్యె నితంబబింబముల్. 35

సీ. కుచకుంభభారభంగురమధ్యలతికలు పునరుక్తగుణయుక్తిఁ బూనుకొనఁగఁ
గరఁగినతిలకరేఖలతావులకుఁ జొక్కినట్లు కురుల్ నొసళ్లత్తుకొనఁగ
వ్రేఁకంబులకుఁ దోడువిరులవ్రేఁగులకల్మి పీడెపుఁగ్రొమ్ముళ్లు వెన్ను లొరయ
మఱి నిసర్గము లైనమందయానంబులు తొట్రుపాటున నింతతోడవు దాల్పఁ
గీ. దఱచుటూర్పులు తమకమ్ముతావిపలన, నలుల కలరులు గ్రోలినయరుచి మాన్ప
సతులు పుష్పాపచయకేళిఁ జాల నలసి, కోరి రాత్మల నంభోవిహారకేళి. 36

జలక్రీడాభివర్ణనము.

చ. బడిబడిఁ బ్రాంతదీర్ఘికలఁ బద్మసుగంధిపయస్తుషారముల్
జడిగొన నల్లనల్లఁ బయిఁ జల్లుచు వాడినపువ్వుబోంట్లకున్
బడలిక లార్చి చేకొనియెఁ బ్రస్తుతు లయ్యెడ మందమారుతం
బెడరున నైనచుట్టమున కెవ్వరు సాటి జగత్త్రయంబునన్. 37

ఉ. పల్లవధూర్తు నెన్నడుము పార్శ్వ మొగిం గుడిచంట నొత్తి దో
ర్వల్లరి మూఁపునం బెనఁచి వ్రాలి యురంబునఁ జెక్కుఁ జేర్చి సం
ధిల్లెడుచూడ్కితోన నడదేరఁగ నెచ్చెలి పిండు సన్నిధిం
జెల్లె విదగ్ధతాగరిమ సేదనెపంబునఁ బద్మనేత్రకున్. 38

చ. తరుణుల కింపులై తనరెఁ దత్సమయంబులయందుఁ బార్శ్వచా
మరములు గల్గి భర్తృముఖమారుతపాతము లుష్ణవారణో
త్కరములు గల్గి యైనఁ బ్రియకాముకహస్తపటావకుంఠముల్
పరిజన మున్న నైన నిజపల్లవదత్తకరావలంబముల్. 39

క. పద్మప్రకాశలక్ష్మిం, బద్మంబులఁ గంకణప్రశస్తముల దళ
త్పద్మాస్య లంతఁ గాంచిరి, పద్మాకరములనుబోని పద్మాకరముల్. 40

చ. కొలఁకులు చేర వచ్చి యనుకూలతటంబుల నిల్చి ముగ్ధ లా
నలికులవేణు లయ్యెడ నిజావయవప్రతిబింబశోభ గాఁ
దలఁపుచు నుల్లముల్ పొదలఁ దప్పక చూడఁ దొణంగి రందులో
జలజములన్ మృణాళములఁ జక్రయుగంబులగండుమీనులన్. 41

చ. గుఱి గడవన్ మరందములు గ్రోలి మదంబునఁ జొక్కి వల్లభ
న్మొఱఁగి పరాళినీరతికి మోదమునం జని తొంటియట్ల తా
నెఱుఁగక యుండఁ దమ్మివిరియింటికి వచ్చినభృంగపల్లవున్
నెఱతన మెన్నుపల్లవుని నీరజలోచన దాఁచెఁ గిన్కనన్. 42

సీ. కదళికలనుకంటె కరభంబులనుకంటె నిభకరంబులఁ బోల్ప నిప్పు డనువు
చక్రంబులనుకంటె శకటాంఘ్రులనుకంటె నిసుకతిప్పలఁ బోల్ప నిప్పు డొప్పు

గుచ్ఛంబులనుకొంటెఁ గుధరంబులనుకొంటె నిజజక్కవలఁ బోల్ప నిప్పు డొనరు
నద్దంబులనుకొంటె నమృతాంశుఁడనుకొంటె నెలదప్పెగమిఁబోల్ప నిపుడు దగవు

ఆ. నాఁగఁ బొలిచి రంగనలు నీటియాటల, కెచ్చరించి తటియునెడఁ గొలఁకుల
తోయసంగమమునఁ దొడలను బిరుదుల, వలిచనుంగవలను వదనములను. 43

చ. అమితవిలాసినీకుచరథాంగకసంగతి గల్గ దీర్ఘికా
సముదయ మప్పు డాత్మగతచక్రయుగంబులఁ బాయఁ ద్రోచెఁ బ్రాం
తములకుఁ దత్ప్రదేశవిధాతరళోర్మిభుజాపరంపరన్
దమ కొకమేలు గల్గ దిగఁ ద్రావరె యాశ్రితులన్ జడాశయుల్?. 44

చ. కువలయపత్త్రనేత్ర యొకకుంభము చాలుఁ దరింపఁ జేయ ని
క్కువముగ నీ కయత్నకుచకుంభయుగం బది గల్గ నీందనే
రవె? భయ మేల? రమ్మని కరంబుల నీడ్చినప్రాణభీరువున్
వివృతభుజాంతరస్థలనివేశితఁ జేసెఁ బ్రియుండు నవ్వుచున్. 45

క. నిలువున నీఁదుచు రమ్మా, కొలఁదియ యన నేగి మునుఁగుకొలఁదిన యిరుచే
తులఁ బట్టి యెత్త భయమునఁ, గలకంఠి యొనర్చె విటునికంఠగ్రహమున్. 46

గీ. ఇంతిదరినుండి చివ్వన నెగసి యుఱుక, నురువుకొని నీరు వలయమై పొరలి విరియ
నడుమ నుదయించెఁ జక్కనినగుమొగంబు, మధ్యమానాంబునిధిఁ జందమామవోలె. 47

గీ. ఒత్తిగిలి యీఁద నీటిపై నొంటిఁ దోఁచు, కొమ్మవదనాంబుజముపొంత కుచముగాంచి
కవదొఱంగినచక్రవాకం బొకండు, తోడిప్రియసతి యని ప్రీతిఁ గూడుకొనియె.

చ. అలరె యొకింతమాఱుమొగమై యఱచేతుల నొగ్గికొన్న న
చ్చలమునఁ గాముకుండు పయిఁ జల్లెడునీటిమెఱుంగుఁదుంపరల్
చెలువచనుంగవన్ బొలిచెఁ జేరి తదీయనఖాంకచంద్రులన్
గొలిచి వినూతనద్యుతులు గొల్చెడుతారకపఙ్క్తులో యనన్. 49

క. అనులేపనములు గరఁగిన, చనుఁగవల నఖాంకురములు సతులకుఁ దగునా
ననపూర్ణవిధులవలనను, ఘనమై జాఱిపడి యొప్పుకళలో యనఁగన్. 50

ఉ. చల్లెడునీటిపై మలయజంబు గరంగిన నింతిచన్నులన్
బల్లవితోరుకాంతి గనుపట్టెడుకెంపులు చూచుశంకమైఁ
బల్లవుఁ డొక్కఁ డివ్వలిసపత్ని మొగంబున నీరుతోడుతో
గల్లపడ న్వడిన్ బెడమొగం బగునట్లుగఁ జల్లె నార్చుచున్. 51

గీ. ధవుఁడు చల్లెడుకరవారిధార లెట్టు, లోర్చెనో కాని తరలాక్షియొద్దసవతి
తత్కుచాఘాతఘట్టనోత్పతిత మగుచు, నొక్కతుంపర పైబడ్డ నోర్వ దయ్యె. 52

క. మును జలము సవతిపైఁ జ, ల్లినఁ గినుకం గొలనువెడలులేమ విటుఁడు వె
న్కొని యొకబిసతంతువునం, దనువు దవుల వ్రేసి పట్టు దా నన నిలిచెన్. 53

ఉ. క్రొవ్వున నప్పయోరుహముఖుల్ జలఖేలన మట్లు సల్పఁగాఁ
ద్రెవ్వినహారరత్నవితతద్యుతికాంతుల మ్రింగి పూఁతలుం
బువ్వులుఁ జూపుచున్ బయలు పూనె సరోవరసంఘ మట్లపో
యెవ్వఁడు నల్పలాభమున కేల వహించుఁ బరార్థలాభమున్?. 54

చ. అతివలు పల్లవు ల్జలవిహారము చాలిచి నిర్గమింపఁ బ్ర
చ్యుతవివిధాంగరాగకుసుమోత్కరభూషణభూషితంబు లా
యతపరిమర్దనిర్దయహతాకృతికంబులు నై కొలంకు లు
ద్ధతసురతాంతముక్తమృదుతల్పతలంబులఁ బోలెఁ జూడఁగన్. 55

క. ఖేలనము చాలి వెడలెడు, నాళీకవిశాలలోచనం బాయుటకుం
జాలక తారును వెడలెడు, పోలిక మునుమును తరంగములు దరి కెక్కెన్. 56

ఉ. త్రస్తకురంగలోచనలు దర్పకముద్రలు చాటుగాఁ గృత
స్వస్తికహస్తయుగ్మములఁ జన్నులు చెక్కులు గప్పి పార్శ్వవప
ర్యస్తకచాగ్రభాగముల నంబుపరంపర జాఱ నంసవి
న్యస్తనతాస్య లై వెడలి రంబురుహాకరతీరభూమికిన్. 57

ఆ. సతులమేన గాఢసంశ్లేషసుఖమున, నార్ద్రితరము లైనయంశుకములు
కరఁగిపోయెఁ గాక కాదేని ప్రకటంబు, లగుట యెట్లు వారియవయవములు. 58

గీ. వర్ణమాత్రంబునన కాక వారిదములు, వర్షగుణమున గెలువంగ వలసి పోత్ర
సూటిధారాళవర్షంబు చూపె నపుడు, కరనిపీడితకామినీకచభరములు. 59

గీ. బహురసార్ద్రితఁ దము నంటి పాయలేని, వసనములు డించి సతులు నీరసము లైన
క్రొత్తమణుఁగులు వేడ్కఁ గైకొనిరియహహా!, ప్రియము గైకోరు నూతనప్రియలు సతులు.

చ. స్మరపరిదత్తహస్తములు సర్వసమీక్షణభాగధేయముల్
తరుణిమరత్నసానువులు దర్పకదర్పలతావసంతముల్
వరహృదయానురాగరసవార్ధివివర్ధనపూర్ణచంద్రమః
కరములు వేడ్కఁ గైకొనిరి కాంత లలంకరణంబు లయ్యెడన్. 61

సూర్యాస్తమయవర్ణనము.

గీ. శ్రీసమగ్రత నట్లు కైసేసి యున్న, సుందరీజనముల కర్థిఁ జూపఁ దగిన
యరుణమణిమయ మగునిల్వుటద్ద మయ్యె, నస్తగిరిపేరిపేటియం దహిమకరుఁడు. 62

గీ. కాంతి దిగఁబాఱఁ బ్రాచిముఖంబునందు, బద్మినీముఖవికసనప్రౌఢి సడలె
భానుఁ డప్పుడు మధ్యస్థభావ ముడిగి, కాంక్ష నపరానుషక్తి రాగము వహింప. 63

గీ. పద్మినీభోగలబ్ధసంస్పర్శనమునఁ, గలితమైనపరాగరాగమునఁ బోలె
భానుకరములు దివసావసానసమయ, సముదితోత్ఫుల్లపల్లవచ్ఛవి వహించె. 64

చ. వెనుకొనుదృక్పరంపరలవెల్లువలన్ బతితాభిసారికా
జనములు త్రోవఁద్రోవ నలచక్రయుగంబులు గాత్రరావలో
కనములఁ ద్రిప్పఁ ద్రిప్పఁ జనఁ గ్రమ్మఱ నేరక పోలెఁ బశ్చిమా
వనిభృదధిత్యక న్నిలిచె వారిజబాంధవబింబ మయ్యెడన్. 65

గీ. తొంటితేజంబు దూలినఁ దూలనిమ్ము, కాలగతి దాఁట శక్యంబె ఖరకరునకుఁ?
జాలదా భాగ్య మిది? యెల్లజగము మ్రొక్కె, నస్తమయవేళ నుదయంబునందపోలె.

చ. చరమధరాధరాగ్రమున జాఱెడువేళఁ బతంగుఁ డంగజ
త్వరితమనస్కులై నిలిచి తన్నుఁ గనుంగొనుసౌధశేఖరో
పరితరుణీజనంబుముఖపద్మములన్ వికసింపఁ జేసె స
త్పురుషులు తారు దుర్దశలఁ బోవుచు నైననుఁ బ్రోతు రాశ్రితున్. 67

గీ. ఆహిమభానుండు చనుదేర నస్తశిఖరి, సరవి నర్చించుకుంకుమాక్షతము లయ్యెఁ
బరిణతాతపసంధానభాసమాన, శిఖరసానుస్ఫురోద్ధూతశీకరములు. 68

ఉ. క్రొత్తగ దీర్ఘికానికటకుంజగృహంబులఁ దల్పకల్పనా
యత్తము లైనమత్తకరు లాత్మకరాగ్రము లెత్తి పల్లవో
పాత్తమనస్కృత స్వైరఁజి యాడఁగఁ జొచ్చెఁ బరిభ్రమించుభూ
భృత్తరువాటికావిటపబృందమిళజ్జరతాతపంబులన్. 69

వ. అప్పుడు. 70

సీ. మొగడలబిగివీడుతొగల నంకూరించు క్రొత్తసెత్తావి మూర్కొనుచు నులుకు
విస్రంభంబై నీట వీడఁ దోఁచినభానుబింబంబు గని భీతి బెఱువోవు
బాష్పంబుచూడ్కిఁ గప్పఁగఁ గూడియుండియు వికలకంఠముగ నొండొకటిఁబిలుచుఁ
గసిగాటు గఱచినబిసనాళములఁ జంద్రకరశంక సంధిల్లి మరలఁ గ్రాయు
గీ. నీడలను బుద్ధి నొండొంటిఁజూడ కవలి, నీడ లొండొంటిఁగాఁ జూచి కూడనరుగు
భావివిరహవ్యథాభయభ్రాంతివలన, శోకపరవశ మైచక్రవాకయుగము. 71

ఉ. కుతుక లెత్తి బిట్టులికి క్రుంకురవిం గని దీనవృత్తితో
నొత్తినభావిదుర్భరవియోగభరంబున నొండొకంటిమో
మత్తమిలం గనుంగొనురథాంగయుగంబుల దృష్టి గప్పఁ బో
మిత్తుగఁ గన్నునీరొదవి మించినచీఁకటికంటె మున్నుగన్. 72

ఉ. ఆంతరభక్తి మజ్జనకరాబ్జము లబ్జములు న్మణుంగఁ గాఁ
గాంతులరాక నంగనలకన్నుఁదొగల్ తొగలున్ దలిర్పఁ గా

దొంతరగా వియోగినులదుఃఖతమంబుఁదమంబుఁ బర్వఁగా
నంతట భానుబింబ మపరాంబునిధానములోన మునింగినన్. 73

క. బలు పసుచీఁకటిరాకకుఁ, దలఁకెడుమతి నాకసంబు తనమణిజలసం
స్థలమున నిక్షేపించిన, పొలుపునఁ బశ్చిమసముద్రమున రవి గ్రుంకెన్. 74

చ. అనలముఁ దేజముల్ ప్రకుపితాంబుజనేత్రల రాగముల్ రథాం
గనివహముల్ ద్రితాపమును గాల్కొననిల్వఁగ లేమి పుంశ్చలీ
జనముఁ బ్రవర్ధమానకరసఖ్యవియోగులచిత్తవృత్తి గా
దినకరుఁ డస్తమించినఁ దదీయగుణంబులు చేరె నన్నిటన్. 75

సీ. ఇనకరాకులజగజ్జనతాలవృంతంబు నిద్రాణపద్మినీనిశ్శ్వసితము
కైరవిణీబోధనారంభజృంభంబు తిమిరమత్తేభపూత్కృతినిపాత
మాగచ్ఛదతనుధ్వజాంచలచ్చలనంబు విరహిణీప్రాణాభివిగళనంబు
సాంధ్యరాగసుపర్ణచలగరుత్కలనంబు చక్రవియోగాగ్నిచర్మభస్త్రి
గీ. రతిసముత్సుకసువదనారభ్యమాణ, ముఖ్యనేపథ్యవాస్తమోదముదిత
మధుపమధురారవాక్రియమాన మగుచు, మెలఁగె నయ్యెడ సాయంసమీరణంబు.

సీ. కలపంబు లొడఁగూర్చుకన్యకాజనముల రమణీయమణికంకణములరవలి
ప్రియులఁ దోతెమ్మన్నఁ బిలిచితే నరుగుచేడియలనుస్గులుకుమట్టియలయులివు
నడియాసజోకొట్టునవకంపుటల్లుండ్ర తఱిమిపోనాడునత్తలయదల్పు
కైసేఁతలనొసంగుకమ్మఁదావులసోలు నెలదేఁటినిసుఁగులయించుమ్రోఁత
గీ. కలుపుబావలరాక యక్కలకు నెఱుఁగఁ, బలుకుచిలుకలకల్కిపల్కులును గలసి
మరుఁడు విడిసినదండుసంభ్రమముఁబోలెఁ, గలకలిత మయ్యె గణికానికాయవాటి.

ఆ. ధర్మపథ మొకింత దలఁపక పద్మలో, చనము లొగి మొగిడ్చి సంజప్రొద్దు
నిదురవోయెఁ బద్మినీజాతి దానఁ బో, సిరి దొలంగి మిగులఁ జెట్టవట్టె. 78

క. కలువలకు వచ్చునిందిర, తలుపులు ముద్రించి యున్నతామరసగృహం
బులు పాడగుటల్ మూల్గుచు, నలిభూతము లందులోన నధివసియించెన్. 79

సాంధ్యరాగవర్ణనము.

క. మెలఁకువలు చాలి తమతమ, నిలయంబుల కెగసి వచ్చునెమళులపింఛో
జ్జ్వలరుచులు సాంధ్యరాగా, కులతిమిరోదయము మున్నుకొలిపెల్ దెసలన్. 80

క. ఇనుఁ డేగుచుఁ జీఁకటివెను, కొనుశంకం గాపు వెట్టికొని పోయినయ
త్యనురక్తికిరణబలమో?, యన సంధ్యారాగ మొదవె నపు డపరదిశన్. 81

క. సురుచిరకుసుంభవర్ణాం, బరకలితపయోధరాతిభరభంగుర యై
వరుణదిశ యపుడు నూత్న, స్మరానురాగంబు గొలిపె జనులకు నెల్లన్. 82

నక్షత్రవర్ణనము.

గీ. శర్వరీచంద్రపరిణయసముచితాంకు, రార్పణక్రియఁ గలయ వియద్విభాగ
పాలికలఁ దోఁచుక్రొత్తజాజాలమొలక, లనఁగ దారక లొండొండ యంకురించె.

అంధకారవర్ణనము.

చ. కనుఁగొన నింగిఁ దార లని కల్వలటంచుఁ దని చంద్రికామృతం
బని యొకసృష్టి చూపుటకు నై సమయం బనునైంద్రజాలికుం
డనుపమితానుభావమున నందఱచూడ్కులు గప్పెపొంటె వీ
చినయల నెమ్మిఁ గుంచియరుచిం దలఁపించె నవాంధకారముల్. 84

ఉ. తారకశంఖహారయు నుదారతమోసితకంచుకావృతి
స్ఫారయు నైనయారజనిభైరవి భైరవఖేలనంబు పెం
పారఁగ వారుణీకలిత మై రుచి మించినసాంధ్యరాగసం
భారము పేరిభూరినవమాంసతతిన్ గబళించె నంతటన్. 85

చ. నలుపులయిక్కలంజియలనమ్మినరోవెలపంట జక్కవల్
తలఁపనికీడుకానియవ దాయము క్రొవ్విరితమ్మిలచ్చికిన్
వెలిచవిగోరుదుండగపువేడుకకత్తెలనోమునోఁత గూ
బలమణిహంబు జారులకుఁ బండువ చీఁకటి పర్వె నుర్వరన్. 86

శా. కస్తూరీతిలకంబు లై హరిశిలాకల్పంబు లై కజ్జల
ప్రస్తారక్రియ లై నవాగురుమషీపంకానులేపంబు లై
శస్తానీలపటావకుంఠనము లై జన్మించె దిఙ్కామినా
రీస్తోమంబులయందు నూతనతమోరేఖాంకురశ్రేణికల్. 87

ఉ. లోకమునన్ గులాచలము లున్నతరూపములంబుఁ జూడఁ గా
నేకవిధంబు కాఁగ నుదయించినచీఁకటిచేత నయ్యెడన్
బైకొని వచ్చుదుర్విటులభావము వేఱుగనీక సామ్యమున్
గైకొన కున్నె వృక్షగణికావళిదంతురగండపాలికల్? 88

చ. ఎరియక దంతురస్థలులనే శయనింపఁ దమాలపల్లవా
స్తరణము లై యనావృతి నశంక వసింపఁగ నీలిచేలపెం
దెర లయి యొండొరుం బిలిచి తేరఁగ నర్మసఖీజనంబు లై
యరుదుగజారదంపతుల కత్యుపకారము చేసెఁ జీఁకటుల్. 89

సీ. కలయిండ్ల కరిగెడుకన్నంపుదొంగల నీలికాసెలదీప్తి నిండెఁ గాక
గద్దించి చనుదుండగపువేశ్యకత్తెల మైలచీరలచాయ మలసెఁ గాక

ముకుళితవికసితాంబురుహోత్పలములకు నెడయాడునళికాంతు లెసఁగెఁ గాక
విటులకై మెండాడువీథులజంతల వెతఁగాటుకలకప్పు బెరసెఁ గాక
గీ. వాడఁబాఱెడువిరహిణీవదనసమితి, కందుపొందున నగునల్పు గలసెఁ గాక
కానినాఁ డింతదట్ట మీఁ గలదె మొదల, ననఁగ జీఁకటి యంతంత కగ్గలించె. 90

సీ. కరఁచి చిప్పలఁ బట్టుకత లెఱుంగము గాక వ్రాయంగ నిది మషీరసము గాదె?
యిది గుణంబులు సేయునిర వెఱుంగము గాక నీలాలసరులు గా నింపరాదె?
కరపటంబులఁ బెట్టువెఱ వెఱుంగము గాక వనితల కిది నవాంజనము గాదె?
కడవలఁ గొని ముంచుగతి యెఱుంగము గాక చేలల కిది మంచినీలి గాదె?
గీ. పోవఁ డేనిది రవి నైనఁ బొదువుఁ గాదె?, యంకమనుపేర నురముపై నచ్చుదాల్చెఁ
గాక శశి నైన దిగమ్రింగుఁ గాదె? యనఁగఁ, బ్రబల మై గాఢతమతమఃపటలిపర్వె.
గీ. అర్కవెన్నాడి రాజశుద్ధాంతగణముఁ, దారకల బంటెఁ గొని యెందు మాఱు లేక
యంధకారంబు జృంభితం బైన దీప, కలిక లతిభీతి శరణాధిగతము లయ్యె. 92
వ. ఇట్టిగాఢాంధకారం బుదయించుటకు మునుమున్న. 93

జారవిటవిటీవర్ణనము.

సీ. మడమలు మోవంగ మైలచీరలు గట్టి కర్ణముల్ మోపంగఁ గాటుక లిడి
మోఁ చేతిపట్టులు మోవ గాజులు దొడి గలకముల్ మోవఁ గొప్పులు ఘటించి
వెడలి గద్దువ మోవ వీడియంబులు చేసి కాంత్రఁ జెంపలు మోవ గంద మలఁది
చెక్కుఁటొక్క మోవంగఁ జెవుల నాకులు వెట్టి బొమలు మోవఁగఁ జుక్కబొట్టు దీర్చి
గీ. భావభవుచేతివిడివాటుబడియప్రుడ్లు, సంజప్రొద్దున బలుపిశాచములఁ బోలె
మెదల భయము గ జనుఁ బట్టి పదల రైరి, వీథు లరికట్టి పురి గట్టివేశ్య లపుడు.
సీ. చిటికలు వ్రేయుచుఁ జిఱుపాట పాడుచు జార్చి పయ్యెదఁ గూడఁ జేర్చుకొనుచుఁ
గన్నరూపము నెల్లఁ గరసంజ్ఞఁ బిలుచుచు నెటకేనిఁ జనువాని కెదురు సనుచుఁ
గడచి పోవచ్చినఁ గొంగిటఁ బట్టి నీ వా? యంచు నదలి మోహంబు రేఁచి
చూపినపెలకు నంతే పో! యనుచు జంకె వేయుచు రోయుచు వెంటఁబడుచు
గీ. రూక లడుగుచు మదిఁ బచ్చనాకు కైన, నొడఁబడుచు హస్తగత మైననొడియ నడిచి
దొడ్డబిండాటమునఁ గోకఁ ద్రోసికొనుచు, గుడిసెజంతలు తెరువాటుగొట్టి రపుడు.
చ. ముడిఁగిముసుంగుతో వెనుక ముందును జూడక పచ్చి లోనికిం
దొడుకొని పోయి ప్రేల్మిడిన ద్రొబ్బినఁ బెంపునకుం బసిండికిం
జెడి తముఁ దార లిట్టుకొని చీ యని కేలు విదిర్చి రోయుచున్
గుడిసెలుఁ దూఱి వెల్వడరి క్రొత్తగుసిగ్గరిమిండ లయ్యెడన్. 96

ఉ. కాంచినవారు గారు బిగికౌఁగిలి మెల్లనిచొక్కుపల్కు లా
లించినవారు గారు నెలలేమలతోన్ రతి నొక్కవృత్తి దోఁ
పించినవారు గారు తమిపెక్కువతో వెల లిచ్చి తీర్చి ర
ప్పంచశరుండు పూఁట యగుపత్త్రము లేనిఋణంబు హాళికుల్. 97

ఉ. ఒత్తిలి రిత్త పైకొనుచు నొంటన రెంటన నిద్ర పుచ్చుచున్
మెత్తన లేచి దీపము శమింపఁగఁ జేసి శయింపఁ బ్రక్కలన్
దొత్తులఁ బెట్టి వచ్చి తమతొల్లిటిమిండలఁ గూడుకొంచు నో
ర్తొత్తిరి క్రొత్తరోయిడిన మొప్పెల గడ్డరిలంజ లయ్యెడన్. 98

సీ. పక్షులఁ గని తానుఁ బక్షియై యొకకొంత నడచి మునుపరివారిఁ గడపి మరలు
పరములు దయసేయ పలరాచదేవర వలగొనుగతిఁ జుట్టి వచ్చు నిల్లు
లోలతఁ జెవి యొగ్గి లోనిచప్పుళ్లకు డిల్లమై వడి నిగిడించు నూర్పు
కడయింట నత్త మేల్కని బిట్టు దగ్గిన నిరుగాల నిలువక యేగు బెగడి

గీ. యడిగినంతయు రో యిచ్చినట్టిక్రొత్త, కోడెఁ జేకొని తను వెళ్ళఁ గొట్టుటయును
భ్రాంతి తనవల్పులంజియఁ బాయ లేక, వ్రీడ యించుక లేనిచేబోడిబోజుఁగు. 99

వ. మఱియును. 100

మ. కుటిలాకారత వామదక్షిణకరాంగుళ్యగ్రజిహ్వాసకృ
త్ఘటితస్ఫోటనముష్టిఘట్టనదటద్ఘట్టాదినానావిధో
ద్భటఘోషంబులతో నదూరపదవీపాంథావలీశృంఖలత్
ఘటచేటీగతిసంభ్రమంబు లెసఁగెన్ గ్రం తై పురీవీథులన్. 101

వ. తదనంతరం బాగాఢాంధకారంబున. 102

ఉ. కోటలు బొమ్మరిండ్లు మఱి కొండలు తాఁపలు దివ్యదృష్టికిన్
గాటుక లంధకారములు గాఁ జని కందువపట్లఁ బాంసులా
పాటలగంధు లొంది రుపభర్తలతో మణితాదులై నజం
జాటము లేనికూటముల సాహసకల్పలతాఫలంబులన్. 103

చ. కులసతిశిష్టమార్గమునకు న్మది నిల్పిన దాఁటరామికిన్
గులము మహాంబురాశి పతి కొండ గృహాంగణ మంధకూప మా
కులసతిదుష్టమార్గమునకు న్మది నిల్పినయేని దాఁటగాఁ
గుల మొకగోష్పదంబు పతి గుండు గృహాంగణ మాటప ట్టగున్. 104

చ. కనఁబడువార లెల్లఁ దనుఁ గన్నిడిరే నవి విన్నపల్కు లె
ల్లను దనుఁ గూర్చియే నవి తలంకున గొంకుచు నైన సాహసం

బునఁ దగ వచ్చి యప్డైఁ వెఱవోవఁగఁ గౌఁగిటఁ జేర్చు బిగ్గరన్
వనిత ముహూర్తమాత్ర ముపపల్లభునిం దొలుక్రొత్తఱంకునన్. 105

చ. పడఁకకు మింక నిచ్చటికి వచ్చితి వేవురు గానకుండ వి
డ్వడు మిది నీవికంచు లికవీడినఁ బైచెమటాఱుఁ గాని లో
నడియకు మంచుఁ జెప్ప నవజారిణి నొక్కఁడు తొంటిమేనులం
బడిసినభాగధేయపరిపాకము గాఁ గదియించెఁ గౌఁగిటన్. 106

సీ. శ్రవణయోగ్యం బైనశబ్ద మొక్కఁడు లేక ప్రియము గొల్చెడునలంక్రియలు లేక
సరస మై మృదు వైనశయ్యఁగల్గుట లేక యర్థసంగ్రహము పై నర్థిలేక
పరుఁడు పట్టినచోటఁ బ్రత్యుత్తరము లేక ప్రాణహానికిఁ గొంకుపాటు లేక
వర్ణగౌరవలాఘవములపై మతి లేక వృత్తభంగమునకు వెఱపు లేక

గీ. తారుదారయ తక్క నెవ్వారు నొరులు, దడప రోకమూలఁ బడి ప్రసిద్ధములుగాక
యపు డపవిద్ధకవిప్రబంధంబు ననుకరించె, జారిణీజారనవరహస్సంగమములు. 107

వ. ఇట్టిజారచోరవిహారంబులు చెల్లుచుండ మఱియును. 108

చ. అఱిగినవారు పట్టియడియాసల మోసలఁ జేరి చొచ్చి పో
నులికినవారు పందువుల నూడనిఁ బాడినవారు వింతరో
వెల గొని తమ్ము నత్తలిలు వెల్వడఁ ద్రోలినవారు నాదిగాఁ
గలవిటు లెల్ల నొక్కయెడఁ గాల్కొనిగోష్ఠి యొనర్చి రయ్యెడన్. 109

వేశ్యామాతృగర్హణము.

సీ. భావింపఁ దీర్ఘపురేవుకాఱు మొసల్లు చెఱకుపైఁ గ్రొవ్వాఁడికఱకుఁ జేళ్లు
గెంటని తేనియజుంటిపైయీఁగలు పూచిన మొగలిపైఁ బొరలుముండ్లు
పంటచేలకు నాఁగఁబడినయోదంబులు గందంపుఁదీవెలకాలఫణులు
కదలక పెన్నిధిఁ గాచుదయ్యంబులు రచ్చరావులబొమ్మరక్కసియలు

ఆ. లంజతల్లు లనఁగ లక్షింపఁగా నిట్టి, కట్టిఁడులకు నలువ కరుణ లేక
బొంతిమాలినట్టిబ్రతుకులు నిడుపుగాఁ, జేసి విటులగోడు వోసికొనియె. 101

ఆ. గణికవలని దెంతఘన మైనసుఖ మేని, దానితల్లివలనఁ దప్పిపోవు
మదిఁ దలంప నెట్టిమధురాన్న మేనియు, నీఁగ దొరలె నేని నిందు వెట్టు. 111

సీ. భావజు విడిచినపాడింటిపై బొల్లి పాదుట్రుగతి మేనఁ బలిత మొదవ
నంటుండకుండఁ బ్రాయము దుల్పుకొనుమాడ్కి పడుచన్ను లేచి చప్పట్లు చఱవ
ననుభవేచ్ఛావిలాసాదులఁ దిగిచిన కొట్టునాఁ జేయూఁతకోల యూఁది
యుండుటఁ గష్ట మే నొల్ల మే ననునట్లు పలుమాఱు విడువక వడఁకి వడఁక

ఆ. నున్నలంజతల్లిఁ గన్నచో నల్లుక, గుండె భగ్గురనుచు నుండ దెట్లు?
తేరిచూడ వెఱచి చేరదు మృత్యువు, దానఁ గాదె చావు దప్పి మనుట. 112

వ. మఱియు నుడుగువోయినమ్రాఁకునుంబోలెఁ బండ్లు డుల్లి, ప్రాంతవలయునుంబోలెఁ గన్నులు చెవరి, క్షీణికిబంటునుంబోలె నిలువక బొమ్మలు వదలి, గర్వగ్రంథియుంబోలె వినక, పాడిల్లునుంబోలె వెవ్వెఁగి, ముదిరిన మొగలిచెట్టునుంబోలె నేల మోవం జన్నులు డిగి, యొంటని కాపుప్రజయునుంబోలె నిండెలు దోలంగి, యినుపముట్టునుంబోలెఁ గాలిసత్త్వంబుడిగి, కూలినబావి తెఱంగున నడపలేక, మోఁపరితలయునుంబోలె బట్టగట్టి, తగవుగోరియుంబోలెఁ గూడఁబెట్టుచు, ముట్టంబడినరోగంబునుంబోలెం జోరవయాక జరానివాసంబగుచు లంజతల్లి పెక్కేండ్లు బ్రతుకుటకు విటులపాపంబ కారణంబు.

వారవనితాదూషణము.

సీ. చంక్రమక్రమశీల శాఖామృగంబులు భద్రద్విపశ్రవణప్రాంచలములు
ధారాధరోదరోదయతటిల్లతికలు వహ్నిసముజ్జ్వలజ్వాలశిఖలు
గోపురోపరిపతాకాపటముఖములు పరిదృశ్యపిప్పలపల్లవములు
తరుమరుచ్చలదళాంతరగతాతపరేఖ లార్ద్రమాలిసముద్యదూర్మిలతలు
ఆ. వెలచెలువలచిత్తవృత్తులాజన్మచం, చలతరంబు లంత తెలిసి తెలిసి
నేర్తు ధనము లిత్తు నిలుపుద ననిపాఱు, విటుఁడు శుద్ధమైన వెఱ్ఱి గాఁడె. 114

క. రూపముచెలు వది చిత్తరు, రూపంబులయందుఁ గలదు రుచి గొని సతి దక్
బైపడనిచోట మన సీడు, పాపపువిటుకంటె లంజబందయుఁ గలఁడే?. 115

ఉ. ఒక్కని విన్నదాఁక మఱియొక్కరుపైఁ దలఁపైనదాఁక వే
ఱొక్కనిఁ గన్నదాఁకఁ దను నొక్కఁడు పైకొనిపోఁకుదాఁక నొం
డొక్కనిఁ దక్కు చూచి తగు లాడ్చెదనంతటిదాఁక మిండచే
రొక్కము చెల్లుదాఁక నె సరోరుహరోచనలందుఁ గూరుముల్. 116

క. మధురముల నెడునాలుక, విధురమతిం బులుసు గొనఁగ వేడుకపడున
ట్లధికుఁ డగువిటునిఁ గూడియు, నధముని మదిఁ గోరకుండ దంగన యెట్లున్. 117

గీ. కువిటుఁ దగిలినమది చాటుగొనదు గాని, వెలసతికిఁ గూర్మిరసికుపై విఱుగుఁ దఱుచు
హేయమగుముట్టు మెక్కినసిందుఁగాక, యెందు శునకంబునకు నెయ్యియిందు దెట్లు?.

గీ. విటుఁడు రో యిచ్చివేశ్య నిల్పుటయె కాని
యొరులఁగోరెడు గుణమెట్లు నుడుపలేఁడు
దొల్లునీరంబు నాఁకట్టఁ జెల్లుఁగాక
డొల్లుగుణ మది మాన్పంగఁ జెల్లునెట్లు? 119

ఆ. నున్నలంజతల్లిఁ గన్నచో నల్లుర, గుండె భగ్గురనుచు నుండ దెట్లు?
తేరిచూడ వెఱచి చేరదు మృత్యువు, దానఁ గాదె చావు దప్పి మనుట. 112

వ. మఱియు నుడుగువోయినవ్రాఁకుసుంబోలెఁ బండ్లు డుల్ల, ప్రాంతవలయునుంబోలెఁ గన్నులు చెదరి, చిఱికిబంటునుంబోలె నిలువక బొమ్మలు వదలి, గర్వగ్రంథియుంబోలె వినక, పాడిల్లునుంబోలె వెవ్వెనగి, ముదిసిన మొగలిచెట్టునుంబోలె నేల మోవం జన్నులు డిగి, యొంటరికాపుప్రజయునుంబోలె నిండెలు దొలంగి, యినుపముట్టునుంబోలెఁ గాలిసత్త్వంబుడిగి, కూలినబావి తెఱంగున నడవలేక, మోఁపరితలయునుంబోలె బట్టగట్టి, తగవుగోరియుంబోలెఁ గూడఁబెట్టుచు, ముట్టంబడినరోగంబునుంబోలెఁ జొరవయీక జరానివాసంబగుచు లంజతల్లి పెక్కేండ్లు బ్రతుకుటకు విటులపాపంబ కారణంబు.

వారవనితాదూషణము.

సీ. చంక్రమక్రమశీల శాఖామృగంబులు భద్రద్విపశ్రవణప్రాంచలములు
ధారాధరోదరోదయతటిల్లతికలు వహ్నిసముజ్జ్వలజ్వాలశిఖలు
గోపురోపరిపతాకాపటముఖములు పరిదృశ్యపిప్పలపల్లవములు
తరుమరుచ్చలదళాంతరగతాతపరేఖ లూర్మిమాలిసముద్యదూర్మిలతలు
ఆ. వెలచెలువలచిత్తవృత్తులాజన్మచం, చలతరంబు లంత తెలిసి తెలిసి
నేర్తు ధనము లిత్తు నిలుపుద ననిపాఱు, విటుఁడు శుద్ధమైనవెఱ్ఱి గాఁడె. 114

క. రూపముచెలువది చిత్తరు, రూపంబులయందుఁ గలదు రుచి గొని సతి దక్
బైపడనిచోట మన సిడు, పాపపువిటుకంటె లంజబందయుఁ గలఁడే? 115

ఉ. ఒక్కని విన్నదాఁక మఱియొక్కరుపైఁ దలఁపైనదాఁక వే
ఱొక్కనిఁ గన్నదాఁకఁ దను నొక్కఁడు పైకొనిపోఁకుదాఁక నొం
డొక్కనిఁ దక్క చూచి తగు లాడ్చెడునంతటిదాఁక మిండచే
రొక్కము చెల్లుదాఁక నె సరోరుహరోచనలందుఁ గూరుముల్. 116

క. మధురములౌ నెడునాలుక, విధురమతిం బులుసు గొనఁగ వేడుకపడున
ట్లధికుఁ డగువిటునిఁ గూడియు, నధముని మదిఁ గోరకుండ దంగన యెట్లున్. 117

గీ. కువిటుఁ దగిలినమది చాటుగొనదు గాని, వెలసతికిఁ గూర్మి రసికుపై విఱుగుఁ దఱుచు
హేయమగుముట్టు మెక్కనిందుఁగాక, యెందు శునకంబునకు నెయ్యియిందు దెట్లు?.

గీ. విటుఁడు రో యిచ్చివేశ్య నిల్పుటయె కాని
యొరులఁగోరెదు గుణమెట్లు నుడుపలేదు
దొల్లునీరంబు నాఁకట్టఁ జెల్లుఁగాక
డొల్లుగుణ మది మాన్పంగఁ జెల్లునెట్లు? 119

జందుడుఁ డంగరాగరుచి జారఁ గవుంగిటఁ జేర్చి పొందె స్వ
చ్ఛందతఁ దారకాకుసుమసంకుచితాంబరతల్పమధ్యమున్. 129

గీ. ఇంచుకించుక శశి యుదయించునపుడు, తఱుచుఁజీఁకట్లు భీతిమైఁ దఱిసి డాఁగె
ముకుళితాంబుజపుటకుటీమూలములనొ?, సభయమూర్ఛితవిరహిణీస్వాంతములనొ?.

చ. సుదతులనున్న గ్రొవ్విదలు చొచ్చెనొ? కాంతలరోమరేఖలం
దొదిఁగెనొ? పుష్పకోమలులయోలపునాభుల లీన మయ్యెనో?
ముదితలచూడ్కిఁ జేరెనొకొ? ముగ్ధలకొప్పులలోన డాఁగెనో?
వెదకిన లేకపోయె నభివృద్ధతమంబు విధూదయంబునన్. 131

క. ప్రమథపతిమూర్తిచంద్రుఁడు, తిమిరగజాసురు వధించి తిత్తొలిచినత
త్సమధికచర్మముఁ దాల్చిన, క్రమమున నంకంబు కనఁ బ్రకాశిత మయ్యెన్. 132

చ. కరమిళనంబుచే ముఖవికాసము గల్గఁ జేసి వెల్వడన్
దెరు వఱి చిక్కియున్నయలతేంట్లను లోపలికందు వాపివి
స్ఫురితపరాగవాసపరిపూరితఁ జేసి మధుచ్ఛలంబునన్
గరఁగఁగఁ జేసె మానసము కైరవిణీప్రియుఁ జంద్రుఁ డయ్యెడన్. 133

చ. అనుపమకాలచక్రఘటయంత్రవశంబునఁ జంద్రమండలం
బనుపటికంపుగుండ్రఁ గలయంబడ నొల్కుచు సాంద్రచంద్రికాం
బునిధిసముద్ధతామృతము ముంచె జగం బనుపేరిసస్యము
న్దినకరతీవ్రతాపనిహతిం గలవా డఱి తొంగలింపఁగన్. 134

సీ. పైసుధారోచిబింబము తక్రమునయందు మునిఁగి తేలెడువెన్నముద్ద గాఁగ
మహివిశ్రమించుదంపతులు పాల్కడలిలో భాసిల్లుదివ్యదంపతులు గాఁగ
నింగినాడుచకోరనివహంబు మిన్నేటఁ గలయ నీఁదెడునంచకొలము గాఁగ
దెసలఁ గైరవసముత్థితపరాగము వజ్రమయశైలతటులపై మంచు గాఁగ

ఆ. మీఁదఁ దొట్టి క్రింద మిక్కుటంబై యంత, రాళ మెల్ల నిబ్బరముగ ముంచి
యెల్లకడలయందు మొల్లమై పండువె, న్నెల జగంబుకుక్షి నిండి వెలిఁగె. 135

క. కడలేనియచ్చవెన్నెల, నడుమం జంద్రుండు మంథనగమునఁ దరువం
బడుపాలకడలి మును దాఁ, బొడమి పయిందేలువిధముఁ బొందుగఁ దెలిపెన్. 136

ఆ. పాలకుండవోలె బ్రహ్మాండ మప్పుడు, జీర్ణచంద్రికాభిపూర్ణ మగుచుఁ
బాలుగ్రోల మీఁదఁ బైకొన్నఫణిఫణా, బింబ మనఁగ నిందుబింబ మలరె. 137

గీ. మించి వెన్నెల జగ మెల్ల ముంచినపుడు, తఱచుఁజీఁకట్లు భీతిమైఁ దఱిసి డాఁగె
ముకుళితాంబుజపుటకుటీమూలములనొ?,సభయమూర్ఛితవిరహిణీస్వాంతములనొ?.

చ. కరఁగెడుచంద్రకాంతములఁ గాలువ లై ప్రవహించునీటనో?
విరియునవోత్పలావళుల వెల్లువ లై చనుపువ్వుఁదేనెనో?
తొరఁగువియోగిబాష్పములతోరపుటేఱులచే సమృద్ధినో?
పొరిఁబొరి నింగి ముంగుచును బొంగెఁ బయోధి విధూదయంబునన్. 139

ఉ. పిల్లల కెల్ల మేపి మును పేర్చినవెన్నెలతీఁగెలేఁగొనల్
కొల్లఁగఁ దారునుం బతులుఁ గుత్తుకబంటిగ మేసి గూండ్లలో
వెల్లులు గూడఁ బోసికొనువేడుకఁ బుక్కిటఁ బట్టి చీఁకటుల్
జల్లనఁబాఱఁగా నుమియుఁ జాఁగినకోరికలంజకోరికల్. 140

యువతీశృంగారకేళివర్ణనము.

వ. అప్పుడు. 141

క. ఇతరశరంబులు గాఁ దని, యతివలయభిమానకవచ మతనుఁడు సించెన్
సితకరశాణసముత్తేజితకువలయసాయకములచే నట్టియెడన్. 142

గీ. తప్పు లొనరింప కైన నాతప్పు లెన్ని, తారు మును ద్రోచిపుచ్చుటే తప్పటంచుఁ
బ్రియుల దోతేర సఖుల నంపిరి వనితలు, తప్పు తమ దని ప్రణయంబు చెప్పనేల?.

ఉ. త్రోచినమీఁదటన్ మరలఁ దోకొని వచ్చుట కెన్నిభంగుల
న్నేచినదాన నీ వయిన నిన్నిటు పంపఁగఁ జాల నిక్కువం
బో చెలి! నీవ నే నగుచు నుంపుటఁ బోయిననిన్ను నన్నుఁ గాఁ
జూచి యతండు లాఘవము చూపెడునో యని యేమి సేయుదున్? 144

ఉ. ద్రోహములేనిచోట విభుఁ ద్రోచినద్రోహఫలంబు గాదె న
న్నీహరిణాంకుఁ డింత యెరియించుట? వెన్నెల కోర్చునంత నే
సాహసి నెట్లు? నాయెడఁ బ్రసన్నకృపామతి వై లఘుత్వసం
దేహము లేక వల్లభునిఁ దెచ్చువిదగ్ధవు నీవు నెచ్చెలీ!. 145

చ. ఎడయెడమాట లేల? చని యేన ముఖాముఖిఁ బిల్తుఁ బిల్వఁగా
నోడఁబడి రాఁడ యే నతని కొప్పనసేయుదుఁ బ్రాణ మన్న నీ
నడుమన నన్ను జీవము గొనం దలకొన్నది యోవయస్య! యీ
విడువనివేలపై కురియువెన్నెలచిచ్చున కేమి సేయుదున్?. 146

గీ. అనుచుఁ బ్రియదూతికలతోడ నాడికొనఁగఁ
బలుకు లవి చాటువడి వించుఁ బతులు లోని
తుకతుకలు మాని క్రొత్తవేడుకలు వొదల
బయలువడి వల్లభల సిగ్గుపఱచి రపుడు. 147

చ. తనయెడ కోర్కెలేక యొకతన్వి మనఃపరికల్పనంబుచే
నెడపక వల్లభుం డెదుటి కేర్పడ వచ్చినయట్లు తోఁపఁగా
నుదుగని కోర్కులం బొరలుచుండి యతం డరుదేరఁ గాంచియుం
బడియక యుండె నెప్పటివిధంబునఁ గౌఁగిటఁ జేర్చనంతకున్. 148

చ. నెలకొనురత్నకుడ్యమున నీడయె వల్లభుఁ డంచుఁ గిన్కమైఁ
బొలఁతి పరాఙ్ముఖత్వమునఁ బొందినఁ దా నపరాధి గాన సం
కిలి వెనుకన్ వసించి పరికించువిటుండు నయత్నసిద్ధమై
కలిగెఁ బరాభిముఖ్య మని కౌఁగిటఁ జేర్చె లతాంగి లజ్జిలన్. 149

చ. తనహృదయం బగల్చుటకుఁ దానుఁ బలెన్ హృదయం బగల్పఁగా
వనిత తలంచెఁ గాక కడువంచన చేసినవాఁడు చేరినన్
గినుక తొలంగి పోవఁ జనుఁ గేలఁ దెమల్చినమాత్రఁ గర్కశ
స్తనములు పీఁపున న్మోలవఁ దారొకని కౌఁగిటఁ జేర్ప నేటికిన్.? 150

ఉ. పట్టకుఁ బట్టి కేల ననుఁ బట్టెద వోరి! బిగించి కౌఁగిటం
బట్టినవే? వృథా యెఱియఁ బట్టగు నీకయి మత్కుచద్వయీ
ఘట్టనచేఁత నిప్పు డెఱుఁగం వలపోయవు గాక యెవ్వతెం
బెట్టినవాఁడవో హృదయపీఠిక దానికి నొత్తు దౌఁ జుమీ!. 151

క. భద్రవనఖాదిముద్రా, ముద్రితు నినుఁ దగవు మాలి ముట్టుదునట్రా?
యుపేక్షింపక తల కత!, ముద్రించినసొమ్ము పరులు ముట్టం దగునే?. 152

క. తలఁ పెత్తియొందు పేరం, బిలిచినఁ దప్పేమి? నీకుఁ బ్రియ మగుసతిగాఁ
దలఁచుట చాలదె? నాక, ప్పొలఁతుకనామంబుఁ దాల్చుపుణ్యము గలదే?. 153

క. ద్రోహము సేయుటికి వరా, రోహ మది న్నమ్ము నీదురోమావళిక
ష్టాహిం బట్టుదు నిదె యని, సాహసికవిటుండు నీవిసడలం దొడికెన్. 154

చ. ఘనకుచకుంభయుగ్మ మిది గైకొన నీక వియోగవార్ధిలో
నను ముసిఁగించుభావమున నాజలజాయతనేత్ర! శయ్యపై
ననయము వల్కమై నకట! యవ్వలిమోమయి? తైన నేమి నీ
ఘనతకటీతటీపులినపీఠి వసింపఁగఁ గల్గెఁ జాలదే?. 155

క. మన్నించి యిట్లు నన్నుం, దన్నియశోకుఁడుగఁ జేయుతలఁ పిది యొప్పన్
నన్ను దయఁ జూచి యింక నో, కన్నియ! వెసఁ బలకితాత్ముఁగా జేయఁ గదే?. 156

క. ఈరీతిఁ గుటిలవాక్య, ప్రారంభవిజృంభణంబు ఫలముగ నలుకల్
దేరుటయుఁ గలసి చూపిరి, పౌరవిటీవిటులు సీధుపానక్రీడల్. 157

మధుపానక్రీడావర్ణనము.

గీ. వారుణీసక్తహృదయాలవాలవీథి, నంగనలయందు మదలత యంకురించి
పాటలాలోకనశ్రీలఁ బల్లవించెఁ, గుసుమితం బయ్యె నిర్హేతుహాసితలీల. 158

క. మది సిగ్గు వెలికి ద్రోయఁగ, మదనుఁడు మధురసము నించి మఱిపాఁ దగలం
గదలింప నూఁగుపోలిక, సుదతికి మధుసేవఁ దనువు సొరుగఁగఁ జొచ్చెన్. 159

గీ. తొట్రుకొనునడుగులును వెడద్రొక్కుఁబల్కు, లుల్లముల సిగ్గుఱుంగమియును ఘటించి
జవ్వనులకును మరల శైశవము దెచ్చె, వారుణియు నెట్టిసిద్ధౌషధీరసంబొ?. 160

సీ. కోపంబు లేక భ్రూకుటి ఘటియించుఁ బోలింపంగ లక్ష్యంబు లేక చూచుఁ
బిలువ కుండఁగ నైనఁ బలుకు నోహో! యనిబయలు తాఁ దగొనఁ బూచు బొఱఁజూచుఁ
గారణం బొండులేకయు నవ్వు వికవికఁ గ్రాలెడునీడపై సోలఁ జూచుఁ
జేరువనెచ్చెలిఁ జేరెలుంగునఁ జీరు మనసు లేకయుఁ బాడు మానిమాని

గీ. ప్రస్తుతముగానివెడతొక్కుఁబలుకుపలుకు, మ్రొయుఁ దేఁటులతోఁగూడిముచ్చటాడు
నుబ్బి లాబిల్లిఁ బిలుచు రాకున్నఁ నలుగు, మగువయొక్కతెమధుమదోన్మత్తయగుచు.

గీ. శశవిషాణంబు దీర్ఘమై సంభవించె, వికసితం బయ్యె గగనారవింద మపుడు
మధురసాస్వాదనోన్మత్తమత్తకాశి, నీకలోక్తిప్రసంగాభినీత మగుచు. 162

సీ. మ్రాఁగన్నువడి వెడదూఁగుమేనున మింట నోలిగుచుఁ బడఁబొఱి యులికి తెలియుఁ
నెఱిబొమ్మ లెగయించి నిలువుఁజూపులఁజూచి కోపించి యలు లంచుఁగురులజడియుఁ
దలఁపున గుఱి లేక తనుఁ దాన మెచ్చుచుఁ జప్పుడు గాఁగఁ జేచఱచి నవ్వుఁ
గార్య మొకండు లేకయ పిల్చి నెచ్చెలి! యే మన్న మఱి చెప్ప నెఱుఁగ కుండు

గీ. చన్ను లెడగాఁగఁ బయ్యెద సవదరించు, హస్తతాళంబు లిడి మస్త మభినయించుఁ
గడమవడఁ బల్కుఁ బలుకు లాకస్మికముగ, మగువ మదిరారసోన్మాదమహిమవలన.

క. హాలారసపానంబునఁ, జాలఁగ నున్మత్త యగుచు శంకింపక పై
వ్రాలి విటుఁ గౌఁగిలింపఁగ, బాలామణి లజ్జ యొద్దిపణఁతులఁ జేసెన్. 164

సీ. అభిముఖ్యంబున నలరెడుచూపులు నారాచధార లై నాటుకొనఁగఁ
బెనఁగొల్పినప్పుడు బిగియానిచేతులు పాశబంధములట్లు బలిమి చూపఁ
బ్రత్యుత్తరమునకుఁ బ్రాఁలి యాపలుకులు జాతహుంకృతుల నై సందడింప
నెగయించిపట్టిన నెదురనివసనంబు లగపడ్డచక్కియ యప్పళింపఁ

గీ. జెట్టఁ గబళించి తిగిచినఁ జేరఁబడని, సతులు మధుపానమున లజ్జ సడలి తార
పల్లవులఁ బట్టి కేలితల్పముల కీడ్వ, మదవతీనాసు మపుడు సమర్థ మయ్యె. 165

సీ. ముసముస మని చుట్టుకొనవెండ్రుకలు పట్టి హుమ్మనిమట్టియ లులియ దాఁచి
తుదనాల్కఁ దొరలనితొక్కుఁబల్కులఁ దిట్టి కటికిచన్నులఁ గొంబు గాఁడ నదిమి

గ్రచ్చి చేతుల మేనుముచ్చుట్టురాఁజుట్టి దొమ్మియూర్పులతాపి గుమ్మరించి
తమిగోళ్లఁ బసుపు జాదపుటిండ్లుగా గ్రచ్చి చొక్కున మోవినంజుళ్లు గఱచి

గీ. మధుమదోన్మత్తలై యల్క మఱచి సఖులు, సూరెలకుఁ దాఱఁ బతులపైసోలునట్టి
చేడియల మన్మథుఁడు వెఱ్ఱిచెఱకువింట, నేసె నున్మత్తవిరులచే నేస రేఁగి. 166

మ. అనుకూలక్రియ చూప నేరక బలవ్యాకృష్టిచే వక్రయై
యనుమానాకులతం బదంబు మృదుశయ్యం గూర్పఁగా లేక చా
ల నిగూఢంబుగ భావముం గుకవితాలక్ష్యస్థితిం జెంది యై
న నవోఢాంగన చేసె వల్లభున కానందంబు డెందంబునన్. 167

గీ. మదనునభ్యుదయైకకర్మంబు జరపఁ, గోరుకొను కామినులుఁ గాముకులును మొదటఁ
జేసి రుదితస్మితంబులచేఁ గపోల, పాళికలయందు నంకురార్పణవిధంబు. 168

ఆ. యువతిఁ దివియనీక యున్నపయ్యెదతోన, లీలఁ దిగిచి కౌఁగిలించె విటుఁడు
తత్తఱించి వాని దర్పకుం డోరతోన, విసరి యడిద మెత్తి వ్రేయ కున్నె?. 169

క. వినదయ్యెఁ బ్రియము తుదిఁ గై, కొనదయ్యెఁ బ్రొక్కు కాముకుఁడు వెఱవక పై
కొని కౌఁగిలింప వనితకుఁ, గొనకొని కన్నీటితోన కోపము వెడలెన్. 170

గీ. మగనికౌఁగిటబిగిచేత మగువయుఱితి, హారలత త్రెవ్వుటయు ముత్తియములు చెదరె
నటన చూప గణంగునన్నాతిచన్ను, లెదురెదురనిచ్చుపువ్వుదోయిలియుఁ బోలె.171

గీ. ఉన్నత స్తనకుంభము లురము దన్ని, పట్టె నొక కేలఁ గౌఁగిటఁ జుట్టిపట్టి
యపరకరమున విటుఁ డేమియందఁగలఁడె?, చంద్రముఖినీవితనుఁ దానెజాఱెఁగాక.

క. అంగనముఖచంద్రునకు భు,జంగముఖగ్రహణ మొప్పుసమయంబున స
ర్వాంగములకు ఘర్మోదక, సంగతిచే మజ్జనంబు సలుపఁగఁ గలైన్. 173

చ. త్రివళితరంగసంగతులఁ దేలుచుఁ గ్రుంకుచు నాభిదీర్ఘికన్
వివృతకటిస్థలీపులినవీథిఁ జరించుచుఁ గౌఁగిలింప నూ
రువు లను పేరనంట్లు కడరుం బ్రియపల్లవహస్త మప్పుడా
యువతికుచంబుల న్బొరలి యూష్మలచేతఁ దపించెఁ గావునన్. 17 4

ఆ. పాక మెఱేఁగి కేలిభవనంబు వెడలెడు, సఖులతోనె వెడలి చనియె నప్పు
డేణశాబనయనహృదయంబు లజ్జయుఁ, గాముకునిమనంబుకరకరియును. 175

చ. జనితరతిత్వరం జెలులసన్నిధిఁ బయ్యదయంటు భర్తపైఁ
గినిసి యదల్పు మైబొమలు గీల్కొనఁ జేసి యళీకదీనతా
భినయము చూపుకాంతమదిఁ బ్రేమవిపాకముఁ దెల్పి నీవి స
య్యనఁ దనుఁ దాన జాఱె దరహాసముతోఁ జెలు లెల్ల వెల్వడన్. 176

క. అలసినవల్లభు మెచ్చక, మెలఁత రతి న్విక్రమింప మెయికొనియెడున
క్కొలఁది మఱఁ దలయఁ బువ్వుల, విలు గొని రతిదేవి సమరవిధిఁ గైకొనియెన్.

సీ. నెచ్చెలిరాక రానేర దింతకు మున్ను తాన యై రతులకు దఱుము టెట్లు?
చేపట్టి తివియక చేర దింతకు మున్ను పౌరుషంబున నెట్లు పైనటించెఁ?
బయ్యెద దివనీక పట్టు నింతకు మున్ను సిగ్గు నేసంగతి దిగ్గనాడె?
నడిగిన మాఱుమాటాడ దింతకు మున్ను రతికూజితంబు లేగతి రచించె

గీ. నబల యఁటె పేరు సుకుమార మట్టె తనువు, తరుణిరతినిర్దయత్వంబు దలఁచునపుడు
కొసర దఁట యింత యైనఁ బైకొనఁగ నింక, నాతిదీనోక్తు లెట్లుగా నమ్మ వచ్చు?

వ. ఇవ్విధంబునం బ్రశాంతలజ్జాప్రపంచంబును బర్యస్తనిరస్తసమస్తశంకాకళంకం
బును బరిహృతపరస్పరమనోంగవచనంబు నగుట నిష్కంటకమదనసామ్రాజ్యం బై
నిఖిలేంద్రియనిరంకుశస్వారాజ్యం బై యవలోకనాలాపనాలింగనాధరాస్వాదనాదుల
యందు ముఖ్యోపసర్జనభావంబు లేక యొండొకంటికిం బ్రోదు లై యుపక్ర
మోపరమంబుల కంతరంబులు గలుగక చోఁకుఁజోకెల్లనుం గళానిలయంబును
నగపడుచక్కియెల్లనుం జుంబనస్థానంబును జేయుచెయువులెల్లను బారవశ్యజనకం
బులును నగుచుఁ బరిరంభనిర్దయత్వంబునుం బ్రణయరసభావార్ద్రత్వంబును గుచకచ
గ్రీవక్రౌర్యంబునుం గరుణోక్తిదైన్యంబునుం బౌనఃపున్యభేదనంబును బరివర్ధితా
ఖిలాభిలాషైక్యంబునుం గలిగి యఖిలాంగవిభ్రమాస్పదం బయ్యును ననంగవిలసితం
బు నవిరతోద్గతసకంపసీత్కృతం బయ్యును నపాకృతచేలంబును బహుబంధసం
బంధబంధురం బయ్యును నిశ్లేషభావభాసితంబును నఖాంకచంద్రకళోదయనిధానం
బయ్యును నద్వితీయానువాదార్హంబును సమయసముచితం బయ్యునుం దర్శితవైపరీ
క్యంబు నగుచుం బ్రవర్తిల్లునంత. 179

సీ. ఉపధానవినిమయం బొండొకచూపుటఁ బెరకేలు లక్కునఁ బ్రిదిలి బిగియఁ
బలుచోఁకుటలు ప్రేంకఁ బడు మోవు లెఱుఁగమిఁ గముచుట కులికి సీత్కార మీఁగ
నభినవనఖరేఖ లఱుక్రమ్ముచి త్తడి సోఁకెడుచుట్టున స్రుక్కఁ బడఁగ
వీడ్వడఁ గ్రోలుచు వెడలించునూర్పులు ప్రాణంబు లేకంబులగుటఁ దెలుపఁ

గీ. బారవశ్యంబు లాచ్ఛాదపటము గాఁగ, సాంద్రనిజబాణజాలజర్జరితు లగుచుఁ
బడుగుఁబేకయు నైనదంపతులఁ జూచి, యెలనగవు నవ్వె మరుఁడు వి ల్లెక్కుడించె.

చ. మెలఁతలు వల్లభు ల్మొదల మెచ్చఁగ నుండిరి నాకతంబునన్
నిలువునఁ గత్తిఁకోఁత లయి నిద్దపుమోవులు నజ్జునజ్జు లై
యలజడి వాడి వత్తు లయి రక్కట యే నిఁక నున్న నేమి గాఁ
గలదొ? యిఁ దేల? వోదు నను కైనడితో నిశి యేగ నేగినన్. 181

ప్రభాతవర్ణనము.

క. ఏకతపుమతకముల నా, నాకరణాసవనిరూఢి నటియించుమదో
త్సేకమిథునంబులకుఁ గృక, వాకుస్వర మంత భరతవాక్యం బయ్యెన్. 182

గీ. ధవళకిరణుండు చరమదిక్తటము వెంట, నల్లనల్లనఁ దిగజాఱె వెల్ల నగుచు
సురతపరవశఖేచరీవిరళచికుర, భారమున జాఱువాఱుపూబంతివోలె. 183

చ. దలమఱివోవువెన్నెలవిధం బవి రక్తపటీరచర్చ గాఁ
జులకనితాళికావళి విసూత్రితహారమణిప్రజంబుగా
నలతొలుసంజకెంపు పదయావకచిహ్నలు గాఁగ నంబర
స్థలి యలరారె వేకువ నిశాశశిభుక్తవిముక్తశయ్య నాన్. 184

గీ. వేగునంతకు విటవిటీవివిధసురత, బంధబంధురగతులు తత్పరతఁ జూచి
మెచ్చి తలలూఁచునట్లు కంపింపఁ జొచ్చె, వేగుఁబోకటగృహదీపికాగణంబు. 185

ఆ. దశలు తుదకు వచ్చి తల లల్ల నల్లన, వణఁకవణఁక నపుడు వార్ధకంబు
తేటపడువిభాతదీపంబులకు మేనఁ, బలిత మనఁగ వెల్లఁబాటు తోఁచె. 186

చ. వలిగొను మంచునం దడిసి వారిజినీకలికాపుటీకుటీ
బిలములు దూఱి తేనియలవెల్లువఁ దోఁగుచు వచ్చి యంతటన్
దలిమము లుజ్జగించుమిథునంబులయందు వియోగవహ్నిఁ గా
ల్కొలిపెఁ దదూష్మలం బొరలఁ గొరియుఁబోలె విభాతవాతముల్. 187

చ. నయమున సూతగీతులు వినం బడ హారము లింపు సూప వీ
డియములు క్రొత్తలై తగఁ బటగ్రహణత్వరమాణవల్లభా
వయవములందుఁ జూడ్కు లొదవ న్ననుగాడ్పులు సోడుముట్ట నిం
ద్రియములపండు వయ్యెను సతీపతికోటికి వేగుఁబోకటన్. 188

చ. చిడిముడితోడఁ జేల మొకచేఁ గటిమండలమీఁదఁ జేర్చుచున్
వెడవెడ జారునిం గనలి వేనలిఁ దత్కరమూలకాంతి వీ
ద్వడఁ బెరకేల నిల్పుచును వాడుఁగనుంగవ సోల శయ్యపైఁ
బడఁతులు లేచుసంభ్రమము భర్తల నువ్విళు లూర్చెఁ గ్రమ్మఱన్. 189

ఆ. దించి సురతవేళ దిగఁ దన్ని విడిచిన, పగఁ బటంబు లంతఁ బద్మముఖులు
తల్పతలము డిగుచుఁ దముఁ దార తిగిచిన, విటుల వెనుకఁ జొచ్చి వెదలకుండె. 190

చ. అలసతచేఁ ద్రపాగమసమాకులభావముచేత నైనయ
వ్వలువలపిండు వాయఁగని వారక మీఁపలరాచవేడ్కలన్
మెలఁగెడువేళ వీడ్వడిన మీ కిది యుక్తమె ? యంచు హాసముల్
సలిపిరి గేలిపెట్టుచును జంపతులం జెలిపిండు వేకువన్. 191

గీ. రేయి నిజనాథుల నభిసరించి పోయి, తెల్లవాఱంగ మరల నేతెంచి రనఁగఁ
దఱచుఁజీఁకటు లంతంత దలఁగి పోవఁ, దెల్లమిగఁ గానఁగా నయ్యె నెల్లదిశలు. 192

క. నిజవరపరిరంభణమున, రజనీహారములు ద్రెవ్వి రాలినముక్తా
ప్రజములొకో? యనఁ దగి భూ, మిజదళములఁ జెలువు గొలిపె మిహికాలవముల్.

సూర్యోదయవర్ణనము.

క. ఒక్కింతయపుడు తూరుపు, దిక్కునఁ దొలుతెలుపు దోఁచె ధృతి చెడి పగలన్
జొక్కెడుజక్కవలపయిం, దెక్కినదైవంబు కన్ను దెఱచె ననంగన్. 194

క. అందముగ మీఁద దినమణిఁ, బొందించి విభాత మలనభోరమ కిడఁగాఁ
గుంపనపుమొగపుఁ గూరుచు, చందంబున నంతపూర్వసంధ్య జనించెన్. 195

ఆ. తప్పులేక రాజు తనుడించి యపరఁజెం, దుటయుఁ దాను మిగుల దోష యగుటఁ
బ్రాచి లోక మెఱుఁగఁ బాలఁబుట్టెడువాని, పోల్కి నెఱ్ఱ నగుచుఁ బ్రొద్దువొడిచె.

సీ. పద్మినీవిస్తీర్ణపద్మప్రశస్తహస్తము లిందిరకు మందిరములు గాఁగఁ
గలయంగఁ గుముదినీకుల మెల్ల నభినవకోశసంపత్తిచేఁ గొఱలుకొనఁగఁ
గమనీయచక్రవాకద్విజవ్రజ మెల్లఁ బరిణయోత్సవయుక్తిఁ బరిణమింపఁ
జింతితవివిధార్థసిద్ధిచేత సమస్తజనములు సంతోషజలధిఁ దేల

ఆ. నాత్మవసువితీర్ణి ననురాగయుక్తుఁడై, విశ్వ మెల్లఁ బల్లవింపఁ జేసి
యుదయశిఖరిపేరియున్నతనూత్నసిం, హాసనాగ్రసీమ నలరె నినుఁడు. 197

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు. 198

మాంధాత పరిజనముతోఁ బురమున కేతెంచుట.

క. కృతకాల్యకృత్యుఁడై భూ, పతిశేఖరుఁ డపు డశేషపరిజనసంసే
వితుఁ డగుచుఁ బ్రమదవనని, ర్గతుఁడై పురి కేగుదెంచెఁ గడుముద మొదవన్. 199

ఆశ్వాసాంతము.

ఉ. స్వర్ణసువర్ణచేల ధనవర్ధితనిర్ధనవత్కుచేల గో
కర్ణకులేంద్రకుండలితగాత్రశయాన ఖగేశయాన సం
పూర్ణకృపావలోక పరిపోషితలోక నిజాంకవర్ణనా
కర్ణనబంధురక్షణ ప్రకల్పితసంశ్రితబంధురక్షణా. 200

క. చోళేంద్రధర్మవర్మనృ, పాలప్రాంగణనిధాన పరిఖేలవదు
త్కూలకవేరసుతాపరి, ఖాలంకృతరంగమండలాధీశమణీ. 201

తురంగవృత్తము. తరుణరవికరవికచసరసిజదర్పమోచనలోచనా
శరధినిరవధినిఖిలజలహృతిసాంద్రకంధరబంధురా
గిరిమథనజమధువిధుకరశ్రితకీరవాహనమోహనా
స్ఫురదచిరరుచిరుచిరచిరరుచిపోషకాంబరడంబరా. 202

గద్య. ఇది శ్రీమద్భట్టపరాశరదేశికేంద్రచరణసరసీరుహసేవకోపసేవక నరసింహనామధేయప్రణీతం బైనకవికర్ణరసాయనం బను కావ్యంబున వసంతవర్ణనంబును, వనవిహారజలక్రీడలును, సూర్యాస్తమయతమస్తారకాజారవిటవిటీవర్ణనంబును, చంద్రోదయంబును, మధుపానరతినిరూపణంబును, ప్రభాతసూర్యోదయంబులు నన్నది చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

రంగప్రియమందిర
భూరంగాకస్మికాత్తభూషణ లంకా
భూరమణనిరంతరవీ
క్షారతికరుణారసప్రసాదాభిముఖా. 1

వ. ఇవ్విధంబున నిరంకుశస్వేచ్ఛావిహారంబులం బ్రవర్తిల్లుచు నొక్కనాఁడు. 2

సీ. కమ్రకంకణఝణత్కారసంకులముగా సుందరీజనము వీచోపు లిడఁగ
నర్మసంగతి నంతరాంతరంబుల మంత్రి సామంతహితవీరసమితి గొలువ
వివిధప్రదానాదివిజయాదినిజగుణప్రకరంబు ప్రౌఢపాఠకులు చదువ
స్వామిహితైశ్వర్యానువాదరూపంబుగాఁ జేయెత్తి విబుధు లాశీర్వదింప
గీ. వేత్రధరనిష్ఠురోక్తివైచిత్రు లెసఁగ, నంగచోళకళింగవంగాదివివిధ
సకలదేశాధిపతులు దర్శనము వడయ, నిండుకొలువుండె మాంధాతృనృపవరుండు.

వసిష్ఠాదిమహర్షులు మాంధాతకడ కరుదెంచుట

వ. ఇట్లు కొలువుండునంత వసిష్ఠప్రముఖమహర్షు లరుదెంచినం బ్రహర్షపులకితాంగుం డగుచు సాష్టాంగదండప్రణామంబు చేసి పురోనిర్దిష్టమార్గుండగుచు నంతఃపురంబునకుం గొని చని యచట మహార్హమణిమయాసనంబుల నాసీనులం గాంచి తానును విమలాంగియు నర్ఘ్యపాద్యమధుపర్కాదు లగుసపర్యలం బరితుష్టులం జేసి ప్రసన్నులగు నత్తపోధనసత్తములకు నందఱకుం గృతాంజలి యగుచు నృపకుంజరుం డిట్లనియె. 4

క. తపములు నిర్విఘ్నములే?, యుపహతిగంధంబుఁ జోఁక కున్నవె వనముల్?
కృప ననుఁ గృతార్థుఁ జేసితి, రిపు డైనం గృత్య మాన తిచ్చుట యొప్పున్. 5

వ. అనిన వా రెల్ల నుల్లసితవదనారవిందు లై. 6

చ. మనుకులచంద్ర! కేవలము మాకు నొకం డన నేల? విశ్వభూ
జనములయందు నార్తి యనుశబ్దము లేదు భవాదృశాధిపుం

గని విని మున్నెఱుంగ మింకఁ గల్గెడుశంకయు లేదు లేదు మా
కనఘ! భవద్విలోకనజహర్షము చక్కఁగఁ దక్కె వాంఛయున్. 7

వ. విశేషించియు నీచేయువినయాతిరేకంబునం బొడమెడుపరమప్రసాదాతిశయంబు మదీయమానసంబుల వరప్రదానోన్ముఖంబులం జేసి వేగపెట్టెడు నగుటం గోరినయది సర్వప్రయత్నంబుల నొడఁగూర్చువారము, నీకెద్ది యభిమతం బెఱింగింపు మనినం బొంగి నృపపుంగవుండు పునఃప్రణతుం డై. 8

సీ. పూర్వాస్తశైలముల్ పొలిమేర లగుధాత్రి కొడయండ నేన వేఱొకఁడు గలుగఁ
డేకరాజక మైనయీవిశ్వధాత్రి నధర్మంబు శబ్దమాత్రంబు లేదు
విత్తాధిపతి కైన విస్మయం బొనరించు విత్తసంపద కింత వెత్తి లేదు
మానసంబున నేని మఱి దేహమున నేని యొదవునాధివ్యాధి యొకఁడు లేదు
ఆ. నాకు వెక్కసించునాయీమహైశ్వర్య, మింకఁ బరుల కైన నేమి చెప్ప
నేమి కొదవ గాన నెట్లు గా నా కిది, ప్రార్థనీయ మనుచుఁ బలుక నేర్తు?. 9

క. కావున సంపద్విషయం, బై వేడుకొనంగఁ దగినయది లే దంత
ర్భావమున నాకుఁ దెలియం, గావలసినయర్థ మొకటి కల దతిహిత మై. 10

గీ. లక్షితము సేయ దేశకాలస్వభావ, విప్రకర్షంబు లేక యీవిశ్వ మెల్లఁ
గరతలామలకంబు గాఁ గనునతీంద్రి, యప్రబోధంబు గలపుణ్యు లరయ మీరు.

క. మీ యెఱుఁగనియర్థము లే, దీయెడ నను మీ రనుగ్రహింపుదు రేనిన్
నాయడుగునర్థమునకుఁ గృ, పాయతమతి నొసఁగవలయుఁ బ్రత్యుత్తరమున్. 12

మాంధాత మునులం దనపూర్వజన్మవృత్తాంతము నడుగుట.

సీ. అస్మదీయం బైనయాంగికం బగుతేజ మతిలోక మై యున్న దద్భుతముగ
భావంబు నట్టుల భగవత్పదాంభోజభావనామృతపానపరవశంబు
మీకోడ లైనయీమెలఁతకు నాయట్టి తనుకాంతిహరిభక్తు లనుపమములు
విశ్వైకసంద్య! యీయైశ్వర్యమును నాకుఁ జోద్య మైన దనన్యసులభ మగుట
గీ. నిట్టిమహిమలఁ బొంద మున్నెట్టివార, మేమి సుకృతంబు చేసితి మింకమీఁది
భవమునందును నీపెంపు: బడయుటకు ను,పాయ మెయ్యది? వివరించి పలుకవలయు.

వ. అనిన నందఱు నట్టివిచిత్రప్రశ్నంబునకుం దగినయుత్తరంబు చెప్పుటకు నరుంధతిపతి ననుమతించి నియమించిన విజ్ఞానఖని యగునమ్మహాత్ముండును నివాతప్రదీపంబురూపం బున ముహూర్తమాత్రం బుపరతబహిరింద్రియుం డై యోగసమాధివశంబున నయ్యర్థంబు గాంచి ప్రసాదసుముఖుం డగుచు నభిముఖుం డై మునిసభామధ్యంబున నందఱు విను చుండ నమ్మహారాజచంద్రున కిట్లని చెప్పం దొడంగె. 14

వసిష్ఠుఁడు మాంధాతపూర్వజన్మవృత్తాంతముఁ దెలుపుట.

క. శూద్రుఁడ వై తొలుమేనున, నుద్రిక్తచరిత్ర నిష్ఠురోక్తుల లోకో
పద్రవము చేసితివి నృప, భద్రేభ! సమస్తబంధుబాహ్యుఁడ వగుచున్. 15

క. ఈసతియు నాఁటిభవమున, నీసతి వై నీవు దన్ను నిరసించిన న
త్యాసక్త యగుచు విడువక, చేసె భవత్ప్రీతికొఱకుఁ జెన్నంటిపనుల్. 16

సీ. పైతామహం బైనచేతిరొక్కము చెల్లు నంతకు నుద్వృత్తి నట్లు దిరిగి
పేద వై కృషి చేసి పెట్టినసస్యంబు లెల్లఁ బొల్లైనఁ గొన్నాళ్లు నవసి
గతి లేక దాస్యంబు గైకొని దానిచే గ్రాసంబు నడవక కడుఁ గృశించి
కడుఁ దిరిపంబ వై కాంతయు నీవును దేశంబులం దెల్లఁ దిరిగి తిరిగి

పంచపాది గీ. యంత కొకపట్టణమున విష్ణ్వాలయంబు
చేరి యొకకొంద ఱచట వసించి పరమ
యోగివరు లుండ నిచ్చలుఁ జాఁగి మ్రొక్కి
నిండుమతిఁ జేసితివి వార లుండు నెలవు
లూడ్చియును నీరు చల్లియు నూడిగములు. 17

వ. ఇట్లు మహాభాగవతసందర్శనంబునం జిత్తంబు సన్మార్గప్రవృత్తం బై దినదినంబును దదీ
యసేవాచరణంబునం దద్దర్శనతదాలాపశ్రవణంబులవలన నంతకంతకుం బూర్వ
దుష్కృతంబులవలన డెందంబులు నిరుపాధికవిష్ణుభక్తిప్రవణంబు లై. 18

సీ. ఉపభూమి నెవ్వరే నుమిసినవీటికాచర్వితాదుల నెత్తి చల్లి చల్లి
ప్రాకారవీథులఁ బ్రతివేళయందును నొదవెడుచెత్త వో నూడ్చి యూడ్చి
కుండలసలిలంబు గొని వచ్చి దుమ్ము వోఁ గలయంపి దోడ్తోన చిలికి చిలికి
మండలవేదికామండలంబుల గోమయంబునఁ జల్లగా నలికి యలికి

గీ. పొలిచి గుడిచుట్టుఁ దగియున్నఁ బొంగి పొంగి, మాసి కనుపట్టుటకు నాత్మ రోసిరోసి
యంతరంగంబునందుఁ దాదాత్మ్య మొదవి, చేసితిరి మీరు విష్ణుసంసేవనంబు. 19

వ. మఱియును. 20

గీ. హరిసమీపప్రదీపిక యారకుండ, భోజనానీతతైలంబుఁ బోసి తీవు
నిజపటము చించి యీపదంతియున్వ్రత్తి, యోజితము చేసి వెలిఁగించె నొక్కనాఁడు.

వ. ఇట్లు ఫలాభిసంధిరహితంబు లైనహృదయంబులతో మీర లిరువురు సకలఫలసాధనం
బైన భగవద్భజనంబు సేయుచుండు నంత. 22

శా. సేవార్థంబుగ వచ్చె నచ్చటికి నిస్సీమక్రమక్రూరనా
నావాహద్విపవీరయోధరథసన్నాహంబుతో రత్నభూ

హావిస్ఫూర్తులతోఁ గళత్రశిబికాచంచత్సహస్రంబుతో
సౌవీరాఖ్యమహీమహేంద్రుఁడు మదస్తంబేరమారూఢుఁడై. 23

క. వచ్చినయద్ధరణీధవు, నచ్చెరు వొదవించువిభవ మది గనుఁగొని సం
పచ్చరితార్థుం డితఁ డని, ముచ్చట నొందిరిర మీరు మోహమువలనన్. 24

క. అది కారణముగ నిష్ట, ప్రదమై హరిసేవ నేటిభవమున నీయ
భ్యుదయం బొనర్చె భగవ, త్పదసేవ చతుర్విధేష్టఫలదము గాదే!. 25

క. తనువులఁ బవిత్రకాంతియు, మనముల విజ్ఞానరూపమధురిపుభక్తిన్
జనియింపఁ జేసె మీ కి, ట్లనుపమదీపప్రదాన మది నృపతిలకా!. 26

వ. అట్లగుట నింక ముందటిభవంబునకు నిట్టియైశ్వర్యం బొకం డేల ధర్మార్థకామ మో
క్షంబులం దేది గోరిన నట్టిచతుర్విధఫలంబులకు భగవత్సేవాచరణం బొకండు సాధ
నంబగుట నివిధాఖిలకర్మంబులు భగవత్సేవాచరణరూపంబులు గాఁ గావింపు మభి
మతం బొనరించు ననిన నాశ్చర్యహర్షకబళితాంతరకరణుండగుచు నృపశ్రేష్ఠుండు
వసిష్ఠున కిట్లనియె. 27

వసిష్ఠుండు మాంధాతకుఁ గర్మస్వరూపముఁ దెల్పుట.

గీ. వివిధఫలబీజమై యేకవిధముక్రియయు, వివిధకర్మంబులకు నేకవిధఫలంబు
గలుగునట్లుగ తరుబీజఫలములందు, నీదృశవ్యత్యయము గంటి మెట్లు నెచట?. 28

ఆ. ఇదియె కాదు శాస్త్ర మెఱిఁగించుప్రతికర్మ, మునకు భిన్నభిన్నముగ ఫలంబు
నట్లు గాఁగ దెలియ నానతి యిమ్ము క, ర్మస్వరూప మెల్ల మౌనిచంద్ర!. 29

క. అన విని భూవరుప్రశ్నం, బున కెంతయు మెచ్చి మౌనిపుంగవుఁ డనియెన్
జనవర! క్రియాస్వరూపం, బనయము బుధులకును గహన మది విను తెలియన్.

వ. కర్మంబులు దృష్టద్వారోపకారకంబులు నదృష్టద్వారోపకారకంబులు నన రెండు
దెఱంగులై యుండు. దృష్టద్వారోపకారకంబులెల్ల లౌకికంబులు, నదృష్టద్వారో
పకారకంబులెల్ల వైదికంబు లనం బడు. అట్టి వైదికకర్మంబులు నిత్యనైమిత్తిక
కామ్యప్రభేదంబులం ద్రివిధంబులై యుండు. అందుఁ జేయకుండినం బ్రత్య
వాయంబై వర్ణాశ్రమాదిప్రయుక్తంబు లగుచుఁ బ్రతిసమయంబునం జేయవల
యునవి నిత్యంబు లనంబడు. అట్టివయై కదాచిత్కర్మనిమిత్తంబులయందుఁ జేయ
వలయునవి నైమిత్తికంబు లనం బడు. చేయకుండినం బ్రత్యవాయంబు లేని
యవి కామ్యంబు లనం బడు. అందు నిత్యనైమిత్తికంబులకుఁ గర్తృభేదంబున
విహితత్వంబును సహకారత్వంబున నాకారభేదంబును గలదు. అట్టికర్త యనతి
రిక్తఫలకామియు నతిరిక్తఫలకామియు నన ద్వివిధంబు. అనతిరిక్తఫలకామి
యన నీశ్వరాజ్ఞారూపంబులైనయవి యాచరించుటయు. తనకు ఫలంబుగాఁ

దదతిరిక్తఫలంబు గోరని యతండు. అతనికిం గేవలవిహితత్వాకారంబున సిద్ధిం
చు. అతిరిక్తఫలకామి యన నాచరణంబు కాక తదతిరిక్తం బైనఫలం బపేక్షిం
చునతండు. అతనికి నాచరణీయత్వంబు విహితత్వాకారంబున సిద్ధించుచు నభిమత
ఫలసాధనభూతకర్మాంతరాధికారజనకంబు నగుట సహకారిత్వాకారంబు నసహకారి
త్వాకారంబునుం గా నుభయాకారంబుల సిద్ధించు. ఇంకఁ గామ్యకర్మంబులు నియత
ఫలంబులు ననియతఫలంబు లన ద్వివిధంబులు. అందు నియతఫలంబులనఁ దమకు విహి
తంబు లైనఫలంబులందె కాని ఫలాంతరంబులందు వినియుక్తంబు గానియవి. అని
యతఫలంబు లనం బూర్వోక్తనియతఫలంబులకు వ్యతిరిక్తంబుగా సంకల్పానురూప
ఫలంబులం బొడమించునవి. ఇట్టినియతానియతఫలంబునుం గర్తృగతగుణత్రయభేదం
బున సాత్త్వికంబును రాజసంబును దామసంబు నన మూఁడుదెఱంగు లై యుండు.
అందు సాత్త్వికఫలంబు బ్రహ్మవిద్యానిష్పత్తి, రాజసంబున స్వర్గాదిప్రాప్తి, తామసం
బునం బరహింసాదికంబు. అట్లు గావున నిందు దృష్టద్వారోపకారకంబు లైనలౌకిక
కర్మంబులుంబోలె నియతఫలంబు లైనకామ్యకర్మంబులు ఫలబీజన్యాయంబున నన్య
థాసిద్ధి జన్యజనకభావంబునం గలవి గాని యితరకర్మంబు లెల్లం గర్తృసంకల్పాను
రూపఫలప్రదాయకంబు లగుట వివిధఫలోత్పాదనంబునకు నేకకర్మంబ బీజంబుగా
నేర్చు. వివిధకర్మంబులు నేకఫలోత్పాదకంబులుగా నేర్చు. అనిన నర్థాంగీకారం
బునం బార్థివోత్తముండు వెండియు నిట్లనియె. 31

సీ. అధికారజనకంబు లై నిత్యనైమిత్తికములు కామ్యము లంగకములు నంట
యాకామ్యములు దేవతారాధనాకృతు లందు నదృష్టంబు లనుట దత్త
దారాధ్యహితదేవతానుగ్రహములఁ దద్ద్వారంబునను ఫలావాప్తి యనుట
సకలఫలప్రదుం డొకఁ డెట్టులొకఫలం బెట్లు పల్వు రనుగ్రహింప వెలయు
ఆ. ననుట వివిధదేవతారాధనాకార, కర్మవితతియం దొకండు నిఖిల
ఫల మనేకఫలము బహుకర్మముల కిచ్చు, ననుట పొసఁగ కున్న దాత్మ ననఘ!. 32

వ. అనిన నతనిప్రజ్ఞావిశేషంబున కలరి యారాధనస్వరూపంబుఁగతి నారాధనీయస్వరూ
పంబు వినక యీసందియంబు దెగదు విను మని యిట్లనియె. 33

ఉపాస్యబ్రహ్మస్వరూపనిరూపణము.

గీ. భగవదారాధనక్రియాప్రకర మెల్ల, నిఖిలకర్మసమారాధనీయుఁ డతఁడ
యఖిలవివిధఫలప్రదాయకుఁ డతండ, యఖిలదేవతలకు నంతరాత్ముఁ డతఁడ. 34

ఉ. దేవత లెంద ఱందఱుఁ దదీయశరీరము లట్లు గానఁ ద
త్సేవ తదర్చనంబ యని సేవకు లాత్మ నెఱుంగ కున్నఁ ద

త్సేవ తదర్చనం బగుట సిద్ధము గాన విభుండ యిచ్చుఁ ద
ద్దేవతమాత్రభక్తియును దత్తదభీష్టఫలంబు దానికిన్. 35

క. యజ్ఞముల కెల్ల భోక్తయు, యజ్ఞఫలప్రదుఁడు నతఁడ యని యెఱుఁగమి న
ల్పజ్ఞు లగునితరదైవము, యజ్ఞులు గూలుదురు కుడిచి యల్పఫలంబుల్. 36

క. తమభజియించినదైవము, తమకుం బ్రాప్యంబు గాన దైవంబుఁ దద
న్యముఁ గొల్చుమూఢమతులకు, సమకొను ఫల మల్పతమము సవినాశంబున్. 37

ఆ. ప్రాగనాదికర్మబద్ధులై తుచ్ఛకా, మములచేత విష్ణు మఱచి జడులు
కేవలముఁ దదన్యదేవతామాత్రాను, షక్తు లగుచుఁ గొలుతు రుక్తవిధుల. 38

గీ. క్షణికము నుపాధిబంధతుచ్ఛంబులైన, త్రిగుణమయభోగ్యజాతంబు దృష్టిఁ దగిలి
నిత్యనిరుపాధినిరవధినిఖిలరూప, భోగ్య మగునాత్మ నెఱుఁగ దెప్పుడును జగము.

గీ. నిరధికానందనిత్యు లాహాదిగుణించి, యితరులగుణించి సంభిన్నహీనసుఖులు
కర్మ మొక్కండ ఫలవిభాగములు పెక్కు, చిత్ర మిది చూడు సంకల్పమాత్రభిదను.

వ. అట్లగుట నంతరాత్మ నెఱుంగనియప్పుడు తత్తద్దేవతారాధనరూపంబు లైనవివిధంబు లగుకర్మంబు లంతరాత్మ యొక్కండ భగవంతుం డని యెఱింగి తదారాధనరూపంబులుం గా నొనరింప నభిమతైకఫలబీజంబులు గా నేర్చు. అభిమతవివిధఫలప్రదాయకభగవదారాధనరూపం బగుట నేకకర్మంబును వివిధఫలంబులకు బీజంబునుం గా నేర్చు. కావున నవశ్యంబును మొదల నారాధనీయుం డగుభగవంతు నెఱుంగవలయు. కేవలదేహాత్మాభిమానమూలంబు లగుభగవద్విషయరాగద్వేషాదులు కర్మహారంబులు గా నేర్చుఁ గాని తత్త్వజ్ఞతాభిమానంబున భగవంతు నన్యథారూపంబున నొండె విపరీతరూపంబున నొండె నెఱింగెనేని తన్మూలతద్విషయద్వేషం బధోగతికారణం బగుట గణింప నేల! తన్మూలరాగకార్యంబు లగుతదారాధనస్మరణకీర్తనాదులు విఫలంబులగు. ఇంతియ కాదు. తాదృగ్విధవిరుద్ధజ్ఞానంబునం బ్రత్యవాయంబు నగుట యథావస్థితవస్తుజ్ఞానంబున నెఱింగి యారాధింపవలయుభగవత్స్వరూపం బాకర్ణింపుము. 41

సీ. సర్వశరీరనిష్కృష్టి కేతరసర్వశబ్దాభిలాప్యుండు సర్వకార్య
సర్వహేతువు సర్వశాస్త్రీయధర్మసమారాధ్యదైవతం బఖిలఫలదుఁ
డఖిలాత్మలకు వాస్తవాభిగమ్యుఁడు ముముక్షువుల కాశ్రయము ముక్తులకుఁ బ్రాప్య
మఖిలప్రకారనిరతిశయభోగ్యంబు వివిధవేదాంతైకవేద్యతముఁడు

గీ. నిఖిలవిషయంబులకుఁ బ్రత్యనీక మగుట, సకలకల్యాణగుణగణాస్పదుఁడు నగుట
లక్షితస్వాన్యవస్తువిలక్షణుండు, విభుఁడు పురుషోత్తముఁడు రమావిభుఁడు వెలుఁగు.

సీ. అగులక్షణము లనన్యాధీనచేతనా నాధారభావముల్ వ్యాప్తి మీఱ
నవబోధసత్యసుఖామలత్వాదులు రూఢస్వరూపనిరూపకములు

సిద్ధస్వరూపవిశేషధర్మజ్ఞానశక్తివైరాగ్యాదిషడ్గుణములు
షడ్గుణానంతవిస్తారభేదములు సౌశీల్యాదినిత్యనిస్సీమగుణము

గీ. *లఖిలజగదుదయపాలన హరణములును, నిగ్రహానుగ్రహంబులు నియతకరుణ
నాచరించుట ముఖ్యకృత్యంబులరయఁ, బరమపదపూర్వ మైయొప్పు బ్రహ్మమునకు.

సీ. శ్రీవల్లభుఁడు సూక్ష్మచిదచిద్విశిష్టతఁ దాన యీజగదుపాదాన మయ్యెఁ
గ్రమ్మఱ నాత్మసంకల్పవిశిష్టతఁ దాన జగన్నిమిత్తంబు లయ్యెఁ
గాలాదు లగుసహకారుల కాత్మయై తా జగత్సహకారితయు వహించె
మహదాదికారణాత్మతఁ దాన వెండియుఁ బత్కార్యకారణత్రయము నయ్యె

గీ. సూక్ష్మచిదచిద్విశిష్టవస్తువు నిజేచ్ఛ, నామరూపవిభాగార్హ సటనమునకు
స్థూలచిదచిద్విశిష్టమై తోఁచుఁ గాన, గార్యవస్తువు దాన యక్కైటభారి. 44

గీ. ఆత్మసంకల్పమహిమచే నవ్విభుండు, స్వాపృథక్సిద్ధచిదచిద్ద్వయంబునందుఁ
జూపుఁ బరిణామ మాత్మస్వరూపమునకుఁ, గలుగ కుండుటఁ దానిర్వికారుఁ డగుచు.

ఆ. నిర్వికార మయ్యె నిజవపుఃపరిణామ, భాజి యైనయట్టిబ్రహ్మమునకుఁ
గలుగుప్రాగవస్థ కారణభావంబు, భావ్యవస్థ కార్యభావ మయ్యె. 46

క. ప్రకృతిపురుషులు తదీయులు, ప్రకృతిపురుషమూల మీప్రపంచం బగుటన్
బ్రకటమతిఁ జూడఁ దదితర, సకలముఁ దజ్జనిత మింతసత్యము సుమ్మీ!. 47

క. చేతనము శేష మతనికిఁ, జేతనశేషంబు మఱి యచేతన మగుటన్
జేతనకులమున కఖిలా, చేతనముల కతఁడ సర్వశేషి తలంపన్. 48

గీ. తలఁప శేషిత్వకారణత్వములు నెట్టు, లట్లు మఱి బోధశక్తి బలాదిసుగుణ
యుక్తి నాతండ కాని వేఱొకఁడుఁ గలుగ, దతనికంటెను బరతరం బై యణువును.

ఆ. నలినభవునిచేత నామరూపవిభాగ, నార్హ యగుతమఃపదాభిలాష్య
ప్రకృతిఁ దగుఁ దదీయఁ బ్రాపించు నతనిసం, కల్పమున సభూతగణము వింటె.

క. ప్రకృతివిచిత్రత నానా, వికృతులఁ బుట్టించి సర్గవేళల మరలం
బ్రకృతివశావశులగునీ, సకలాత్మలఁ బొందమ నతఁడ సంకల్పించున్. 51

గీ. అవిదితాకారమున నంతరాత్మ యగుచుఁ, దన్ను ధరియించి నియమించి తనకు నతఁడ
దేహి యగుఁ గాని జగము దా దేహ మయ్యు, నతనికుపకారకంబు గా నధిపచంద్ర!

క. ధారకుఁ డైనను లేదొక, భారము సంకల్పమునన భరియించు నసా
ధారణము చూడు మవ్విభు, ధారకభావంబు లేదు తక్కొకరునకున్. 53

క. సాగరనియమంబిందు వి, భాగము సౌదామినీవిభంగము ఘనసం
యోగము రవిగతిపవనస, మాగమ మివి గావె విష్ణుమాయాప్రాభవుల్. 54

క. భూతంబు లెల్లఁ దత్తను, భూతము లతఁ డాత్మభావమునఁ దద్వైతయో
పేతుండై పొలుచుఁ దదు, ద్భూతస్థితి విలయహేతుభూతుం డగుచున్. 55

* గీతపాదలక్షణ మేలనోతస్సినది.

మ. చతురాస్యుండును దక్షముఖ్యులు నశేషప్రాణులన్ గాలమున్
జతురాకారవిభూతు లీశ్వరునకున్ సర్గంబునం దెల్ల సం
స్థితికిన్ విష్ణుత్రయున్ మనుప్రభృతులున్ జీవావళుల్ గాలమున్
హృతికిన్ రుద్రుఁడు నంతకప్రముఖు లయ్యైజంతువు ల్కాలమున్. 56

మ. నలువ న్మున్ను సృజించి యాతనికి నంతర్యామి యై దక్షము
ఖ్యులఁ బుట్టించి తదంతరాత్మత నమోఘుం డై జగజ్జీవులం
గలుగంజేసి తదంతరంగగతుఁ డై కావించు నుత్పత్తి నా
ప్రళయం బీశుఁ డనుక్షణంబును రజఃప్రారబ్ధలీలారతిన్. 57

మ. వినుమాపద్ధరణాదికంబు నెఱపున్ విష్ణ్వాదిభావస్థుఁ డై
మనుముఖ్యాత్మల కాత్మ యై తెలుపు సన్మార్గంబు శాస్త్రోక్తులన్
జననీరాజగురుప్రదాతృముఖనానాజీవలోకాత్మ య
య్యు నొనర్చున్ వివిధస్థితి న్విభుఁడు సత్త్వోద్రిక్తలీలారతిన్. 58

ఆ. అంతరుద్రవహ్నియమముఖ్యులకు సర్వ, జంతుకాలములకు నంతరాత్మ
యగుచు నిలిచి క్రమితయును దత్ప్రకారసం, హర్తయగుఁ దమఃప్రవృత్తి విభుఁడు.

గీ. విషమసృష్ట్యాదికర్మముల్ విశ్వపతికి, నిర్ఘృణత్వాదికంబుఁ జెందింప లేవు
సృష్టివైషమ్యహేతువుల్ సృజ్యకర్మ, శక్తులయ కానఁ గేవలసాక్షి యంచు. 60

వ. ప్రళయసమయంబునం బ్రలీనజ్ఞాను లగుచు సుషుప్తిసమయంబునకంటె నచిత్ప్రాయు లై ప్రకృతినిమగ్ను లై యుండునిఖిలజీవులపయిం గరుణించి చతుర్ముఖశరీరుం డై భగవంతుండు సృజ్యకర్మవిపాకనిరపేక్షంబు గాఁ గేవలనిరంకుశస్వేచ్ఛామూలం బైన ప్రథమసర్గంబునం గరుణకళేబరాదిప్రదానం బొనరించి నిజనిజానాదికర్మవాసనావశంబున వివిధకర్మజ్ఞానచికీర్షాప్రయత్నవంతు లగువారల కనంతరంబ యనుమంతృత్వంబున నంతరాత్మ యై యుత్తరోత్తరప్రవర్తకుం డై యుండు నక్కాలంబున నెల్లజీవులుఁ బ్రబలజ్ఞానసంపన్నులు దీర్ఘాయుష్మంతులు నవితథమనోరథులు నై దైవమనుష్యభావభేదంబులు లేక వర్తించుచు వివిధవిషయానుభవలోభపరాభూతచేతస్కులం గర్తృత్వాభిమానంబున నహంకారమమకారగ్రస్తు లై కామచారంబుల నధర్మప్రవర్తనంబు నకుం జొచ్చి కృతయుగంబునకంటెఁ ద్రేతయుఁ ద్రేతాయుగంబునకంటె ద్వాపరంబును ద్వాపరంబునకంటెఁ గలియుఁ గా నుత్తరోత్తరం బల్పజ్ఞానశక్తులు నల్పాల్పసుఖులు నత్యల్పజీవితులు నై క్రిమికీటప్రాయు లగుచు నశింపనున్న ననుకంపాయత్తచిత్తుం డై భగవంతుండు తత్తత్కాలంబుల దేవతిర్యఙ్మనుష్యాదిసజాతీయతాంగీకరణంబున నవతరించుచుఁ బునఃపునరుద్ధరణంబున ధర్మప్రవర్తనంబు గల్పించుచు ధర్మాచరణం బొనరించునప్పుడు నిజానుగ్రహరూపపుణ్యఫలంబు గా ననుకూలసుఖసంబం

ధంబులు గన్పించుచు సధర్మప్రవర్తకులైనయప్పుడు నిజనిగ్రహరూపఫలంబు గాఁ
బ్రతికూలదుఃఖంబు లొదవించి శిక్షించుచుం గేవలాధర్మనిష్ఠులైనయెడం బునఃప్రళ
యంబు గలిగించి యుండుపుచు నివ్విధంబున నఖిలభూతహితపరత్వంబుననలీలాప్రవృ
త్తుం డగుటంజేసి విచిత్రఫలభోక్త లగుజీవులంగూర్చి వైషమ్యనైర్ఘృణ్యంబు లీశ్వరు
నకుం దొరల నేర వట్లు గావున. 61

చ. కలుగదు కర్మబంధమును గాఁడు నియోజ్యుఁడు లే దవిద్య ప్రాఁ
బలుకులు దెల్పుఁ గాన జనపాలనసంహృతు లీశ్వరుండు దాఁ
జలుప గతంబు తత్ఫలము సత్యము లీల యొకండ యెవ్వియుం
దలఁచినయంతమాత్ర నగు దానఁ బ్రయాసము గల్గ దేమియున్. 62

క. దేవతలును ఋషులుం దను, భావ మెఱుంగరు సుకర్మఫలమునఁ దత్త
ద్దేవర్షి భావబోధ, శ్రీవిభవము లతఁడ వారిఁ జేర్చినకతనన్. 63

క. భూతభవత్ప్రభవిష్య, ద్భూతంబుల నెఱుఁగు నవ్విభుం డతనిఁ గనన్
భూతభవత్ప్రభవిష్య, ద్భూతంబుల లేఁ డొకండు భూవర! వింటే. 64

చ. అవనివిభుండు నాకవిభుఁ డండవిభుం డణిమాదిసిద్ధులున్
వివిధసుకర్మశక్తిఁ బ్రభవింతు రతండ యనుగ్రహింప వి
ప్రవరులు బద్ధచేతనసపక్షులు సిద్ధులు ముక్తులున్ ధరా
ధవ! విను మీశితవ్యసముదాయము లీశుఁ డతండ వీరికిన్. 65

సీ. అర్కానలాదుల కాత్మయై దీప్తిచే వెలిఁగించు నతఁడ యీవిశ్వ మెపుడు
మహి కాత్మయై మహామహిమచే నిత్యంబు ధరియించు నెల్లభూతముల నతఁడు
పోషించు నతఁడు సర్వౌషధీకులముల నమృతాత్ముఁ డగుచంద్రునందు నిలిచి
జఠరాంతరగ్ని యై జంతుభుక్తంబుల నఱిగించు భోజ్యపేయాదు లతఁడ
ఆ. యఖిలజనహృదంతరాత్మయై సకలప్ర, వృత్తు లతఁడ కలుగఁ జిత్తగించు
నతనితోడఁ బాసి యణువైనఁ గలుగ దీ, ప్రకృతిపురుషజప్రపంచమునను. 66

క. నీరజగర్భాండంబుల, నారసి చూచినఁ దదీయయత్నము వెలి గాఁ
బూరితుఁడ యైనఁ గదల, న్నేర దిది రహస్యతత్త్వనిర్ణయము సుమీ. 67

క. సర్వావస్థావస్థిత, సర్వాంతశ్చిచ్ఛరీరసహితుం డగుచున్
సర్వప్రకారముల నీ, సర్వము నై యున్నవాఁడు సత్యం బధిపా!. 68

మ. అపృథక్సిద్ధము గాన మర్త్యుఁ డని దేహం బెట్లు తద్దేహితో
వ్యపదేశం బగు నట్ల సత్త్వచిదచిద్వర్గంబు నుర్వీపతీ!
యపృథక్సిద్ధవిశేషణత్వమున దేహం బౌట విష్ణుండ కా
వ్యపదిష్టం బగు సర్వవాచకవచోవాచ్యుం డతం డొక్కఁడున్. 69

ఉ. స్థూలకృశాదిరూపముల దూఁకొను నేకవిధాత్మవస్తువుల్
పోలె జగచ్ఛరీరకతఁ బొల్చుట సర్వవచోభిలాష్యుఁ డై
క్రాలినఁ గ్రాలుఁ గాని మురఘస్మరుఁ డొందఁడు హేయసంగతిన్
బాలకృశాదినామములఁ బైకొన కుండుతదాత్మకైవడిన్. 70

ఉ. కారణభూతతంతుమయకార్యవిచిత్రపటంబునందుఁ జె
ల్వారెడి శుక్లతాదిగుణ మయ్యయితంతున? నట్లు యీజగ
త్కారణకార్యతాదశలఁ గైకొన వెన్నఁడు భోక్తృభోగ్యసం
ప్రేరకభావము ల్చిదచిదీశ్వరులం దొకవైపరీత్యమున్. 71

క. భూనాథ! యిట్టితత్త్వ, జ్ఞానము లేకున్న నతని జగదేకవిభుం
గా నెఱుఁగ లేఁ డెఱింగినఁ, గాని తదేకప్రియుండు గాఁ డెవ్వాఁడున్. 72

గీ. జనియు నాదియు లేక యీశ్వరుల కెల్ల, నీశుఁ డొక్కఁడు కావిష్ణు నెఱుఁగుఁ బ్రాజ్ఞుఁ
డతని నన్యసజాతీయమతిఁ దలంచు, నతఁడ కడు మూఢుఁ డగు నిశ్చయమ్ము సూవె.

చ. జనితకృపైకహేతువున సర్వసమాశ్రయణీయతార్థమై
మనుజుఁ డనంగఁ బుట్టి యతిమానుషకృత్యము లాచరింపఁ గ
న్గొనియుఁ దమోవిరాజితతను ల్జగదన్యసమానబుద్ధి నా
తనిఁ గలుషించి కూలుదురు తద్వ్యతిరిక్తభవార్ణవంబునన్. 74

మ. తనసంకల్పముచే జగజ్జననవిధ్వంసంబులం జేయఁ జా
లినసర్వేశున కెంతయత్న మగుఁ బోలింపన్ ఖలధ్వంసనం
బనఁ గాఁ దత్సకలావతారములు లీలాయత్తముల్ శాపము
ఖ్యనిమిత్తంబు నెపంబు విస్మరణశోకాదుల్ ప్రమోదించుటల్. 75

వేదవేదాన్తపురాణ స్వరూపనిరూపణము.

వ. ఈయర్థంబు వేదనిశ్చితం బెట్లన వేదపూర్వభాగంబు విధ్యర్థవాదమంత్రరూపంబునఁ త్రివిధంబు. అందువిధ్యంశంబు ప్రవర్తకనిషేధనియమసంకోచభేదంబునం ద్రివిధంబు. ప్రవర్తకవిధు లన భగవదనుగ్రహహేతుకర్మంబులయందుం బ్రవర్తించుప్రేరకవాక్యంబులు. నిషేధవిధు లన భగవన్నిగ్రహహేతుకర్మంబులయందునివర్తించునిషేధవాక్యంబులు. నియమసంకోచకవిధు లన భగవద్విస్మృతిహేతువిషయానుభవంబు దొడంగిననరులకుఁ దావృగ్విధేంద్రియార్థపరత్వంబు రుచించునట్టిభోగ్యవస్థావస్థాపకవాక్యంబులు. ఇందుఁ బ్రవర్తకవిధులును నుపాత్తదురితక్షయార్థంబున ననిష్టనివర్తనపూర్వకంబుగా నధికారజనకంబులు, నభిమతార్థసాధనావబోధకత్వంబున నిష్టప్రాపకంబులు నై ద్వివిధంబులు. అందుఁ బ్రథమగణితంబులు నిత్యనైమిత్తికంబులుం, దదనంతరగణితంబులు కామ్యంబులు ననంబడు. ఇది విధిభాగనిరూపణంబు. ఇట్టివిహి

తాచరణాపేక్షితంబు లగుఫలప్రదనిరూపణాదిప్రతిపాదకభాగం బర్థవాదంబును, విహితానుష్ఠేయార్థప్రకాశకంబు మంత్రభాగంబు ననం బడు. అందు నర్థవాదంబు శబ్దప్రధానంబునుం, గేవలతాత్పర్యప్రధానంబును నన రెండువిధంబులు. అందు ప్రమాణాంతరవిరోధంబు లేనియెడ శబ్దప్రధానంబును, తద్విరోధంబుగలయెడం గేవలతాత్పర్యప్రధానంబునుం గా నంగీకరింపవలయు. ఇది వేదపూర్వభాగస్వరూపంబు. ఇంక వేదాంతభాగంబును సద్విద్యాదహరవిద్యాదివిజ్ఞానవిధివిశేషంబుల స్వతంత్రశ్రే దవిశేషాపవర్గవ్యతిరిక్తఫలాంతరవిశేషాదివిశేషంబుల విహితజ్ఞానవిశేషవిషయజ్ఞేయప్రకారభేదతత్స్వరూపనిరూపణతత్ప్రతిపత్తిరూపఫలాద్యర్థప్రతిపాదనవిశేషంబుల విహితానుష్ఠేయార్థప్రకాశప్రణవాష్టాక్షరాదిమంత్రవిశేషంబులం గలుగుట విధ్యర్థవాదకమంత్రవిభక్తివేదపూర్వవిభాగంబుతో సమరూపంబ. అందు వేదపూర్వభాగవిహితకర్మవిశేషంబు లెల్ల ఫలప్రదదేవతారాధనాత్మకంబు లై తదారాధనీయదైవతైకశేషంబు లగుట నారాధనాత్మకకర్మవిధిభాగంబునకంటె నారాధనీయదేవతాప్రతిపాదనరూపం బైనయర్థవాదభాగంబె ప్రధానం బగు. ఐనను బ్రాయికంబుగ లోకంబు కేవలకర్మాధికారి యగుటం గర్మకర్తవ్యతావిశ్వాసజననార్థంబును ఫలప్రదం బగుటకుం గేవలకర్మం బనుష్ఠాతయందుం గర్మనిష్పాదకదేహాంతరాతిరిక్తుండై కర్మఫలభోక్త యగుజీవుండు గలం డనుసత్తాజ్ఞానమాత్రంబె కాని తత్స్వరూపనిరూపణాదికంబు నపేక్షింపం బగుటనుం గర్మప్రాధాన్యసిద్ధికై కర్మప్రతిపాదకపూర్వభాగంబునందు నర్థవాదంబు విధివిశేషంబు గా సమర్థింపుదురు గాని వేదాంతభాగవిహితోపాసనాత్మకజ్ఞానవిశేషంబు లెల్ల నుపాస్యస్వరూపైకనిరూపణీయంబు లగుట వేదాంతంబునందు స్వయంపరమపురుషార్థరూపోపాస్యస్వరూపాదిసమర్థనార్థభాగశేషంబ తత్ప్రాప్త్యుపాయభూతతదుపాసనాత్మకజ్ఞానవిధిభాగంబు. ఇట్టి కర్మజ్ఞానప్రతిపాదకంబు లగువేదపూర్వోత్తరభాగంబులం బ్రకారవైవిధ్యంబున భగవత్ప్రతిపాదకంబుల. అత్తెఱంగు వినుము. లౌకికవైదికవాచికశబ్దంబు లెన్ని యున్నియు భగవన్నామంబుల. అందు సవ్యవధానాభిధాయకంబులు నవ్యవధానాభిధాయకంబులు నుభయవిధానాభిధాయకంబులు నై మూఁడుదెఱంగు లై యుండు. సవ్యవధానాభిధానంబు లనం బ్రకారభూతప్రకృతిపరిణామభూతపిండవిశేషజీవముఖంబునం బ్రకారిబ్రహ్మవాచకంబు లగుదేవతిర్యఙ్మనుష్యాదిలౌకికశబ్దంబులు. అవ్యవధానాభిధానంబు లన సాక్షాద్భగవద్వాచకంబు లగుపరబ్రహ్మపరమాత్మపురుషోత్తమవాసుదేవనారాయణాదిశబ్దంబులు. ఉభయవిధానాభిధానంబు లనం బుష్కలగుణయోగంబు ముఖ్యార్థంబుచే భగవద్వాచకంబు లయ్యుం గొన్నిగుణలవయోగంబున నౌపచారికంబులై ప్రకారభూతదేవతాంతరసూచకంబు లగుచుం బ్రకారిబ్రహ్మవా

చకంబు లగునింద్రాగ్నివాయువరుణాదిశబ్దంబులు. ఇట్టి త్రివిధాభిధానంబులకు నభిధేయం బైనపరబ్రహ్మంబునుం గారణరూపంబునుం గార్యరూపంబు నన ద్విప్రకారంబులఁ బ్రతిపాదింపంబడు. అందుఁ బ్రధానం బైనకారణరూపభగవత్స్వరూపంబునుం దత్తత్సాధారణవిగ్రహస్థానాదివిశేషంబులుం దదుపాసనవిధానంబులుం దత్ప్రకారభేదంబులుం దత్ఫలం బైనమోక్షంబును నవ్యవధానాభిధానంబులచేత వేదాంతభాగంబుం బ్రతిపాదించు. * తదనురోధావిరోధతాత్పర్యం బైనవేదపూర్వభాగంబుభయవిధాభిధానంబులచేఁ గార్యరూపభగవద్రూపవిశేషంబులుం దదుపాసనవిధానంబులుం దత్ప్రకారభేదంబులు స్వర్గాదులుం బరహింసాదులు నై వివిధంబు లైనతత్ఫలంబులుం బ్రతిపాదించు. మాతాపితృసహస్రంబులకంటె వత్సలతరం బైనశాస్త్రం బనతిశయఫలం బైనమోక్షంబునందుఁ దుచ్ఛదోషదుష్టఫలంబులం దదుపాయంబుల విధించుటకుం దాత్పర్యం బెఱుంగవలయును. వినుము. కేవలసాత్వికజనాధికారం బైనమోక్షసాధనంబు చూపినం బూర్వదుర్వాసనావశంబున దదభిముఖులు గాని రాజసతామసజనులు నిజనిజాభిమతఫలసాధనం బెఱుంగక యనుపాయమార్గంబుల ననుపాయతానుమతిప్రవృత్తు లై ప్రణష్టు లయ్యెద రని సకలాధికారిసాధారణవత్సలం బైనశాస్త్రంబు నిజనిజానాదివాసనావశంబున స్వాభిమతఫలవృత్తమనస్కులగువిచిత్రాధికారులకుం దత్తదభిమతఫలసాధనంబు సకలఫలప్రదుం డగుభగవంతుం డొక్కండ కాన తత్తత్ప్రకారాంతరవిశిష్టభగవత్ప్రతిపాదనంబునుం దదారాధనభేదంబులను విధించెను. ఏతదభిప్రాయం బెఱింగి సాత్వికజనం బిందు స్వోపయుక్తాంశంబుచేఁ బ్రకారిసమారాధనంబు చేసి మోక్షంబు గాంతురు. ఇతరాధికారులు ప్రకారినొల్లకయుం నెఱుంగకయుఁ బ్రకారభూతదేవతాంతరమాత్రంబులయంద యుపాస్యతాబద్ధబుద్ధు లై తత్తదారాధనలబ్ధఫలలుబ్ధు లై నిత్యబద్ధు లై యుండుదురు. అట్లగుట నిఖిలవేదవేదాంతంబులు భగవత్ప్రతిపాదకంబుల. తదుపబృంహణంబు లై పౌరుషశాస్త్రంబు లైనపురాణంబులు వేదంబులునుంబోలె మొదలఁ జతుర్ముఖముఖవినిస్సృతంబుల యైనను బ్రథమవక్త యగునతని గుణానురోధంబున సత్త్వోదయసమయంబునం జెప్పంబడినయవి యథార్థజ్ఞానంబున భగవత్ప్రతిపాదకంబు లై దేవతాంతరప్రతిపాదకపురాణాంతరంబులకు నన్యథాజ్ఞానవిపరీతజ్ఞానమూలత్వంబు దెలుపుచు సాత్వికంబు లనంబడు. రజస్తమోగుణోదయసమయంబులం జెప్పంబడినయవి యన్యథాజ్ఞానవిపరీతజ్ఞానమూలంబు లగుటం దద్దేవతాంతరపరత్వప్రతిపాదకంబు లై రాజసంబులుం దామసంబులు ననం బడు. ఇట్టి గుణత్రయమూలప్రతిపాదకవైషమ్యంబునుం దత్తదధికారవిశ్వాసజనకంబు లై తత్తదభిమతఫలప్రదంబు లగుట భగవత్సంకల్పకల్పితంబ యని యెఱుంగునది. 76

* 'తదనురూపాదిరాగతాత్పర్యంబు' అని పాఠాంతరము.

ఉపాసకస్వరూపనిరూపణము.

గీ. వనధి సర్వంకషం బయ్యు వలయుపనికి, రేవులన కాని చొరరానిరీతి నధిప!
విశ్వరూపకుఁ డయ్యు శ్రీవిభుఁడు నుక్త, రూపముల సేవ్యుఁ డగు నారురుక్షువులకు.

సీ. ఆరురుక్షుం డన నారూఢుఁ డనఁగ నుపాసకుం డిరువు రై పరఁగు నందు
నభ్యాసనిరతాత్ముఁ డారురుక్షువు నాఁగ నారూఢుఁ డనఁగ నభ్యాసనిరతి
శయదశాసంస్కృతస్వాంతసాక్షాత్కృత భగవత్స్వరూపానుభవపరాత్ముఁ
డతనికిఁ దగుఁ గాని యవిశేషసకలప్రకారసంయుతరమాకాంతుసేవ
ఆ. యారురుక్షువునకు నారూఢుఁ డగునంత, కొనర శుద్ధవిగ్రహుండ కాని
కర్మవశ్యజీవగతుఁ డుపాస్యుఁడు గాఁడు, నిత్యవర్ణధర్మనియతిఁ దక్క. 78

గీ. జ్ఞానశక్తివిశిష్టవేషమున నంత, రాత్మ యై ప్రేరకుం డగు నఖిలమునకుఁ
గలుగు మఱిదివ్యశుభసువిగ్రహవిశిష్ట, పాంచవిధ్యంబు విభు వైన బ్రహ్మమునకు.

విరుద్ధశ్రుతిసామరస్యము.

సీ. చిదచిద్విశిష్టతచెప్పినశ్రుతి దాన తిరుగ బ్రహ్మం బద్వితీయ మనుట
విజ్ఞాతృభావంబు వెలయించి శ్రుతి దాన మఱియు బ్రహ్మంబు చిన్మాత్ర మనుట
శుభగుణయోగంబు చూపినశ్రుతి దాన మగుడఁ బరబ్రహ్మ మగుణ మనుట
దివ్యవిగ్రహయుక్తిఁ దెలిపినశ్రుతి దాన యప్పటియును బ్రహ్మ మతను వనుట
ఆ. సదృశ మొకఁడు లేమిఁ జాటుట జడభాగ, హీన మనుట హేయ మైనగుణము
గలుగ దనుట కర్మకార్యదేహంబు లే, దనుట శ్రుతిసమోభయార్థ యనుట. 80

క. సర్వాచేతనచేతన, సర్వావసరానుభూతసర్వావస్థా
సర్వప్రవృత్తిసత్తా, నిర్వాహక మంతరాత్మ నృపమణి! వింటే. 81

భగవద్విగ్రహస్వరూపనిరూపణము.

సీ. పంచోపనిషదుక్తపరమేష్ఠిముఖశుద్ధసత్త్వసంశ్రయపంచశక్తిమయము
నిత్యదివ్యవిసర్గనిస్తులాద్భుతయౌవనాదికల్యాణగుణాస్పదంబు
సముపాశ్రితాత్మీయసర్వతత్త్వాత్మకభూషణాయుధనిత్యభూషితంబు
సకలలోకస్వాంతచక్షురాకర్షకాప్యాయకతాపాపహారకంబు
గీ. స్వేతరసమస్తవైరాగ్యహేతుభూత, మఖిలయోగిమనఃప్రథమావలంబ
మాశ్రితార్థంబు లక్ష్మీసమాశ్రితంబు, విభున కైచ్ఛిక మై కల్గువిగ్రహంబు. 82

ఉ. శ్రీదయితుండు దాల్చుమణి జీవుఁడు లక్ష్మి ప్రధాన మండ్రు కౌ
మోదకి బుద్ధి శార్ఙ్గము సముజ్జ్వలశంఖము లింద్రియాదిభూ

తాదులు చక్రముల్లము శరాదికవర్గము వైజయంతి సో
త్పాదకభూతపఙ్క్తి యని వైకృతి విద్యయు నయ్యవిద్యయున్. 83

భగవదవతారరహస్యకథనము.

వ. ఏతాదృగ్విధవిగ్రహవిశిష్టవేషంబునం బరవ్యూహవిభవార్చాంతర్యామిరూపంబులనం బరమపురుషునకుం బంచప్రకారంబులు గలవు. అందుఁ బరరూపంబు నిత్యముక్తానుభవార్థంబుగా నిత్యేచ్ఛానుగృహీతం బైననిత్యవిగ్రహంబునం బరమపదంబునం బరమవాసుదేవాభిధానంబున వెలుఁగొందుప్రధానప్రకారంబు. ఇట్టిది పరరూపంబు. జగదుత్పత్తిస్థితిప్రళయార్థంబు నుపాసకానుగ్రహార్థంబును నుక్తగుణద్వయద్వయాభివ్యక్తిలక్షణలక్షితంబు లై నిజేచ్ఛావశంబునం గైకొనినసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధవాసుదేవభావంబు లగుచతుర్విధవిభాగవిశేషంబులు వ్యూహంబు లనంబడు. అందుఁ గేశవాదిమూర్త్యంతరగ్రహణరూపంబు లైనయవాంతరవ్యూహంబులు వివిధంబులు. ఇట్టివ్యూహవిశేషంబులు దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనార్థంబుగాఁ దిర్యఙ్మనుష్యవిజాతీయతాంగీకారంబునం జూపునావిర్భావంబు విభవం బనం బడు. అదియును గౌణంబును ముఖ్యంబు నన ద్వివిధంబు. అందుఁ గర్మవశ్యజీవాధిష్ఠానద్వారంబునం దాత్కాలికకార్యార్థంబుగాఁ జూపుగుణావిర్భావంబు గౌణంబు. మఱి దీపంబువలనఁ బ్రతిదీపంబురూపంబున దివ్యవిగ్రహంబుతోడన చూపునావిర్భావంబుముఖ్యంబు. అందును వామనత్రివిక్రమన్యాయంబునవాంతరాకారాంతరగ్రహణంబు లసంఖ్యేయంబులు. ఇంక నంతర్యామి యన నుపాసనాసిద్ధికై యుపాసకాంతరంగంబులకు విషయం బయ్యెడునుపాస్యవిగ్రహవిశేషంబు. మఱి యర్చావతారం బనం బరవ్యూహాదిసమస్తప్రశస్తలక్షణపరిపూర్ణంబై దేశకాలస్వభావవిప్రకర్షంబులేక యనాలోచితవిశేషాశేషజగజ్జనోజ్జీవనార్థంబుగా మాంసనయనంబులకు ననుభావ్యం బైనపూర్వోక్తసమస్తప్రకారంబులం జూపునవతారవిశేషంబు. అదియు స్వయంవ్యక్తంబు దైవంబు సైద్ధంబు మానుషంబు ననం జతుర్విధం బై యుండు. అందు నప్రాకృతదివ్యవిగ్రహంబున స్వతఃప్రాదుర్భావంబు స్వయంవ్యక్తంబు. శిలాదారులోహాదివిగ్రహంబుల దేవజనంబులచేతం దపస్సిద్ధమహర్షిజనంబుచేతను మర్త్యజనంబుచేతను బ్రతిష్ఠితంబు లైనయవి క్రమంబున దైవంబు సైద్ధంబు మానుషంబు ననంబడుఁ. ఇట్టిపంచప్రకారంబులయందుం బరరూపంబు నిత్యైకప్రకారంబు, అది నిత్యముక్తైకగోచరంబు, వ్యూహరూపంబు వివిధంబు. తత్తద్దేవర్షిమాత్రగోచరంబు, విభవం బనంతప్రకారంబు, ఆది తత్తత్కాలీనజనగోచరంబు. అందును ముఖ్యవిభవంబు సైద్ధంబు నంతర్యామిరూపంబు నుపాసకేచ్ఛాభేదంబున నైకవిధం బుపాసకైకగోచరంబు. అర్చారూపం బనంతప్రకారంబు, అనాలోచితవిశేషాశేషజగజ్జనగోచరం బఖిలప్రకారసేవ్యంబు. 84

ఉ. దారుశిలాదిభావమున దైవముల న్నిరసించి తామసుల్
గోరుదు రెంతచేరువయొకో తమ కాత్మవివేకపాకముల్
వారిధరంబుల న్విడిచి వచ్చినచాతకధూర్తు లంబుధిన్
దారు గొనంగ శక్తులె సుధామధురోదకపానసౌఖ్యముల్?. 85

క. కావున సర్వగుఁ డయ్యును, శ్రీవరుఁ డర్చాగతుండ సేవ్యుం డగుఁ ద
త్సేవయు శరణాగతుఁ డై, కావింపక ఫల మొసంగఁ గా లే దధిపా!. 86

ప్రసన్నస్వరూపనిరూపణము

వ. దుర్లభాభిమతార్థసిద్ధికిం గృపాశక్తిసంపన్నుం డైనసమర్థునియం దుపాయాంతర
నివృత్తిపూర్వకంబుగాఁ జేయుభరసమర్పణంబు శరణాగతత్వం బనం బడు. ఇదియభి
మతార్థసిద్ధిదం బగుట సకలజగత్ప్రసిద్ధంబు. ఇట్టికృపాశక్త్యాదిగుణవత్స్వరూపం బైన
శరణ్యత్వంబును భగవద్వ్యతిరిక్తపురుషాంతరంబున సోపాధికంబు నల్పాల్పత
మంబును నైయుండు. అతని నాశ్రయించువానిశరణాగతత్వంబు సోపాధికంబు
నల్పాల్పప్రయోజనంబు నగు. ఆశరణ్యత్వంబు భగవంతునందు స్వాభావికంబును
నిరతిశయంబును నై యతనియందుం దదితరసమస్తపురుషులకు శరణాగతత్వంబు
స్వరూపోచితంబును నిరతిశయప్రయోజనార్థంబు నగు. అట్లగుట నీయర్థంబున
యథార్థజ్ఞానంబున నిశ్చితంబుగా నెఱింగినసాత్త్వికుం డభిమతార్థసిద్ధికి నితరుల నొ
ల్లక భగవంతు శరణంబు సొచ్చి తదారాధనంబు సేయవలయు. అట్లు చేసె నేని
స్వరూపసిద్ధియు దేశకాలమంత్రతంత్రాదిన్యూనాతిరేకంబులవలన వైకల్యంబు లేక
యారాధనఫలాభిమతార్థసిద్ధియు నగు. అట్లు సేయం డేని కర్తృత్వాహంకృతిచే
స్వరూపహానియు నారాధనవైకల్యంబుచే ఫలహానియు నగు. ఇట్టిసాత్త్వికుండును
మిశ్రసత్త్వనిష్ఠుండును శుద్ధసత్త్వనిష్ఠుండును నన ద్విప్రకారుండు. అందు మిశ్రస
త్త్వనిష్ఠుం డనం బరమాత్మ యగుభగవంతునకుం గలశేషత్వంబునుం దదితరసమస్త
జీవాత్మలకు నైనశేషత్వంబును స్వాభావికంబులుగా నెఱింగియుఁ దదేకభోగ్యుఁడు
గాక ప్రారబ్ధకర్మవాసనావశంబునఁ దామసరాజసఫలంబు లభిలషించి తదర్థంబుగా
భగవత్ప్రపత్తి సేయునతండు. శుద్ధసాత్త్వికుం డన సుజ్ఞానంబుచే భగవదేక
భోగ్యుం డై తత్ప్రాప్తిరూపమోక్షంబె యపేక్షించి భగవత్ప్రపత్తి సేయున
తండు. అందు మిశ్రసత్త్వనిష్ఠుండు నీశ్వరయథార్థజ్ఞానవంతుం డగుటం దత్ప్రభావం
బుచేఁ గ్రమంబున ఫలానుభవంబుచేత నీశ్వరానుగ్రహంబుచేఁ బ్రారబ్ధకర్మంబు
జయించి శుద్ధసాత్త్వికుం డగు. అట్టిశుద్ధసాత్త్వికుండును ననాదిసుకృతపరిపాకభేదం
బున నంగప్రపత్తిపరుండును స్వతంత్రప్రపత్తిపరుండు నన ద్వివిధం బగు. అం
దునంగప్రపత్తినిష్ఠుం డన నభిమతభగవత్ప్రాప్తికిఁ గర్మజ్ఞానానుగృహీతం బైనభ
క్తియోగంబుచే భగవదనుగ్రహంబు వడయంగోరి తాదృగ్విధభక్తినిష్ఠుఁ డై

తదంగంబుగాఁ శరణంబు చొచ్చునతండు. స్వతంత్రప్రపత్తినిష్ఠుండన నుక్తభక్తియో
గనిష్పాదనంబునయం దశక్తుండును విలంబాసహిష్ణుపు నై యవ్యవధానంబున భగవ
దనుగ్రహంబు వడయుటకై ప్రపత్తి సేయునతం డట్టు గావున. 87

గీ. మహి నసంఖ్యేయపుణ్యజన్మములమీఁద, నాత్మ పారిశేషతాజ్ఞాన మంకురించి
ప్రాప్యమును బ్రాపకము సర్వమతఁడ యనుచు, నతనిశరణంబు చొచ్చుమహాత్ముఁడరిది.

గీ. గురుకృపాంజనరంజనస్ఫురిత మైన, శాస్త్రదృష్టిఁ బరాత్మ శేషత్వరూప
మైనయాత్మస్వరూపవిధాన మెఱిఁగి, నతఁడు తత్ప్రాప్తికై చొచ్చు హరిశరణము.

క. ఒకఁడు భగవంతుఁ డెట్లుగ, సకలేష్టవిధాయి యెట్లు చర్చింపఁగఁ దా
నొకఁడ యగుఁ దత్ప్రపత్తియుఁ, సకలార్థసమీహితార్థసాధన మనఘా!. 90

క. శరణాగతులకుఁ దక్కఁగ, బరులకు మోక్షంబు లేదు భవనస్థుఁడు ని
ర్భరుఁడు నన నిరుదెఱంగులఁ, బరఁగుఁ బ్రపన్నుండు సుకృతపరిపాకభిదన్. 91

క. శక్తాధికారి కనితర, భక్తిద్వారమునఁ జేసి పరమోపాయం
బుక్తప్రపదన మితరా, సక్తునకు హితస్వతంత్రసాధన మరయన్. 92

వ. అందు నంగప్రతిపత్తిపరునకు నంగభూతప్రపత్తిసాధ్యంబును బరబ్రహ్మప్రాప్తిసాధ
కంబు నగుభక్తియోగస్వరూపం బాకర్ణింపుము. 93

భక్తియోగస్వరూపనిరూపణము.

సీ. వేదాంతవాక్యార్థవిజ్ఞానజన్యంబు తద్విలక్షణము ప్రత్యక్షసమము
దర్శనోపాసనధ్యానాదిపదవాచ్య మాత్మాపరోక్షముఖ్యప్రతీక
ముక్తకర్మజ్ఞానయోగనిష్పాద్యంబు పరభక్తిముఖదశాంతరయుతంబు
యజనవందనకీర్తనాదిపర్యవసాయి యపునరావృత్తిమోక్షావధికము

గీ. తైలధారానవచ్ఛిన్నతాగతంబు, ప్రీతిరూపసమాపన్న మై తనర్చు
సతతభగవత్స్వరూపానుసంస్మరణము, భక్తియోగంబు తత్పదప్రాపకంబు. 94

వ. వినుము శాస్త్రార్థతత్త్వజ్ఞానంబుచేఁ గర్మయోగాధికారంబు సంభవించు జపతపస్తీర్థ
దానయజ్ఞాదిసేవనరూపం బైనకర్మయోగంబుచే జితాంతఃకరణుం డై పురుషునకు
జ్ఞానయోగాధికారంబు సంభవించు. పరిశుద్ధాత్మభావనారూపం బైనయోగద్వారంబు
చే నొండె నంతర్గతతాదృగ్విధాత్మజ్ఞానంబున నైనసాక్షాత్కర్మయోగంబుచేతన
యొండె యోగాధికారంబులు గల్గు. ప్రకృతివియుక్తాత్మావలోకనరూపం బైనయోగం
బుచే నాత్మశేషత్వజ్ఞానంబు దృఢం బై భక్తియోగాధికారంబు సిద్ధించు. పరమా
త్మైకాంతికప్రీతి కారితధ్యానకీర్తనయజనవందనాద్యవస్థితిరూపం బైనభక్తియోగం
బుచేఁ బరమభక్తిపరమజ్ఞానాదితదవస్థావిశేషముఖ్యంబున ముక్తుం డై పరమపదప్రా
ప్తుం డగు నట్లు గావున. 92

గీ. జ్ఞానకర్మంబు లాత్మదర్శనముకొఱకు, నాత్మదృష్టియుఁ భక్తిసంప్రాప్తికొఱకు

భక్తిభగవత్ప్రదాప్తికై పఱగు నిందు, లేదొకవిపర్యయసముచ్చయాదిశంక. 96

గీ. ధీరహితకర్మమును గర్మదూరమతియు, భక్తివిరహితధీక్రియల్ ముక్తిబుద్ధి
కర్మ మగు భక్తియోగంబు గాదు గాన, నలయమాత్రస్వరాదికాన్వయము చూవె.

క. ధీకర్మభక్తియోగము, లేక శరీరమునఁ గలుగ వెవ్వారికి నా
ధీకర్మంబులు జననా, నేకసహస్రములమీఁద నిచ్చుఁగ భక్తిన్. 98

సీ. శాస్త్రార్థబోధంబు సంభవింపక యైన నొకఁ డెవ్వఁడేఁ గర్మయోగి యగుట
కర్మయోగావృత్తి గలుగ కేమియు నొకానొకఁ డెవ్వఁడే జ్ఞానయోగి యగుట
యుక్తాత్మభావనాయోగంబు లేకున్న నొకఁ డెవ్వఁడే యోగయోగ్యుఁ డగుట
యాత్మావలోకనం బభ్యసింపక యైన నొకఁ డెవ్వఁడే భక్తియోగి యగుట

గీ. ప్రాగ్భవాగమవిజ్ఞానఫలము చూవె, పౌర్వజననాకలితకర్మఫలము చూవె
ప్రథమజన్మాత్మభావనాఫలము చూవె, ప్రాగ్జననయోగపరిణామఫలము చూవె. 99

త్యాజ్యసంసారరూపనిరూపణము.

వ. వస్తువివేకంబు లేక విషయవిరక్తియు భగవద్భక్తియుం బొడమ వట్లగుట భజనీయభగవత్స్వరూపనిరూపణం బయ్యె నింకఁ ద్యజనీయసంసృతిస్వరూపంబు వినుము. జీవుండు జ్ఞానస్వరూపుండును జ్ఞానగుణకుండును నిర్మలుండును భగవచ్ఛేషత్వైకరసుండును భగవదేకభోగ్యుండును నయ్యు ననాదికర్మరూపావిద్యాసంకుచితగుణభూతజ్ఞానుం డై స్వస్వరూపపరమాత్మస్వరూపంబుల విషయీకరింప నెఱుంగమి సహజానందవిముఖుం డయి యనాదినిజకర్మానురూప భగవత్సంకల్పకల్పితప్రకృతిపరిణామవిశేషం బైనకళేబరంబుచే బద్ధుం డై బంధనకళేబరంబుఁ దన్నుంగాఁ దలంచుకొని యింద్రియాధీనజ్ఞానుండును విషయాధీనసుఖుండును నై సర్పదష్టునకు నింబపత్రంబులు మధురంబు లై తోఁచువిధంబునఁ గర్మబద్ధుండైనతనకు జడప్రకృతిపరిణామవిశేషంబు లగు హేయవిషయంబులు భోగ్యంబు లై తోఁపఁ దదనుభవలుబ్ధబుద్ధి యగుచుం గర్మాచరణం బొనరించుచుఁ దత్ఫలంబు లైనసుఖదుఃఖంబు లనుభవించుచు వాసనావశంబునం గ్రమ్మఱ రుచి పుట్టి యుత్తరోత్తరంబు కర్మం బొనరించుచు ననలతప్తస్థాలీసంగతకాలకంబున నుదకం బుష్ణభావబుద్బుదాదికంబు నొందుచందంబున నచిత్సంసర్గదోషంబున హేయదుఃఖాదికంబునకు నాస్పదం బై సంచరించు. తత్క్రమం బాకర్ణింపుము. అనాదిపూర్వకర్మకారణంబున సకలభావంబులయందుం దత్తద్దేవమనుష్యాదిరూపంబున జరాయుజత్వంబునుం, బక్షిసర్పాదిరూపంబున నండజత్వంబును, గీటకాచరాదిరూపంబున నుద్భిజ్జభావంబును, యూకాదిక్రిమిరూపంబున స్వేదజత్వంబునుం గాఁ జతుష్ప్రకారంబులఁ బుట్టుచుండు. ఇందు మనుష్యభావంబు దక్కం దక్కినపుణ్యపాపకర్మాధికారంబు లయినసకలభావంబులయందుఁ దత్తద్భావప్రయుక్తకేవలసుఖదుఃఖం

బులఁ బొందుచుఁ, బుణ్యపాపకర్మాధికారం బైనమనుష్యభావంబునందు బహిరంతరింద్రియవ్యాపారరూపం బైనజాగ్రద్దశ యప్పుడు జీవవ్యాపారద్వారకేశ్వరప్రయత్నసంసృష్టంబు లైనవిషయంబు లనుభవించుచుఁ, దదనుభవపరిశ్రాంతబహిరింద్రియోపరమరూపం బైనస్వప్నదశయందుఁ దత్తత్కాలమాత్రంబులు దత్తత్పురుషమాత్రానుభావ్యంబులుం గాఁ గేవలేశ్వరప్రయత్నసంసృష్టంబు లైనవిచిత్రవిషయంబుల నంతఃకరణంబుచేతనే యనుభవించుచుఁ, దదుభయదశావిషయవిశేషానుభవవ్యాపారపరిశ్రాంతబహిరంతరింద్రియోపరమరూపం బైనసుషుప్తిదశయందు నిస్సంబోధుండగుచు, బాహ్యాభ్యంతరంబులు మఱచి విశ్రమస్థానం బైనపరమాత్మయందు నుపరతుం డై విశ్రమించుచు, నతనిచే స్వస్థుం డై వెండియు భోగార్థంబు బోధితుం డై మేల్కానుచు, అర్థమరణరూపం బైనమూర్ఛయందు నచిత్ప్రాయుం డై జ్ఞప్తిసంకోచంబు నొందుచు, నుత్క్రాంతిరూపం బైనమరణదశయందుం గ్రమంబున బహిరింద్రియంబు లంతఃకరణంబునందు నంతఃకరణంబు ప్రాణంబులందుఁ బ్రాణంబులు దనయందుఁ దాను భూతతన్మాత్రంబులయందుఁ దన్మాత్రంబులు పరమాత్మయందును బరిణమింప నిస్సంబోధుం డై బాహ్యాభ్యంతరంబులు మఱచి, బాహ్యాంతఃకరణభూతతన్మాత్రసంయోగరూపం బైనసూక్ష్మశరీరంబుతో నుత్క్రాంతుం డై హృదయస్థానసంబంధం బగునేకోత్తరశతనాడికాదిగణంబునందు ముక్తైకనిర్గమద్వారం బైనమూర్ధన్యనాడిదక్కం దక్కినశతనాడీద్వారంబులవెంట నేదే నొక్కంట నేత్రశ్రోత్రాదిశరీరప్రదేశంబుల వెడలి, కేవలపాపపరుం డేని యాతనాతనూబద్ధుం డై నియమమార్గంబునం గింకరాకృష్టుం డై చని, నిరయంబు లనుభవించినపిదపం బరిశిష్టకర్మాంతరవశంబున 'జాయస్వ మ్రియస్వ' యను సంకల్పమాత్రంబునఁ బునఃపునర్నికృష్టజన్మమరణంబులం బొరలుచు, నిష్టాపూర్తాదిపుణ్యకర్మపరుం డేని సూక్ష్మశరీరంబుతో ధూమాదిమార్గంబునం గా నుత్తరోత్తరప్రాపితుం డగుచుఁ, గ్రమంబున ధూమరాత్ర్యపరపక్షదక్షిణాయనపితృలోకాకాశచంద్రస్థానంబులకుం జని, చంద్రప్రాప్తిచేత నమృతమయశరీరుం డై తత్తదనుగుణపుణ్యలోకంబులం దత్తదధిదేవతాకింకరుం డగుచుఁ దత్తత్సమానభోగంబు లనుభవించి, పుణ్యావసానంబునం గర్మాంతరప్రారంభంబునం గ్రమ్మఱ సూక్ష్మశరీరంబుతో నవరోహణక్రమంబున డిగ్గి, క్రమంబునం జంద్రాకాశవాయుధూమాభ్రమేఘంబులకు వచ్చి, మేఘంబుననుండి వర్షం బై పురుషునిం జెంది, పురుషునియందు రేతోరూపంబునం బరిణమించి, యోషిత్కుక్షిం బడి, యందు గర్భం బై పొదలి, క్రమ్మఱ జీవత్వంబునం జన్మించు. ఇట్టిసంసారావర్తగర్తంబునం బరిభ్రమించుచు. 100

ఆ. గర్భజన్మబాల్యకౌమారతారుణ్య, వృద్ధతాదు లైనవివిధదశల
నొకట నైన సుఖము నొందలేఁ డన్నిట, నవధి లేనివగల నంచుఁ బ్రాణి. 101

సీ. మలమూత్రపంకిలమాతృగర్భంబున నతిసుకుమారదేహము దపింప
ముడియకట్టుగ వీఁపునడుము నెమ్ములు వంగి యుల్బపరీతుఁ డై యుండి లోన
నత్యుష్ణలవణకట్వమ్లాదితన్మాతృభోజనంబులకాఁకఁ బొక్కిపడుచుఁ
బరితృప్తి ముదువఁ జాఁపఁగ సమర్థుఁడు గామి సర్వాంగముల నొప్పి సంఘటిల్ల
గీ. నూర్పు వెడలక విజ్ఞానయుక్తిఁ బూర్వ, జనిశతంబులఁ దలపోసికొనుచు నిట్లు
గాంచు దుస్సహగర్భదుఃఖంబు మొదలఁ, బ్రాణి ప్రాచీనకర్మనిబంధనమున. 102
సీ. ప్రేరకోత్కటసూతిమారుతాహతి గర్భమున నధోముఖముగాఁ బొరలఁబడుచు
దేహసంకోచకద్రోహిణానిలముచే నానాస్థిసంధిబంధములు నొగుల
శుక్లమూత్రపురీషశోణితావృతి బ్రుంగి ముఖము విచ్చిన్న మై మొదల వెడలఁ
గేశమూర్ఛాయుక్తిఁ గ్రిమివోలె నెట్టకేఁ దల్లిదుర్గంధరంధ్రమున వెడలె
గీ. జగతిఁ బడి బాహ్యవాయుసంస్పర్శనమున, నెఱుక చెడి కాప్రకాప్రన నేడ్చుఁ బ్రాణి
అంపమునఁ గోయుగతిముండ్లఁ ద్రెంపునట్లు, యోనియంత్రప్రపీడచే నొడలు నొవ్వ.

చ. మలమున బ్రుంగుఁ డైనతలిమంబుపయిన్ శయనించి మేను చీ
మలు దిన మక్షికల్ గఱవ మానుప నేరక యొత్తగిల్లి పై
నొలసినతేఁట గోఁకికొన నోపకయే వ్యవహారమజ్జనా
దులును బరేచ్ఛఁ గైకొనుచు దుఃఖము వొందు శిశుత్వవేళలన్. 104

క. గురుజననిరోధశిక్షా, కరణంబులవలన నిలుపు గానక క్రీడా
పర మగుహృదయము దుఃఖా, కర మై తపియించుఁ బ్రాణి కౌమారమునన్. 105
సీ. ఎవ్వండ? నెందుండి యెచటి కేమిటికి నే బద్ధుండ నైతి నేబంధనమునఁ
గారణం బెయ్యది? కాదు కారణ మెద్ది? యెద్ది కారణజన్య? మేది కాదు?
ధర్మ మే దేది? యధర్మంబు నే దిప్పు? డెందు వర్తించెద? నెందు నిలువ?
నేది కృత్య? మకృత్య మెయ్యది? గుణసంవిశిష్ట మెయ్యది? దోషజుష్ట మెద్ది?
గీ. యనువివేకంబు లేక ప్రాయమునఁ గొప్పి, పశువువోలె శిశ్నోదరపరుఁడు నరుఁడు
సంచరించుచు నజ్ఞానసంభవంబు, నధికతర మైనదుఃఖంబు ననుభవించు. 106
క. కరణకళేబరపాటవ, కర మగుప్రాయంబు తనకుఁ గలుగుటకు దురా
చరణము ఫల మగు శిశ్నో, దరపరుఁడు సుఖంబ కాఁగఁ దలఁచు న్వగయున్. 107

శా. అజ్ఞానం బనఁ గాఁ దమోవిలసనం బజ్ఞానకార్యోదయం
బజ్ఞానానుగుణంబ కాన గళితోత్క్రాచార మాదానికిన్
బ్రాజ్ఞుల్ ప్రాప్యఫలంబు నారకము గా భాషింతు రజ్ఞాటచే
నజ్ఞానాదుల నిందు నందు నిజ మై ప్రాపించు దుర్దుఃఖముల్. 108

సీ. మృగపక్షిరాక్షసోరగవరాదులచేతఁ బరఁగుతాపం బాధిభౌతికంబు
శీతోష్ణవైద్యుతవాతవర్షాదులఁ దనరుతాపం బాధిదైవికంబు
గుల్మజ్వరచ్ఛర్దికుష్ఠశూలాదుల నవమానకామలోభాదిదశల
శారీర మై మనోజనిత మై యిబ్భంగి నడరుసంతాప మాధ్యాత్మికంబు
గీ. పండితోత్తమ! యిట్టితాపత్రయంబు, ప్రాక్తనం బైనకర్మనిబంధనమున
ననుభవించుచు శోకార్తుఁ డగుచు నరుఁడు, బాల్యమున బ్రాయమున వృద్ధభావదశను.

వ. వెండియు జరాప్రాదుర్భావంబున శిథిలం బై కుదురుప ట్టెడలి లివలివం గదలురదనపఙ్క్తులును, జిగి వెగి బిగి వదలి స్రగ్గి వగ్గుపడి తరంగితాయమానం బైనసర్వాంగీణచర్మంబును, బయలువడి నిలువునం దేలినబీఱనరంబులును, అంతర్గతకనీనిక లై దూషికాదూషితాస్రనిస్సృతిం జెక్కులం జిత్తడగొలుపుచు దూరితస్థైర్యంబు లై వెలికుఱికినకన్నులును, పుంజికొని వెడలి నిడుద లై యుండఁగక రసగిలునాసాకేశంబులును, లాలావినిర్యాసంబులు సెలవుల నుఱుఁగుకొన దుర్గంధధురంధరం బైనవక్త్రకోటరంబును, ప్రస్ఫుటీభూతసర్వాస్థిస్థలంబును, పరిభుగ్నపృష్ఠాస్థిపరంపరాకంబు నయి కంపమానం బగుశరీరంబునుం గలిగి యెదుర నిలిచినం బోడగానక బెట్టు పిలిచిన వినక యాఘ్రాణించియు గంధంబు గొన సమర్థుండు గాక చప్పరించియుం జవిపొం దెఱుంగక జఠరానలంబు కుంఠితంబగుట నల్పాహారుండును నల్పాల్పవిహారుండును నై యెట్టకేనియుం దడవున లేచుచు నెట్టకేనియుం దడవునఁ గూర్చుండుచు నెట్టకేనియుం దడవునఁ జేష్టించుచు ననుభూతవస్తువుల నాక్షణంబ మఱచుచుఁ బ్రవృత్తిప్రయత్నాక్షమంబు లైనసకలకరణంబులచే మరణంబునకుం గాలుచాఁచియుఁ బూర్వజన్మవ్యాపారంబులనుం బోనితనప్రాయంబునాటిపోకలు దలంచుకొని యుస్సు రని వేఁడినిట్టూర్పులతోఁ బరితపించుచు సకృదుచ్చారణంబున మిగుల నలయుచు శ్వాసకాసమహాయాసంబున వేఁగుచు నంతకుం గంట బొట్టు వెట్ట నెఱుంగక వేఁగించుచు సంచారంబులకు నాకాంక్షించుచుఁ జవులు గొనంగోరుచు నోరులు లేప నెత్తం బరులు శయనింపఁ జేయనఖిలశౌచవిరహితత్వంబున నెల్లరోఁతలకు నెల్లయై భృత్యు లవమానింపం బరిజను లుపహసింప బాంధవులు ముక్కు విఱువం బుత్త్రులు వేసరం గళత్త్రం బోకిలింప నివి మొదలుగా వార్ధకదుఃఖంబు లనేకంబు లనుభవించి యంతమీఁద నత్యంతదుస్సహం బైనమరణం బనుభవించుఁ దత్ప్రకారం బాకర్ణింపుము. 110

సీ. హస్తాంఘ్రికంధర లవశంబు లై త్రెళ్లి కలయ నంగంబులఁ గంప మొదవి
పలుమాఱు మూర్ఛిల్లి పలుమాఱు తెలివొంది తనకళత్త్రాదులతగులు మిగిలి
మరణావయవపీడ మర్మము ల్భేదిల్ల ప్రాణానిలంబులపట్టు వదలి
తెల్లగ్రుడ్డులు తేలగిల్లి తీపులు ఫట్టి దోషము ల్పొందుగఁ దొట్టగిల్లి

గీ. పొడమగుట్రొత్తి తాల్వోష్ఠపుటము లెండి, తాపమున దప్పి నాఁకటఁ దప్పఁ డగుచు
దుస్సహక్లేశమున మహాతురత యొదవ, నొరలుచును దేహ మొకభంగి నుత్క్రమించు.

ఉ. వేదన మీఱ నిత్తనువు వీడ్కొని జీవుఁడు తీవ్రశోషణా
పాదకయాతనాపపురుషస్థితుఁ డై యమదూతపాశదం
డాదులపీడ నుగ్రపథయానము నంతకదర్శనాదినా
నాదురవస్థలం బొగిలి నారకబాధలఁ బొందు మీఁదటన్. 112

సీ. మొఱలుపెట్టఁగ నంపములఁ ద్రెంపఁ బడువారు పుటపాకములకాఁకఁ బొక్కువారు
పెడఁదగొడ్డండ్లఁ బచ్చడిసేయఁబడువారు పుడమిఁ బాఁతిన నుక్కిపోవువారు
కొర్తఁ వ్రేసిన గ్రుచ్చుకొని వ్రేలఁబడువారు నుప్పురొంపులఁ గ్రుక్క నురియువారు
క్వథితతైలములఁ బక్వము సేయఁబడువారు దెంచనంబుల వ్రేయఁ ద్రెక్కువారు
గీ. పులులఁ బక్షులు భక్షింపఁ బొరలువారు, గలిగి శతధాసహస్రధాకారభిదలఁ
గలుగ దెన్నిక నిరయప్రకారములకు, దుఃఖ మేకైకమును గడు దుస్సహంబు. 113

క. నిరయానుభవము పిదపం, బరిశిష్టం బైనపూర్వపాపఫలంబున్
బొరయుటకుఁ గూలుఁ గ్రమ్మఱ, నరపశుమృగఖగనగాదినానాయోనిన్. 114

గీ. వినుము దుఃఖంబు నిరయసంస్థునకె కాదు, శతమఖస్థానమునయందుఁ బతనభీతి
నున్నదినములు నిర్వృతి నొందలేక, కూలుఁ బుణ్యాంబుతుదిఁ జాల కుతిలపడుచు.

క. మరలన్ గర్భము జన్మము, మరణము నిరయమును మఱియు మఱియు నయి నిరం
తరసంసృతిచక్రంబున, దొరలి నరుం డొందు సర్వతోదుఃఖములన్. 116

గీ. సుతకళత్రాదిసకలవస్తువులు పగల, బ్రుంగుపడనిసుఖంబు చేయంగఁ జాల
వేల నిన్నియుఁ? సంసారి కెద్ది యిష్ట, మదియపో దుఃఖతరుబీజ మనఘచరిత! 117

క. బ్రదికెడునంతకుఁ బురుషుఁడు, ప్రిదులక నిలు వెల్ల పగలఁ బెనఁగొనియుండున్
గుదురుకొని దూదిమాఁగుడు, బొదివినకార్పాసబీజమునకుం బ్రతి యై. 118

సీ. ప్రకృతినైకాకృతిపరిణామదేహంబు తన్నుఁ గా మూఢుండు దలఁచుఁ గానఁ
దదుపభోగ్యము లైనధనగృహాదులయందుఁ దనకు భోగ్యము లనుతలఁపు పుట్టు
భోగ్యత్వబుద్ధిచే భోగింపఁ గామించు భోగవిఘ్నములపైఁ బొడము గినుపు
భోగంబు చవిచూడఁ గఁ బొడము లోభము లోభమున నొందెఱుంగమి మోహ మొదవు
ఆ. భోగలోభగర్వముల మదం బుదయించు, భోగసిద్ధికొఱకుఁ బోక పెనఁగఁ
గలుగు మత్సరంబు గాన దేహాత్మాది, జనిత మీదురంతసంసరణము. 119

ఉ. పుట్టుగుచెట్టుకు న్మొలవఁ బోసినవిత్తులు శాంతిము స్తరున్
మట్టియితోడజీవములు మోహపుటిర్లకునుం గుహూనిశల్

కట్టనియుం డ్లఘుంబులకుఁ గట్టడి యాసలసంప్రసూతికిన్
గుట్టులతోడిగర్భిణులు కోరిక లెవ్వరి నొంపకుండునే?. 120

ఉ. లజ్జకుఁ బాపు శీలముఁ గులంబు వడి న్విడిపించు సూనృతం
బుజ్జనసేయుఁ జేయు మొగమోటమిఁ దూలుచుఁ బాతకంబులన్
మజ్జన మార్చు నార్చు నభిమానము రోఁతల కియ్యకొల్పు నీ
ముజ్జగమైనఁ ద్రిప్పుఁ దుది ముట్టదు దా ధనకాంక్ష యేరికిన్. 121

చ. అడుగనియండజాదులకు నాఁకలి దీరకయున్నె? దీనుఁడై
యడిగెడుచోట నెంతఘనుఁ డైనను హీనుఁడె కాఁడె? హీనుఁడై
యడిగెడువాఁడు తృప్తిపరుఁ డౌనె? యతృప్తుఁడు సౌఖ్య మొందునే?
యడుగుట యెన్నిజన్మముల కాఁడి నెవ్వగ వో తలంపఁగన్. 122

శా. పాత్రాపాత్రవివేకరిక్తులు శుభప్రారంభముక్తు ల్పరీ
పోత్రిప్రాయులు తత్త్వసాధనకథాబోధానపాయుల్ శ్రవో
నేత్రఘ్రాణకజిహ్వికాపరమనోనిత్యానుకూలు ల్సదా
మాత్రద్వారసుఖాతిలోలు రహహా! మోక్షం బపేక్షింతురే?. 123

క. మలమూత్రరక్తపిత్తా, దులు వేర్వే రైన రోసి దుర్మదుఁ డిహిహీ!
మలమూత్రరక్తపిత్తా, దులప్రో వగు దేహ మింపుతోఁ గామించున్. 124

శా. చన్నుల్గాఁక పసిండికుండ లఁట వక్షశ్చర్మదుర్మాంసముల్
కన్నుల్గాఁ క్రొవ్విరిదమ్మిరేకు లఁట వేల్లద్దూషికాగోళముల్
వెన్నుల్గాఁగ యనంటియాకు లఁట సంవీతాస్థిపుంజంబు లీ
యన్నుల్సౌఖ్యము గాఁ దలంచుజను లాహా! యెంత మూఢాత్ములో?. 125

క. అందాఁక గురువు దైవము, నందాఁక న తగవు ధర్మ మంతస్స్వహానం
బందాఁక నెల్లగుణములు, నెందాఁకం గినుపు వొడమ దెట్టినరునకున్. 126

ఆ. కినుపు దొఱఁగలేనిమనుజుండు సత్కర్మ, మాచరించు టెల్ల ననఘచరిత?
యింట నున్నపిల్లి నెడలింపకుండియ, యనుఁగుఁజిలుకఁ బెనుచునట్లు కాదె?. 127

ఉ. ఏకడఁ జొచ్చునో సుకృత? మెచ్చట డాఁగునొ తృప్తి? యెప్పుడో
పోకడ శాంతి? కెం దణఁగిపోవునొ సౌఖ్యము? మాన మేమి యౌ
నో? కృప యెట్లు మాయమగునో? యశ మేగహనంబు దూఱునో?
లోకమునం దెఱుంగ మొకలోభ మెదిర్చినమాత్రఁ జిత్రమై. 128

చ. ఇదుమను ధర్మశాస్త్రకథ లెన్నియు మిథ్యలు కూటిమాత్రముల్
గుడుచుట దుర్వ్యయంబు కొడుకుం బగవాఁ డడుగంగఁ జూచు నేఁ

గడపటఁ బ్రాణ మన్న సుఖగౌరవ మన్నను దైవ మన్న నే
ర్గడయుఁ ధనంబ తత్త్వ మనఁగా విను మర్మము పొమ్ము లోభికిన్. 129

గీ. చంద్రసూర్యాగ్నిరుచులచే సడలిపోని, యట్టిమోహాంధుతిక్తచే నంధు లగుచు
సౌఖ్యమార్గంబు గానక సకలజనులుఁ, గూలుదురు మాతృగర్భాంధకూపతతుల. 130

క. మును గలిగియుఁ రూపఱినం, గనియును విషయముల మఱియుఁ గాంక్షించు నిఁకీ!
యనుభవముమీఁద నెఱుఁగని, మనుజాధము మోహ మొరులమాటల వినఁ నే?. 131

గీ. వరలకుండుట యెఱింగియు మఱపలేరు, విడక పోరామి యెఱింగియుఁ విడఁగ లేరు
కానిపని యౌట యెఱింగియుఁ మానఁ జాల,రమృతము గాని మోహాంధులై నరులు?

ఉ. మేరువుఁ బూరిగాఁ దలఁచు మి న్నఱచేతన నూయఁ బైకొనన్
నీరధిఁ బుక్కిలింతు నను నిర్జరనాథుఁడ నేన పొమ్మనన్
ధారుణి వెల్లగింతు ననుఁ దా నొకమానవకీట మైన నె
వ్వారలు మాన్ప లే రిది ధ్రువంబు మదం బనుసన్నిపాతమున్. 133

చ. గురువులకంటెఁ జుల్కనయుఁ గూరతకంటె హితంబు దుర్జనో
త్కరములకంటెఁ జుట్టలు పృథాకలహంబులకంటెఁ గృత్యముల్
దురితముకంటె మేలు పరదూషణవృత్తముకంటె వేడ్కయున్
ధరఁ దమకంబుకంటె మఱి ధన్యత గల్గమ మర్త్యకోటికిన్. 134

క. ఇచ్చెద నను సర్వస్వముఁ, జొచ్చెద నను మర్త్యుఁ డెదిరి సొద యైనఁ దురిన్
జచ్చెద నను విడపనికై, మచ్చరమునకంటెఁ గీడు మఱియుం గలదే?. 135

క. అనుభోక్త ద న్నెఱుంగం, దనుభవకారయిత వార్త యైనను నెఱుఁగం
దనుభావ్యతత్త్వ మెఱుఁగం, దనుభవమే కాని బద్ధుఁ డంధుఁడ కాఁడే?. 136

చ. విడువఁడు సౌఖ్యము న్మఱచి వేమఱు నరుంశబాధ నెమ్మిఁ గో
రెడు నగపద్ధ సింధురమురీతి ఫలోత్కటబంధనంబు మా
నెడుదెఱ వేర్పరించుకొన నేరక యింద్రియపంచకంబుచే
నుడుగనికోర్కిఁ దీర్చుకొను చుండుట మేలుగఁ జూచు జీవుఁడున్. 137

మ. ప్రతిదేహప్రశయంబు నందనతనూబంధానుసంబంధుఁ డై
ప్రతినైమిత్తికమున్ జతుర్ముఖశరీరస్థుఁ డై ప్రాకృత
ప్రతికల్పాంతమునం బరాత్మతను నిర్మగ్నాత్ముఁ డై యీలయ
త్రితయంబందు నరుండు వీడఁ దచిదాప్తిం గ్రమ్మఱం బుట్టుచున్. 138

గీ. ఇట్టిసంసారబంధంబు హేయ మగుటఁ,గనియు వినియుఁ విరక్తుండు గాక మఱియుఁ
గోరి పొందు నరుండు తత్కారణం బ, నాదికర్మప్రవాహంబు దేవదేవ! 139

చ. ఫలరసవాసనాప్రవహభాగవశంబునఁ గర్మశక్తికిన్
గల దిరుభంగి యందుఁ బ్రతికర్మవిధానఫలానుభూతులన్
బొలియఁ బురోంశ మున్న పెరప్రోవు ఘటించుదురంతవాసనా
బలమున నుత్తరోత్తర మపారనిరంతరకర్మబంధమున్. 140

మోక్షావతరణము.

వ. ఇట్లగుట సంసారచక్రంబు కర్మమూలం బగుటయుఁ దత్కర్మంబు దురంతం బగుటయుఁ దప్పదు. ఐనను సుకృతదుష్కృతరూపం బైనయాకర్మంబు భగవదానుకూల్యప్రాతికూల్యప్రవృత్తిరూపం బగుట ననుగ్రహనిగ్రహంబులచే సుఖదుఃఖప్రదుం డయినయీశ్వరునకుం బ్రాధాన్యం బంగీకరింపలేకుండుటయు కాదు, ఆనునుం దత్సంకల్పాయత్తసత్తాప్రవృత్తికంబు. ఈయర్థంబు సృజ్యసంహార్యకర్మనిరపేక్షయుగవత్సృష్టిసంహారాదులయందుఁ బ్రసిద్ధంబు. అట్లు గావున నిరంకుశస్వతంత్రుం డయినయీశ్వరుండు వైషమ్యనైర్ఘృణ్యంబులకు లోనుగాక తత్తత్కర్మానుగుణంబుగా స్వర్గనిరయంబు లొసంగునట్ల యచ్యుతస్వానుకూల్యప్రవృత్తిరూపం బైనయనాది మోక్షబీజంబుగలచేతనునకు మోక్షం బొసంగు. తత్క్రమంబు సావధానుండవై వినుము విశేషంబుల నెల్లజీవులం దత్తత్కర్మానుగుణంబుగా సంసరింపం జేయుచు లీలాప్రవృత్తుం డయ్యునీశ్వరుండు సమయప్రతీక్షాపరుం డై యొక్కకాలంబున నొక్కచో నొక్కరునకుఘుణాక్షరన్యాయంబున నొక్కయాదృచ్ఛికస్వసేవాచరణంబు గలుగం గటాక్షించి యందుం దచ్చేతనాభిప్రాయంబు లేకుండిన స్వాభిప్రాయంబున నయ్యది నెపంబుగా నతని నుద్ధరింప సన్నద్ధుం డయి విశేషప్రయత్నంబునకుం జొచ్చు నట్లగుటం జేసి. 141

క. తాదృగ్విధోత్కలఘుతర, యాదృచ్ఛికసుకృతికుం డనంతరదేహ
ప్రాదుర్భావంబునప్పుడ, శ్రీదయితేక్షణసుధాభిషేకముఁ గాంచున్. 142

సీ. ఎవ్వపురుషుండు తనజనియించునపుడ, యజకటాక్షితుఁ డై రాజసాత్మకుండు
హరకటాక్షితుఁ డై తామసాత్మకుండు, హరికటాక్షితుఁ డై సత్త్వపరుఁడు నగును.

వ. ప్రత్యుపకారాదిహేతునిరపేక్షంబుగాఁ గేవలకృపైకమూలం బగుట నదియ భగవంతునకు నిర్హేతుకకృపాకటాక్షంబు. 144

ఆ. కాన నిట్టిజాయమానకటాక్షంబు, గలుగఁ గలుగు సత్త్వగౌరవంబు
సత్త్వగుణమువలన సదసద్వివేకి యై, హితపదంబు దనకు నెఱుఁగ నేర్చు. 145

క. సదసద్వివేక మొదవిన, మదముక్తకుదృష్టిబాహ్యమత మగుచుఁ ద్రయీ
పదసేవితాభిముఖ మై, వదలదు సత్సంగమంబు వసుధాధీశా!. 146

క. సాత్త్వికశాస్త్రప్రవణుఁడు, సాత్త్వికసత్సంగమంబు సడలక భగవ
త్తత్త్వకథాశ్రవణంబున, సత్వరతవిముక్తి నొందు సంసారమునన్. 147

గీ. భ్రాంతి వాసిన మున్ను తద్భ్రాంతికతన, తనయొనర్చినవిక్రియల్ దలఁచి పోతె
దేహ మాత్మ నువిభ్రాంతి దెలిసి నరుఁడు, ప్రాగహంకృతి కాత్మలోఁ బరితపించు.

ఆ. తనువుఁ దన్ను గాఁగఁ దలఁచుట తనుభోగ్య, విషయ మాత్మభోగ్యవిషయ మనుట
యిరుదెఱంగుభ్రాంతి యిదియ కదా! యవి, ద్యామహీజబీజ మనఘచరిత!. 149

క. తనుఁ దనువు గామి యెఱిఁగినఁ, దనుభోగ్యములందు భోగ్యతా మోహంబుల్
దినదినమున సడలి క్రమం, బున విషయవిరక్తిఁ గాంచుఁ బురుషుం డనఘా!. 150

క. కూరిమి విఱిగినసతిపై, నేరమి దోఁచుగతి విషయనిస్పృహమతి యై
కోరిక లుడిగినవానికి, నూరక విశ్వంబుమీఁద నొల్లమి పుట్టున్. 151

క. ప్రవితతవైరాగ్యమహా, దవదహనశిఖాముఖాతితప్తుఁడు తనకున్
భవసింధుతరణమునకున్, బ్లవము సదాచార్యవర్యపద మని చేరున్. 152

వ. చేరి గురుని దర్శించి పూర్వోక్తసదుపాయస్వీకరణంబున భగవద్భక్తుం డై తదనుగ్ర
హాతిరేకంబున ముక్తుండగు నట్లుగావున నీశ్వరునకు వైషమ్యాదిపరిహారార్థంబు గానిం
తయుం బ్రపంచింపంబడియె నింతియ కాని సర్వసారం బైనరహస్యం బొక్కటి
యాకర్ణింపుము. 153

గీ. గణనచో ధనికునిచేతఁ గనకకోటి, నొండెఁ గాకణికాకోటి నొండెఁ జెందు
గవ్వయునుబోలె మోక్షకర్మ్యమున నొండె, బంధమున నొండెఁ బడుఁ బ్రాణి భగవదిచ్ఛ.

వ. ఈయర్థంబు 'నినిషాదోనినిష్ఠా' శ్రుతి సిద్ధం బని చెప్పి విరమించిన సర్వసందేహ
నివృత్తం బైనచిత్తంబు పరమనిశ్చయానందమగ్నం బై నృపకులతిలకుండు కులగురు
నకు సాష్టాంగం బెరఁగి లేచి కృతాంజలి యై. 155

గీ. ఉక్తసాధనమున మోక్ష మొదవునంత, కోర్వ వాత్సల్యనిధి పురుషోత్తముండు
నయనగోచర మగుసాధనంబు నాకు, నర్థి నానతి యిచ్చి కృతార్థుఁ జేయు. 156

వసిష్ఠుండు మాంధాత కష్టాక్షరిమంత్రరత్నము నుపదేశించుట.

వ. అనిన నతనిభగవత్ప్రావణ్యంబునకుం దనయుపదేశసాఫల్యంబునకు నలరి యత్నేని
తపంబునం గాని శీఘ్రంబున నిట్టికోర్కి సిద్ధింప దగుటం దపంబు సేయు మని వ్యక్త
లక్షణంబున నతని భగవత్ప్రపన్నునిం గావించి జప్యం బైనమంత్రంబునుం దదర్థ
రహస్యంబునుం దదనుష్ఠానప్రకారంబును దదుచితనియమంబులు నుపదేశించి దీవించి
ఋషులుం దానును బూజితుం డై వీడ్కొని చనినయనంతరంబ రాజర్షివరుండును
తమసాసరయూమధ్యంబునం గృతతపోధనుం డై యుక్తనిష్ఠం దపం బొనరింపం
దొణంగె. 157

ఆశ్వాసాంతము.

ఉ. తార్కికవామనోన్నతలతామధుకోశ నిరీశసాంఖ్యయో
గార్క యపూర్వనిర్వహితృహంసఘనాఘన నిర్గుణోక్తిమ
న్మర్కటనారికేళఫల మామకసాత్యవతేయ వాఙ్మయో
దర్కసుధార్ణవోదయవిధాయకపార్వణశర్వరీవరా. 158

క. ప్రచ్ఛన్నబౌద్ధమస్సహ, హృచ్ఛర లక్ష్మణమునీంద్ర హృదయాదర్శ
స్వచ్ఛకరప్రతిఫలిత, స్వచ్ఛరణస్వస్వరూపసహజాకృతికా. 159

స్రగ్విణి. నిత్యధర్మాత్మకా నిత్యధర్మాస్పదా, నిత్యచిద్రూపకా నిత్యరూపోజ్జ్వలా
నిత్యబోధాశ్రయా నిత్యచిన్మాత్రకా, నిత్యనిర్వేదకా నిత్యభేదాంచితా. 160

గద్య. ఇది శ్రీమద్భట్టపరాశరదేశికేంద్రచరణసరసీరుహసేవకోపసేవక నరసింహనామధేయప్రణీతం బైనకవికర్ణరసాయనం బను కావ్యంబున వసిష్ఠాగమనంబును, రాజప్రశ్నప్రతివచనంబులును, అందుఁ ధర్మస్వరూపబ్రహ్మస్వరూపంబులును, వేదవేదాంతపురాణస్వరూపనిరూపణంబును, భక్తిప్రపత్తిరూపసాధననిరూపణంబును, సంసారనిరూపణంబును, మోక్షావతరణంబును నన్నది పంచమాశ్వాసము.

షష్ఠాశ్వాసము.

శ్రీరంగధరాధిప శృం
గారరసాధీశభావ గరుడగమన సం
స్మేరముఖాంబుజమధురా
కారాలంకృత నమజ్జగజ్జనహృదయా. 1

మాంధాత తపంబు సేయుట.

వ. ఇట్లమ్మహీవరశ్రేష్ఠుండు నిష్ఠురతపోనిష్ఠుం డై. 2

చ. పరువడిఁ గందమూలఫలపర్ణజలంబులఁ గొన్నికొన్ని వ
త్సరములు వోవఁ గాఁ బిదప సర్వము మాని నిజాంతరంబునన్
హరి భజియించి శేషపవనాశనభర్తయుఁ బోలె నాతఁడున్
గరువలిఁ గ్రోలఁ జొచ్చెఁ ద్రిజగంబులు విస్మయ మొంద నయ్యెడన్. 3

గ్రీష్మర్తువర్ణనము.

క. ఆతనిసమగ్రం బగుతీ, వ్రతపోగ్ని జగంబు నిండ వడిఁ బర్వినసం
గతి దుస్సహోష్ణసంప, ద్వితతం బై యంతలోన వేసవి వచ్చెన్. 4

ఆ. తాపతప్తజంతుతతుల విశ్వంభర, గర్భమున భరింపఁ గరుణఁ దలఁచి
తెఱపి యిచ్చె ననఁగఁ దీవ్రాతపాహతి, నేల నెల్ల గాఁడి నెఱియ లొదవె 5

సీ. ఏకార్ణవంబులో నిర వైనవటపత్రశయనంబు మదిఁ గోరె శార్ఙ్గపాణి
యష్టమూర్తులలోన నంబురూపము నాత్మఁ గాంక్షించె హరిణాంకఖండమౌళి
ప్రథమాంబుజఘ్రాణభావస్థితియ వేఁడి యభిలషించెఁ బయోరుహాసనుండు
వేడ్కఁ గా కుండియు విలయోదకోదరస్థితి యపేక్షించె ధాత్రీవధూటి
గీ. హేమరజతాచలాదిమహీధరములు, హిమగిరిత్వంబు మతుల నూహించుకొనియె
సకలలోకానివార్యదుస్సహమహోష్ణ, భీష్మగతి యైనయమ్మహాగ్రీష్మవేళ. 6

క. ఆమనిరాజ్యం బెడలుట, గాముఁడు నెల వేది యున్నఁ గ్రమ్మఱ గ్రీష్మం
బా ముక్తహారతోరణ, భామాకుచమండలమునఁ బట్టము గట్టెన్. 7

సీ. వరశీతపునకపునస్నానలక్షాళనముల సరసగైరికపటాచ్ఛాదనముల
సహిమాంబుఘనసారచందనచర్చలఁ దారహారావళీధారణముల
యంత్రధారాగృహాభ్యంతరక్రీడల శశికాంతశయ్యాంతసంవసతుల
సంతతకకరతాళవృంతవీజనముల చిరసాంద్రచంద్రికాసేవనముల
గీ. స్వాదుఖర్జూరనారికేళాదివివిధ, సారపానకరససుధాస్వాదనముల
హితసమీహితగతుల జయించి రపుడు, దంపతులమోఘమైదాఘతాపభరము. 8

ఉ. అట్టినిదాఘవేళ నిబిడాగ్నులు నల్గడలందుఁ బర్వఁగాఁ
గట్టిగ నేల యంగుళ మొకండ ఘటించి ఖరాంశుమూర్తిపైఁ
బెట్టినచూడ్కితో హృదయపీఠికయం దమృతాబ్ధిమందిరుఁ
బట్టము గట్టి దుస్సహాతపం బొనరించె జగంబు బెగ్గిలన్. 9

వర్షర్తువర్ణనము.

ఉ. దీపిత మయ్యె నంతటఁ నదీనవయౌవన మంబుజాననా
కోపకవాటనిర్ఘటనకుంచిక చాతకనిర్జలవ్రతో
ద్యాపన మబ్జినీవికసనాస్తమయంబు మయూరనర్తనా
లాపవిశోపదేశకనటుండు పయోదసమాగమం బిలన్. 10

ఉ. చాతకభాగ్యరేఖ జలజాతపరిచ్యుతి పక్వకందళీ
సూతిచికిత్సకాంగన ప్రసూనశరాసనరాజ్యలక్ష్మి ప్ర
ద్యోతనచంద్రమఃపటువిధుంతుదభీషక సర్వజీవజీ
వాతువు గాన నయ్యె నవవారిధరోదయవేళ యంతటన్. 11

మ. విరహిస్వాంతమనోజపావకశిఖావిర్భూతధూమంబులం
బరకాసారగతాసితోత్పలకలాపంబుల్ జగన్మండపో
పరినీలాచ్ఛవితానచేలములు దృప్యద్గ్రీష్మనిర్వాపణో
ద్ధురవర్షాగమరాజభద్రకరు లుద్ఘోషించె నూత్నాభ్రముల్. 12

ఉ. వచ్చె ఘనాఘనంబు లివె వల్లభు లేలొకొ రా రటంచు వి
ద్యుచ్చలనోద్యతద్యుతుల కుల్కుచుఁ ద్రోవలు నిక్కి చూచి వా
పుచ్చక నెవ్వగ న్వగపు పుట్టఁగఁ బాంథసతుల్ నిగుడ్చు వె
న్వెచ్చనియూర్పుల న్విరిసె విన్నపయిం బ్రథమాంబువాహముల్. 13

క. నీరం బప్పుడు నూతులఁ, బూరించె నటంచు నేల పొగడఁగ? నాక్రో
క్కాదరతతి బాష్పవర్షము, పూరించెం బాంథకర్ణపుటకూపములన్. 14

సీ. కేకీనటస్త్రైణకేకికేకారవోన్మేషంబు చెవులఁ దేనియలు చిలుక
నభినవాక్షతగర్జితారవోల్లసనంబు లెదయఁ గౌఁగిటిబిగి నినుమడింప

ధారాళనవనవోద్దామసౌదామని ప్రభవించుటలుకలఁ బాయఁ ద్రోవ
మణిగవాక్షనిరీక్ష్యమాణవాసవధనుర్విభవముల్ చూడ్కులవిం దొనర్పఁ
గీ. జంద్రకాంతావళీకనిష్యందమాన, నీరధారాపరంపరానిష్ప్రయత్న
యవనికారమ్యకనకహర్మ్యములయందుఁ, జెందు దంపతికులము వార్షికసుఖంబు.
మ. శ్లథవేణీభరమై మహోష్ణబహునిశ్వాసానిలంబుల్ వియ
త్పథముం బ్రాఁకఁగ మోము లెత్తి తమ నుద్యద్దైన్యలై చూడఁగాఁ
బథికస్త్రీనయనాబ్జశోణవిగళద్బాష్పాంబుబిందుచ్ఛటల్
ప్రథమాంభఃకణికానిపాతము లగుం బ్రావృట్పయోదాళికిన్. 16
గీ. ఒదరి విరహుల నులికింప నోపెఁ గాని, యురులకలిమి బయల్పండ మెఱగెడునభి
సారికలశంక గొలుపంగఁ జాల వయ్యె, నూర్జితములై నఘనకాలగర్జితములు. 17
చ. చలిఁ బడి యున్న పేరలుక శయ్యపయిన్ మొగ మీనికాంత లా
తొలుకరివేళ కామజయదుందుభిఘోషము వోనిగర్జితం
గళవళ మంది బిట్టు తముఁ గౌఁగిటఁ జేర్పఁగఁ బ్రాణవల్లభుల్
దెలియఁగ నేర రాత్మలఁ దదీయవిశుద్ధవిదగ్ధభావముల్. 18
క. ఇక్కువ చేయుంబగలును, నొక్కటిగ మొయిళ్లు పర్వి యుండినయపు డా
క్రొక్కారుకలిమి యేమన, నిక్కన నందుకొనవచ్చు నింగిఁ దలంపన్. 19
ఉ. క్రూరతటిత్కృపాణవతి రూఢబలాకకపాలమాలికా
హారిణి నిర్నివారణవిహారిణి కాళిక కాళికాగతిన్
దారుణలీలమై భువనదాహకుఁడైన నిదాఘదైత్యు నం
భోరుహమిత్రు పేరితలఁ బుచ్చుక మ్రింగె విచిత్రవైఖరిన్. 20
క. పిరిగొనుతొలుకరిమొగుళుల, ఖరితాంధంకరణమునకు బాసట యయ్యెన్
బురివిచ్చి యాడునెమళుల, నిరస్తతాపింఛపింఛనిర్భరదీప్తుల్. 21
క. నిర్భరగతిఁ గరకాసం, దర్భంబులు రాలె నంత ధరపై జలదా
విర్భావమగ్నహంసీ, గర్భస్రవదండపిండఖండము లనఁగన్. 22
క. కుంభీనసములు ద్రెళ్లిన, గుంభనమునఁ గుంభిహస్తగురుతరధారా
రంభమున రేయుఁబగలున్, గుంభద్రోణములు పట్టి కురిసె న్వానల్. 23
వ. ఇట్టివర్షాగమంబున. 24
గీ. జలధరంబులు గురిసె నాసారవృష్టి, బయటఁ బద్ధాసనస్థుఁడై పల్లటిలని
యత్తపోధనవర్యుపై నతని కడియ, చిరతపోరాజ్యపట్టాభిషేక మయ్యె. 25

హేమంతర్తువర్ణనము.

ఉ. అంతఁ గ్రమంబుతోడ శరదంతమునం బఱము క్రమ్మె జలం
బంతయుఁ జెల్లుటం జలుకనై తెలుపైపై మొయిళ్లు గాడ్పుచే

నెంతయు ఘూకియై నిరిసి యీగతిఁ దూలె నొకో యనంగ హే
మంతమహోదయంబున హిమంబు తమంబుగ ముంచె లోకమున్. 26

క. కలయ జగ మెల్ల ముంచిన, బలు వగునమ్మంచులోన భావింపఁబడున్
వెలుగులఱేఁ డొకవేళ, న్వఁపపుఁదెరలోనిదర్పణంబును బోలెన్. 27

క. దీపితముక్తాహారముఁ, బాఁపినదోషంబు తలఁపువాఱినఁ బశ్చా
త్తాపమున నొక్క సతులకుఁ, బాపటముత్తియము లయ్యెఁ బ్రాలేయంబుల్. 28

క. నలువ దొలంగుట కుల్కుచుఁ, బులకలు పుంఖానుపుంఖముగ భీతి మదిం
దలకొనఁ ద్రిలోకి వడవడఁ, జలియించెన్ శిశిరనూత్నసంగమవేళన్. 29

క. చెప్ప నశక్యం బగుచలి, యప్పటిలం బాలవృద్ధయువజనములకుం
దప్పక శరణము లయ్యెం, గుప్పసములు మర్మురములు కుచకుంభములున్. 30

ఆ. అట్టిశీతవేళయందుఁ గుత్తుకబంటి, నీటఁ దపముచేసె నిష్ఠ నతఁడు
నిజతపోగ్నివలన నిఖిలలోకము శీత, భావ మెఱుఁగ కాత్మఁ బరితపింప. 31

నారదుఁడు మాంధాతృతపశ్చరణము నింద్రుని కెఱిఁగించుట.

గీ. ఇట్లు దప మాచరింప మహేంద్రుఁ డున్న
కొలువునకు నేగి కయ్యపుఁ గూటితపసి
యతఁడు గావించుపూజన మంది కలదు
చింతనం బొందు వలయు నేకాంత మనిన. 32

క. ఏకత మని వినిపింపఁగ, నేకత మో? యనుచు సంశయించుచు వేవే
పాకారికొల్వు వీడ్కొని, యేకాంతమునందు నతని నే? మని యడుగన్. 33

క. ఓయమరేశ్వర! యిట ము, న్నేయుగములఁ గనియు వినియు నెఱుఁగము వినుమో
హో! యిదె మాంధాతృమహీ, నాయకుఁ డుగ్రముగఁ దప మొనర్పఁగఁ గంటిన్.

గీ. అతులయోగసమాధిచే నత్తపస్వి, నిశ్చలుం డని వేఱ వర్ణింప నేల
యతనిఁ గనుఁగొన్నయంత నత్యద్భుతముగ, నిశ్చలుం డెంతవాఁ డైన నిర్జరేంద్ర!

గీ. తలఁపులోపలికోర్కె తీవలు ఫలింప, మొదలఁ దగఁ బల్లవించినమురువుచూపు
సంతతస్నానసియ్మైకశాలి యతని, పాటలాంశుజటాచ్ఛటాప్రాంచలములు. 36

ఉ. హెచ్చుతపోగ్ని యప్పుడపు డీనెడుపిల్లలువోలె నల్లడం
జిచ్చు లెలర్ప నుంగుటముచేతన నిల్చి ఖరాంశుమూర్తిపై
వెచ్చనివేళఁ బ్రత్యహము నిచ్చి తనర్చుట గాని మోడ్పమిన్
నిచ్చయు మమ్మహామహుని నేత్రము లబ్జము లౌట వాసవా! 37

ఉ. కర్తవు గాన నిక్కముగఁ గన్న తెఱం గెఱిఁగింతు నీకు సా
ర్వర్తుకపుష్పసంపదల రంజిలుతద్వనవాటి నందన

స్ఫూర్తి వహించు నిట్లు బలసూదన తావకలక్ష్మి తత్తప
స్ఫూర్తికి మెచ్చి తాన చనఁ బూని పదం బిడి యున్నదో సుమీ!. 38

గీ. అసమసింహాసనస్థుఁడై యఖిలరాజ్య
వైభవంబులు గైకొంచు వఱలువాఁడు
నియతిమై గాలి గ్రోలెడు నేఁడు నహహా!
యధిప! యతఁడు మహాభోగి యగుట నిజము. 39

ఆ. కోర్కిప్రేఁకమునను గులశైలమునుఁ బోలె, నిశ్చలత నతండు నిలిచెఁ గాక
ఘృశతపంబువలనఁ గృశుఁ డతం డొకమంప, పవను చేత నెగసి పాఱఁ డెట్లు?.

ఉ. శిష్టగునత్తపస్విజనశేఖరుఁ డుగ్రతపంబుచేఁ బర
భ్రష్టునిఁ జేయఁగాఁ దలఁచి బ్రహ్మహరాదులలోన నొక్కయు
త్కృష్టునిమీఁదఁ దాను జగతిం గలవైరము గొంట యెల్ల వి
స్పష్టము గాన లేదు మృగజాతివిరోధము తద్వనంబునన్. 41

క. ఏల పలుమాట? లనిమిష, పాలక! యెల్లింట నేఁట ఫలియించుఁ దదు
త్తాలతపఃకల్పకమున, రాలెడువడపిండె నీదురాజ్యం బనఁగన్. 42

గీ. ఖచరవర! చెప్పితిమి నీకుఁ గన్నతెఱఁగు, చిత్తగించి ప్రతిక్రియ సేయు మిపుడ
యనుచు వీడ్కొని నారదుం డరుగుటయును, దెంపమునఁ జాలఁగలఁగి పురందరుండు.

ఇంద్రుఁడు మాంధాతృతపంబుఁ జెఱుప నచ్చరలం బంపుట.

క. మంత్రుల దిక్పాలుర నయ, తంత్రజ్ఞులఁ బిలిచి కూడి తానున్ వారున్
మంత్రపరులై తదీయని, యంత్రంబునఁ బిలువఁ బనిచె నపు డచ్చరలన్. 44

సీ. విధివత్సమాపితవివిధయజ్ఞఫలంబు లుంకువ యైనయేణాంకముఖులు
పటుసంగరాంగణప్రాణదానంబులు రోవెల యైనమెఱుంగుఁబోండ్లు
నిరుపమతమతపఃపరమపుణ్యంబులు కట్టడ యైనశృంగారవతులు
కల్పోక్తతీవ్రనైకవ్రతాచరణముల్ మూల్యంబు లైనయంబుజవదనలు

గీ. పట్టుఁగొమ్మలు రమణీయభావములకు, జన్మభూములు తారుణ్యసంపదలకుఁ
బ్రాప్యదేశంబు లతులాభిరూప్యములకు, వచ్చి రచ్చర లనిమిషస్వామికడకు. 45

ఉ. పంకరుహాయతాక్షులు త్రపావినయంబుల ఱెప్పపాటునం
బొంకము చూపుచూపుగమిఁ బూజ యొనర్చుచు బాహుమూలదీ
ప్త్యంకురహేమనిష్కనిచయంబు లుపాయన మిచ్చి కంకణ
క్రేంకృతు లుల్లసిల్లఁగ మొగిడ్చిరి చేతులు దేవభర్తకున్. 46

గీ. జంభరిపుకొల్వు రంభాదిసతులచేతఁ, బంచసాయకసాయకప్రాయ మయ్యె
వారిఁ గనుఁగొన దిక్పాలవరులమనము, పంచసాయకసాయకప్రాయమయ్యె. 47

క. ఉల్లము వేఱైరసునుచు, న్వల్లభుఁ గని రంభ యపుడు దప్పక రామా
పల్లవకరముఖవీణా, వేల్లితతానప్రతానవినిమయఫణితిన్. 48

ఉ. దేవ! సురాధినాథ! భవదీయమనోబ్జమునందు వింతగా
నీవిధిఁ జింతలంగఁ గత మెయ్యది? నేఁడు తపోనిమిత్త మెం
దేవెడవార్తగల్గెనో యదేనిఁ దపోధనశుద్ధచిత్తము
క్తావలి గ్రువ్వఁ గా గుణము లౌట యెఱుంగవె మత్కటాక్షముల్!. 49

సీ. పంచాగ్నిశిఖలచేఁ బరితపింపనివారి విరహాగ్నిశిఖలచే వేఁచి విడుతు
వర్షాంబుధారలపడిఁ గలఁగనివారి మోహవృద్ధారల ముంచి కలఁతు
మంచుచిల్కుటకు రోమాంచ మొందనివారి ననుపు పుట్టింతు లేనవ్వు చిలికి
సతతోపవాసులై చవులు డించినవారిఁ దవులింతు నధరామృతంబుచవులఁ
గీ. గాదు లక్ష్యంబు నాకు లోకత్రయంబు, పలుక నేటికి బహుగుతాపసులకథలు?
నన్నుఁజూడక నాపేరు విన్నమాత్రఁ, బల్లవింపవె రాతిరూపంబులైన. 50

గీ. కార్య మెఱిఁగినఁ దీర్చియ కాక నీదు, సన్నిధికి నత్తుమే మేము జంభమథన!
యింక నైనను బంపు మస్మింతమునుడి, మృగ్య మగుఁ గాని జగతి వైరాగ్యపదము.

చ. అన విని సంతసించి త్రిదశాగ్రణి లోనికలంకు దేఱి యా
నన మెగయించి మించి చిఱునవ్వు దొలంకె మనసాదరావలో
కనములఁ జూచుచుం బలికెఁ గామిను లిందఱు మీ రమోఘసా
ధనములు గల్గ నాకుఁ గలదా మదిలో నణుమంత వంతయున్?. 52

క. పోలించి చూడ నఖిలో, త్తాలం బగు నాకనామదైవతలక్ష్మీ
లీలాసౌధము నిలిపిన, మూలస్తంభములు గారె? ముద్దియలారా!. 53

గీ. అద్రిపక్షాభిహతిమాత్ర కళని గాని, యహహా! ప్రతిపక్షపక్షాభిహతికి నెల్ల
సంతతము మాకు నమ్మినసాధనంబు, చలితభవదీయవీక్షణాంచలము గాదె?. 54

ఉ. ఆరసిచూడ వేదములయట్లు మనంబునఁ దోఁచి యున్నశృం
గారరసాధిదేవతలఁ గంజవిలోచనలార! మిమ్ముఁ బెం
పార సృజించెఁ గాక తనయంతన యేరి గణింప నెట్టు లం
భోరుహసూతి మీభువనమోహనరూపవిలాససంపదల్?. 55

ఉ. గట్టిగ నెట్టిచోట ధృతికంకటముల్ విదళింప నేర్చు మీ
యట్టియమోఘసాధనములందుటఁ గాక జగత్త్రయీజయం
బెట్టు ఘటించు మన్మథున? కింతయు నిక్కువ మిట్లు గానిచోఁ
బట్టినఁ గందుపువ్వు లాకబాణములే యలశంబరారికిన్. 56

ఆ. ఇట్టిమిముగుఱించి హీనకార్యం బైన, మాకుఁ బ్రీతియ మనుచు మగువలార!
భయ మొనర్చెఁ గానఁ బసిచెద నొక్క కా, ర్యమున కరుగవలయు నదియు వినుఁడు.

వ. మహీమండలంబున నయోధ్యాప్రాంతంబునం దమసాసరయూమధ్యంబున మాంధాతృమహీవరాగ్రణి యుగ్రతపం బొనరించుచు నున్నవాఁడు. అతనినిమ్మహ నంతరాయంబు ఘటియించి రండు పొం డని సంభావించి గంధర్వులం గాపుగాఁ జన నియమించి వీడ్కొలిపిన. 58

గీ. ప్రమదమునఁ బొంగి పాణిపద్మములు మొగిచి, యెగుబెంచుసుపర్వపర్వేందుముఖుల
విభునికంటె నపూర్వభూవిహరణేచ్ఛ, లపుడు పురికొల్పె విజయప్రయాణమునకు 59

క. సురరమణీజనవిద్యు, త్స్ఫురణావిర్భావమునకు సూచక మగుచున్
మొరసెం దత్ప్రస్థానిక, మురజధ్వనిగర్జ లఖిలమోహనభంగిన్. 60

గీ. స్తనితగతశంఖమర్దళధ్వానమునకు, నుబ్బి పురివిచ్చి యాడుమయూరశిశువ్ర
కడపు దిగకుండి యానవిఘ్నము ఘటించెఁ, బయనమైవచ్చునొకమరుత్పద్మముఖికి. 61

ఉ. వల్లభుహస్త మూఁది సురవారవిలాసిని యొర్తు వచ్చి శో
భిల్లువిమాన మెక్కి మణిభిత్తిపయిం దననీడ దోఁచుటం
బల్లవధూర్తు మున్నుగ సపత్ని నయించితె యంచుఁ గిన్పునం
బల్లవితాక్షి యై దిగియె భావమునం బరితాప మెక్కఁగన్. 62

క. కొలికిఁ దగుల్పమి నొక్కతె, మొలనూలు పదాబ్జములకు మొరయుచు జాఱెన్
ఫలియింపదు పయనం బిది, వల దనుచుం గాళ్లఁ బెనఁగువైఖరి దోఁపన్. 63

క. ఉర్వీస్థలిపై వేడ్క న, పూర్వవిహారములు సలుపఁ బోయెడుతమి లోఁ
బర్వగ శకునము దలఁపక, గర్వంబున వెడలి రమరకాంతాజనముల్. 64

గీ. ఆజ్జభవుపట్టి కంతరాయంబు గొలుప, వెడలి రచ్చర లవ్వేళ వేల్పుప్రోలు
ఘనతదీయతపస్సమాకర్షణమున, నైంద్రవిభవాధిదేవత లరుగుమాడ్కి. 65

గీ. వాసవునిపీటివారవిలాసవతులు, తీవ్రభానునిఁ గదియ నేతెంచి రంత
నతనిఁ జొరఁగోరి యమవసయందు దాఁకఁ, గ్రమ్మిచను దెంచుబహుచంద్రకళలువోలె.

క. సరికడచి వచ్చునపుడ, చ్చరపిండు వెలింగె మున్ను సంపూర్ణసుధా
కరమండలమును బోలెన్, ఖరకరబింబమున నేఁడు గడ గెద రనఁగన్. 67

గీ. పాసి చనుటకు నోర్వ కచ్చరలు నిలువ, వేఁడి పట్టంగ నిగిడించువిధము దోఁప
భానుకరసంచయము తద్విమానరత్న, కాంతిసంయుక్తదీర్ఘమై కాన నయ్యె. 68

సీ. బలిదాతృదానసంభవకీర్తిలేఖిక మురదైత్యభిత్పదాంబుజమధూళి
విధికమండలుపయోనిధిసుధారసధార జగదండఖండకచ్ఛత్రయష్టి
మదనభేదనశిరోమందారమాలిక సగరసంజీవనౌషధిమతల్లి
కనకాద్రిదండసంకలితకేతనశాటి హరినభోంతరహారలతిక

సీ. జంభశాసనపురమణిసాలచక్ర, మండలీకృతనిజభోగకుండలీశ
ముచ్యమానవినూత్ననిర్మోకయష్టి, యచ్చరల కంతఁ జూపట్టె నభ్రగంగ. 69

చ. కనకమయాంబుజప్రసవగంధము లానియు బిందుపంక్తిచే
ననయము దొప్పఁదోఁగియును నభ్రసరిత్పవనంబు లప్సరాం
గనలముఖాబ్జసౌరభము ఘర్మజలంబులుఁ గ్రోలెఁ గ్రొత్త తై
ఘనతరలాభముం గలుగఁ గైకొనరే ధర నెంతతృప్తులున్?. 70

తే. కూడి జలదేవతలు మమ్ముఁ గూడవచ్చి, రెంతచక్కనివా రంచు నెపుడు వెఱఁగు
దనుక మిన్నేటఁ దమనీడఁ దార చూచి, ముచ్చటలఁ బొంది రప్సరోముగ్ధ లపుడు.

చ. త్రిదశతరంగిణిం గడచి తీవ్రతమై దిగి వచ్చి దేవతా
సుదతులయూర్పుఁదావిచవిచొఁకున వెంటన వచ్చెఁ దేంట్లు త
ద్వదనసనాభివర్గము నవశ్యతఁ బంపఁగఁ బంపు వూని య
న్నదికమలాధిదేవతల నచ్చిననెయ్యురు వచ్చిరో యనన్. 72

ఉ. వచ్చువిమానపంక్తులజవంబున జల్లున మున్ను పాయ గా
వచ్చినవారివాహములు వెండియు వెంటన రాఁ దొణంగె న
య్యచ్చరపిండుఁ జూచి తమ రప్పను వాయుట నాత్మకీయవి
ద్యుచ్ఛయశంకమై తగిలి తోడనె కుయ్యిడుమాడ్కి మ్రోయుచున్. 73

ఉ. మందసమీరణక్రియల మార్గపరిశ్రమశాంతిగాఁ బయో
బిందువిముక్తి నింపుమదిఁ జెంపుచు నీడలు సేయఁ దోయభృ
ద్బృందమునందు మెల్లనిగతిం జనఁగా నియమించి రప్డు సం
క్రందనవారకామినులు కామగమైనవిమానసంఘమున్. 74

చ. పొదిగొనుమాడ్కల న్మెఱచి పోనిమెఱుంగులు గా నిగుడ్చుచుం
జెదరనిభూషణప్రభల జిష్ణుధనుశ్శతకోటిఁ బన్నుచుం
త్రిదశపురీవిలాసినులు దెల్లమిగా జనియింపఁ జేసి రం
బుదముల కెల్ల నట్లొకయపూర్వమనోజ్ఞవిలాససంపదల్. 75

సీ. అద్రిశృంగము లనుశంక నధిగమింపఁ, గోరియునుబోలె బలుమాఱు వారిధరము
లాత్మపవనంబుచేత నయ్యచ్చరసతుల, పయ్యెదలు దూల్చి కుచములు బయలుపఱిచె.

చ. తపమునకుం గుశాసనము దానపువిత్తు ఫలించుపాదు ని
క్కపుసుఖసిద్ధి గోరి వెదకం దగునాకర మజ్జలాదివి
ష్టపముల కెల్ల సంబళె మొసంగెడుపాలెము మర్త్య మంత వే
లుపువెలమచ్చెకంట్లకును లోచనగోచర మయ్యె దవ్వులన్. 77

వ. తదనంతరంబ. 78

సీ. సంభవించె నపూర్వషట్పదీగీతులు లలితమంజీరఝుళంఝుళములు
ప్రాపించె నభినవపరభృతారవములు కాకలీవ్యాహారకలకలములు
బుగులుకొనె నవీనపుష్పసౌరభములు గుంభితాస్యామోదఘుమఘుమములు
కలిగెఁ దద్వనికి నుజ్జ్వలపల్లవద్యుతుల్ శయకుశేశయవికాసచకచకలు
గీ. భూవరాన్వయతిలకతపోనివాస, మగుట నొదవినభాగ్యోదయమునఁ బోలె
నపుడు సరయూనదీతీరవిపినమునకు, నమరపురవారలలనాసమాగమమున. 79

వ. ఇట్లు తపోవనప్రాంతంబున విడిది గా విడిసి. 80

మాంధాతృతపోవనంబున రంభాదులు శృంగారక్రీడ లొనర్చుట.

మ. కర మాశ్చర్యము గాఁగ నచ్చరలు శృంగారోజ్జ్వలాకారు లై
సరసక్రీడలఁ జొచ్చి రాన్నృపతపస్స్థాన ముచ్చెరట
చ్చరణాంభోరుహనూపురధ్వనుల నాశ్చర్యానుమోదంబు లై
హరిణీసంఘము దర్భగర్భితముఖవ్యావృత్తి నాలింపఁగన్. 81

సీ. పరిమళం బంటక పరువంపుమొగ్గల కెలయించుతనుగాలిపొలపమునకుఁ
దమలోన జాతివైరము డించి దూర్వముల్ మెట్టనిమృగజాతిమెలఁకువలకుఁ
బక్వసార్వర్తుకఫలపుష్పములు గల్గు తరువులనీడలు దరలమికిని
బగలు రే మొగడనితొగలఁ దమ్ములఁ గ్రాలు కొలఁకులు గడ లెత్తి కలఁగమికిని
గీ. వెఱఁగు దనుకంగ నిజతపోవిభవ మాత్మ, మెచ్చి పొగడుచుఁ జనుదెంచునచ్చరలకుఁ
జిత్తవీథుల జనియింపఁ జేసి శంక, నపుడు గనుపట్టె యువనాశ్వనృపతిపట్టి. 82

ఉ. చెంతల నంతరాయ మనుచీఁకటి పైకొననీక తేజ మా
క్రాంతదిగంత మై వెలయ గాడుపు సోఁకనిదీపమట్ల వి
శ్రాంతసమాధిసంగతి నచంచలుఁ డైనతపస్వియందుఁ ద
త్కాంతలయత్నముల్ విఫలకార్యము లై విలసించె నయ్యెడన్. 83

చ. ఒకయుడు గెత్తి జంగ యిడ నూరురుచుల్ తలచూపఁ దీవ యం
దుకొన నిగుడ్చుట న్వికచదోర్గతమూలము చూడ్కి చూఱగా
నకనక కౌను సాఁగి నతనాభి బయల్పడ నీవి జాఱ మీఁ
దికి మొగ మెత్తి యొక్కసుదతీమణి చేరుఁ గోసెఁ గ్రొవ్విరుల్. 84

చ. పదములకెంపునన్ బయలు పల్లవితంబుగ రాకపోకలన్
వదనములీవఁ జందురునివైఖరి చూపఁగ దూఁగఁదూఁగఁ బ
య్యెద పలుమాఱు గాలి నెగయం జనుగుబ్బలు తొంగిచూడఁగాఁ
ద్రిదశవధూటి యొకతె తీవల నుయ్యల లూఁగె వేడుకన్. 85

చ. కొలఁదిగ నీడ్చి యూడ్చి కొనగోళ్ళ మెఱుంగు దుఱంగలింపఁ గా
వలపల దాపల న్నిగిడి వాలికచూపులు తీఁగె సాఁగ గు
బ్బలయిరుగ్రేవల న్నఖరపంక్తి బయల్పడఁ జేతు లార్చుచున్
వెలఁది యొకర్తె కట్టెదుర వేనలి చిక్కెడలించె సోలుచున్. 86

ఉ. పట్టినహస్తకాంతి మును పల్లవితం బగువీణె పాటచేఁ
బుట్టుచిగుళ్ల రెట్టి యగుపొల్పు వహింప మొగంబు తాపికిం
జుట్టినతేంట్లకున్ శ్రుతులు చూప సుధారసధార పాఁకం
బట్టి మృదుస్వరం బెసఁగఁ బాడె నొకర్తు మనోజ్ఞభంగులన్. 87

క. ఈరీతి వివిధమధురా, కారంబులఁ దమవిలాసగరిమలు నెఱపన్
మేరుగిరిలీల మలయస, మీరణగతులకునుబోలె మెదలక యున్నన్. 88

సీ. కుసుమపల్లవభాసికుంజపుంజంబులు రత్నచిత్రితమందిరంబు లయ్యె
నుత్తాలదరణీరుహోత్కరస్థలములు నవమణిస్తంభమండపము లయ్యెఁ
బావనస్నానార్థబహుపల్వలంబులు కృతకకేళీసరోవితతు లయ్యె
విహరమాణానేకవిధశకుంతంబులు తరుణపారావతద్వయము లయ్యెఁ
గీ. దీవ్రనియమానుకూలప్రదేశ మైన, యర్కకులమాళి నివసించునాశ్రమంబు
హారిరతిఖేలనోచితహర్మ్య మయ్యె, మఘవదిందీవరాక్షులమాయవలన. 89

వ. అనంతరంబ సమయసముచితసన్మార్గధూపలేపస్రగ్బలిప్రకరవర్ణనోపశోభితం బై తపస్విరంగంబు విలాసినీలాస్యరంగం బగుచు లోకవిలోచనోత్సవంబు నాపాదింప ననురూపరూపానవద్యవాద్యధ్వనులతోడ నవినూత్నవిచిత్రయవనికాభోగంబు నభోభాగంబు నలంకరించె. నృత్తవిద్యాచాతుర్యధుర్యం డగునాచార్యుండు కట్టెదుర మధురగంభీరస్ఫుటాక్షరంబు గాఁ బుష్పాంజలిక్షేపణంబుతోఁ బ్రస్తుతోచితదండలాస్యప్రస్తావంబు చూపి యవనికాపనయపూర్వకంబుగా షోడశాష్టచతుర్ద్వయద్వయైకక్రమసంఖ్యాకంబు లగుమృదంగకాహళకాంస్యతాళహుడుక్కాకరడావాద్యవిశేషంబులయందు నేకైకమేళాపరవాదనోపరిపరిస్ఫురితంబుల గుఱిగవణిలాగుమోడిబంధవతికుండల్యాదివాదనభేదంబుల వివిధమధురగంభీరఘోషంబు లఖిలచేతనశ్రవణేంద్రియమోహకంబు లయ్యె. ఉపరతము రజకరడాహుడుక్కాదినాదంబులు నతిచతురవాంశికోపదీయమానతానోపగీయమానవీణాతిపేశలకలక్వాణప్రాణాయమానంబులం బ్రోజ్జ్వలాలప్తిపూర్వకంబులు నై కాక్వాదిదోషరహితకలకంఠీకంఠగీయమానగేయంబు లనుపమేయంబు లై నిఖిలచేతనాచేతనస్రావకంబు లయ్యె. మలయపవనచపలశిలీముఖముఖరస్థలనళినీకులవిలాసాపహాసకంబు లయి యనురూపాధికనూపురఝుళంఝుళశింజితమంజులంబులు గావించి విచిత్రరతిప్రవృత్తంబు లగునేప

ఖ్యాంతరితపాత్రంబులఁ గించిల్లక్ష్యమాణపదపల్లవాంచలంబులు దిదృక్షుజనహృదయో
న్మాదకంబు లయ్యె. గవుసెన దివిసీమం గనుపట్టు విచిత్ర చిత్రరూపంబులరూపంబున
యవనికాభోగంబు నపనయింపనిశ్శబ్దభూషణంబును నిర్వ్యాకృతినియతసకలాంగకంబు
నగునిజనైశ్చల్యంబు నిర్భరం బై దైవాజ్ఞ పారవశ్యచ్ఛలంబున పశ్యజ్జనంబులపయిం
బడం బిరఁగొను ప్రవాళదండికాద్వయీమండితపుష్పాంజలివిలసిత లగున ర్తకీపరంపర
లఖిలచేతనచేతోవలోకనగ్రాహంబు లై యావిర్భవించె. ద్రష్టృజనకౌతుకావేశోద
యసమర్పితకర్పూరధూపోపమాన పునరకల్పితాతిసూక్ష్మయవనికావ్యపాయంబున
లఘుమేఘావృతి దొలంగి మెఱుం గెక్కు శారదనక్షత్రంబులచందంబున నిర్నిమేష
నిరీక్షణపాత్రంబు లై పాత్రంబులనురూప నేపథ్యస్ఫురితంబులు సమపాదస్థానకస్థి
తంబులుం గీతానుగుణాకంపితశిరస్కంబులు నగుచు విలాసగతిం బుష్పాంజలిక్షేపణంబొన
రించి నిఖిలలోకవిలోకనోపాస్యంబు లైనదండలాస్యంబులకు నుపక్రమించి రప్పుడు
శిరోవక్షఃకరపార్శ్వకటిపదాభిధానంబుల నేత్రభ్రూనాసాహనుకపోలాధరనామ
ధేయంబులం గ్రీవాబాహుతుండోరుజానుజంఘానామంబులం గల్గునంగోపాంగప్ర
త్యంగంబుల తౌళలయానుకరణవిశిష్టచేష్టావిశేషంబులయందుఁ బ్రత్యేకంబ యథో
క్తంబులగు త్రయోదశవిధశిరఃప్రయోగంబులు పంచప్రకారవక్షోవిలసనంబులు చతు
ష్షష్టిభేదప్రశస్తహస్తాభినయంబులు నంగుళిక్రమవర్తనోపచితచతుర్విధహస్తాభినయాం
తరంబులుం బంచపార్శ్వవిభ్రమంబులుం బంచవిధకటీనటనంబులు నవసంఖ్యాకరచ
రణవిన్యాసంబులు జతుర్భంగికచరణవిన్యాసాంతరంబులునుం బంచప్రకారవక్షోవిలస
నంబులును షట్త్రింశద్దృష్టివిశేషంబులు నుపాంగభేదోక్తచతుర్విధముఖరాగయోగం
బులు నష్టధాబహుస్ఫురణంబులుఁ బంచప్రకారోరుసంచలనంబులును సప్తవిధజాను
విలాసంబులును బంచవిధజంఘాప్రవర్తనంబులును వెండియు దండలాసకాంగోక్తకం
బులగు త్రింశత్స్థానకంబులు త్రింశచ్చారిభేదంబులు భ్రమరిసప్తకంబునుం గరణవింశ
తియు నంగహారదశకంబును మఱియు ముఖరసముఖసౌష్ఠవలలితభావకౌతుక్యనుమాన
ప్రమాణఝుంకారవాసురేఖతాంగానంగడాలఢిల్లాయీనవణికిత్తుతరహారోల్లాసవేవత
ననిలయపయపాటనుసంధిస్థాపనచొక్కనామంబులం గలుగులాస్యాంగచతుర్వింశతివి
శేషంబులు నాదిగాఁ గలుగునసంఖ్యేయాభినవాభినయంబులు యథాక్షణంబులు
యథాక్రమములు యథారసంబులుం గా నృత్యప్రవర్తనంబున నభినయించుచుఁ
బాత్రగుణవ్యక్తిప్రయుక్తంబులు శిల్పవైచిత్రీసమాలోచనసూచకంబులుం బరస్పర
సామ్యలక్ష్మీప్రదర్శకంబులు బహుపాత్రోపయోగప్రయోజనంబులుం గ్రియామాత్స
ర్యమాధురీధురీణంబులును సభ్యనేత్రచమత్కారకారకంబులు నైసమవిషమభేదద్విధా
కారంబు లగువివిధవిచిత్రబంధప్రచారంబుల విలసింపం జొచ్చి రందునూర్వశియుం
బూర్వచిత్తియుం మేనకయుసహాజన్యయుం బ్రమ్లోచయునను మ్లోచయుఁ బుంజికస్థ

లయు గృతస్థలయు విశ్వాచియు ఘృతాచియు మనోరమయు రంభయుఁ దిలోత్తమయుఁ జంద్రరేఖయుం బంచచూడయు మిశ్రితయు మిశ్రకేశయు మొదలుగాఁ గలిగినచతుర్దశవంశావతీర్ణంబులు షోడశకోటిసంఖ్యాకంబులు తుల్యరూపవయోవిభ్రమంబులై చరింపఁ బ్రపంచమనోవంచకంబు లగుదివ్యాప్సరోజనంబులు శంబరారికిం దోడుచూపుచుఁ దదీయమూలబలంబు చందంబునం బర్జన్యునకుఁ దోడుచూపుశంపాపరంపరలవిధంబున వసంతునకు నెన్నిక యిచ్చుపుష్పలతికలవిలసనంబునం గ్రమంబున జతురష్టషోడశద్వాత్రింశచ్చతుష్షష్ట్యాద్యుత్తరోత్తరగణనావృద్ధివిశేషంబులం బక్తిబంధబంధురగతి నద్భుతాద్భుతంబుగా నావిర్భవించుచు దండయుగ్మంబుల నంజలిపుటంబులు ఘటియించుచుఁ బరస్పరసాముఖ్యంబునం బొలుచుచు నితరేతరస్థితస్థలవినిమయంబు చూపుచు నిరంతరనూపురఝుళంఝుళశింజితమంజులంబుగా సవ్యాపసవ్యపార్శ్వంబులం గ్రమప్రసృతపార్ష్ణిప్రచారంబులు గొలుపుచు వాద్యతాళయతిమానంబు లాకర్ణించుచుఁ దదనుగతంబుగా నర్తనౌత్సుక్యజచిత్తవికారానుకారం బగుశరీరపారవశ్యంబు నెఱపుచు నాకులవర్తనంబులం బ్రవర్తించుచు మండలప్రచారంబులసంచరించుచువాద్యానుకృతంబులుగా దండతాళంబు లిచ్చుచు నాభిముఖ్యపరావృత్తముఖంబుల దండతాడనంబులు గావించుచు వాద్యతాళానుకూలంబుగా నితరేతరదండానువిద్ధస్థానకంబులు సంఘటించుచు హస్తచలనవలనవర్తకీవర్తనంబులనర్తించుచు లయత్రయసమన్వితంబుగా వివిధబంధబంధురప్రచారంబుల విహరించుచుం గేవలయతిమానంబున నృత్తబంధప్రవర్తనంబుల విలసించుచు నృత్తప్రయోగబంధప్రయోగంబులు రెంటియందు నాదిమధ్యనిర్వాహంబులం గ్రమంబున మృదుమధ్యద్రుతగతిభ్రమరీవిశేషంబులం బరిభ్రమించుచుఁ బ్రతిగతిసమాపనంబున నతికోమలంబుగా స్థానకోపక్రమంబు నెఱపుచు నుపక్రాంతభావంబుల రసోత్తరంబుగాఁ గళాసించుచుఁ బ్రవృత్తైకమార్గంబు నందందయమందరసోదయవశంబున నూత్ననూత్నంబుగా ననుక్తవిచిత్రాంతరమార్గాంతరంబులం బ్రపంచించుచు బుజుచతుష్కచక్రాకారగతిత్రయీప్రారబ్ధంబులు పరస్పరవ్యతిలంఘనమార్గరూపంబులునై సారిచంద్రకళాబంధుసారమురడిహంసలీలారథాంగాభరణనారాయణవల్లభ చతుర్ముఖరంగలక్ష్మీరంగమనోహరాదిశవిధమధురానవధికబంధప్రచారంబులనటియింపఁజొచ్చిరి. ఇవ్విధంబున సౌందర్యంబులకు సాఫల్యంబును దారుణ్యంబులకుఁ గృతార్థతయు లావణ్యంబులకు నుత్తేజనంబును విభ్రమంబులకు నుపాదానంబును నేపథ్యంబులకు విషయంబును నైన నర్తకీవిలోకనజనితం బైనశృంగారంబునుం దదీయవివిధాపూర్వనృత్తబంధవిషయం బైనయాశ్చర్యంబును దదన్యలాసికాంతవిషయం బైనహాస్యంబును దదితరవిషయం బైనబీభత్సంబును దదీయపయోధరభరభుగ్నావలగ్నశంకితభంగీవిషయం బైనభయానకంబును రసాతిరేకసద్యస్సమీహిత

తత్పరిరంభ్యదౌర్లభ్యవిషయం బైనకరుణయుఁ దదవలోకనవిరోధినిరసనవిషయంబు
లైనవీరశాస్త్రంబులును ఉపప్రష్టలయందుఁ బరిస్పష్టంబులు గావించురాసక్రీడావిశే
షం బైన యాదండికావృత్తంబు యతిమానమానితం బగుట సుకవికవితయుంబోలె,
భ్రమరీవిహారమనోహరం బగుట వసంతాగమంబునుం బోలె, ప్రకటితకరణపాటవం
బగుట యౌవనోదయంబునుంబోలె, బహువిధబంధబంధురం బగుట నిధువనక్రీడ
యుం బోలె, నిశ్చలీకృతనభశ్చరవిమానంబును నిరుక్తదూర్వాచర్వణమృగసంతానం
బును పల్లవితవస్థాణుకులంబునుం బరిస్రావితపరిసరనగోపలంబునుం గా విశ్వసమ్మో
హనం బగుచుఁ బ్రవర్తింపం గొంతకాలంబున. 90

ఉ. యోగసమాధి చాలి నృపయోగికులాగ్రణి యంత దివ్యకాం
తాగమనప్రయోజనము నాత్మ నెఱింగి బలారికల్పితో
ద్యోగముఁ గూర్చి న వ్వాలయ నొయ్యన శాంతిసుధానిధాన మై
తీఁగలు వాఱుపార్శ్వగతదృష్టిఁ దగం గలయంగఁ జూచినన్. 91

మాంధాతకు నప్సరసలు శిష్య లగుట.

సీ. రంభ కారంభసంరంభంబు గడివోయె నూర్వశిగర్వంబు ఖర్వ మయ్యె
మేనక తలఁపులోఁ బూనిక దిగఁ ద్రోచెఁ దలఁగఁ దిలోత్తమ తత్తఱంబు
నీచ మై తోఁచె ఘృతాచి యాచరణంబు ఘోష మ్ముడఁగె మంజుఘోషపలుకు
ప్రమ్లోచనకుఁ బర్వెఁ బ్రమ్లానభావంబు తమియేది కదలకుఁ దారెఁ దాన
గీ. కదుపుఁ బాసినహరిణియై కలఁగె హరిణి, మఱియుఁ దక్కిన వేల్పుఁ బ్రోమ్మైలుఁగుఁబోండ్లు
కనదహంకారములకు ధిక్కారమైన, నృపతపోధనుచూడ్కి పై నిగుడునపుడు. 92

క. ఆటలపు డెల్లవారికి, నాటలపట్టయినయప్సరోంగనలయెడం
బాటలు నప్పుడు పరువుం, బాటలు నై పోయె నృపతిభాస్కరునెదుటన్. 93

వ. మఱియు నయ్యచ్చరలు మచ్చరంబులకచ్చు వదలి పంతంబులపొంతువులు గూడక
భావంబులచేవ లుడిగి చక్కఁదనంబులయుక్కు దక్కి చూపులయే పెడలి నవ్వుల
క్రొవ్వు లఱి మాయలచాయ లుడిగి పరుసంబులు సోఁకినలోహంబులు సువర్ణభావం
బు భజియించినచందంబునం దపఃప్రభావసంపన్నుఁ డగునన్నరేంద్రచంద్రునిదృష్టి
పాతంబున నత్యాశ్చర్యంబుగాఁ జిత్తంబులు విషయనివృత్తంబులు వైరాగ్యతప్తంబు
లు నపవర్గమార్గాయత్తంబులు నై యతం డనిపినం జనక తదీయపరిచర్యాతాత్పర్య
పర్యాయంబున. 94

సీ. విటకచాకృష్టికి విసువు నొక్కలతాంగి వేలిమికట్టియల్ విఱిచి తెచ్చు
నధిపుమై ముద్రింప నలయు వేఱొకరామ సుదగోళ్ళఁ గుసుమముల్ చిదిమి తెచ్చుఁ
బలియున్నయెడ కేగ బడలుబాలిక యోర్తు పరవనంబుల కేఁగి పండ్లు దెచ్చు
నెయ్యురు పన్నీట నింప లావఱునొక్క నెలఁత తీవల కెల్ల నీరు నించు

ననుపుఁ బల్లవులకు సర్వోపచారముల్ సేయ సేద నూఁదుచిగురుఁబోండ్లు
చిత్ర మైనతపసిశిష్యు లై పరిచర్య, చూపు చుండి రాత్మశుద్ధి గలిగి. 95

క. చిరకాల మిట్లు వారిం, బరిచర్యలు గొని తపస్వి పర్వినకృపమై
మరలం బనిచిన నంతయుఁ, బురందరుం డెఱిఁగి యాత్మఁ బొడమినభీతిన్. 96

{ ఇంద్రుఁడు మాంధాతపై మేఘముల నంప బృహస్పతితో నాలోచించుట. }

గీ. దిగధిపాలుర నెల్లఁ దోడ్తేరఁ బనిచి, వారు దాను రహస్యవిచారపరత
నుండి వెఱతోడి భయమున నుదిలకొనుచుఁ, బలికె గీష్పతిఁ జూచి యాబలవిభేది.

చ. నరసురదైత్యజాతిజు లొనర్పరె మున్ను దపంబు ధాత్రిపై?
మరునకు లోను గానిధృతిమంతుఁడు గల్గినఁ గల్గుఁ గాక! శం
బరరిపుబంటుగాఁ గొనుతపస్వియుఁ గల్గునె? చూచునంత న
చ్చర లఁట శిష్యు లైరి పెఱసంయమియుం గలఁడే యి టెన్నఁగన్. 98

ఉ. ఖండసుధాకరాలికలు గాఢవిరక్తిఁ దపస్విశిష్యు లై
యుండిరి పూఁపు దప్పటకు నుల్లము రోసి రతీశుఁ డిక్షుకో
దండముఁ బుష్పబాణములదండముఁ బాఱఁగ వైచి చేతులం
దండమునుం గమండలువుఁ దాలిచి మస్కరి గాక యుండునే? 99

గీ. కార్య మెయ్యది మనకు నక్కడిఁ దితపసి, కంతరాయంబు పుట్టెడునంత గాఁగ
వర్ష మొదవింపఁ బుష్కలావర్తకములఁ, బంపుడమె? యన్న విని నవ్వి పలికె గురుఁడు.

బృహస్పతి యింద్రునకు మాంధాత శిష్యుఁడు గాఁ డని చెప్పుట.

ఉ. కా దసురేశ! కార్య మది కన్గొన బ్రహ్మకు నైన మన్మథో
న్మాదము గొల్పునచ్చరలమానస మింతటిలో విరక్తికిం
బాదుగఁ జూడ నేర్చినతపస్విశిఖామణి మింటఁ బన్నినం
భోదకులోదయంబు నలవోకయ నుప్పన బాఱ నూఁదఁడే. 101

ఉ. అద్రులు మీఁదఁ బడ్డ భర మాటఁ దలంపరు శూలహస్తు లై
భద్ర యదల్చి పైకొనిన భ్రాంతి సహింపరు మేర దప్పి సా
ముద్రతరంగముల్ దిశలు ముంచినఁ జింతిల రన్న వారిదో
పద్రవవృత్తికిం గలఁగఁ బాఱుదురే హరిభక్తినిశ్చలుల్?. 102

సీ. దూషింప నొల్లరు దుష్టాత్మకుల నైనఁ బ్రతి సేయ నొల్లరు పగతు కైన
నభిలషింపఁగ నొల్ల రాత్మదేహం బైన వగవంగ నొల్లరు వాగిలి యైనఁ
బట్టంగ నొల్లరు ప్రాణసంకట మైన నాడించుకొన నొల్ల రలసి యైన
వాదింప నొల్లరు వశ మైనపని కైన మఱుపెట్ట నొల్లరు మర్మ మైన

హరిపరాయణు లైనమహాత్మజనులు, గాన హరిభక్తినిశ్చలుం డైనయతని
వలనఁ గలుగదు భయ మనువార్త యైన, మనకశా దెల్లచో జీవమాత్రమునకు 102

వ. అదియునుం గాక. 103

సీ. ఎవ్వనిమహిమాబ్ధిశీకశీకరరేణు పరమాణువులు పరబ్రహ్మముఖ్యు
లెవ్వనియలవోక కిచ్ఛలోఁదలఁపు లీ విశ్వజన్మస్థితివిలయవిధము
లెవ్వనికృత్యంబు లిష్టశిష్టావనా నుగ్రహదుష్టనిగ్రహమ్ము
లెవ్వనినామంబు లెట్టివారల కేనిఁ జిరభవబంధవిచ్ఛేదనంబు

గీ. లమ్మహామహుఁ డాదినారాయణుండు, దన కొనర్చినతప్పని దా సహించుఁ
గాని తనభక్తజనులకుఁ గ్రొర్య మెపుడు, దలచుటయుం నోర్వఁ డితని నిశ్చితంబుగాదె!

ఉ. కావున నాగ్రహం బుడిగి కంజవిలోచనుఁ గృష్ణుఁ గానఁ గాఁ
బోవుట కార్య మవ్విభుఁడు పూర్ణకృపామతి మిమ్ము నందఱం
బ్రోవఁగ నత్తపోనియతి పూనిక మాన్పఁగ శక్తుఁ డన్నన
ద్దేవకులాధిపప్రముఖదిక్పతు లందఱు భీతచిత్తు లై. 105

వ. అట్లుండియు సదుపాయంబు గా నైకమత్యంబు నంగీకరించి యందఱు నప్పుడె కదలి
యుదగ్దిశాభిముఖు లై చని చని. 106

ఇంద్రుఁడు బృహస్పతియనుజ్ఞచే వైకుంఠమున కేగుట.

మహాస్రగ్ధర. కని రంతర్మగ్నభూభృత్కబళనచటులగ్రాహసంచారఘాటీ
జనితస్పర్ధాళువీచీసముదయలహరీసంభ్రమద్భోగివ్రాతా
రనిరంతోత్పాతితక్షీరవితతఘనధారాసహస్రస్వభావా
ఖనదీస్వైరోపగూహోద్గతసుఖసుముఖాకారలబ్ధిం బయోబ్ధిన్. 107

క. కని యప్పయఃపయోనిధి, యనుభావంబునకు నద్భుతాహ్లాదమునన్
మునిఁగినమనములతోఁ గను, కనియుఁగఁ గనుఁగొనుచు మాశికంచము లోలయున్.

తే. నిర్మల మగు మహాత్ముల నెమ్మనముల, యోగబలమున వెదకోఁచుచుం గాదు
యున్నవాఁ డిందుఁ గాపురం బన్న నీప, యోంబునిధినిర్మలత యొప్ప నలరి యగునె!

చ. ఉదరగతాఖిలుం డగుమహోత్పలనాభుఁడు లో వసించుచోఁ
బొదలుపయఃప్రపూరములఁ బొడ్మెడుతత్పరివాహరేఖ లై
యొదవి యజాండభాండబహిరూర్ధ్వముల న్నటనంబు చూపుకే
యుదధికులాధినాథుమధురోజ్జ్వలసాంద్రయశోవిలాసముల్. 110

తే. బ్రహ్మరుద్రాదివివిధరూపములచేతఁ, బరమపురుషుండు బోలె నివ్వాఁకి నది
మధుఘృతోదధిలవణాదినుయత్రఁదాన, పెక్కుమూర్తుల నిలిచెనుగొ కోకుఁడవమ్ము.

చ. కరుణయ కాక నన్ను నరికట్టఁగ నీ వొకలక్ష్య మెట్లు? రం
బర మఖిలంబు మ్రింగి యుడుపఙ్క్తులఁ గ్రాసెదఁ జూడు మన్నయ
ప్పురుసున నిప్పయోంబునిధి పల్మఱుఁ జెల్లెలికట్టమీఁదఁ బె
ల్లరుదుగఁ బ్రోవుకొల్పెడుమహామలశోపమమౌక్తికావలిన్. 112

చ. వెడఁదలు గాఁగవించుచుఁ బ్రవేశతటంబుల నొగ్గి క్రోలి నో
ళ్లడవఁగ వీఁపుచిప్ప లెగయం బడి పింజలు వాఱ మింటిపై
వెడలునదీప్రవాహములవెంటనె వెల్వడఁ గాంచు నిమ్మహా
జడనిధిలోనిశాబకఝషంబులు మ్రింగినగర్భశైలముల్. 113

ఉ. హేల దలిర్ప మి న్నొరపి హెచ్చుముహుర్లహరీవిజృంభణా
ఖేలతఁ జూచి ముంచు నని బెగ్గిలి వెల్వడి పోవుబాడబ
జ్వాలల కిప్పయోంబుధి యొసంగుకృపాభయహ స్తపఙ్క్తులం
బోలెడుఁ దీరవిద్రుమసమూహశిరఃపతదూర్మిమాలికల్. 114

చ. ఎడపక యిచ్చుదాతలకు నివ్వలఁ గల్గుచు నుండు నిక్క మి
క్కడలిపయఃప్రపూరము లగణ్యము లైనఘనాఘనంబు లె
ప్పుడుఁ దనియంగఁ గ్రోలికొని పోయి నిరంతరవృష్టి చూపుటం
బొడమినయేఱు లీయుదధిపుంగవునం దెగమించి కూడెడున్. 115

తే. విశ్వవిశ్వంభరకు హారవిలసనంబు, దోఁపఁ జేయుచు నున్నది దుగ్ధవార్ధి
యున్నవాఁ డిందు నిందీవరోజ్జ్వలుండు, నాయకస్ఫూర్తి నాదినారాయణుండు. 116

వ. అని యనేకభంగులం గొనియాడుచుం జని యప్పయఃపయోనిధానంబునకు నంతరం
గంబునుంబోని శ్వేతద్వీపంబు లోచనగోచరం బగుటయుఁ బ్రహర్షితాంతఃకరణు
లగుచుం గరకమలంబులు మొగిచి నభోవతరణం బొనరించి బహుసహస్రయోజన
విశాలరమణీయం బైనయమ్మహాద్వీపంబునం జూపట్టు వివిధవిశేషంబు లొండొరులకుం
జూపి చెప్పికొనుచుం గనువారు ముందట. 117

శ్రీవైకుంఠవర్ణనము.

మ. నముచిద్వేషిముఖామరు ల్గనిరి వందారుస్వభూనీలకం
ఠము నభ్రంకషసాలచక్రనవరత్నశ్రీకృతాశావకుం
ఠము దౌవారికరుద్ధసిద్ధమునిపూర్ణస్వాపకంఠంబు నా
త్మమనఃకల్పితనిర్భరాద్భుతభయోత్కంఠంబు వైకుంఠమున్. 118

క. కని యంతంతట వినయా, వనతశిరస్కు లయి చేర వచ్చిదిశాపా
లనజనితాహంకృతి విడి, వనజోదరపారతంత్ర్యవశగాత్ము లై. 119

సీ. చక్రభూధరకులస్వాములపెంపునఁ గనుపట్టుసాలచక్రములపొడవు
నూర్ధ్వాండఖండమునుండుకుంభము లయి రంజిల్లుబహుగోపురములమురువు

నైకటికంబుమహేంద్రలోకములోని రమ్యహర్మ్యపరంపరల బెడంగు
నింగి యింతని తెల్పి నిజకింకిణీధ్వనిఁ జాటెడుకేతనచ్ఛటలసొబగు:

గీ. పురరమాధృతిఘనసారభూష లనఁగ, నమరునుపకంఠమణితోరణముల చెలువు
జూడ్కి కగమి పుల్లములతోన చుట్టితివియ, నాననములెత్తి కనుఁగొంచు నరిగి మఱియు.

సీ. ప్రసవరసం బాని పద్మినీస్థలములఁ బ్రణవ మావర్తించుబంభరముల
మధురోపవనముల మంత్రరాజము గ్రోల్చు శారికాశుకపికశాబకములఁ
దాపత్రయంబు డిందఁగఁ జిదానందశైత్యము వెదచల్లుమందానిలముల
సాలోక్యసామీప్యసారూప్యసాయుజ్య భంగుల విలసించుభాగవతుల

గీ. సంస్తుతించుచు మెచ్చుచు సంతసిలుచుఁ, గాంచి మ్రొక్కుచు రాజమార్గమున నేగి
ఖచరకులముఖ్యు లల్లంత గాంచి రెదుట, మధుమహాసురవిధ్వంసిమందిరంబు. 121

వ. కాంచి కదియ నేతెంచి భయాద్భుతావహమస్తకవత్ష్ణలాంఛనచరణాభిరామమూ
ర్తులుం గరాళదంష్ట్రాకరాళాస్యులు వివిధాయుధహస్తులు విచిత్రభూషణాంబర
గంధమాల్యాభిశోభితులు ననుపమానజ్ఞానశక్త్యాదిగుణసంపన్నులు నప్రతిమానై
శ్వర్యధుర్యులు నయుతలక్షకోటిశతకోట్యాదివర్గంబులు నసంఖ్యాయులు నగు
విష్ణుకింకరులును, పూర్వద్వారంబునఁ జండప్రచండాదులును, దక్షిణద్వారంబున
భద్రసుభద్రాఖ్యులుం గుముదకుముదాక్షముఖ్యులును, పశ్చిమద్వారంబున జయ
విజయప్రముఖులును, ఉత్తరద్వారంబున ధాతృవిధాతృప్రభృతులును రక్షింప,
మఱియుం జతుర్భుజులును శంఖచక్రధరులును పీతాంబరపరిశోభితులును
గాలమేఘసంకాశమనోజ్ఞశరీరులును గణసహస్రపరివృతులు నగువైకుంఠవైమా
నికు లనేకులు పరితఃపరిరక్షకులునుం గా, హిరణ్యగర్భసనకాదివందనీయంబును
తదీయవాఙ్మానసాగోచరామేయప్రభావైశ్వర్యస్వభావికంబును నేకానేకపాలితా
నేకసురాసురసిద్ధయోగిపరంపరాసంకులప్రాంగణంబును నగునమ్మహామందిరంబున కం
బ్రాంజలు లగుచు నిలిచి, అవసరం బెఱింగి లోపలికి విజ్ఞాపనంబు చేసి కనిపించినపిదప
నాహూతులై పురుహూతముఖ్యులు మహోత్కృష్టంబునం బ్రవేశించి, అంత
రాంతరదివ్యావరణశతసహస్రంబులు దివ్యోద్యానశతసహస్రంబులుం గడచి కడచి,
అనంతరం బాయవంతవిశాలరమణీయం బైనయంత్రవ్యాయతనాంతరంబు దఱిసి
చని, అందుఁ గ్రీడాశైలశతసహస్రోపశోభితంబులుం గోకిలశారికామయూరకీరాది
శకుంతకులకోమలకలకూజితసమాకులంబులుం బరిలసితపవమానపాదపస్థానానాగంధ
వర్ణదివ్యప్రసవసమగ్రంబులుం గ్వచిత్క్వచిదంతస్థపుష్పరత్నాదినిర్మిత దివ్యలీలా
మండపశతసహస్రాలంకృతంబు నగుపారిజాతాదిదివ్యకల్పకారామశతసహస్రంబుల
చేతను, మణిముక్తాప్రవాళకృతసోపానపరంపరావిరాజితంబులు దివ్యామృతా

రసోదకపూరపూరితంబులు నతిరమణీయదర్శనరాజహంసాదిదివ్యాండజకులాతిమనోహరమధురస్వరవాచాలంబులు నంతస్థముక్తామయదివ్యక్రీడాస్థానోపశోభితంబులు నగుదివ్యసౌగంధికదీర్ఘికాశతసహస్రంబులచేతను మఱియునుం బ్రవిష్టజనంబులకు నిరస్తాతిశయానందైకరసానంత్యంబున సకలకరణసమున్మాదంబులు ననవరతానుభూయమానంబు లయ్యు నభూతపూర్వంబులచందంబున నవనవాశ్చర్యావహంబులు నైనారాయణదివ్యలీలాధారణంబులుం బద్మవనాలయాదివ్యలీలాసాధారణంబులునను వివిధమధురక్రీడాదేశశతసహస్రంబులచేతను పరివృతంబై, దివ్యరత్నమయంబుగు దివ్యరత్నస్తంభశతసహస్రశోభితంబును దివ్యనానారత్నకృతస్థలీవిచిత్రంబును,దివ్యాలంకారాలంకృతంబును బ్రతిప్రదేశకృతదివ్యపుష్పపర్యంకవిలసితంబును నిత్యవికచనానాప్రసవాసవవాసనాస్వాదమత్తభృంగావళీసముద్గీయమాన దివ్యగాంధర్వపూరితంబును జందనాగరుకర్పూరదివ్యపుష్పావగాహితమందానిలాసేవ్యమానంబు నగుదివ్యస్థానమండపంబునందు మధ్యప్రదేశంబున, విశ్వప్రపంచసామ్రాజ్యభారకుఁ డగువిష్వక్సేనుండును వెండియుస్వభావనిరస్తసమస్తసాంసారికస్వభావులునుభగవత్పరిచర్యైకభోగపరాయణులు నసంఖ్యేయులు నగువైనతేయాదినిత్యసిద్ధపరిజనంబులును, యథాయోగ్యంబుగం బరివేష్టించి సేవింప, గుణశీలరూపవిలాసాద్యనురూపలక్ష్మీసమేతంబుగాఁ బుష్పసంచయవిచిత్రతమహాదివ్యయోగపర్యంకంబుపై ననంతభోగిభోగాసనంబున. 122

శ్రీమన్నారాయణదివ్యమంగళవిగ్రహవర్ణనము.

సీ. ఆత్మప్రదానాహమహమికావయవంబు సౌందర్యపర్వవశంవదంబు
వశదిశాముఖగంధితారుణ్యకౌమార మఖిలలోకైకస్వయంసుఖంబు
పశ్యజ్జనేక్షణప్రవణామృతౌఘంబు నైజదోరంతరాంతఃపురంబు
సిద్ధయోగివ్రాతచేతఃప్రపశ్యంబు వందారుదోషసర్వంసహంబు
తే. కరతలోచ్చయఫలనక్రకల్పకంబు, సర్వతోముఖసౌహృదసంప్లవంబు
నగువిచిత్రమహామహం బౌపనిషద, మమరలోచనగోచరం బయ్యె నపుడు. 123
తే. ఆదిపూరుషప్రత్యవయవములందు, వితతలావణ్యమగ్నమై వెడలలేని
ఖచరతతి చూడ్కి నితరాంగకములు దూర, ప్రవణగుణములచేఁజుట్టి తిగిచికొనియె.
మ. సరసాంభోదము గాఁ దలంతురు రమాసౌదామినీరేఖచే
వరనీలాగము గాఁ దలంతురు మహావక్షస్తటీశోభచేఁ
బరమాంభోనిధి గాఁ దలంతురు చలద్బాహూర్మిసంఘంబుచేఁ
బురుహూతప్రముఖామరాధిపతు లంభోజాక్షు వీక్షించుచోన్. 125

తే. పరమసుకుమారవిగ్రహస్పర్శనమునఁ, బూరుషోత్తముదివ్యవిభూషణములు
పులకితములైన పని రుచిస్ఫూర్తివలన, విస్మయంబున మునిఁగి రచ్చెరువు సురలు. 126

ఉ. పానుపుఁబాముభోగరుచిఁ బర్వెడువెన్నెలవెల్లిచేత స
న్మానము గాంచి యంతికరమాతనుకాంతినవాతపంబుచేఁ
గానుక లంది వేల్పులకుఁ గ్రమ్మగఁ జేసె మహాద్భుతంబు నా
సూనకులాస్త్రతండ్రినునుసోయగపుంజిగిచిమ్మచీఁకటుల్. 127

తే. చిదచిదధిరాజభావైకచిహ్నమైన, కైటభారాతిరత్నకిరీటమునకు
సాహసాక్రమణక్రీడ సలుపఁ బోయి, ఖచరతతిచూడ్కి రత్నలఁ గట్టువడియె.

క. చరణవినతాస్మదాదులఁ, గరుణ విలోకించునప్పుడ కాని యావనతిం
బొరయనియది యిది పొమ్మని, సురవరు లసురారిమౌళిఁ జూచిరి వేడ్కన్. 129

క. నరమకుటరత్నకిరణ, స్ఫురణప్రతిఘట్టనమున భుగ్నాగ్రములై
మరలి తనుద్యుతులనుమతి, నెరపె సుపర్వులకు విభునిసిటలాలకముల్. 130

ఉ. అచ్చుగఁ బోరిపోరి సగమై జయ మేది రమాధిపాస్యముం
జొచ్చినచంద్రుగాఁ దలఁచి చూచిరి ఫాలము నోడి తారునుం
జొచ్చినపంకజంబు లని చూచిరి నేత్రయుగంబు భీతిమైఁ
జొచ్చినదర్పణంబు లని చూచిరి చెక్కుల దేవతావరుల్. 131

క. లోలవిలోచనసతతో, ద్వేలకృపాపూరమృదులవీచుల యని వే
ల్పేలుపుఁబ్రోడలు శేషశ, యాళునిఁగలివంకబొమలయాకృతిఁ గనుచోన్. 132

క. సురుచిరలావణ్యామృత, సర మగువక్త్రమునఁ జపలచక్షుశ్శఫర
స్ఫురణమున నొలయుతరఁగలఁ, బరిగణించిరి సురలు విభుని భ్రూవిభ్రమముల్. 133

తే. తెగువ లంఘించి తలచుట్టుఁ దిరిగినవియొ? నిక్కముగ వీను లనఘా విలోచనములు!
తెలియరా దని మతుల సందియము నొంది, రమరు లవ్విభుదీర్ఘనేత్రములు చూచి.

క. కేవలకరుణావిషయం, బివిశ్వము గాన విషయ మెయ్యది సికటీ
భావము నొందనివిష్ణు, భ్రూవల్లులు చూచి ముదముఁ బొందిరి విబుధుల్. 135

క. తిలకోర్ధ్వపుండ్రకల్పక, విలసన్నవమూలకాండవిభ్రమ మన నా
జలరుహలోచనునాసిక, బలభిత్ప్రభృతులకుఁ జూడ్కి పండువు సేసెన్. 136

క. సితదశనకుందకలిత, స్మితలతికాపల్లవంబుచెలువున నరుణ
ద్యుతిమధురమైనకమలా, పతియధరముఁ బ్రీతిఁ దేల్చెఁ బర్వస్థలముల్. 137

తే. కమలనాభకపోలరంగములయందు, మకరకుండలమణివిభావంబులనఁగ
నవవధూవరపరిణయోత్సవమునపుడు, క్రతుభుజులచూడ్కి మెచ్చుకోలులు నెరపె.

తే. కర్ణకుండలప్రతిబింబగర్భవతులు, గాన సుస్మితపాండురాయమానములు నగు
లగుట వీనికిఁ దగు నని హరికపోల, రేఖలకుఁ బ్రీతిఁ బొందిరి లేఖవరులు. 139

తే. కదిసి యంతఃప్రదేశంబు గాచి యున్న, సనకముఖ్యమహాకవిసంస్తవముల
మొదలిశ్రీకారములశంక నొదవఁ జేసె, దేవదేవునివీను లాదివ్యతతికి. 140

క. ఆకృతిసామ్యము గల దని, కాకున్నె నయించు దీని ఘననిస్వన మెం
దాకరముచిందమున కని, శ్రీకాంతుగళంబు నూహ చేసిరి ఖచరుల్. 141

క. సరసశ్రీభూనీలా, సరళభుజాగ్రహణనియతసంస్థానపుసం
స్ఫురణ మని తోఁచెఁ జూపఱ, కరు దై రేఖాత్రయంబు హరికంఠమునన్. 142

క. సురకరికటమదరేఖా, దరవరణీయద్రులతలఁ దలపించె నభ
శ్చరులకు శార్ఙ్గజ్యాకిణ, పరిచిహ్నితవిష్ణుదీర్ఘబాహార్గళముల్. 143

చ. ప్రణయకృతోపధానవిధిఁ బ్రాప్తము లై నరమాకళావతీ
మణిమయకర్ణకుండలవిమర్దనముద్ర లయత్నసిద్ధభూ
షణములు గాన నమ్రజనసంభరణంబులయందు బద్ధకం
కణములు గా నెఱింగె మురఘస్మరుబాహువులన్ సురావళుల్. 144

తే. దీర్ఘదీర్ఘంబు లసురమాధిపునిబాహు, లతలఁ దిరిగి పరిశ్రాంతిగతము లైన
వేల్పుఁబ్రోడలచూడ్కులు విశ్వవిభుని, వెడఁదనిద్దంపుటురమున విశ్రమించె.

మ. సురరక్షార్థకవాట మైనహరివక్షోవీథి రక్షోభటో
త్కరశస్త్రాస్త్రనిపాతరేఖల నలంకారంబు గా నెన్ని త
త్పరభావప్రథమానచిహ్నములు గా భావించి రీక్షాపరుల్
సిరినిం గౌస్తుభరత్నహారతులసీశ్రీవత్సచిహ్నంబులన్. 146

తే. తాఁ గృశత్వంబు నొంది సౌందర్యమునకుఁ, బూర్ణభావంబు గొల్పెడుపుండరీక
నయనుమధ్యంబు పశ్యజనంబు పొగడెఁ, బరమపదపోషకులు పేదవడియుఁదగరె?.

క. ఉదరస్థితలోకత్రయ, పదజనిపరిదృశ్యమానపార్థక్యం బై
త్రిదశాధిపదృష్టివశం, వద మయ్యె మురారిత్రివళివలనం బచటన్. 148

ఉ. మువ్వురు దేవత ల్సములు మువ్వురు నేకమ వేఱతత్వ మీ
మువ్వురకంటె మీర దను ముగ్ధుల సాత్మవికారరేఖచే
నవ్వవిధీశహేతుహరినాభిపయోజముచే నెఱింగినా
రవ్విభుదృష్ట్యధీనము తదన్యసమస్తము నాట వేలుపుల్. 149

తే. బహుమహల్లహరీవిజృంభణమువలనఁ, ద్రిజగదంతర్ధి యగురమాధిపమహాబ్ధి
మధ్యభాగంబునందు నున్మజ్జదవని, పద్మ మని తోఁచెఁ దన్నాభిపద్మ మపుడు. 150

క. తనచెలువున గెలిచి జయం, బున నొక్కొ శ్రీభూమికరభములచే సంవా
హనరూపసేవ గొనియెడు, నని విభునిమృదూరుయుగళి నరసిరి దివ్యుల్. 151

క. మధుకైటభకుటిలాసుర, రుధిరార్ద్రము లైన నాఁటిరూపము దెలిపెన్
మధుమథనుతొడలు కాంచీ, మధురారుణమణిమరీచిమహితము లగుచున్. 152

క. అభ్రశ్యామలహారికటి, విభ్రాజత్కనకశాటి వీక్షకులకు న
య్యభ్రంకషకనకనగో, దభ్రద్యుతివిభ్రమంబు దలఁపం జేసెన్. 153

క. శతమఖముఖులకు నిరలం, కృతి యయ్యును నింపు గొలిపె కృష్ణునిజంఘా
ద్వితయ మది యట్ల వృత్తో, న్నతులకు మఱి వేఱ భూషణంబులు గలవే? 154

సీ. వీనిచెల్వము వార్త విన్నభయంబున గ్రాహగర్భంబులు గరియకున్నె?
కొమరెల్ల వీనిచేఁ గోల్పడ్డకాహళు లీశులకడ మొఱ లిడక యున్నె?
యెదిరి వీనికి నిర్వహింపనికాళాంజు లారులతమ్ములకు నోడ కున్నె?
యొప్పిదంబున వీని కోడినశరధులు హృదయశల్యవ్యథ నెరియ కున్నె?
గీ. పోయగముచేత బటు వైనసొబగుచేతఁ, బోల్ప నొండొంటిఁ దమలోనఁ బోలుఁగాక
వీని కుపమాన ముండునే వేఱ? యనుచు, విభునిజంఘలఁ బొగడి రవ్విబుధవరులు.

తే. ఆదిపూరుషదివ్యనానాఖిలాంగ, పక్షపక్షిక మైనదేవతావతులచూడ్కి
చేరుగడ యైనతత్పదాంభోరుహములఁ, జెందిచరితార్థభావంబు గొంది నపుడు. 156

సీ. పరమనిత్యైకాంతభక్తసర్వస్వంబు జలజాలయాహస్తసౌఖ్యసాక్షి
ప్రాభాతికాంబుజప్రస్పర్ధమానార్థి శింజానవేదమంజీరకంబు
దీనరక్షావిధాదీక్షాకృతక్షణ మాపవర్గికనిరస్త్యైకపదము
సంతతశ్రుతిశిఖాసంమృగ్యమాణంబు శాంతసంయమిజనస్వాంతసుఖము
గీ. కరతలోచ్ఛ్రయసకలార్థికల్పకంబు, సకలచేతనమూర్ధవాస్తవ్యకంబు
వేలుపులచూడ్కి నొడిచి దక్కోలుగొనియెఁ, బరమపురుషుని శ్రీపాదపద్మయుగము.

ఆ. లీల నంగుళీప్రణాళీముఖంబులఁ, బ్రణతజనుల కమృతరసము గురియు
నదియ కాఁ దలంచి రమరులు నఖరుచి, స్ఫురితమైనవిష్ణుచరణయుగము. 158

చ. పరుసన కల్పకప్రథమపల్లవముల్ మలినంబు శోణసం
స్ఫురదరవిందరాగరుచిపుంజము సంకుచితంబు శారదాం
బురుహకులంబు దీనిగుణముల్ ప్రకటించినచోట నంచుఁ ద
చ్చరణతలద్వయంబునకు జాతమహాద్భుతు లైరి దిక్పతుల్. 159

సీ. విశ్రాణనాభ్యాసవిధికిఁ గల్పనగంబు వికసనావేశంబు విరుగఁ బద్మ
శ్రితతాపహృతి నేర్చుమతి నాతపత్రంబు, త్రిజగజ్జయక్రియ దెలుపఁ బతగ
చిత్రశౌర్యంబు నేర్చికొనంగ వజ్రంబు నవనతాలంకృతి కరిదరంబు
లతులలావణ్యసుధాబ్ధిఁ గాన ఝషంబు నైశ్వర్య మెఱుఁగింప నంకుశంబు
గీ. నాశ్రయించి యున్న నగు నిక్క మిది యని, యుల్లములఁ దలిర్పనూహ చేసి
రమరవరులు విభునియంఘ్రితలంబులఁ, జెన్నుమిగులుకుశలచిహ్నములకు. 160

చ. హరుఁడు శిరంబుపై నిడి సమాదరణంబు ఘటించినప్పుడుం
బొరసినకందు కార్శ్యమును బోదొకొ చంద్రున! కీమురారిప
చ్చరణము లాశ్రయించునఖచంద్రులు పూర్ణులు నిష్కళంకులున్
హరిపరియాశ్రయంబు గలదా యది దివ్యులు మెచ్చి రాత్మలన్. 161

వ. ఇవ్విధంబున నఖిలచేతనచేతోవలోకనలోభనీయసర్వాంగసుందరుండును, నిత్యనిరవద్యనిసర్గదివ్యాద్భుతాచింత్యతారుణ్యలావణ్యమాధుర్యగాంభీర్యస్థైర్యధైర్యాద్యనంతకల్యాణగుణరత్నరత్నాకరుండును, ఆత్మానురూపసుకుమారసుఖస్పర్శసుగంధబంధురదివ్యభూషణభూషితుండును దివ్యమూర్తిధరపాంచజన్యసుదర్శనకౌమోదకీనందకశార్ఙ్గాదిదివ్యాయుధసేవ్యమానుండునునై, నిజోత్సంగసంగరమాసమాహితాత్మపరస్పరనిరీక్షణమధురసార్ద్రప్రణయనవ్యతరదివ్యరసానుభవంబునం గాలంబు సంతర్పింపం జేయుచు, మధురగంభీరభావగర్భితమందహాసవిలాసవికాసితదివ్యవదనారవిందశోభానుభావభావితం బగుచు నిగుడునిజదివ్యామలకోమలావలోకనలీలాలసవాగమృతస్యందంబున నఖిలజనహృదయాంతరంబులు నాపూరితంబులుగావింప,సకలకార్యకారణైకకారణు నశేషచిదచిదంతరాత్ముం బరమాత్ము నఖిలేశ్వరేశ్వరు ననీశ్వరు నఖిలైకసాక్షి నఖిలవాఙ్మానసాగోచరామేయప్రభావునిఖిలహేయప్రత్యనీకుం గల్యాణగుణైకతానస్వరూపుం బురాణపురుషుం బురుషోత్తముం బుండరీకాక్షుసమస్తచేతనైకాభిగమ్యుసర్వప్రకాశైకనిరతిశయభోగ్యు నాశ్రితవత్సలునాపత్సఖునసనాథనాథుం గృపాలీలాపరాయణు శ్రీమన్నారాయణుం గాంచి, మహేంద్రాదిబృందారకులు పాదచూడంబు నాచూడపాదంబునుం గాఁదదఖిలావయవంబుల వెల్లివిరియునమందసౌందర్యసముత్తేజసద్యోలావణ్యామృతరసపూరంబు నాత్మీయనిశ్చలదృష్టినాళంబుల వెక్కసంబుగంగ్రోలుచునిరస్తసమస్తాంతస్తాపులు నిస్సీమపరమానందజలధినిమజ్జమానాంతరంగులుం బ్రకృష్టసంతోషబాష్పధారాప్రాలంబచుంబితోరస్కులుం బ్రవృష్టరోమాంచకంచుకితసర్వాంగులునగుచు నత్యంతసాధ్వసవినయావనతసర్వాంగంబులతోఁ దదీయదివ్యపదపీఠోపాంతప్రదేశంబుల నంతంతం బునఃపునస్సాష్టాంగదండప్రణామంబు లాచరించి లేచి ఘటితకీలితాంజలిబంధంబులతో గద్గదకంఠంబులతో నిట్లని వినుతించిరి. 162

దేవేంద్రాదులు శ్రీమన్నారాయణుని స్తుతించుట.

భుజంగప్రయాతము.

నమస్తే సమస్తైకనంతవ్యమూర్తే నమస్తే సమస్తవ్యనాద్యంతకీర్తే
నమస్తే ప్రశస్తోల్బణజ్ఞానమూర్తే నమస్తే నిరస్తాంఘ్రినమ్రాఖిలార్తే. 163

వ. అని వెండియు. 164

క. సేమమున నఖిలచిదచి, త్స్వామంబున నాత్మ వగచుఁ దోఁపించుటచే
నేమై పరుఁడై సర్వమ, వై మెఱసెద వీ వొకండ వంబుజనాభా! 165

క. కారణముకంటెఁ గార్యము, వేఱై కలుగమికిఁ గాదె వేదాంతంబుల్
నారాయణ యీవిశ్వము, కారణ మగు ని న్నొకండ గా వచియించున్. 166

క. దిక్కుగఁ బుట్టెద ననునీ, యొక్కమనోరథము మొదల నొసఁగెదిని [illegible]
యొక్కటి దెలిసినఁ దెలియుం, దక్కటిసర్వంబునను బ్రధానప్రఁబలుకన్. 167

క. దేవతల వీని మూఁటిని, జీవుఁడ నగునేన చొచ్చి [illegible]
ఖ్యావివరణ మనునీతొలు, భావము గనఁబడిన నిచుఁ బ్రపంచము [illegible]. 168

క. ఆరూఢవేదశిఖలం, దారై బ్రహ్మాత్మసత్త్వదప్రముఖంబుల్
కారణము దెలుపఁ జాలక, నారాయణ! నివిశేషనామము గొనున్. 169

తే. ఈశభవధాత్మకతచేత నెల్లజగము, నొకఁడ యని కాదె [illegible]
కించనుల 'నేహ నానాస్తి కించ' నాది, వాక్యములు [illegible] 170

క. పరమును నపరంబును మఱి, పర మై యపరంబు దెలుపఁ [illegible]
బరమేశ! నీకు నధికము, సరియును లే దని విశేషమాత్రము దెలుపున్. 171

చ. తివుటఁ బయోధు లేడు గణుతించినచోటఁ [illegible]
దువులు సమంబు గానిగతి తోయరుహేక్షణ [illegible]
భవదయుతాయుతాంశశతభాగకళాస్థిత [illegible]
బవు నని కాదె నీకు నిగమాగ్రము లెన్నెడు [illegible]. 172

క. నేసి మఱి తాన క్రమ్మఱ, గ్రాసము గొను నేఁతపురుగు [illegible]
జేసినయీవిశ్వమును ర, మాసఖ! మ్రింగుదువు [illegible]. 173

ఆ. హా ర్దపద్మవీథి నాహాంతవాస్యదా, న్యక్తగుణ [illegible]
యౌపనిషద మైనయలదహరాకాశ, మీవ యగుటఁ [illegible]. 174

సీ. బోధాశ్రయత్వంబు బోధమాత్రత్వంబు రూపించు శ్రుతు [illegible]
యద్వితీయత్వంబు నంతరాత్మత్వంబుఁ జాటు ప్రాబల్యకు [illegible]
గుణనిధానత్వంబు గుణవిహీనత్వంబుఁ గణించుచమువులక [illegible]
దేహసాహిత్యంబు దేహరాహిత్యంబు వచియించునొ [illegible]

గీ. సాత్త్వికస్మృతితత్త్వంబు సంవదింప, నైకమత్యంబు గాంచుయ [illegible]
తత్త్వమున నిన్నుఁ గనుఁగొని తాపకాంత్రి, పద్మములఁ [illegible]!

క. పరతత్త్వసమన్వేషణ, పరులై వెరవు గలవారు వదలం [illegible]
చరణములచొప్ప వదలక, తిరిగి తిరోహితుని నిన్ను దెలియుదు [illegible]! 176

క. ఊహింప సకలచిదచి, ద్దేహివి నీ వగుట నెన్ను దెలిసినమీఁదన్
సోఽహ మనరాదొ! మఱి దా, సోహ మనఁగరాదొ! బుధున కంబుజనాభా!. 177

సీ. రూపింపఁబడునీస్వరూప మిట్టిది గదా జ్ఞానంబు నీకుఁ బ్రధానగుణము
పరమేశ! నీజగత్ప్రకృతిభావం బెద్ది యది శక్తి నీకు రెండవగుణంబు
పేర్మితో స్వాతంత్ర్యబృంహితకర్తృత్వ మైశ్వర్య మనఁగ మూఁడవగుణంబు
సకలప్రపంచంబు సతతంబుఁ జేయుచో నలయమి బలము నాలవగుణంబు
గీ. జగదుపాదాన మయ్యు నిశ్చలత వికృతి, నందమియు వీర్య మనఁగ నేనవగుణంబు
కార్యకరణంబు నెడ సహకారి నొకటి,నభిలషింపమి తేజ మాఱవగుణంబు. 178

చ. గుణములు నీక నంతములు లోకనదోదర! యాదిభారతీ
గణితము లందులోఁ బ్రథమగణ్యము లై చెలువారు నవ్వి త
ద్గుణములు దార యన్యగుణకోటి సమస్తము గుక్షిఁ దాల్చు ద
ర్గుణగణదూర! నీవు నిజకుక్షిఁ బ్రపంచము దాల్చుకై వడిన్. 179

తే. అల్పసంకల్పలీల నయ్యఖిలమునకు, సృష్టిరక్షాలయక్రియల్ సేయు దీవు
సహజతేజోబలైశ్వర్యశక్తివీర్య, గుణము లవి యెట్టియవియొ ముకుంద! నీకు. 180

క. నీమహిమాబ్ధికణస్థిత, మై మెఱయుప్రపంచ మిది యనంతం బనినన్
నీమహిమానంత్యము, కైముతికన్యాయ మనుట గాదె? ముకుందా?. 181

క. దనుజాంతక! కౌతస్కుత, జన మనవరతానుభూతి శాస్త్రంబులచేఁ
గని గ్రుడ్డియు విని చెవుడును, జనవరి నీమాయ కింక నసాధ్యము గలదే?. 182

ఉ. ఎవ్వరు మాట మమ్మెఱుఁగనీదు యథాకథితస్వరూప మై
యెవ్వఁడ వౌట నిన్నెఱుఁగ నీ దనుభావ్యతఁ దోఁచి యైనఁ దా
నెవ్వరి దాటఁ దన్నెఱుఁగనీదు ధ్రువం బగు వెల్లిదొట్టు నీ
ద్రవ్వనిమాయలో మునిఁగి తేలెడుమీలము గామె? యీశ్వరా!. 183

చ. క్షణమునఁ జేయుచేఁత యజకల్పశతాయుతభుక్తిఁ బోదను
క్షణమును బుణ్యపాపములు సంతత మై యొనరించుచొప్పు త
త్క్షణ మగునిమ్మహాభయదసంసృతికిన్ భవదంఘ్రిపంకజ
ప్రణతి యొకండు దక్క మఱి పారము గల్గునె? భక్తవత్సలా!. 184

క. అని మఱియుఁ బెక్కుతెఱఁగుల, వినుతింపఁ గృపార్ద్రదృష్టి వీక్షించి ఘనా
ఘనగంభీరస్వనమున, దనుజకులధ్వంసి దేవతాతతి కనియెన్. 185

క. క్షేమంబె మీ కిందఱ?, కేమిటి కరుదేరవలసె ని? ట్లనుడు సుర
స్తోమానుమతి బృహస్పతి, తామరసోదరునియెదుటఁ దాఁ బ్రాంజలి యై. 186

క. దేవ! సకలైకసాక్షివి, నీ వెఱుఁగని దొకటి కలదె? నిక్కం బిపుడే

మై విన్నవింప విను టిదె, మాపలనం గలుగునట్టిమన్ననం గాదే?. 187

క. మాంధాతృమహీపతి దృఢ, సంధామతి నుగ్రతపము సలుపంగం దత్తై
జోంధీభూతం బై ని, ర్బంధంబునం బొందినది ప్రపంచం బెల్లన్. 188

ఆ. ఇంద్రపదము నొందె నితరపదం బొందె, నతని కెద్ది యిష్ట మది యొసంగి
భువన ముద్ధరింప నవధరింపుము దేవ!, యిదియె మనవి మాకు విష్ణుదేవ. 189

వ దరహసితలసితవదనారవిందుం డగుచు మత్పదభక్తుం డైనయతనివలన నొరుల కెవ్వ
రికిం గీడు పొంద దట్లగుట నిశ్శంక మరలి చనుం డిదె యతనితపంబు నివారింపవలయు
నని కృపావలోకనంబునం బరితృప్తులం జేసి యనిపినం గృతార్థు లై మహేంద్రాది
బృందారకముఖ్యు లానందంబున నానందకపాణి కంతంతం బునఃపునఃప్రణామంబు
లాచరించి వెడలి నిజనివాసంబులకుం జని యనంతరంబ. 190

సీ. దివ్యవిగ్రహకాంతిదిగ్వధూవితతికి, హరినీలకల్లరు లమరుచుండ
నురరంబునయందు బెడంగైనకౌస్తుభం, బెల్లచోం గలయ నీరెండ గాయం
బింజించి కట్టినబిగువుపచ్చనిపట్టు, తొలుకారుమెఱుంగులం దుఱంగలింప
నిడుదహస్తములం బూనినశంఖచక్రంబు, లినచంద్రదీప్తుల నీనుచుండ

గీ. శిరసుమకుటంబు నింగిం జిత్తరువు గొలుప, గల్లములం గుండలద్యుతి వెల్లి గొనంగ
గలికితెలిసోగకన్నులం గరుణ చిలుక, జనవరుని మ్రోల శౌరి సాక్షాత్కరించె. 191

వ. ఇట్లు గరుడవాహనారూఢుం డై యారూఢదివ్యమునిసేవ్యమానుం డై యఖిలభువనా
వనదక్షుం డై పుండరీకాక్షుండు ప్రత్యక్షం బగుటయు. 192

శా. హర్షాశ్చర్యభయంబు లుప్పతిల సాష్టాంగంబు గా మ్రొక్కి యు
త్కర్షింపంగం దరంబు గానియొకయంతస్సౌఖ్యముం బొంది పై
వర్షింపం బ్రమదాశ్రుపూరము కరద్వంద్వంబు నొక్కింత గా
శీర్షంబుం గదియించి సాంద్రపులకశ్రేణీపరీతాంగుం డై. 193

—మాంధాత శ్రీమన్నారాయణుని స్తుతించుట.—

దండకము. శ్రీ వల్లభా! గల్లభాగద్వయీదర్పణా త్కల్పణాలోక! లోకత్రయత్రాణలీలా
కళాదక్ష! దక్షాత్మజాభర్తృచూళీపరిష్కారమందారమాలాస్పదత్వాదరిస్ఫారతత్పాదమో
ధార! ధారాసహస్రాంశుదీప్తప్రభాభారదూరీకృతారాతిదైతేయ నాథాపరోధాం
జనధ్వాంతసంతాన! సంతానభూజప్రభాపాదపాద్ధిక్ప్రజాశ్రీప్రదస్ఫారవాక్ప్రశస్తా! సమ
స్తాత్మభావానుభావంబు నీవంబుజాతాక్ష! కైకొన్న పైకొన్న నీమాయ నేమా యథా
మానముంగానంగా లేక నానానుసంధానసంధానబంధానుబంధాంధకారంబు చే
నిన్నెఱుంగం డెఱుంగం దరంబా? భువిం జిత్తగర్తంబునం గల్పితాహంకృతిక్
జీవబీజంబు సంకల్పరూపాంకురం బాచు నుద్దామకామాదికాండప్రకాండంబు

లబ్ధంబుగాఁ బుత్రమిత్రాదిపత్రంబులం జొంపమై సంపదల్ మవ్వపుంగ్రొవ్విరుల్ గాఁ బునర్జన్మకృద్బీజసంయోజనామాత్రపాత్రంబుగాఁ గర్మమర్మంబునం బండ నొం డొంటి కంటైనయీమేను లన్నానులం దట్ట మైనట్టినిస్సారసంసారఘోరాటవీవాటిక న్నిర్గమింపంగ మార్గంబు లేకెమ్మెయిం ద్రిమ్మరం గండ్లు ముండ్లుం గొనన్ నొప్పిచే నెవ్వగం గూలుచుం దూలుచుం దద్వ్యపాయం బుపాయంబునం జెందు టానందమై తోఁచు నందంద మై నింద్రియద్వంద్వసంప్రాప్తిచేఁ దప్తులమ్మైనమా నేరముల్ దూరముల్ చేసి యాశీవిషాధీశశయ్యా! మదీయాపదల్ పాపవే! పాపవేగోదయం బింక మమ్మింక నాలింపఁ బాలింపఁగా దిక్కుద క్కెవ్వరే! నవ్వరే చీఁకునుం జీఁకుఁజే యూఁతగాఁ జేఁత! కీదృశ్యవిశ్వంబునంద్వత్ప్రభావంబు భావంబునం దాన కానంగ లేఁ డొక్కరుం డొక్కరు న్మత్తునిం జేయఁగా శక్తుఁ డే? యుక్తిసంధిత్స మాత్సర్యబద్ధైకబుద్ధి న్వికల్పించి కించిత్పరిజ్ఞానముం గానంగా లేనిదుర్వారదుర్వాదులం గా దనం జాలి లీలాకలోత్సేకత న్నైకతాపాద్యమానుండ వై యెన్న నుద్యోగి వై సీతవిద్యాగతిన్ లోకమున్ దూరితాలోకముం జేసి చీకాకుగాఁ గాకు సేయంగ నేపోకలం బోక యేకాకులై యాకు లైశ్వర్యకార్యంబు వర్జించి పంచేంద్రియాదిప్రపంచంబు నిర్జించి మోహంబులం గోసి దేహంబులన్ జీర్ణగేహంబులన్ రోసి శీతాతపాంభోరు లై జీర్ణపర్ణానిలాహారులై ఘోరతీవ్రప్రభాచారచాతుర్యధుర్యు ల్మహాయోగివర్యు ల్సదాగాధసంబోధ సంబాధనిర్బాధహృద్వీధులన్ నిన్ను శోధించియున్ గట్టిగాఁ బట్ట లే రన్న మమ్మెన్నఁ గానేల? యేలా వృథా గాథలింకన్? భవాంధాంధుమూలంబులం గూలియుక్కెడి దిక్కెడియున్ లేనిమూఢు ల్నిరూఢానుకంపాగుణావిద్ధులం జేసి నీ పుద్ధరింపంగ దా రెంతయున్ నీపదారాధనాసాధనాసక్తులై భక్తిసంయుక్తులై ముక్తులై శుద్ధమిద్ధంబు వేదప్రసిద్ధం బసూయం బమానం బమేయం బజేయం బవాచ్యం బమోచ్యం బనాశం బనీకాశ మేసౌఖ్య మాసౌఖ్యముం గాంతు రబ్జాలయాకాంత! యేక్రంతలన్ ప్రంతలన్ రంతలం జెందలే న్గుందలే నింక నేఁ గింకరత్వంబు తత్త్వంబు గాఁ జూచెదన్ దాస్య మాశాస్యముంగా నపేక్షించెదన్ భృత్యకృత్యంబు నిత్యంబు గాఁ గోరెదన్ సేవకత్వంబు సత్త్వంబు గా నెంచెదన్ దావకీయార్హనిర్హేతుకారుణ్యగణ్యైకవీక్షం గటాక్షింపవే! శిష్టరక్షాపరా! దుష్టశిక్షాకరా! ధర్మసంస్థాపకా! శర్మసందీపకా! భక్తకర్మచ్ఛిదా! ముక్తిమర్మప్రదా!. 19

సీ. తృష్ణాపరుం డైన తెరువరి తియ్యనిమున్నీటిసలిలంబు లెన్ని గ్రోలు
నిఱుపేద యగువాఁడు నిర్జరగిరిఁ జేరి జాతరూపం బెంత సంగ్రహించు
గణనాపరుం డైనగణికుండు సమకొని రిక్కల నెన్నింటి లెక్కవెట్టు
లంఘనోన్ముఖుఁ డైనజంఘాలు డొక్కరుం డిమ్మహీవలయంబు నెంత గడచు

గీ. నట్టిదయ పో యనంతకల్యాణగుణస, మృద్ధుఁ డగునిన్ను ననుబోఁటి యెంత పొగడు
నెంతమాత్రయుఁ బొగడుట కేదియొఱుక?, యొఱుక నేఁ డిఁకఁ గలుగు నే? యాశ్వరేశ

చ. తొలుదెసవేల్పుమానికపుఁ దోరపుఁగాంతికి మేలుబంతి క్రొ
మ్మొలకమెయిళ్లవన్నియలమొల్లమికిం దగుపుట్టినిల్లు గుం
పులుఁగొనుతోరపుంబసిమి బూమియచూపు విడంబనంబు నీ
బలితపుమేనిచాయ కనుఁబండువు నా కొనరించె నచ్యుతా?. 196

చ. అసుజలవర్గముం జలరుహంబులు నీశ్వర! తారు శారదో
ల్లసనముఁ బూని యైన నవిలంఘ్యతమఃకృతమీలనంబు రా
జసవృతికల్మి యందని ప్రసాదము నొందక యుండునట్టినీ
యసమపదాబ్జయుగ్మ మలరారెడు మామకమానసంబునన్. 197

చ. సురనదికంటెఁ దార తొలుచూలుసుమీ యని యెల్లవారికిం
జిరతరధాళధళ్యమునఁ జెప్పక చెప్పెడుభంగిఁ బొల్చునీ
చరణబిసప్రసూననఖచంద్రమరీచులు పర్వి నామదిం
దొరలుతమంబు వో నడిచెఁ దోయరుహోత్పలబంధులోచనా!. 198

చ. సిరియును ధాత్రియుఞ్ శయకుశేశయయుగ్మములం బ్రవీణలై
సరసత నొత్తుచోఁ బొదలి సంకులముత్పలకాంతురావళుల్
బెరసినయప్పు డీమెఱుఁగుఁ జిక్కులు నిక్కము దొల్పకుండునే
యురగశయాన! పాదకమలోచితకంటకనాళభావమున్?. 199

ఉ. అందము లైననీతొడలయాకృతిశోభ వహింప లేనియా
నిందకుఁ జాలమిఞ్ నిలువునీ ఱగుచెంత యనంటికంబముల్?
నందితభక్తలోకయతులం బగునీభవదూరుసామ్యముం
బొందఁ దలంచుధూర్తమతిఁ బొందె నధోగతి హస్తిహస్తముల్. 200

ఉ. కన్నులపండు వై ధగధగంజిగిరంగు దురంగలింపఁగాఁ
జెన్ను వహించునీపసిఁడిచేల వహించిన నీలవర్ణ! నీ
యిన్నెఱిఁ జూడ మీఁదినగ మెల్ల ఘనాఘనపంక్తి పర్వి పై
కొన్న మెఱుంగుబంగరపుకొండగతిం దిలకించె నెంతయున్. 201

ఉ. లోకము లెన్ని యన్నియును లోఁగొనియుం దనలేమిఁ జూపునీ
యాకృశమధ్యభాగ మిపు డీక్షణలక్ష్యము గా దటంచు నే
నోకమలేశ! లే దనుట యుక్తము గా దలబ్రహ్మఁ గన్ననా
ళీకములోడి పొక్కిలికి లేమి ఘటిల్లెడునట్లు గావునన్. 202

చ. పొలుపుగ మధ్యదేశమునఁ బూనినకౌస్తుభ మెఱ్ఱచాయలన్
ధళధళితద్యుతుల్ గొలుప దైత్యవిమర్దన! నీయురంబు ని
ర్మలరుచి గూడఁ బొల్చె నడుమం బ్రతిబింబితబాలభానుమం
డలము వెలుంగఁ బొల్చుయమునానది గన్నహ్రదంబు కైవడిన్. 203

చ. దళితమహేంద్రనీలరుచిదాయకవిగ్రహ! నీగభీరతా
జలనిధిభావముం దెలుపఁ జాలినలక్షణలక్షితంబులై
యలవడెఁ గంకణాంకితములై సముదంచితశంఖచక్రసం
కలితములై యభంగపరిఘాసమతుంగభుజాతరంగముల్. 204

చ. తనసుషమావిశేషములఁ దప్పక శంఖములం జయించుటం
దనికినకీర్తిరేఖలవిధంబున నుజ్జ్వలకాంతిఁ బొల్చునీ
యనుపమతారహారలతికాపరికల్పితవేల్లనంబుచేఁ
గనుఁగొన నొప్పు నీ కిపుడు కంధరకంధరవర్ణబంధురా!. 205

చ. వెడవెడ క్రొత్తక్రొత్తమొగి విచ్చినకెందలిరాకుఁ గెంపు చూ
పెడుజిగి గల్గునీయధరబింబమరీచులు దొంగలింప నీ
బెడఁగు వహించునెమ్మొగము పేరిటిపున్నమచందమామకున్
బడలనిదట్టపుం బొడుపుఁజాయ ఘటించెడు నంబుజోదరా!. 206

చ. తిలకితదంతకాంతు లనుతీవమెఱుంగులు సుస్వరాఖ్యగ
ర్జలు గలనీవచోమృతరసంబులు పైఁ గురియంగ నామదిం
గలభవతాప మెల్ల విడి గ్రమ్మవె యంగకదంబకంబులం
బులకనవాంకురంబు లివి పొం దగురీతి గదా! గదాధరా!. 207

ఉ. ముద్దులు గుల్కునీభువనమోహనకుండలరత్నదీధితు
ల్లద్దఱిలాగు మై ధళధళం బొలుపారెడుభంగిఁ జూడఁ గాఁ
దద్దయుఁ జెన్ను మీరెడుఁ బదప్రణతావనకేళిలోల! నీ
నిద్దపుఁజెక్కుటద్దముల నిల్వక జాఱుచుఁ బ్రాఁకుకై వడిన్. 208

ఉ. క్రొవ్వున మచ్చరించి తుద గూడక వే శరణార్థిబుద్ధితో
నివ్వటిలంగ నీమొగము నెమ్మదిఁ జొచ్చి వెలుంగుమవ్వపుం
గ్రొవ్విరితెల్లదామర లొకో! యనఁ గాఁ దగి చక్రహస్త! లే
నవ్వు దొలంకునీదునయనంబులు నామదిఁ జూఱలాడెడిన్. 209

ఉ. నాసిక పేరిమవ్వపుటనంటికిఁ బైబొమ లాకు లయ్యె ను
ల్లాసము చూపులేఁతమొవులాగు మెయిం దిలకంబు గల్గెడుం
బ్రాసవగంధ మింకు నని బంభరడింభకపఙ్క్తి చేరున
ట్లై సకలేశ! నీదునిటలాలకజాలక మింపు గొల్పెడిన్. 210

చ. అభయవితీర్ణధుర్య! కరుణామృతవర్షము చూపుమేఘస
న్నిభుఁ డగునీకు నీవివిధనిర్మలరత్నకిరీటభూషణ
ప్రభలు ఘటించు చున్నయవి భక్తమయూరమహోత్సవంబు గా
నభినవపాకశాసనశరాసనవృష్టికళాకలాపముల్. 211

ఉ. ఉల్లము చల్లనయ్యె మొద లూడె మనోరథముల్ జగంబుపై
నొల్లమి పుట్టెఁ జేరుగడ నొందితి నీశుభదివ్యవిగ్రహా
భ్యుల్లసనావలోకనసుఖోదధిలోపల నోలలాడుచుం
దొల్లిటివాఁడఁ గానిఁకఁ దోయరుహేక్షణ! సంతసించెదన్. 212

చ. తెలియనిభూరవర్తనులు తెంపరులై తమయుక్తిభంగులన్
బలుకుట గాక నిక్కముగ భక్తిపథం బగునిన్నుఁ జూడఁగాఁ
గలుగుటకంటె నొండొకసుఖంబును గల్గునె? కల్ల నిమ్ము! నా
తలఁపున కింపు గా నిదియ తప్పక కల్గ ననుగ్రహింపవే!. 213

క. అని భక్తిపరతఁ గ్రమ్మఱ, వినతుం డగునృపునిఁ జూచి విశ్వైకగురుం
డనుకంపమై ఘనాఘన, ఘనగర్జాస్వరవిధావికస్వరఫణితిన్. 214

శ్రీమన్నారాయణుండు మాంధాత ననుగ్రహించుట

తే. కువలయేశ్వరచంద్ర! నీకోరినట్లు, మోక్షమంటాపథం బైనమునివరైక
దుర్లభాస్మత్పదాంబుజోద్భూతభక్తి, గలుగు నీ కింక నాయనుగ్రహమువలన. 215

వ. అస్మదీయమాయావిమోహితం బైనజగజ్జనంబు యథార్థంబున నన్నెఱుంగను మత్ప్రాప్తిరూపమోక్షంబు గానను నెఱుంగదు నీకుమదీయమాయాజయంబునుమత్ప్రాప్తిసాధనం బైన మదీయపదభక్తియు నొసంగితి నెప్పటిగతి రాజ్యపరిపాలనంబు సేయుచు మద్భక్తియోగనిష్ఠుండ వై యుండు మని కృపావలోకనసుధాధారల నభిషిక్తునిం జేసి భగవంతుం డంతర్ధానంబు నొందినం గృతార్థుం డై. 216

శా. చేసెం బ్రాజ్యము గాఁగ రాజ్యము నృపశ్రేష్ఠుండు ధీనిష్ఠుఁడై
త్రాసాపాదితదోషదూరఫణరత్నద్రత్నగర్భాసము
ద్భాసిస్వీయభుజాభుజంగమనిపీతక్రూరవీరారికాం
తాసోల్లాసవిలాసహాసనికరోదంచత్స్వయశఃపూరుఁడై. 217

క. కవితావిచక్షణత గల, కవి కంఠవిభూషణముగఁ గైకొనవలయుం
గవివరనృసింహవిరచిత, కవికర్ణరసాయన మనుకావ్యము దీనిన్. 218

ఆశ్వాసాంతము.

శా. ప్రస్తుత్యప్రవిఫుల్లహల్లకరుచిస్పర్ధాళుహస్తాభయ
ప్రస్తారప్రతిభారితానతనమఃపర్యాయనాదోద్యమ
ప్రస్తావోద్గమకప్రతీకవిలసత్ఫాలస్థలాద్రిస్ఫుట
త్కస్తూరీతిలకోపలక్షితదళత్కహ్లారవారత్రపా. 219

క. ఆదిమశరకోపాది, ద్వాదశనిజసూరివిరచితద్రావిళగ్రం
థాదృతసతతశ్రవణా,స్వాదకళాముక్తముక్తసామవిభేదా. 220

మాలిని. శతశతరవితేజా సర్వరాజాధిరాజా
నతజనసురభూజా నాభిదీవ్యత్సరోజా
సతతమహితభూమా సత్యసంపూర్ణకామా
దితిసుతకులభీమా దేవతాసార్వభౌమా. 221

గద్య. ఇది శ్రీమద్భట్టపరాశరదేశికేంద్రచరణసరసీరుహసేవకోపసేవక నరసింహనామధేయప్రణీతంబైనకవికర్ణరసాయనం బనుకావ్యంబునందుఁ దపశ్చరణంబును, గ్రీష్మ వర్షా శిశిరర్తువర్ణనంబులును, అప్సరస్సమాగమప్రకారంబును, నృత్తప్రపంచంబును, సముద్రవర్ణనంబును, వైకుంఠవర్ణనంబును, భగవద్దివ్యమండపవిగ్రహవర్ణనంబును, స్తోత్రంబును నన్నది సర్వంబును షష్ఠాశ్వాసము.

కవికర్ణరసాయనము సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1925.